# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

మంగళ వారము, జూన్ 29, 2004

12 వ శా. స. I (II) స. వాల్యూం -- III నంబరు -- 6

శక సంవత్సరము - 1926, ఆషాఢం - 8

**TUESDAY, THE 29th JUNE, 2004**

**12 L.A. I (II) S. VOL-- III No. - 6**

8 - Ashada , 1926 - S.E.

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ సి. నర్సిరెడ్డి<br>శ్రీ బి. వేదవ్యాస్<br>డా. జి. కుతూహలమ్మ<br>శ్రీ డి. శ్రీధర్ బాబు<br>శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శి | : | శ్రీమతి వి. జయకుమారి |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ పి. వెంకటరామారావు<br>శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు<br>శ్రీ బి. పద్మారెడ్డి |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఐ. రాధాకృష్ణమూర్తి<br>శ్రీ ఎస్. వెంకటేష్<br>శ్రీ ఎస్. రాజ సదారామ్<br>శ్రీ యు. జగదీశ్వర్<br>శ్రీ ఎన్. అంజయ్య<br>శ్రీ డి.శివరావు<br>శ్రీ ఎం. పాండురంగాచార్య |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ డి. నర్సింహులు |

--------

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
# అధికార నివేదిక

( పన్నెండవ శాసనసభ)

( మొదటి సమావేశం కాలంలోని రెండవ సమావేశపు ఆరవ రోజు )

**మంగళ వారము, జూన్ 29, 2004**

**సభ ఉ. గం. 8.30 లకు ప్రారంభమైనది**

( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )

----------

**29-6-2004**

విషయ సూచిక


1. సభా కార్యక్రమము
2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

3. స్వల్ప వ్యవధి ప్రశ్నలు

4. సంతాప ప్రతిపాదన

5. సభా సమక్షములో ఉంచిన పత్రము

6. జీరో అవర్

7. హోంశాఖా మంత్రి స్టేట్‌మెంటు

   విజయవాడలోని శారద పి.జి.కళాశాల ఎం.సి.ఎ. విద్యార్థిని హత్యోదంతంపై

8. లఘుచర్చ

   అనంతపూర్ జిల్లాకు సంబంధించి శాంతిభద్రతల పరిస్థితులపై చర్చ – వివరణ

----------

## సభా కార్యక్రమము

MR. SPEAKER: The Adjournment Motion given notice of by Sri G. Kishan Reddy regarding the attitude of Congress-TRS Government in implementation of G.O.Ms.No.610 due to which the people of Telangana in general and un employed youth in particular are agitated is disallowed.

You may kindly take it up in your budget speech. You avail the opportunity then. You can come in that way.

SRI G. KISHAN REDDY(Himayatnagar): Sir, injustice is done.

MR. SPEAKER: I told you. You come in another form. It will come up.

(అంతరాయం)

మీరు వేరే రూపంలో రండి, డెఫనెట్‌లీ నేను ఎలౌ చేస్తాను, మీరు కూర్చొండి.

(అంతరాయం)

కిషన్‌రెడ్డిగారు మీరు చెప్పారు, నేను చెబుతున్నాను మీకు, మీరు వేరే రూపంలో రండి నేను, ఎలౌ చేస్తాను, మీరు దయచేసి కూర్చొండి, ప్లీజ్,

(అంతరాయం)

Kishan Reddy garu, please resume your seat. You come in another form and I will definitely consider it. Please sit down. Now, I go to Question-Hour. Q.No.258

(Interruptions)

MR. SPEAKER: అవును చాలా సీరియస్ ఇష్యూ, మీరు వేరే రూపంలో రండి నేను ఎలౌ చేస్తాను. I am not disputing the seriousness.

(Interruptions)

Please resume your seat.

(Interruptions)

Please resume your seat.

శ్రీ జి.కిషన్‌రెడ్డి: అధ్యక్షా, జి.ఒ. 610 అవసరం వుందని చెప్పి తెలంగాణాకు చెందిన కాంగ్రెస్ శాసన సభ్యులు అనేక ఉద్యమాలు చేశారు, హౌస్ కమిటి కూడా వేయడం జరిగింది.

MR. SPEAKER: Kishan Reddy garu, please resume your seat. You come in another form and I will allow it. Now, Q.No.258. Minister for Finance & Legislative Affairs.

శ్రీ జి.కిషన్‌రెడ్డి: అధ్యక్షా,యువకులు ఆంధోళన చెందుతున్నారు, ఈ జిఒ అమలు చేయడం కోసం హౌస్ కమిటి కూడా వేశారు, దీని మీద నివేదిక కూడా ఇచ్చారు, ప్రభుత్వ వైఖరి తెలియచేయాలి.

MR. SPEAKER: You cannot go on in that way. Please resume your seat. I called Minister for Finance.

శ్రీ జి. కిషన్‌రెడ్డి:అధ్యక్షా, చర్చ అవసరం లేదు, ఈ జి.ఒ. అమలు చేసే బాధ్యత ప్రభుత్వం మీద ఉన్నది. దీని మీద ప్రభుత్వ వైఖరి తెలియచేయాలి.

MR. SPEAKER: You are not going on record. I understand. You come in another form and I will allow it. I called Minister for Finance.

(Interruptions)

It is not done. When I said that it is disallowed it is disallowed. Please resume your seat. You come in another form. Definiately, I will give you opportunity.

(Interruptions)

Let us not waste the time of the House. Please resume your seat. Now, I am going to Question-Hour. Please resume your seat.

SRI G. KISHAN REDDY: Sir,

MR. SPEAKER: I called Minister for Finance. I am sorry. I have not allowed it. We have to go by rules. You come in another form. I will give you opportunity.

SRI G. KISHAN REDDY: Sir,

MR. SPEAKER: It is not going on record.

(Interruptions)

Nothing goes on record. Kishan Reddy garu, sorry. Please resume your seat. I am not allowing it.

(Interruptions)

Nothing goes on record. You are wasting your energy. Nothing goes on record. Please resume your seat. This is not the way to project the issue. If the issue is serious this is not the way to raise it. You come in another form and I will give you opportunity.

(At this stage some Hon'ble Members from Congress and TRS were on their legs.)

MR. SPEAKER: I am not allowing anybody.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, తమరు ఎడ్జెర్నమెంటు మోషన్ డిస్ఎలౌ చేసిన తరువాత కిషన్‌రెడ్డిగారు సభలో ఈ రకంగా మాట్లాడడం సవ్యం కాదు.

MR. SPEAKER: I have not allowed.

SRI G. KISHAN REDDY: Sir,

MR. SPEAKER: Please resume your seats. Please resume your seats. Please resume your seats. When I want to say something you have to listen. Please resume your seats. Kishan Reddy garu, I am trying to help you. But, you are not listening. You are wasting your energy. Nothing will go on record.

(Interruptions)

Kishan Reddy garu, I will give you opportunity. You meet me and I will advise you ways as to how to raise the issue. Please resume your seat. Now,Minister for Finance & Legislative Affairs.

(Interruptions)

When once the Speaker has advised you have to resume your seat.
ఉ. 8.40

(అంతరాయం)

శ్రీ జి. కిషన్‌రెడ్డి: తెలంగాణా జిల్లాలో ఈ పేరుతో ఎన్నికలు జరిగాయి, ఈ పేరుతోనే గెలిచారు, ఈ పేరుతోనే మంత్రులయ్యారు. అవన్నీ మర్చిపోయారు.

మిస్టర్ స్పీకర్: మీరు చర్చలో అన్ని విషయాలు మాట్లాడండి. I will show you a way. అప్పుడు మీరు మాట్లాడండి. Please sit down.

శ్రీ జి. కిషన్‌రెడ్డి: కనీసం స్పెషల్ మెన్షన్‌లోనైనా తీసుకోండి.

మిస్టర్ స్పీకర్: దేనికైనా ఒక పద్ధతి ఉంటుంది. ఇది పద్ధతి కాదు.

శ్రీ జి. కిషన్‌రెడ్డి: గత ఎన్నికల్లో ఏ పేరుతో పోటీచేశారో దానిపై చర్చ జరగాలి.

శ్రీ ఎస్. రామలింగారెడ్డి(దొమ్మాట): అధ్యక్షా, ................. (అంతరాయం)

మిస్టర్ స్పీకర్: రామలింగారెడ్డిగారూ, కూర్చోండి. మీరంతా క్రొత్త సభ్యులు. కాబట్టే మీకు కొంత సమయం వెచ్చిస్తున్నాను. You should not take advantage of it.

శ్రీ జి. కిషన్‌రెడ్డి: ఫస్ట్ ఎస్.ఆర్.సి. మర్చిపోయారు, సెకండ్ ఎస్.ఆర్.సి. మర్చిపోయారు, జి.ఓ.610 మర్చిపోయారు. వీరికి పదవులు కావాలి, తెలంగాణా అవసరం లేదు.

MR. SPEAKER: Nothing goes on record. ఒకసారి ఛైర్‌నుండి డైరెక్షన్ ఇచ్చిన తరువాత కూడా మీరు చెప్పిన మాటే చెప్పుకుంటూ పోతే ఎట్లా? నేను మీకు మాట్లాడటానికి అవకాశం ఇస్తాను.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్: వారు ఏమి చెప్పినా రికార్డ్‌లలోకి పోవటంలేదు. Nothing will go on record. ఇది పద్ధతి కాదు. మీరు వేరే ఫామ్‌లో రండి, నేను ఎలౌ చేస్తాను. అప్పుడు సమస్యపై ఏవిధంగా చర్చించాలో చర్చించండి. ఈవిధంగా ప్రశ్నోత్తరాల సమయం వృథా చేయటం మంచిది కాదు. It is not good.

శ్రీ జి. కిషన్‌రెడ్డి: ఎప్పుడు తీసుకుంటారో చెప్పండి అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్: త్వరలో తీసుకుంటాను.

శ్రీ జి. కిషన్‌రెడ్డి: ఇది చాలా ఇంపార్టెంట్ అధ్యక్షా.

MR. SPEAKER: I have to see the agenda.

శ్రీ జి. కిషన్‌రెడ్డి: కేవలం ప్రచారం కోసమే ఈ అంశాన్ని ఎన్నికలప్పుడు లేవనెత్తి ....................(అంతరాయం)

MR. SPEAKER:  When I say sit down, you have to sit down.

శ్రీ జి. కిషన్‌రెడ్డి:  304 క్రింద చర్చకు అనుమతిస్తారా?

మిస్టర్ స్పీకర్:  సభ్యులందరి సమయం ఈ విధంగా వృథాచేయటం మంచిది కాదు.  Now Question No.258, Minister for Finance.

(అంతరాయం)

శ్రీ కె. రోశయ్య:  సభ ఆర్డర్‌లో లేదు.  ఒక్క సభ్యుడు 15 నిమిషాల సభా సమయం తీసుకున్నాడు.  స్పీకర్‌గారి రూలింగ్ వినకుండా వారే మాట్లాడుతున్నారు.  ప్రభుత్వం వైపునుండి సమాధానం వస్తుందన్నప్పటికీ వన్‌సైడెడ్‌గా మాట్లాడుతుంటే ఎట్లా? నేను ప్రశ్న చదివి చెప్పబోయేముందు ఒక్క మాట మనవిచేయదలచుకున్నాను.

శ్రీ జి. కిషన్‌రెడ్డి:  ఈ కేకలకు నేను భయపడను.

(అంతరాయం)

MR. SPEAKER:  I am going straight to the Question Hour. ప్లీజ్ కూర్చోండి. It is very unfortunate. When I said that I would advise you what more do you want?.

శ్రీ జి. కిషన్‌రెడ్డి:  నేను ఛైర్‌ను ప్రశ్నించటంలేదు.

మిస్టర్ స్పీకర్:  నేను మీకు ఎడ్వైజ్ ఇస్తున్నాను.  వేరే ఫామ్‌లో రమ్మని చెబుతున్నాను.  Adjournment Motion is disallowed. మీరు 15 నిమిషాలపాటు మీ ఆందోళనను వ్యక్తంచేశారు.

శ్రీ జి. కిషన్‌రెడ్డి:  మీరు దీనిని 304 క్రింద ఎలౌ చేయండి.

MR. SPEAKER: The whole House is waiting for the Question Hour. Now Question No.258, Minister for Finance.

శ్రీ కె. రోశయ్య:  వారికి ఈ  సమస్య ప్రభుత్వ వైఖరి వినాలనిగాని, మరొక సమస్యపై ప్రభుత్వ వైఖరి ఏమిటో తెలుసుకోవాలనే ఆసక్తిగాని ఉన్నట్లు కన్పించటంలేదు.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## పాలలో రసాయనాలను కలుపుట

ప్రశ్న నెం.41(258)

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి (మలక్‌పేట)– ముఖ్యమంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారములు తెలిపెదరాః

ఎ. పాల వ్యాపారులు చాలామవంది పాలలో రసాయనాలను కలిపి హోటళ్లకు, వ్యక్తులకు, సరఫరా చేస్తున్న విషయం వాస్తవమేనా?

బి. అట్టి పాల వినియోగం ఆరోగ్యానికి హానికరమనే విషయం కూడా వాస్తవమేనా?

సి. అయినచో, దానిని అరికట్టడానికై తీసుకొనతలపెట్టిన చర్య ఏది?

**ముఖ్యమంత్రి తరపున ఆర్థిక శాఖామంత్రి (శ్రీ కె.రోశయ్య):**

ఎ. అటువంటి సంఘటనలేవీ దృష్టికి రాలేదండి

బి. కల్తీపాలు ఆరోగ్యానికి తప్పనిసరిగా హాని కరమయినందున, కల్తీపాల విక్రయం ఆహార కల్తీ నిరోధక చట్టం క్రింద శిక్షార్హమైన నేరం

సి. ఈ ప్రశ్నకు తావు లేదు

శ్రీ జి. కిషన్‌రెడ్డి: అధ్యక్షా, .................. (అంతరాయం)

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి: అధ్యక్షా, 22-04-03 నాడు ................ (అంతరాయం)

శ్రీ జి. కిషన్‌రెడ్డి: ఎప్పుడు తీసుకుంటారో చెప్పండి.

MR. SPEAKER: You come and meet me. Various forms are there. It is very unfortunate. When I advised you in a polite way you have to oblige. Kindly understand. హౌస్‌లో ఉండే బెస్ట్ ఫామ్ మీ ముందు పెడతాను. After that you take it. The entire House is waiting for the Question-Hour. Do you want to stall the proceedings of the House? This is not the way. Now, Q.No.258.

శ్రీ జి. కిషన్‌రెడ్డి: రేపుగాని, ఎల్లుండిగాని తీసుకుంటారా?

మిస్టర్ స్పీకర్: ఇది శాసనసభ. ఏమేమి ఉంటాయో చెప్పుకుంటూ పోవాలా? You should have some flexibility. Please resume your seat. Govind Naik garu, please resume your seat.

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి: హౌస్‌లో వారు ఇద్దరు సభ్యులు, మిగిలినవారు 292 మంది ఉన్నారు. ఆ ఇద్దరి సభ్యులగురించి ఇంత సమయం కేటాయిస్తే ఎట్లా? 294 మంది సభ్యుల్లో ఒకరిద్దరు మాట్లాడితే సరిపోతుందా?

మిస్టర్ స్పీకర్: సబ్జక్ట్‌పైన మాట్లాడండి.

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి:  అధ్యక్షా, 22-04-03 నాడు పాలల్లో కెమికల్స్ కలుపుతున్నారని పత్రికల్లో చాలా క్లియర్‌గా వచ్చింది.  దానిపై ఆనాటి ప్రభుత్వం ఏదైనా చర్య తీసుకున్నదా?  లేకుంటే కనీసం ఇప్పుడైనా ఏదైనా చర్య తీసుకోబోతోందా?  గత సంవత్సరంనుండి  హైదరాబాద్ నగరంలోనే కాదు అంతటా ఎక్కడ చూసినా అంతటా కల్తీ అనే మాట విన్పిస్తోంది.  కల్తీ పాలు, కల్తీ నీరు, కల్తీ కల్లు, కల్తీ ఉప్పు, కల్తీ పప్పు ఎక్కడ చూసినా కల్తీకల్తీ .  ప్రజల జీవితాలతో, ఆరోగ్యంతో  చెలగాటం ఆడుతున్నారు.

ఉ.8.50

అధ్యక్షా, ఈ కల్తీలపైన ప్రభుత్వం ఇప్పటికైనా  చర్య తీసుకుంటుందా? కల్తీలు జరుగుతున్నాయని చెప్పడానికి అనేక ఉదాహరణలున్నాయి.  ఈ కల్తీలు ఏవిధంగా వున్నాయని చెప్పడానికి చిన్న పిల్లలకు ఇచ్చే పౌష్టికాహారం కూడా కల్తీగా మారిపోయి అది పసిపిల్లల పాలిట విషంగా మారిపోయిందంటే ఇది ఏ స్థాయిలో వుందో అర్థం చేసుకోవచ్చు. ఇది ఇప్పుడే జరగడం లేదు. గత రెండు, మూడు సంవత్సరాల నుండి విపరీతంగా కల్తీలు జరగడం వల్ల ఈ కల్తీ అనేది ప్రజల ప్రాణాలతోనూ, ఆరోగ్యంతోనూ చెలగాటమాడుతున్నది. కాబట్టి ఈ కల్తీలను  చేస్తున్న వారిపై ఎటువంటి చర్యలు తీసుకోబోతున్నారో చెప్పాలని మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్యః అధ్యక్షా, సింతెటిక్  పాలు తయారు చేసి అమ్ముతున్నారని మన రాష్ట్రంలోని కొన్ని వార్తా పత్రికలలో వచ్చింది. అలాగే నార్తర్న్ ఇండియాలో కూడా అమ్ముతున్నట్లు కూడా వార్తలొచ్చాయి.  మామూలుగా యూరియా, కాస్టిక్ సోడా, నీరు, రిఫైండ్ ఆయిల్, షుగర్, శాక్రిన్ ఇలాంటి కెమికల్స్ కలిపితే సింతెటిక్ పాలు తయారవుతాయని పేపర్లలో వార్తలు వచ్చాయని, ఇలాంటి పాలు వాడటం హానికరమని, అలాంటి పాలను నిరోధించాలని గవర్నమెంట్ ఆఫ్  ఇండియా 1.5.1995న  అన్ని రాష్ట్రప్రభుత్వాలకు తెలియజేయడం జరిగింది. based on that, 4.7.1995న  రాష్ట్రప్రభుత్వం ఈ విషయాన్ని క్రింది అధికారులకు, లోకల్ బోర్డ్స్‌కు తెలియజేయడం జరిగింది.  అంతేకాకుండా మరల లేటెస్ట్‌గా 26, జూన్ నాడు కూడా రాష్ట్రప్రభుత్వం కింద అధికారులకు  తెలియజేసి తగు జాగ్రత్తలు తీసుకోవాలని, అలాంటి వాటిపై Food Adultration Act  కింద కేసులు పెట్టాలని కూడా చెప్పింది. అధ్యక్షా, ఇంతవరకు 1999లో మిల్క్ శాంపిల్స్ 126 తీసుకున్నారు. వీటిలో సింతెటిక్ మిల్క్‌గా వున్న శాంపిల్ ఒక్కటి కూడా లేదని వచ్చింది. అదేవిధంగా 2000 సంవత్సరంలో కూడా 91శాంపిల్స్ తీసుకోగా ఒక్కటి కూడా లేదని వచ్చింది. 2001లో 171 శాంపిల్స్ తీసుకోగా ఒక్కటి కూడా లేదని వచ్చింది. 2002లో 107 శాంపిల్స్‌కుగాను ఒక్కటీ లేదు. అదేవిధంగా 2003లో 123కు గాను ఒక్కటీ లేదు. 2004లో ఇప్పటి వరకు  57 శాంపిల్స్‌కు గాను ఒక్కటి కూడా లేదని వచ్చింది. అదేవిధంగా   Food Adultration Act కింద నమోదైన కేసుల విషయానికొస్తే 1999లో 61 కేసులు నమోదయ్యాయి. 2000సంవత్సరంలో 52 కేసులు, 2001లో 55 కేసులు, 2002లో 29 కేసులు, 2003లో32 కేసులు, 2004లో ఇప్పటి వరకు మూడు కేసులు నమోదయ్యాయి. సింతెటిక్ మిల్క్ అంటే ఈ కెమికల్స్ కలపడం వల్ల తయారైన మిల్క్. అయితే పాలకు సంబంధించినంత వరకు పాలలో నీరు కలపడం కూడా శిక్షార్హమేనని మనందరికీ తెలుసు. మన రాష్ట్రంలో   కలెక్ట్ చేసుకున్న శాంపిల్స్‌లో సింతెటిక్  మిల్క్‌గా అడల్ట్రేషన్ చేసినట్లుగా ఇంతవరకు ఒక్కటి కూడా రాలేదు. కాని పేపర్లలో  వార్తలొచ్చాయి. ఆ వార్తలను బేస్ చేసుకొని ప్రభుత్వం పదే పదే కింద అధికారులకు  తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేయడం జరుగుతుంది.

అదేవిధంగా గౌరవ సభ్యులు రంగారెడ్డి గారు శాసన సభలో ఈ విషయాన్ని ప్రస్తావించిన దృష్ట్యా  ప్రభుత్వం వైపు నుంచి మరొకసారి ఇలాంటి విషయాలలో గట్టిగా నిఘా వేయమని, తప్పనిసరిగా తగు జాగ్రత్తలు తీసుకోమని కిది అధికారులకు ఆదేశాలివ్వడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

## గిరిజన ప్రాంత్రాలలో పి.డబ్ల్యు.ఎస్ పథకాలు

ప్రశ్న నెం.42(79-A)

సర్వశ్రీ దేముడు, గొడ్డేటి (చింతపల్లి), రవీంద్ర కుమార్, రమావత్(దేవరకొండ), వెంకటేశ్వర్లు, పాయం(బూర్గంపాడు), ఎల్. రాజారావు (పాడేరు)– గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ. ఏజన్సీ ప్రాంతాలలోని గ్రామాలకు రక్షిత త్రాగునీటిని సరఫరా చేసే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వం వద్ద ఉందా?

ఆ. విద్యుత్ సరఫరా లేని గ్రామాలకు గ్రావిటీ ద్వారా త్రాగునీటిని సరఫరా చేయడం జరుగుతుందా?

**ముఖ్యమంత్రి తరఫున సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి(శ్రీ డి ఎస్ రెడ్యా నాయక్)ః**

అ. అవునండీ.

ఆ. సాధ్యమైన చోట గ్రావిటీ ద్వారా నీటిని సరఫరా చేయడం జరుగుతుంది.

శ్రీ జి. దేముడుః అధ్యక్షా, నిన్ననే గిరిజన ప్రాంతాలలోవిష జ్వరాల గురించి మాట్లాడుకున్నాము. దానికీ, దీనికీ లింక్ వుంది అధ్యక్షా. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారి సర్వేలోనూ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారి సర్వేలోనూ తేలినదేమంటే కలుషితమైన నీరు త్రాగడం వల్లనే గిరిజనులు చనిపోతున్నారని. అధ్యక్షా, దురదృష్ట వశాత్తూఈ గిరిజన ప్రాంతాలలో రక్షిత మంచి నీటి సరఫరా ఇప్పటి వరకు కల్పించబడలేదు. నేను మీ ద్వారా మనవి చేసేదేమంటే మైదాన ప్రాంతాలలో గ్రామ పంచాయితీలంటే ఒకటో, రెండో లేదా మూడో గ్రామాలు లేదా ఊళ్లు కలిపి వుంటాయి. కాని ఏ జన్సీ ప్రాంతాలలో 20 నుంచి 40, 45 చిన్న చిన్న ఊళ్లుంటాయి. అలాంటి చిన్న చిన్న ఊళ్లలో కరెంట్ సరఫరా సక్రమంగా వుండదు. కాబట్టి అలాంటి చోట్ల గ్రావిటీ ద్వారా రక్షిత మంచినీరు సరఫరా చేసే అవకాశముందా? అదేవిధంగా ఇలాంటి చిన్న చిన్న గ్రామాల్లో వున్న నీటి వసతులకు, వాటర్ స్కీమ్స్‌కు అవసరమైన రిపేర్స్ చేసి వాటిని వుపయోగంలోకి తీసుకురావడానికి అవసరమైన నిధులను తక్షణమే రిలీజ్ చేయవలసిన అవసరముంది. ఎందుకంటే ఆ ప్రాంతాలలో కరెంట్ సరఫరా ఎప్పుడుంటుందో, ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి వుంది. కాబట్టి అలాంటి ప్రాంతాలలో నీటి సరఫరాకు ఆటంకం లేనివిధంగా తక్షణ చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఆర్. రవీంద్ర కుమార్ః అధ్యక్షా, ఈ రోజు గిరిజన ప్రాంతాలలో మంచినీటి సరఫరా విషయంలో చాలా తీవ్రమైన ఎద్దడి ఏర్పడిన విషయం అందరికీతెలిసిందే. ముఖ్యంగా గత మూడు సంవత్సరాలుగా కరువు రావడం వల్ల మా దేవరకొండ నియోజకవర్గంలోని చాలా గ్రామాల్లో నీటి ఎద్దడి చాలా తీవ్రంగా వుంది. మా నియోజకవర్గంలో మూడు మండలాలను కరువు మండలాలుగా ప్రకటించని కారణంగా ఆ గ్రామాలలో మంచినీటి సమస్య పరిష్కారం కొరకు ప్రతిపాదనలు పంపలేమని అధికారులు చెబుతున్నారు. అదేవిధంగా కరువు మండలాలుగా ప్రకటించిన గ్రామాలలోని మంచినీటి సమస్య పరిష్కారానికి పెద్ద మొత్తంలో నిధులు శాంక్షన్ చేయలేమనే విధంగా మాట్లాడుతున్నారు.అదేవిధంగాAKPR నుండి హైదరాబాదుకు మంచినీటి సరఫరా చేస్తున్న విషయంలో మా దేవరకొండ నుండే పైప్‌లైన్లు వెళ్తున్నాయి. అయినప్పటికీ మా నియోజకవర్గంలోని గ్రామాలకు మాత్రం నీటి సమస్య తీరడం లేదు. కాబట్టి మా నియోజకవర్గంలోని గ్రామాల మంచినీటి సమస్య పరిష్కారానికి అవసరమైన ప్రతిపాదనలు ప్రభుత్వం వద్ద ఏమైనా వున్నాయా? అదేవిధంగా మంచినీటి సరఫరాకు సంబంధించిన స్కీమ్స్ విషయంలో చిన్న చిన్న మేజర్ పంచాయితీలు వాటిని తగిన నిధులు లేకపోవడం వల్ల మెయిన్‌టైన్ చేయలేకపోతున్నాయి. అలాంటి వాటికి అవసరమైన నిధులు ఇచ్చి ఆ స్కీమ్స్‌ను సక్రమంగా ఇంప్లిమెంట్ చేయడానికి అవసరమయిన చర్యలు తీసుకోవాలని

కోరుతున్నాను. అదేవిధంగా కరువు మండలాలుగా ప్రకటించని గ్రామాలలో కూడా మంచినీటి సమస్య పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని కూడా కోరుతున్నాను.

శ్రీ పి. వెంకటేశ్వర్లు: అధ్యక్షా, మా ఖమ్మం జిల్లాలోని బూర్గంపాడు నియోజకవర్గం చాలా మారుమూల ప్రాంతంలో వున్న ఒకఏజన్సీ ప్రాంతం . అక్కడ గత మూడు సంవత్సరాలుగా తీవ్రమైన కరువు పరిస్థితులు ఏర్పడిన సందర్భంలో చాలా గ్రామాలలో కనీసం త్రాగడానికి కూడా నీరు దొరకని పరిస్థితి ఏర్పడింది. అక్కడ మంచినీటి సరఫరా కోసం వాటర్ ట్యాంకర్స్ ద్వారా సప్లయ్ చేస్తున్నపట్పటికీ ఇది కేవలం ఒక అలంకార ప్రాయంగా మిగిలిపోయింది తప్పితేఅవి గిరిజన ప్రజల అవసరాలకు ఏమాత్రం సరిపోవడం లేదు. ఎండా కాలం వచ్చిందంటే ప్రజలు వాగుల్లో, వంకల్లో మరియు చెలమల్లో దొరికే కలుషితమైన నీటిపైనే ఆధారపడవలసివస్తున్నది. అందువల్ల ఆయా గ్రామాల ప్రజలు మంచినీటి కొరకు ఎన్నో ఇబ్బందులను ఎదుర్కోవలసి వస్తున్నది.
ఉ.9.00

గత సంవత్సరం పెనుబాక మండలం, వెనులేటిపల్లి గిరిజన ఆశ్రమ పాఠశాలలో గిరిజన విద్యార్థులు అనేక మంది అనారోగ్యానికి గురయ్యారు. అందుబాటులో వైద్యం లేదు. అనేక మంది విద్యార్థులు చనిపోవడం జరిగింది. మంచినీటి సదుపాయం ఈనాటి వరకు గిరిజన గ్రామాలలో లేదు . కొన్ని కిలోమీటర్ల దూరం నడుచుకుంటూ వెళ్లి తెచ్చుకోవలసిన పరిస్థితి వుంది. గిరిజన సంక్షేమం కోసం ప్రతి సంవత్సరం బడ్జెటులో కోట్ల రూపాయలు కేటాయిస్తున్నారు కాని గిరిజనులకు మంచినీరు అందుబాటులో లేని పరిస్థితులు ఈరోజు చూస్తున్నాం . గిరిజన ప్రాంతాలలో వున్న ఈ మంచినీటి సమస్యను నివారించడానికి తాత్కాలిక చర్యలు కాకుండా శాశ్వత పరిష్కార మార్గాలు ఆలోచించి తగు చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్: ఈ విషయంపై చాలా మంది సభ్యులు చాలా ప్రశ్నలు అడుగుతున్నారు కాబట్టి సూటిగా అడగాలని కోరుతున్నాను.

శ్రీ ఎల్. రాజారావు: అధ్యక్షా, గిరిజన ప్రాంతాలలో తిండి కొరతతో బాటు మంచినీటి కొరత కూడా చాలా ఎక్కువగా వుంది. ఏ గ్రామానికి పోయినా మంచినీరు కావాలని అడుగుతున్నారు. మాకు తిండి సదుపాయం లేకున్నా కనీసం త్రాగునీటి సదుపాయమైనా కల్పించండి, ప్రభుత్వం ఈ పని కూడా చేయకపోతే ఎలా? ఎంఎల్ఏ లుగా మీరెందుకు? అని నిలదీస్తున్నారు. గత సంవత్సరం త్రాగునీటి సమస్య అధికంగా వుండడం వల్ల ఐటిడిఏ మీటింగులో ఈ విషయాన్ని ప్రస్తావించి పరిష్కారం చేయమని కోరితే, నిధులు లేవు, మంచినీటి సదుపాయం ఎక్కడ కల్పిస్తామన్నారు. ఐటిడిఏ ద్వారా డెవలప్‌మెంటల్ యాక్టివిటీస్ జరుగుతున్నాయి కాబట్టి ప్రత్యేక నిధులేవైనా ఐటిడిఏ కు కేటాయిస్తే తప్ప ఈ సమస్య పరిష్కారం కాదు. కావున గిరిజన ప్రాంతాల ప్రజలకు మంచినీటి సౌకర్యం కల్పించేందుకు ప్రత్యేకమైన నిధులు కేటాయించే ప్రతిపాదన ప్రభుత్వం దగ్గర వుందా? దయచేసి మంత్రిగారు తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి(ఖైరతాబాదు): అధ్యక్షా, ఈ ఫస్ట్ క్వశ్చన్ – ఏజన్సీ ప్రాంతాలలోని గ్రామాలకు రక్షిత త్రాగునీటిని అందించడానికి ప్రభుత్వం దగ్గర ఏదైనా ప్రతిపాదన వుందా? అని అడిగితే మంత్రిగారు సమాధానం చెబుతూ " అవునండీ " అన్నారు, ఎటువంటి ప్రతిపాదన వుందని అడుగుతున్నాను. అదే విధంగా సెంట్రల్ గవర్నమెంట్ ఫండ్స్ ఎంత వచ్చాయి, స్టేట్ గవర్నమెంట్ తరపున మీరెంత ప్రొవైడ్ చేస్తున్నారు? గతంలో ఆదిలాబాదు జిల్లాలో కలుషితమైన నీరు త్రాగడం వల్ల విష జ్వరాల బారిన పడి వేలాది మంది చనిపోవడం జరిగింది. ఆరోజు సంబంధిత మంత్రిగారు, మీరు, నేను అందరమూ కూడా ఆదిలాబాదు జిల్లాలో పర్యటించడం జరిగింది. సోనియాగాంధీగారు కూడా అక్కడికి వచ్చి బాధితులకు మందులు అందజేయడం జరిగింది. ఎక్కడైతే కరెంటు లేదో అక్కడ గ్రావిటీ ద్వారా త్రాగునీటిని సరఫరా చేస్తామన్నారు. గ్రావిటీ ద్వారా ఎలాగైనా నీళ్లు వస్తాయి

గాని ఈ విషయంలో ప్రభుత్వం ప్రత్యేకంగా ఏమైనా చర్యలు తీసుకుంటోందా? గిరిజన గ్రామాలలో బోర్‌వెల్స్ వేస్తారా? గత ప్రభుత్వ హయాంలో ఈ సమస్య వల్ల ఆదిలాబాదు జిల్లాలో ఎంతోమంది గిరిజనులు చనిపోయారు, ఈ విషయం మనకందరికీ తెలిసిందే. ఇప్పటికీ కూడా రోజూ పేపర్లలో చూస్తున్నాం, గిరిజన ప్రాంతాలలో కలుషితమైన నీరు త్రాగి జనం చనిపోతున్న విషయం పేపర్లలో రిపోర్ట్ అవుతోంది. కాబట్టి ఈ సమస్య శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోబోతున్నారో తెలియజేయాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ జలగం వెంకట్రావు(సత్తుపల్లి ): అధ్యక్షా, గత ప్రభుత్వం సత్తుపల్లి నియోజక వర్గంలోని కమ్మరిగూడెంలో దాదాపు రూ. 6 లక్షలు ఖర్చు పెట్టి ప్రొటెక్టెడ్ వాటర్ స్కీముకు సంబంధించి ఒక ట్యాంక్‌ను కట్టడం జరిగింది. కాని అది కేవలం మూడు రోజులు మాత్రమే పని చేసింది. కావున మళ్లీ అటువంటి సంఘటనలు జరగకుండా ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటుందో తెలియ జేయాలని కోరుతున్నాను .

శ్రీ కె. అచ్చన్నాయుడు (హరిశ్చంద్రాపురం): అధ్యక్షా, గిరిజన ప్రాంతాలలో మనం బోర్లు వేసినా, స్కీములు పెట్టినా అక్కడ వాటర్ దొరికేటటువంటి పరిస్థితి లేదు. మంత్రిగారిని మీద్వారా అడుగుతున్నాను, పూర్తిగా ఇంతవరకు బోర్లు లేనటువంటి గిరిజన గ్రామాలు ఈ రాష్ట్రంలో ఎన్ని వున్నాయి? ప్రతి గిరిజన గ్రామంలో కూడా బోరు వేసేటటువంటి ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వం వద్ద వుందా?

రెండవది – ఇది కొంచెం ముఖ్యమైన విషయం . పంచాయతీరాజ్ మినిస్టర్ హౌస్‌లో లేరు, సీనియర్ మంత్రులు సభలో వున్నారు కాబట్టి దీన్ని నోట్ చేసుకుని అమలు చేయవలసిన అవసరం వుంది. గిరిజన ప్రాంతాలలోగాని, ప్లెయిన్ ప్రాంతాలలో గాని అక్కడ వున్నటువంటి బోర్లను ప్రభుత్వం రిపేర్ చేయించేది. అయితే ఈరోజు వాటిని గ్రామ పంచాయతీలకు అప్పజెప్పడం వల్ల గ్రామ పంచాయతీల దగ్గర నిధులు లేకపోవడంతో రెండు, మూడు నెలలైనా సరే చెడిపోయిన ఒక్క బోరు కూడా మరమ్మత్తు అయ్యే పరిస్థితులు లేవు. దీని మూలంగా ప్రజలు మంచినీటి కోసం చాలా ఇబ్బందులు పడుతున్నారు. దయచేసి ప్రభుత్వం దీనిపై ఆలోచన చేసి మళ్లీ పాత పద్ధతిలో ( గతంలో ఈ బోర్లను ఆర్‌డబ్ల్యుఎస్ వాళ్లు రిపేర్ చేయడం జరిగేది) – గ్రామ పంచాయతీల నుంచి తప్పించి ఆర్‌డబ్ల్యుఎస్ ద్వారా ఈ బోర్లను వెంటనే మరమ్మత్తు చేస్తే తప్ప గిరిజన గ్రామాలలో మంచి నీటి సమస్య పరిష్కారం అయ్యే పరిస్థితి లేదు.

మూడవది – గతంలో మాజీ ప్రధాన మంత్రి వాజ్‌పాయ్ ఈ దేశంలో సుజలధార పథకాన్ని ప్రవేశపెట్టారు. ఆ పథకం గురించి చాలా మంది ప్రజలు ముందుకు వచ్చి గ్రామాలలో విరాళాలు సేకరించి చాలావరకు ప్రభుత్వానికి డబ్బులు కట్టడం జరిగింది. ఇక్కడ మీరు అధికారంలో వున్నారు, కేంద్రంలో కూడా మీ ప్రభుత్వమే అధికారంలో వుంది కాబట్టి ఈ సుజలధారపై ప్రత్యేకమైన దృష్టి పెడితే గ్రామాలలో మంచి నీటి సమస్య పరిష్కారం కావడానికి అవకాశం వుంది. దీనిపై తప్పకుండా ప్రత్యేక దృష్టి పెట్టాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఎ. గోవింద నాయక్(ఖానాపూర్): అధ్యక్షా, ఈ విషయానికి సంబంధించి గత చరిత్ర కూడా వుంది. స్వయంగా గిరిజన మంత్రిగారే సమాధానం చెబుతున్నారు కాబట్టి వారు గిరిజనుల బాధలు, ఆవేదనను వారు అర్థం చేసుకుంటారని అనుకుంటున్నాను. గిరిజన గ్రామాలలో ప్రజలు కనీసం రెండు, మూడు కిలోమీటర్ల దూరం నడిచిపోయి మంచినీటిని తెచ్చుకోవలసిన పరిస్థితులున్నాయి, వారు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యను దృష్టిలో పెట్టుకుని గతంలో ప్రభుత్వం చాలా చోట్ల గ్రామాలలో ట్యాంకులు నిర్మించడం జరిగింది. కాని దురదృష్టవశాత్తు కరెంటు లేక ఒక్క ట్యాంకు కూడా పని చేయక గిరిజనులు నీళ్లు పొందే పరిస్థితి లేదు. మళ్లీ అదే చెరువులు, అదే కుంటలు, వాగులలోని నీరును తెచ్చుకుని తాగుతున్నారు. వర్షాకా

లం వస్తోంది, పరిస్థితి సీరియస్‌గా వుంది, కలుషిత నీరు త్రాగి వేలమంది గిరిజనులు చనిపోతున్నారు. కోట్లు ఖర్చు చేసి కట్టిన ట్యాంకులను గ్రామ పంచాయితీలకు ఇవ్వడం వల్ల ఇబ్బందులు వస్తున్నాయి. మోటారు కాలిపోతే ఒక్క వెయ్యి రూపాయలు కూడా ఖర్చు పెట్టలేని పరిస్థితుల్లో గ్రామ పంచాయతీలున్నాయి. కాబట్టి గ్రామ పంచాయతీలు కాకుండా దీన్ని సంబంధిత డిపార్టుమెంటు ద్వారానే చేస్తే తప్ప సమస్య పరిష్కారం కాదు. తప్పకుండా ప్రభుత్వం దీనిపై స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ కరణం ధర్మశ్రీ (మాడుగుల): అధ్యక్షా, గతంలో ప్రభుత్వం వాళ్లు బోర్లు వేశారు గాని అవి కేవలం బోర్లుగానే మిగిలిపోయాయి. విశాఖపట్నం జిల్లా, మాడుగుల నియోజకవర్గంలో ఏజన్సీ ప్రాంతం అధికంగా వుంది, అనేక గిరిజన గ్రామాలున్నాయి. అక్కడ తాగు నీటి సమస్య తీవ్రంగా వుంది . కలుషితమైన నీరు తాగి గిరిజనులు విష జ్వరాల బారినపడి నానా అవస్థలు పడుతున్నారు. ఈ విషయంలో ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటోందో తెలియజేయాలని కోరుతున్నాను. సమస్య పరిష్కారం కోసం ఐటిడిఏ ను కలవమన్నారు, వాళ్లను కలిస్తే అనేక స్కీములు వున్నాయి, ప్రత్యేకించి మంచినీటికి నిధులు కేటాయించలేమన్నారు. ఆ ప్రాంతంలో 8 కిలోమీటర్ల దూరం నుంచి నీళ్లు తెచ్చుకోవలసిన పరిస్థితి వుంది, కావున ప్రభుత్వం ప్రత్యేకించి ఈ సమస్య పరిష్కారం కోసం ఏమైనా చేస్తే బాగుంటుంది, లేకపోతే గిరిజనులు భవిష్యత్తులో కూడా చాలా ఇబ్బందులు పడవలసి వుంటుందని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎస్. రాజయ్య(భద్రాచలం): అధ్యక్షా, గిరిజన ప్రాంతాలలో పరిశుభ్రమైన నీరు దొరకక ఈరోజు అనేక మంది గిరిజనులు జబ్బుల బారిన పడుతున్నారు. ముఖ్యంగా వాగులు, కుంటలు, చెలిమల్లోంచి కలుషితమైన నీరు తెచ్చుకుని తాగి చాలా మంది చనిపోతున్నారు. మా భద్రాచలం నియోజకవర్గం, వాజేడు మండలంలోని రాంపురంలో పరిశుభ్రమైన నీరు లభించక ముగ్గురు డయోరియా వ్యాధికి గురయ్యారు. గిరిజన ప్రాంతాలలో ప్రతి గ్రామానికి సుజలధార లేదా పైలట్ ప్రాజెక్టు ద్వారా రక్షిత మంచినీటి సౌకర్యం కల్పిస్తారా? ఈ విషయంలో ఏవిధమైన చర్యలు తీసుకుంటున్నారు? ఉన్నటువంటి గ్రామాలలో పైలట్ ప్రాజెక్టు ఎక్కడా కూడా పని చేయడం లేదు. ఈ విషయం గురించి నెలల తరబడి, సంవత్సరాల తరబడి అధికారులకు చెప్పినా వారికి చీమ కుట్టినట్లు కూడా లేదు. నిర్దిష్టమైన పథకాలు చేపట్టి గిరిజన గ్రామాలకు పరిశుభ్రమైన నీరు అందిస్తారా, లేదా? దయచేసి మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను.

ఉ.9.10

శ్రీ కె.రవి బాబు(శృంగవరపుకోట): విశాఖపట్నం జిల్లాలోని అరకు, అనంతగిరి మండలాలలో గత ఆదివారం అరకులో ఉన్న హాస్పిటల్‌ను ప్రత్యేకంగా వెళ్లి చూశాము. అక్కడ ఉన్న 20 మంది పేషెంట్లలో 19 మంది మలేరియా సోకి బాధ పడుతున్నారు. దానికి గల కారణాలేమిటని గ్రామాలకు వెళ్లి చూడడం జరిగింది. వారు త్రాగేనీరు వల్ల ఆ విధంగా జరుగుతుందని తేలింది. ఈ విషయం గురించి సభలో చర్చించడం మాత్రమే జరుగుతుంది. వారికి వచ్చే విష జ్వరాలు త్రాగునీరు వల్ల వస్తుంది. గిరిజన గ్రామాలలో మంచినీరు అందించడంలో ఫెయిల్ అయిందని గమనించవలసిందిగా తెలియచేస్తున్నాను. ఐటిడిఎకు నిధులు మంజూరు అవుతున్నా , మంచినీటి సౌకర్యం సక్రమంగా అమలు చేస్తే మంచి ఫలితాలు అందించడానికి అవకాశం ఉంటుంది. ఐటిడిఎలు అవినీతి నిలయాలుగా మారుతున్నాయి. ప్రభుత్వం ఐటిడిఎ ద్వారా సత్ఫలితాలు సాధించాలనే ఉద్దేశ్యంతో నెలకొల్పినా అవి సద్వినియోగం అవడం లేదు. రాబోయే కాలంలో వర్షా కాలం ప్రవేశించబోతుంది. దీనిపట్ల సరైన శ్రద్ధ వహించకపోతే ఏజన్సీ ప్రాంతాలలో 5న్న వారు విష జ్వరాల బారినపడి చనిపోయే పరిస్థితి ఉంది. వీటిని అరికట్టాలంటే సత్వరమే మంచినీటి సౌకర్యం కల్పించాలి. క్రింద ఉన్న గ్రామాలలో ఒక పంచాయితీకి ఒకటి, రెండు గ్రామాలున్నాయి. ఏజన్సీ ప్రాంతాలలో ఒక పంచాయితీకి 20 నుండి 40 గ్రామాలున్నాయి. చిన్న చిన్న గ్రామాలకు కూడా

మంచినీరు కల్పించే ప్రతిపాదన తీసుకోకపోతే రాబోయే కాలంలో  గిరిజనులు చాలా మంది విషజ్వరాల బారిన పడతారని తెలియచేస్తున్నాను.

శ్రీ  కె.పి. కొండారెడ్డి(మార్కాపూర్ ): ప్రకాశం జిల్లాలో మార్కాపూర్ నియోజక వర్గంలో  28 గిరిజన తండాలున్నాయి. పాలుట్ల గ్రామం శ్రీశైలం ఫారెస్ట్, నల్లమల ఫారెస్ట్‌లో  50 కి.మీ. దూరం ఉంది.  అక్కడ మూడువేల గిరిజనవాసాలున్నాయి.  వారికి మంచినీటి సౌకర్యం లేదు.  అందువల్ల పాలుట్లలో శాశ్వత మంచినీటి పథకం ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ సి.హెచ్.బాబు రమేష్(ఎల్లవరం ): తూర్పుగోదావరి జిల్లాలోని ఎల్లవరం నియోజక వర్గంలో  ఏజన్సీ ప్రాంతంలో సుమారు 670 గ్రామాలున్నాయి.  వాటిలో సగం గ్రామాలకు సరైన మంచినీటి సదుపాయం కల్పించారు.  అక్కడ బోర్సు వేయడం జరిగింది. బోర్లు  జనాభా ప్రాతిపదికన శాంక్షన్ చేస్తామన్నారు.  ఒక గ్రామంలో ఐదు జనావాసాలుంటాయి.  ఒక్కో జనావాసానికి ఫర్లాంగ్ దూరం ఉంటుంది.  జనాభా ప్రాదిపదికన కాకుండా ప్రాంతాన్ని దృష్టిలో  పెట్టుకొని  కనీసం పది లేక పదిహేను ఇళ్లు ఉన్నప్పటికి  చుట్టు ప్రక్క ప్రాంతాలలో  వారికి బోర్లు వేయకపోతే వారు నీళ్ల కోసం చాలా దూరం వెళ్లి తెచ్చుకోవలసి వస్తుంది.   చాలా గ్రామాలలో బోర్లు వేసినప్పుడు ఆ నీరు కలుషితంగా తయారౌతుంది. త్రాగడానికి ఉపయోగకరంగా ఉండడం లేదు.  ఆ గ్రామాలలో ఎక్కడ  బోరు వేసిన ఇటువంటి పరిస్థితే ఉంది.  కాబట్టి ప్రక్క గ్రామాలలో మంచినీటి  సదుపాయం గల ప్రాంతాన్ని తీసుకొని పైప్‌లైన్ ద్వారా ఆ గ్రామానికి నీటి సదుపాయం కల్పించాలని కోరుతున్నాను.

శ్రీ జె.రంగారెడ్డి(మిర్యాల గూడెం): మిర్యాల గూడెం నియోజక వర్గం పరిధిలో మటంపల్లి మండలంలో  మొత్తం గిరిజనులే ఉన్నారు.   వారు నాగార్జునసాగర్ డామ్ నిర్మాణ సమయంలో  నందికొండ ప్రాంతం నుండి వాళ్ల ఇళ్లు ఖాళీ చేసి అక్కడికి రిహాబిలిటేషన్ గురించి వెళ్లడం జరిగింది.  వారికి మంచినీటి సమస్య పరిష్కారం కావడం లేదు.  వారికి పనులు లేక త్రాగునీరు లేక  లాల్ తండాలో నలుగురు గిరిజనులు ఈ మధ్య కాలంలో చనిపోవడం జరిగింది.   అది కృష్ణా నదికి దగ్గరగా ఉంది. మటంపల్లి మండలాన్ని దృష్టిలో పెట్టుకొని మంచినీటి సౌకర్యం కల్పించాలని కోరుతున్నాను.

శ్రీ డి.ఎస్.రెడ్యానాయక్: రాష్ట్రంలోని ఏజన్సీ ప్రాంతాలలో ఉన్న గిరింజనులకు ఐటిడిఏ  మంచినీటి పథకం ద్వారా  బోరు ద్వారా కాని బావి ద్వారా కాని మంచినీటి పథకాన్ని అమలు  చేస్తున్నాము.  మైదాన ప్రాంతాలలో ఉన్న గిరిజనులకు పంచాయితీరాజ్ శాఖ చూస్తుంది.   మిగతా సభ్యులు చాలా విషయాలు చెప్పారు.  వాటిని దృష్టిలో పెట్టుకొని తప్పక చర్యలు తీసుకుంటాము.  రాష్ట్రంలో 11051 గిరిజన హామ్‌లెట్స్ ఉన్నాయి.  హామ్‌లెట్స్‌లో2757 బోర్లున్నాయి.  ఓపెన్ వెల్స్7714, మినీ ప్రొటెక్టెడ్ వాటర్ స్కీమ్స్ 1522, ప్రొటెక్టెడ్ వాటర్ స్కీమ్స్ 632 , నాట్ కవర్డ్ 489 ఉన్నాయి.  పి.జనార్థన్ రెడ్డిగారు  ఏ ప్రతిపాదన ఉందని అడిగారు?  నాట్ కవర్డ్ ఏరియాలో 356 మంచినీటి పథకాల కొరకు ప్రతిపాదనలు తయారు చేశాము.  వాటిని మొదలు పెట్టడానికి రు.21,47,36,000 లు కావాలి.   నాబార్డుకు పంపడం జరిగింది.   వారు డబ్బు మంజూరు చేసిన వెంటనే ఈ కార్యక్రమం చేయడానికి అవకాశం ఉంది.  గౌరవ సభ్యులు కొన్ని గ్రామాలున్నాయని అన్నారు.  స్పెసిఫిక్‌గా  వాటి మీద చర్య తీసుకోవడం జరుగుతుందని తెలియ చేస్తున్నాను.  అవకాశం ఉంటే గ్రావిటీ ద్వారా కూడా నీళ్లు ఇవ్వడానికి ప్రయత్నం చేస్తాము. గ్రావిటి ద్వారా రాష్ట్రంలో 38 గ్రామాలకు నీటి సరఫరా చేస్తున్నాము.  ఎక్కడైనా సమస్య ఉంటే జనరల్‌గా చెప్పకుండా  సభ్యులు వ్రాసి ఇచ్చినట్లయితే చర్య తీసుకుంటామని తెలియచేస్తున్నాను.

శ్రీ జి.దేముడు:  గౌరవ మంత్రిగారు సమాచారం చెప్పారు.  అధికారులు ఇచ్చిన సమాచారం తప్పులు తడకలుగా ఉంది. బోర్లు వేయడానికి అవకాశం  లేకుండా ఎత్తైన పర్వత ప్రాంతాల వారికి రూట్సు లేవు.  ఆ గ్రామాలకు  ఎలా వేస్తారు?  బోర్లు లేవు. పలు ప్రాంతాలలో గ్రావిటీ ద్వారా ఇవ్వగలరా?   చింతపల్లి నియోజక వర్గంలో  కొన్ని వందల గ్రామాలున్నాయని,  నీళ్లు లేని

గ్రామాలకు నీటి సౌకర్యం కలుగ చేయవలసిందిగా కోరుతున్నాను. నీటి సమస్య ఉన్న గ్రామాలకు ప్రత్యేక గ్రాంటు ఇచ్చి చేస్తారా? ఐటిడిఎ ద్వారా అంటే కామన్‌గా చేస్తున్నారు. నీటి సమస్య ఉన్న గ్రామాలకు ప్రత్యేక గ్రాంటు ఇచ్చి నీటి సమస్యను పరిష్కరిస్తారా? మైదాన ప్రాంతాలలో ఉన్న గ్రామాలకు ఐటిడిఎకు సంబంధం లేదు.

శ్రీ డి.ఎస్.రెడ్యానాయక్: దేముడుగారు జనరల్‌గా చెప్పడం కాదు. మీరు ఏ ఏ గ్రామాలలో లేదో స్పెసిఫిక్‌గా చెప్పండి. ఐ విల్ టేక్ యాక్షన్. తప్పనిసరిగా వాస్తవంగా బోరు లేకుండా, బావి లేకుండా ఉన్నాయా? వాటి పరిశీలిస్తాను. గౌరవ సభ్యులు అర్థం చేసుకోవాలి.

మిస్టర్ స్పీకర్: ఇన్ఫర్మేషన్ ఏదైనా ఉంటే పాస్ ఆన్ చేయండి. యాక్షన్ తీసుకుంటానని మంత్రిగారు చెప్పారు. క్వశ్చన్ అవర్‌లో పూర్తి సమాచారం రాదు.

శ్రీ పి.జనార్ధన్ రెడ్డి: సర్, గిరిజన ప్రాంతాలలో కలుషిత నీరు త్రాగి జనం చనిపోతున్నారు. మీరు రు.21 కోట్లు నాబార్డుకు రికమెండ్ చేశామన్నారు. యుద్ధ ప్రాతిపదికన చేయాలి . స్టేట్ గవర్నమెంట్ నుండి కాని, కేంద్రం నుండి కాని డబ్బులు తీసుకొని ఇమ్మీడియట్‌గా చేయాలి. నాబార్డు నుండి రావాలంటే చాలా టైమ్ పడుతుంది. అప్పటి వరకు జనం చావాలా? గత ప్రభుత్వంలోని నాయకులు చేశారని, మనం కూడా చేస్తామా? చెప్పండి.

ఉ 9.20

శ్రీ డి.యస్. రెడ్యా నాయక్ (సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి) : అధ్యక్షా, మన రాష్ట్రంలో వున్న గిరిజన హేబిటేషన్స్‌కి మంచినీటిని సరఫరా చేయాలంటే 104 కోట్ల రూపాయలు అవసరమవుతాయి. దానికి కూడా ఎస్టిమేట్ వేసి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాము. వాటిని ప్రభుత్వం పరిశీలిస్తుంది. నిధులు వచ్చిన వెంటనే అన్ని కార్యక్రమాలను మేము చేపడతాము. మొత్తం 104 కోట్ల రూపాయలకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. మొత్తం ట్రైబల్ హేబిటేషన్‌లో వున్న అన్ని గ్రామాలకు మంచినీటి వసతి కల్పించాలంటే 104 కోట్ల రూపాయలు కావాలి. దానికి కూడా ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపాము. వాస్తవంగా నీరు కలుషితం అవుతుందంటే అక్కడ స్థానికంగా వున్న గ్రామ పంచాయితీ గాని, ఒక వేళ బోర్‌వెల్ వుంటే చుట్టూ నీరు చేరి, బోర్‌వెల్‌లో నీరు పోయి కూడా కలుషితం అయ్యేందుకు అవకాశమున్నది. మంచినీటి సరఫరా లేకపోవడం ఒక్కటే కారణం కాదు. ఎన్నో కారణాలు వున్నాయి. గౌరవ సభ్యులు శ్రీ పి. జనార్ధనరెడ్డి గారు చెప్పిన విషయాలను దృష్టిలో వుంచుకొని, ప్రభుత్వం పరిశీలించి, సాధ్యమైనంత త్వరగా మంచినీటి సదుపాయాన్ని ఫేజ్‌డ్ మ్యానర్‌లో వచ్చే 5 సంవత్సరాలలో అన్ని గ్రామాలకు కల్పించడానికి తప్పనిసరిగా మేము చర్యలు తీసుకుంటాము. ప్రభుత్వం అన్ని ప్రాంతాలకు మంచినీటి సౌకర్యం ఇవ్వడానికి కట్టుబడి వుంది. ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి, డాక్టర్ వై.యస్. రాజశేఖర్ రెడ్డి గారితో కలిసి మొన్నీమధ్య వరంగల్‌కు వెళ్లినప్పుడుగాని, ఇతర ప్రాంతాలకు వెళ్లినప్పుడు గాని త్రాగునీరు, సాగునీరుకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పి ఖచ్చితమైన ఆదేశాలు ఇస్తున్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 44,45 రోజులు మాత్రమే అయింది. మేము తప్పక చర్యలు తీసుకుంటామని మనవి చేస్తున్నాను. ఈ విషయాన్ని గౌరవ సభ్యులు అర్థం చేసుకోవాలి.

MR. SPEAKER : Question No.43(288) postponed at the request of the Member. Now, Question No.93.

## హైద్రాబాదులో సుప్రీంకోర్టు బెంచ్‌ను ఏర్పాటు చేయుట

ప్రశ్న నెం.44(93)

శ్రీ శ్రీరాములు కొమిరెడ్డి (మెట్‌పల్లి)- గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

ఎ) హైదరాబాదులో '' సుప్రీం కోర్టు '' బెంచ్‌ను ఏర్పాటు చేసే ప్రతిపాదన చాలా కాలంగా పెండింగ్‌లో వున్న విషయం వాస్తవమేనా?

బి) అయితే, దీనిని హైదరాబాదులో ఎప్పుడు ఏర్పాటు చేస్తారు?

**ముఖ్యమంత్రిగారి తరపున దేవాదాయశాఖ మంత్రి (శ్రీ ఎం. సత్యనారాయణ రావు) ః**

ఎ) లేదండీ.

బి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ కొమిరెడ్డి శ్రీరాములు ః అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైన విషయం. ఈ రాష్ట్రం దక్షిణ భారతదేశానికి సంబంధించినది. సత్యనారాయణ గారు గతంలో సుప్రీం కోర్టులో ప్రాక్టీసు చేశారు. వారు ప్యానెల్-ఏ వకీలుగా వున్నారు. అంటే ప్రస్తుతం వున్న మంత్రిగారి కంటె ఎక్కువ స్థాయిలో వున్నారు. వారు గతంలో హైదరాబాదులో సుప్రీంకోర్టు బెంచ్ పెట్టాలని అడగడం జరిగింది. మంత్రిగారు మొదటి ప్రశ్నకు లేదండీ అని, రెండవ ప్రశ్నకు ఉత్పన్నం కాదని సమాధానమిచ్చారు. గౌరవ ప్రతిపక్ష నాయకుడు గతంలో ముఖ్యమంత్రిగా వున్నప్పుడు హైదరాబాదులో సుప్రీం కోర్టు బెంచ్ కావాలని రిక్వెస్ట్ చేశారు. 30 ఏప్రియల్, 2001న అప్పటి న్యాయాధీశుడు జస్టిస్ ఆనంద్ గారితో మాట్లాడితే వారు ఢిల్లీలో తప్ప ఎక్కడా సుప్రీం కోర్టు బెంచ్ పెట్టమనే నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఆనాటి నిర్ణయాన్ని ఇప్పుడు మార్చమని అడగవలసిన అవసరముంది. దక్షిణ భారతదేశం నుండి ఢిల్లీకి వెళ్లి సుప్రీం కోర్టులో ప్రాక్టీసు చేసే లాయర్లకుగాని, ఇక్కడ వున్న లిటిగెంట్ పబ్లిక్ గాని, ప్రభుత్వం గాని ప్రపంచవ్యాప్తంగా మొబైల్ కోర్టులు వున్న పరిస్థితిలు వున్నప్పుడు ఇక్కడ సుప్రీం కోర్టు బెంచ్ వుండకూడదనే భావనను మనం సరిచేయాలి. సుప్రీం కోర్టు బెంచ్ హైదరాబాదులో తప్పనిసరిగా రావాలనే విషయంపై ప్రభుత్వం మరియు ఈ శాసన సభ కూడా ఒక నిర్ణయం తీసుకోవాలి. ఈ విషయమై అందరు నాయకులు కూర్చొని ఒక నిర్ణయం తీసుకోవాలి. మరలా ఒకసారి సుప్రీం కోర్టును, రాష్ట్రపతిని, కేంద్ర ప్రభుత్వాన్ని అడిగి సుప్రీం కోర్టు బెంచ్‌ను హైదరాబాదులో ఏర్పాటు చేసేందుకు ఏదైనా ప్రయత్నం చేస్తున్నారా అని ప్రశ్నిస్తున్నాను.

రెండవ విషయం సుప్రీం కోర్టు జడ్జీల సంఖ్యను పోల్చితే పక్కనే వున్న ఒరిస్సా, కర్నాటక రాష్ట్రాల జడ్జీల సంఖ్య కంటె తక్కువగా వుంది. దానికి సంబంధించి ఏదైనా ప్రయత్నం చేస్తున్నారా అని అడుగుతున్నాను.

మూడవ విషయం ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టులో 11 జడ్జీల పోస్టులు ఖాళీగా వున్నాయి. మూడు, నాలుగు రోజులలో మరొక రెండు జడ్జీల పోస్టులు ఖాళీ అవుతాయి. ఇంతమంది జడ్జీల పదవులు ఖాళీగా వున్నప్పుడు సత్వరం న్యాయం జరుగుతుందనే

నమ్మకం తక్కువవుతుంది. కాబట్టి జడ్జీల పోస్టులను త్వరగా భర్తీ చేసేందుకు ప్రభుత్వం ఏమైనా చర్యలు తీసుకుంటుందా అని తమరి ద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను.

అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి గారు, బార్ కౌన్సిల్ ఛైర్మన్ శ్రీ రాజేంద్రరెడ్డి గారు కూడా సుప్రీం కోర్టు బెంచ్ హైదరాబాదుకు రావాలని చాలా కాలం నుండి అడుగుతున్నారు. కనుక దానిమీద కూడా ప్రభుత్వం స్పందించవలసిందిగా తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఈ ప్రభుత్వాన్ని ముఖ్యంగా రాజశేఖర్ రెడ్డి గారిని, కరీంనగర్ మంత్రిగారిని, దేవాదాయ శాఖ మంత్రి గారిని ఒక్క విషయంలో అభినందిస్తున్నాను. కరీంనగర్‌లో వున్న సెషన్స్ కోర్టును జగిత్యాలకు తీసుకొని వచ్చి 18వ తేదీనాడు ప్రారంభోత్సవం చేస్తున్నారు.

అధ్యక్షా, చివరిగా మంత్రిగారిని తమరి ద్వారా అడుగుతున్నదేమంటే ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు భవనాలను చూసినట్లయితే లోయర్ కోర్టులో ముఖ్యంగా మున్సిఫ్ కోర్టులో, సెషన్స్ కోర్టుల భవనాలు పరిస్థితి చాలా దయనీయంగా వుంది. ఈ కోర్టు భవనాలలో కూర్చోడానికి వీలు లేదు. వాటి సీలింగ్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సరిగా లేదు. కనుక ఆ భవనాలను బాగుచేయాలని తమరి ద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను.

శ్రీ దేవినేని రాజశేఖర్ (కంకిపాడు)ః అధ్యక్షా, గౌరవసభ్యులు సుప్రీం కోర్టు బెంచ్‌ను హైదరాబాదులో ఏర్పాటుచేయమని ఏవిధంగా అడుగుతున్నారో, అదే విధంగా కోస్తా జిల్లాలలోని లాయర్లు ఆందోళన చేసినప్పుడు గతంలో ముఖ్యమంత్రులుగా వున్న విజయభాస్కరరెడ్డి గారు గాని, యన్.టి. రామారావు గారు గాని హైకోర్టు బెంచ్‌ని విజయవాడ, గుంటూరులలో ఏర్పాటు చేస్తామని వారు ప్రామిస్ చేయడం జరిగింది. వాటి గురించి కూడా ఏమైనా ఆలోచిస్తారని మీద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ యన్. దివాకర్‌రావు (లక్సెట్టిపేట) ః అధ్యక్షా, మంచిర్యాలలో మున్సిఫ్ మాజిస్ట్రేట్ కోర్టు కావాలని చాలాసార్లు గతంలో రిప్రజెంట్ చేయడం జరిగింది. అక్కడ ఊట్కూరులో మొబైల్ కోర్టు వుంది. అక్కడ కేసులు లేనందున దానిని మండలానికి సత్వరమే షిఫ్ట్ చేస్తే బాగుంటుందని మీద్వారా మంత్రిగారి దృష్టికి తీసుకుపోతున్నాను.

శ్రీ డి. శ్రీనివాసరావు (చెన్నూరు)ః అధ్యక్షా, వరంగల్ జిల్లాలోని చెన్నూరు నియోజకవర్గములోని తొర్రూరు గ్రామంలో మున్సిఫ్ మాజిస్ట్రేట్ కోర్టు లేనందున ములుగు నుండి మాదగ్గరకు షిఫ్ట్ చేయడానికి గత ప్రభుత్వం ప్రతిపాదనలు పంపింది. వాటిని పూర్తి స్థాయిలో చేసి, కోర్టును ములుగు నుండి తొర్రూరుకి షిఫ్ట్ చేయాలని మీద్వారా సభకు, ప్రభుత్వానికి విన్నవించుకుంటున్నాను.

శ్రీ యనమల రామకృష్ణుడు(తుని) ః అధ్యక్షా, సుప్రీం కోర్టు బెంచ్ హైదరాబాదులో పెట్టాలని చాలాకాలం నుండి డిమాండ్ వుంది కాని దానిని కేంద్ర ప్రభుత్వం చేయలేదు. ఉత్తర భారతదేశంలో పెట్టినా, మన దగ్గర పెట్టలేదు. రాష్ట్రంలోనూ, కేంద్రంలోనూ కాంగ్రెస్ పార్టీనే ప్రభుత్వంలో వుంది కాబట్టి శాసనసభ ద్వారా ఒక తీర్మానం చెయ్యాలి. ఆ తీర్మానానికి మేమంతా కూడా మద్దతునిస్తాము. కాబట్టి సుప్రీం కోర్టు బెంచ్ హైదరాబాదులో పెట్టేటట్లుగా ఒక తీర్మానం చేస్తే బాగుంటుందని నా సూచన.

శ్రీ ఆర్. దామోదర్ రెడ్డి (తుంగతుర్తి): స్పీకర్ సర్, దక్షిణ భారతదేశంలో ఎప్పటినుండో కలలు కంటూ వున్నాము. హైదరాబాదులో సుప్రీం కోర్టు బెంచ్ పెట్టాలని ఎన్నోసార్లు మనం ప్రతిపాదించడం జరిగింది. ఆ ప్రతిపాదనలను మాత్రం గత ప్రభుత్వం చేయలేకపోయింది. న్యాయస్థానాలు అందుబాటులో వుండాలని ప్రతి ఒక్కరి ఉద్దేశ్యం. మొన్న నల్గొండ అడిషనల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి కోర్టును సూర్యాపేటకు తరలించాలని చెప్పి జీవో ఇచ్చారు.

ఉ.9.30

అధ్యక్షా, బెంచెస్ శాంక్షన్ చేయాలని మనవి చేస్తున్నాను. అదే విధంగా చేస్తారా, లేదా! తెలపాలని మనవి చేస్తున్నాను. మునిసిఫ్ మెజిస్ట్రేట్ కోర్టు తుంగతుర్తికి శాంక్షన్ అయ్యింది. అయితే, అక్కడ ఉద్యోగస్తులు లేరని ఆలస్యం చేస్తున్నారు. కాబట్టి వెంటనే సూర్యాపేట నుండి తుంగతుర్తికి మునిసిఫ్ కోర్టును తరలించవలసిందిగా మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

అధ్యక్షా, భారతదేశంలో కొన్ని రాష్ట్రాలలో హైకోర్ట్ బెంచెస్ వేరే చోట్ల ఏర్పాటు చేయడం జరిగింది. ఉత్తరప్రదేశ్‌లో అల్హాబాద్‌లో ఉంటే లక్నోలో పెట్టారు. మహరాష్ట్రలో బాంబేలో ఉంటే రెండు చోట్ల పెట్టారు, ఔరంగబాద్‌లో ఉంది, నాగ్‌పూర్‌లో ఉంది. అట్లాగే, తమిళనాడులో చెన్నైలో పనిచేస్తుంటే కొత్తగా మథురైలో పెట్టడం జరిగింది. మన రాష్ట్రంలో కూడా హైదరాబాద్ హెడ్‌క్వార్టర్స్‌లో హైకోర్ట్ పనిచేస్తుంది. తరువాత గుంటూరు, విజయవాడలో హైకోర్టు బెంచ్‌లను ఏర్పాటు చేయాలని చాలా కాలంగా కోస్తా జిల్లాలో ఉన్నటువంటి న్యాయవాదులు ఉద్యమం చేయడం జరిగింది.

అధ్యక్షా, తప్పనిసరిగా గుంటూరు విజయవాడ మధ్యలో హైకోర్ట్ బెంచ్ ఏర్పాటుచేసే ప్రతిపాదన ఏమైనా చేస్తారా? చాలా కాలంగా నర్సరావు పేట, తెనాలిలో జిల్లా కోర్టు బెంచీలు పెట్టాలని కోరుతున్నారు. గుంటూరులో 14 జిల్లా కోర్టులు పనిచేస్తున్నాయి. కాబట్టి తెనాలి, నర్సరావు పేటలో కూడా జిల్లా కోర్టులు ఏర్పాటుచేయాలని తమరి ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ ఎన్. సుబ్రహ్మణ్యం(సూళ్లూరుపేట): అధ్యక్షా, నెల్లూరు జిల్లాలోని సూళ్లూరుపేట నియోజక వర్గంలో నాయుడిపేటలో గతంలో కోర్టు మంజూరు అయ్యింది. దానిని రాజకీయ కారణాల వల్ల గూడూరు నియోజక వర్గానికి తీసుకెళ్లారు. నాయుడిపేటలో కోర్టు పెడితే అటు వెంకటగిరి నియోజకవర్గంలోని మండలాలకు ఇటు సూళ్లూరుపేట నియోజక వర్గ మండలాలకు చాలా ఉపయోగపడుతుంది. కాబట్టి, నాయుడిపేటలో ఒక మునిసిఫ్ కోర్టును ఏర్పాటుచేయవలసిందిగా మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య(నక్రెకల్): అధ్యక్షా, ఇది చాలా మంది ప్రశ్న. దయచేసి మంత్రి గారు ఈ ప్రశ్నకు సూటిగా జవాబు చెప్పాలని కోరుతున్నాను. ఏ.పి. భవన్‌కి ఇక్కడి నుండి పబ్లిక్ అకౌంట్స్ కమిటీ రెవ్యూకి వెళ్లినప్పుడు సుప్రీం కోర్టు కేసులు ఎక్కడ ఉన్నాయో తెలిసే పరిస్థితి లేదు. సంవత్సరాల తరబడి ఉత్తరప్రత్యుత్తరాలు లేవు. ఎక్కడ ఉన్నాయో అర్థం కావడం లేదు. ఒక్క విషయం తమరి ద్వారా మనవి చేసేదేమిటంటే, జస్టిస్ డిలెయిడ్ జస్టిస్ డినయిడ్ - అందుకని సుప్రీం కోర్టు ఒకే దగ్గర కేంద్రీకృతమై నార్త్ ఇండియాలో ఉన్న తరువాత ఇంకొక దగ్గర లేకపోవడం అంటే........ అసలు సుప్రీం కోర్టుకు వెళ్లాలంటే వెళ్లలేని పరిస్థితి ఉంది. అయినా కేసులో కన్విక్షన్‌ని బట్టి కనీసం అపీల్‌కి వెళ్లాలంటే వెళ్లలేని పరిస్థితి ఉంది. సామాన్యుడికి న్యాయం అందుబాటులోకి తేవాలి. ఇది మన ఉద్దేశ్యం. మనం గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకి మనకు బెంచ్ కావాలని చెప్పడం కోసం ఒక రిసల్యూషన్ మూవ్ చేయడంలో తప్పు లేదని నా అభిప్రాయం. ఈ సుప్రీం కోర్ట్ న్యాయాన్ని అందించడానికి సామాన్య మానవునికి అందుబాటులోకి తీసుకురావడానికి సరైన ప్రశ్న. సరైన అవకాశం.

శ్రీ సిహెచ్. అయ్యన్నపాత్రుడు (నర్సీపట్నం): అధ్యక్షా, సూప్రీంకోర్ట్ బెంచ్ హైదరాబాదులో చాలా అవసరం. తరువాత విశాఖపట్నంలో కూడా అవసరమని చెబుతున్నాను. కారణం ఏమిటంటే, విజయవాడ నుండి హైదరాబాదుకు ఆయిదు గంటల ప్రయాణం. అదే విశాఖపట్నంలో ఏర్పాటుచేస్తే ఆ ప్రాంతానికి ఉపయోగపడుతుందని కాబట్టి ఒక రిసల్యూషన్ పాస్ చేయాలని మనవి చేస్తున్నాను.

శ్రీ షేక్ నాసర్ వలీ(విజయవాడ – పడమర): అధ్యక్షా, గతంలో కోస్తా జిల్లాల నుండి, విజయవాడ, మంగళగిరి ప్రాంతాలలో హైకోర్ట్ బెంచ్‌ని ఏర్పాటుచేయాలని ఆనాడు పెద్ద ఎత్తున చర్చకు వచ్చింది. అయినా, దాని మీద ఎలాంటి చర్చలు జరగలేదు. దానివల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయి, అనేక కేసులు పెండింగులో ఉన్నాయి. కాబట్టి గుంటూరు, మంగళగిరి ఏరియాస్‌లో హైకోర్టు బెంచిని ఏర్పాటు చేయవలసిన అవసరం ఉందని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ యం. సత్యనారాయణ రావు: అధ్యక్షా, కొమిరెడ్డి రాములు గారు మంచి ప్రశ్న వేసారు. వారు ప్రస్తావించినట్లుగా నేను దాదాపు మూడు సంవత్సరాలు అంటే 1985 నుండి 1988 వరకు సుప్రీం కోర్టులో సీనియర్ కౌన్సిల్ ఫర్ గవర్నమెంట్ అఫ్ ఇండియాగా నేను ఉన్న సంధర్భంలో సౌత్ ఇండియాలో మా అడ్వొకేట్స్ సీనియర్ కౌన్సిల్స్ అందరితో కూడా ప్రస్తావించగా చాలా కష్టమవుతుందని అన్నారు. కేరళ నుండి వారు రావడానికి ఎంతో ఇబ్బంది అవుతుంది. ఆ విషయం స్వయంగా నాకు తెలుసు. అయినా మనం కోరాలి. సుప్రీం కోర్ట్ బెంచ్ ఒకటి సౌత్‌లో పెడితే ప్రత్యేకంగా హైదరాబాద్‌లో పెట్టాలని కోరారు. అందులో నేను ఒకడిని. బార్ అసోసియేషన్‌లో కూడా మూవ్ చేయడం జరిగింది. మన ఎఫర్ట్ వల్ల బార్ కౌన్సిల్ వాళ్లు ఒక రిసల్యూషన్ పాస్ చేశారు. బార్ కౌన్సిల్ మరియు ఇతర అసోసియేషన్లు ఒత్తిడి చేసారు. I must compliment the previous Government. మంచి పని చేస్తే మంచిదని అంటున్నాను. 2001లో చంద్రబాబు నాయుడు గారు సుప్రీంకోర్ట్ బెంచ్ తప్పకుండా ఇవ్వాలని కోరారు. అప్పటి లా మినిస్టరు గారు కూడా దీనిని రికమండ్ చేసారు. పార్లమెంట్ మెంబర్‌గా ఉన్నప్పుడు పార్లమెంట్ స్టాండింగ్ కమిటీలో రిసల్యూషన్ పాస్ చేయమని సుప్రీంకోర్టును రిక్వస్ట్ చేసాను. అయితే సుప్రీం కోర్ట్ జడ్జిమెంట్ ఒక ఛీఫ్ జస్టీసే కాకుండా దీనిని ఫుల్ బెంచ్‌గా డిసైడ్ చేసి అన్నీ పరిశీలించి వారు నిర్ణయానికి వచ్చారు. అది పాసిబుల్ కాదని వారు అన్నారు. ఢిల్లీ నుండి ఇతర ప్రాంతాలలో ఎక్కడా బెంచ్ పెట్టవద్దని not only Chief Justice ఫుల్ బెంచ్ కూర్చొని నిర్ణయం తీసుకోవడం జరిగింది. చాలా ఎఫర్ట్స్ పెట్టాము. బార్ కౌన్సిల్ వాళ్లు చేసారు, ఇక్కడ గవర్నమెంట్ వారు కూడా పంపారు, లా మినిస్టరు గారు కూడా ప్రయత్నం చేసారు. అన్నీ జరిగినప్పటికీ వాళ్లు ఎక్కడా కూడా బెంచ్ పెట్ట వద్దనే అభిప్రాయానికి వచ్చారు. రామకృష్ణుడు గారు చెప్పినట్లుగా నేను ఒకసారి దీనికోసం బాగా రెవ్యూ చేస్తాను. ఇక్కడ రిసల్యూషన్ పాస్ చేయడానికి ఎటువంటి అభ్యంతరం లేదని నేను మనవి చేస్తున్నాను. నేను సెంట్రల్ గవర్నమెంట్‌తో కూడా మాట్లాడి, అక్కడి లా మినిస్టర్ నాకు మిత్రుడే కాబట్టి అతనికి కూడా చెప్పి మళ్లీ రిఫర్ చేస్తాను. సుప్రీం కోర్టులో మళ్లీ ఒకసారి మూవ్ చేస్తానని మనవి చేస్తున్నాను. ఇంతవరకు I am with you దానికి వెనుకాముందు లేదు. ఇంకొక విషయం ఏమిటంటే, చాలా మంది సభ్యులు హైకోర్ట్ బెంచిని గుంటూరులో కావాలని అన్నారు. ఇది ఎప్పటినుండో జరుగుతుంది. ఈ ప్రశ్నకు సంబంధించినది కాకపోయినప్పటికి it is a suggestion for action. ఎం.ఎల్.ఏలు ఎవరైతే రెయిజ్ చేశారో, definitely they are good suggestions. ఇక్కడ ఇది రిలేటెడ్ క్వశ్చన్ కాదు . రిలేటెడ్ క్వశ్చన్ ఏమిటంటే, సుప్రీం కోర్ట్ బెంచ్ విషయం . అయినా, I am with the Hon'ble Members. కాబట్టి దీనికొరకు కూడా ఆలోచిస్తాము. ఇక్కడ తీర్మానం చేసి మళ్లీ ఒకసారి ఛీఫ్ జస్టీస్‌కి , సెంట్రల్ గవర్నమెంట్‌కి పంపిస్తాము. దీనిక సభ్యులందరూ సహకరించాలని కోరుతున్నాను.

SRI K. RAMULU: I am thankful to the Government and Sri Satyanarayana Rao garu for accepting a resolution. అన్ని పొలిటికల్ పార్టీలు కూడా రిసల్యూషన్ పెడతామని చెప్పారు, మంత్రి గారు కూడా అంగీకరించారు. సుప్రీంకోర్ట్‌లో స్వయంగా సీనియర్ న్యాయవాదిగా తనే రిసల్యూషన్ పెడుతున్నందుకు సంతోషిస్తున్నాను. కేవలం

it is a sort of neutral resolution. 1950లో ఇక్కడ సుప్రీంకోర్ట్ బెంచ్ హోల్డ్ చేసింది. మొట్టమొదటి సారిగా, ఏదైతే సుప్రీంకోర్ట్ బెంచ్‌ని హైదరాబాదులో హోల్డ్ చేశారో, చాలా దూరమైనందున ఇక్కడ నుండి అక్కడికి వెళ్లిందని చెప్పడం జరిగింది. మళ్లీ ఒకసారి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ రిసల్యూషన్ పాస్ చేయాలని కోరుతున్నాను.
ఉ.9.40

శ్రీ దేవినేని రాజశేఖర్(కంకిపాడు)ః సుప్రిం కోర్టు విషయంలో మంత్రిగారు చెప్పిన సమాధానానికి ధన్యవాదాలు. హైకోర్టు బెంచ్‌కి సంబంధించి కూడా విజయభాస్కర రెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉండగా, ఎన్.టి. రామారావుగారు ముఖ్యమంత్రిగా ఉండగా రెండు సార్లు కోస్తా జిల్లా లాయర్లు హైకోర్టు బెంచ్ కావాలని ఉద్యమాలు చేశారు. ఆ రోజులలో విజయభాస్కర రెడ్డి గారు, రామారావుగారు ఇద్దరూ కూడా ప్రామిస్ చేశారు. ప్రయత్నం చేస్తాము, తప్పకుండా అసెంబ్లీ నుంచి రెజల్యూషన్ పెడతాము అన్నారు. నేను అడిగేది ఆ ఇద్దరు ముఖ్యమంత్రులు ప్రామిస్ చేశారు కనుక ఆ ఆలోచన ఉందా? ఉంటే తీర్మానం ద్వారా దీనిలో కలిపితే బాగుంటుంది.

మిస్టర్ స్పీకర్ః మంత్రిగారూ రెజల్యూషన్ ఎప్పుడు మూవ్ చేస్తారు?

శ్రీ ఎం. సత్యనారాయణ రావుః అధ్యక్షా, చాలా రోజుల నుంచీ ఈ వ్యవహారం జరుగుతోంది. గుంటూరులో హైకోర్టు బెంచ్ కావాలని నేను ఉండగానూ, తరువాత నేను ఢిల్లీ వెళ్లే వరకూ కూడా జరిగింది. తప్పకుండా పరిశీలిస్తాము. సుప్రిం కోర్టు బెంచ్ విషయంలో మనం అనుకున్నట్లు, దీని విషయంలో కూడా మనమంతా ఆలోచించి తీర్మానం చెయ్యవచ్చును. నాకు అభ్యంతరం లేదు.

మిస్టర్ స్పీకర్ః రెజల్యూషన్ మూవ్ చెయ్యాలనుకుంటున్నారా? ఎప్పుడు మూవ్ చేస్తారు?

శ్రీ ఎం. సత్యనారాయణ రావుః ఆలోచిస్తాము. ఇది ఇంపార్టెంట్ క్వశ్చన్ కనుక ఆల్ పార్టీ మీటింగ్ పెట్టండి. ముఖ్యమంత్రిగారిని కూడా పిలిచి, మీరు కూర్చుని నిర్ణయిస్తే, తీర్మానం చేసుకోవచ్చు. తప్పకుండా చెయ్యవలసిందే.

మిస్టర్ స్పీకర్ః రెజల్యూషన్ మూవ్ చెయ్యడానికి గవర్నమెంట్ ఒప్పుకుంది. రెజల్యూషన్ మూవ్ చెయ్యడానికి ముందు అందరినీ కన్సల్ట్ చేసి, డ్రాఫ్ట్ తయారు చేసి, రెజల్యూషన్ మూవ్ చేద్దాము.

శ్రీ ఎం.ఎ. గఫూర్ః మంత్రి గారు హైకోర్టు విషయంలో ఒక కామెంట్ చేశారు. గుంటూరులో పెడితే బాగుంటుందని అన్నారు. కానీ ప్రాబ్లమ్ ఏమంటే, ఇంతకు ముందు రోజులలో కర్నూలులో పెట్టాలని యాజిటేషన్ వచ్చింది. కాబట్టి మీరు ....

( ఇంటరప్షన్స్)

ఒక ప్రాంతమనే అభిప్రాయంతోకాకుండా, ఎక్కడెక్కడ అవసరాలున్నాయో చూసిన తరువాత నిర్ణయం తీసుకుంటే బాగుంటుంది. లేకపోతే ఆయా ప్రాంతాల వారు తమ వాయిస్‌ను వినిపించలేదనే ఆరోపణ మా మీద వస్తుంది. మంత్రిగారు గమనించాలి.

శ్రీ ఎం. సత్యనారాయణ రావుః అధ్యక్షా, ఆల్ పార్టీ మీటింగ్ పిలవండి. మీ వద్దనే చర్చించవచ్చు. ముఖ్యమంత్రిగారు ఢిల్లీకి వెళ్లారు కనుక వారు వచ్చిన తరువాత పెట్టండి. అన్ని విషయాలు మాట్లాడుకుందాము. కర్నూలు, గుంటూరు అని కాదు.

( ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్ః మంత్రిగారు క్లియర్‌గా చెప్పారు. No more discussion.

శ్రీ కె. రాములుః ఈ రెజల్యూషన్ ఈ బడ్జెట్ సెషన్‌లోగా మూవ్ చేస్తారా?

MR. SPEAKER: Yes. We will decide on the resolution. As I told you, I will take every body's opinion and move the resolution.

**Question No. 121 ( 45) is postponed at the request of the Member.** Question No. 207 (46). It is now 9.30 a.m., and now onwards I will allow only single supplementaries.

శ్రీ కె. సుబ్బారాయుడుః ఇది చాలా ముఖ్యమైన ప్రశ్న. 6 జిల్లాలలో 34 లక్షల ఎకరాలకు సంబంధించినది. తెలంగాణా, ఇతర ప్రాంతాలు కూడా ఉన్నాయి. సింగిల్ సప్లిమెంటరీ కాకుండా ఇవ్వండి.

MR. SPEAKER; I will postpone the question.

శ్రీ కె. సుబ్బారాయుడుః ఈ సెషన్‌లోనే రావాలి.

శ్రీ పొన్నాల లక్ష్మయ్యః నేనయితే రెడీగానే ఉన్నాను. సభ్యుని కోరిక మీద వాయిదాకు ఒ.కె.

MR. SPEAKER: O**.k., Question No.207 (46) is postponed.** Question No.295.

## విశాఖపట్నంలో హై-టెక్ సిటి నిర్మాణం

ప్రశ్న నెం. 47 (295)

సర్వశ్రీ గాదె వెంకట రెడ్డి(బాపట్ల), ఎస్. రంగరాజు(విశాఖపట్నం - II), టి. గురుమూర్తి రెడ్డి(పెందుర్తి) , డి.ఎల్. రవీంద్రా రెడ్డి(మైదుకూరు),కె. పెదకొండా రెడ్డి (మార్కాపూర్)- గౌరవనీయులైన మునిసిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారాః

అ) విశాఖపట్నం, సిరిపురం జంక్షన్ వద్ద వున్న వియండిఎకు చెందిన 2 ఎకరాల విలువయిన భూమిని హైటెక్ సిటీ నిర్మాణం పేరుతో అతి తక్కువ రేటుకు లార్సెన్ మరియు టర్బో వారికి అప్పగించే ప్రతిపాదన ఏదైనా ఉందా?
ఆ) అయితే దానికి గల కారణాలు ఏమిటి?

**మునిసిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ( శ్రీ కోనేరు రంగారావు)ః**

అ) లేదండీ. ఐ.టి ప్లాజా అభివృద్ధి కోసం ఉమ్మడి రంగ కంపెనీ అయిన మెసర్స్ వైజాగ్ ఐ.టి పార్క్, లిమిటెడ్‌లో విశాఖపట్నం పట్టణాభివృద్ధి అథారిటీ 21.5 శాతం ఈక్విటీతో వాటాదారుగా ఉంది. సదురు పార్కు కోసం 2 ఎకరాల పి.యు.డి.ఎ భూమి ఈక్విటీ రూపంలో ఉంది.
ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ గాదె వెంకట రెడ్డిః హైటెక్ సిటీ విశాఖపట్నంలో ఏర్పాటు చెయ్యడానికి ఉన్న టర్మ్స్ అండ్ కండిషన్స్ ఏమిటి? ఈక్విటీ షేర్ ఎంత? దీని వల్ల ప్రభుత్వానికి, ప్రయివేట్ పార్టీలకు వచ్చే లాభం ఎంత? హైదరాబాద్‌లో పెట్టిన కండిషన్స్ ఉన్నాయా? లేక వేరే కండిషన్సా? ఏ కంపెనీకి ఇచ్చారు? వివరాలు చెప్పాలి?

శ్రీ కోనేరు రంగారావుః దీనిలో భాగస్వాములుగా చేరిన ఎ.పి.ఐ.ఐ.సి రు. 4,40,000 పెట్టుబడి పెట్టి, 0.49 శాతం వాటా క్రింద తీసుకుంది. హుడా, వైజాగ్ భూమి రూపంలో రు. 1,93,60,000 పెట్టుబడితో 21.58 శాతం వాటా క్రింద తీసుకుంది. ఎల్ అండ్ టి ఇన్ఫో సిటీ రు. 2,34,00,000 పెట్టుబడితో 26 శాతం వాటా క్రింద తీసుకుంది. ప్రజ్ఞ కంపెనీ రు. 2,34,00,000 పెట్టుబడితో 26 శాతం వాటా తీసుకుంది. సాయి కంపెనీ రు. 2,34,00,000 పెట్టుబడితో 26 శాతం వాటా తీసుకుంది. ఈ విధంగా రు. 9 కోట్ల పెట్టుబడితో ఈ జాయింట్ వెంచెర్‌ను చెయ్యాలని నిర్ణయించడం జరిగింది.

శ్రీ గాదె వెంకట రెడ్డిః ఒక ప్రశ్న అడిగాను. హైదరాబాద్ సిటీలో ఎల్ అండ్ టికి 252 ఎకరాలు ఇవ్వడం జరిగింది. ఈక్విటీ షేర్ 8 శాతమే. దాని వల్ల ప్రభుత్వానికి వచ్చే ఆదాయం ఏమీ లేదు. 252 ఎకరాల ఖరీదయిన పొలం ఇచ్చారు. వేరే విషయం. దీనిలో కూడా ఎల్ అండ్ టికి ఇచ్చారు. రు. 15 వేల నుండీ రు. 20 వేల వరకూ గజం ధర ఉన్న భూమిని రు. 1500 ప్రకారం రెండు ఎకరాలు ఇచ్చారు. గవర్నమెంట్ పరిశీలించి, రీస్ట్రక్చర్ చెయ్యడానికి, అంతకు ముందు టర్మ్స్ అండ్ రెఫరెన్సెస్‌ను నెగోషియేట్ చేస్తే బాగుంటుందని, ఆలోచించాలనీ కోరుతున్నాను. It is a matter, which requires some kind of consideration by all Members of the House. I leave it to the discretion of the Speaker whether to postpone it or not.

శ్రీ కోనేరు రంగారావుః పోస్ట్‌పోన్ చేసే అవసరం లేదు. ఈ వెంచర్ పూర్తయింది. నిర్మాణం కూడా పూర్తయింది. దీనికి హాంకాంగ్ అండ్ షాంగై బ్యాంకుకు అద్దెకు ఇచ్చాము. రు. 32 లక్షలు రెంట్ కూడా ఇస్తున్నారు. ఆ స్థలాన్ని ఉచితంగా వారికి ఇవ్వలేదు. వాటా ధనంగా ఇచ్చాము. కంపెనీ ద్వారా వచ్చే లాభాలలో మనం కూడా భాగస్వాములుగా ఉన్నాము. ఇచ్చింది రెండు ఎకరాలు మాత్రమే. ఇంకా దీని మీద ఆలోచన ఉంటే, మేము పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటాము. కంపెనీ పూర్తయిందని మనవి చేస్తున్నాను.

(ఇంటరప్షన్స్)

శ్రీ పి. జనార్ధన రెడ్డిః షేర్ ఎంత అనేది చెప్పలేదు. ఇంపార్టెంట్ క్వశ్చన్. హైటెక్ సిటీకి సంబంధించినది.

మిస్టర్ స్పీకర్ః జనార్ధన రెడ్డిగారూ కూర్చోండి. వెంకట రెడ్డి గారూ చెప్పండి.

ఉ. 9.50

శ్రీ గాదె వెంకట రెడ్డిః మేము అడిగే ప్రశ్న, గజం భూమి ధర రు. 15 వేల నుండీ రు. 20 వేల వరకూ ఉంటే ఎల్ అండ్ టి కి రు. 1500, రు. 2000 కు ఇచ్చారని అంటున్నారు. నిజం కాదా? నెగోషియేట్ చేసి, ప్రభుత్వానికి లాభం వచ్చే పద్ధతిలో చేస్తారా అని అడుగుతున్నాను.

శ్రీ కోనేరు రంగారావుః మనకు 21 శాతం షేర్ ఉంది. ఈ కంపెనీలకు రు. 2 వేలకు ఇచ్చాము. కానీ వారికి అమ్మలేదు. ఉచితంగా ఇవ్వలేదు. వాటా ధనంగా పెట్టాము. 21 శాతం వాటా ఉంది.

(అధికార పక్ష సభ్యుల నుండి అంతరాయం)

శ్రీ పి. జనార్ధన రెడ్డిః  అధ్యక్షా, .......

శ్రీ ఆర్. దామోదర రెడ్డిః అధ్యక్షా, ......

( అధికార పార్టీకి చెందిన కొందరు సభ్యుల నుండి తీవ్ర అంతరాయం)

మిస్టర్ స్పీకర్ః కూర్చోండి. I called the Minister.

శ్రీ కోనేరు రంగారావుః గజం రు. 2 వేల చొప్పున ఇచ్చాము. ఎల్ అండ్ టి వారు మాత్రమే భాగస్వాములు కారు. నాలుగయిదు కంపెనీలున్నాయి. గజం రు. 2 వేల చొప్పున ధర కట్టి, షేర్ క్యాపిటల్‌గా పెట్టాము.

శ్రీ పి. జనార్ధన రెడ్డిః ఇది చాలా ముఖ్యమైన ప్రశ్న.  నాకు అవకాశం ఇవ్వండి.

శ్రీ ఆర్. దామోదర రెడ్డిః అధ్యక్షా, నాకు అవకాశం ఇవ్వండి.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్ః కూర్చోండి. ప్రశ్న సింగిల్ సప్లిమెంటరీ. దామెదర్ రెడ్డిగారు, జనార్ధన రెడ్డి గారు కూర్చోండి. Nothing will go on record.

శ్రీ కోనేరు రంగారావుః ఆ నాటి ప్రభుత్వం నిర్ణయించింది. వ్యాపారంలో భాగస్వామ్యం ఉంది. నిర్మాణం పూర్తయింది. మనకు కూడా వాటా ఉంది. లాభాలలో మనకు కూడా వాటా వస్తుంది. 21 శాతం వాటా ఉంది.

శ్రీ ఆర్. దామెదర రెడ్డిః మార్కెట్ వేల్యూ చెప్పమనండి.

శ్రీ కోనేరు రంగారావుః మార్కెట్ వేల్యూ రు. 4 వేలు ఉంది.

( కాంగ్రెస్ పార్టీ సభ్యుడు శ్రీ పి. జనార్ధన రెడ్డి నుండి తీవ్ర అంతరాయం)

రిజిస్ట్రేషన్ వేల్యూ రు. 4 వేలు ఉంది. రు. 2 వేల చొప్పున ఇచ్చారు.

శ్రీ పి. జనార్ధన రెడ్డిః ఎల్ అండ్ టి వారు రాష్ట్రాన్ని దోచుకుంటున్నారు. కాకినాడ పోర్ట్ కూడా తీసుకున్నారు.

శ్రీ కోనేరు రంగారావుః ఎల్ అండ్ టి మాత్రమే షేర్ హోల్డర్ కాదు. నలుగురయిదుగురు ఉన్నారు.

శ్రీ పి. జనార్ధన రెడ్డిః  ఇది మరీ అన్యాయం.

(ఇంటరప్షన్స్)

శ్రీ కోనేరు రంగారావు: సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ రేటు ప్రకారంగజం రు. 4 వేలు. మార్కెట్ వేల్యూ రు. 7 వేలు అప్పటికి అనుకున్నది ఉంది.

మిస్టర్ స్పీకర్: క్వశ్చన్ నెం. 200 (48) పోస్ట్‌పోన్ చేస్తున్నాను.

(ఇంటరప్షన్స్)

శ్రీ గాదె వెంకట రెడ్డి: లాస్ట్ క్వశ్చన్స్ 9.30 తరువాత సింగిల్ సప్లిమెంటరీ అంటారు. మొదట్లో ప్రశ్నకు చాలా టైం కన్స్యూమ్ చేస్తారు. లాస్ట్‌కి వచ్చేసరికి టైం అయిపోతుంది. అడిగిన మెంబర్స్ అందరికీ కూడా అవకాశం రావడం లేదు. నలుగురయిదుగురు అడిగితే ఒకరికే సింగిల్ సప్లిమెంటరీ అని ఇస్తే జస్టిస్ చేసినట్లు కాదు. ఇది చాలా ముఖ్యమైనది. గతంలో కూడా హైటెక్ సిటీలో in Hyderabad there was some kind of un-happy and apprehension. That's why I am requesting for postponement.

శ్రీ వనమా వెంకటేశ్వర రావు(కొత్తగూడెం): పోస్ట్‌పోన్ చెయ్యండి.

MR. SPEAKER: After discussing it for so long, it cannot be postponed.

SRI GADE VENKATA REDDY: Apprehension is there in the deal. Earlier also there was apprehension.

MR. SPEAKER: The question has been very well replied. There are no more supplementaries.

(ఇంటరప్షన్స్)

( కాంగ్రెస్ పార్టీ సభ్యులు శ్రీ పి. జనార్ధన రెడ్డి, శ్రీ ఆర్. దామోదర రెడ్డి, శ్రీ వనమా వెంకటేశ్వర రావు ప్రశ్న వాయిదా వెయ్యాలంటూ డిమాండ్ చెయ్యసాగారు.)

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, ఈ ప్రశ్న మీద చాలా మంది సభ్యులు చాలా సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. ఎల్ అండ్ టికి ప్రత్యేకమైన సదుపాయాలు కల్పించారా అనే ఆరోపణ వస్తోంది. ప్రభుత్వం కంటిన్యుయెస్‌గా ఉంటుంది. ఏ ప్రభుత్వం ఎప్పటి వరకు ఉందనేది డేట్స్ ఉంటాయి. అందరికీ తెలుస్తుంది. మంత్రిగారు చెప్పింది గజం రు. 2 వేలదకు ధర కట్టి క్యాపిటల్ క్రింద పెట్టామన్నారు. దీని విషయంలో చాలా మంది ఎన్నో సందేహాలు వ్యక్తం చేస్తున్నారు కనుక తప్పకుండా ప్రభుత్వం మరొక సారి ఫ్రెష్‌గా, లోతుగా వెళ్లి, ఏం జరిగింది, ఎంత ఉండాలనేది చూస్తుంది. గజం 2 వేల చొప్పున లెక్క వేస్తే రు. 1 లక్ష అయితే మన షేర్, అదే రు. 4 వేల ప్రకారం రు. 2 లక్షలు వస్తుంది మన షేర్ ధనం. న్యాయంగా ఎంత వరకూ చెయ్యవచ్చో చూసి చెయ్యాలి. గతంలో ఆటువంటి ఆలోచన చెయ్యకుండా తక్కువ ధరకు ఇచ్చి, తక్కువ షేర్ వస్తే, ఫ్రెష్‌గా చూసి, చేస్తాము. దానిని తప్పకుండా విచారణ చేస్తాము.

శ్రీ వనమా వెంకటేశ్వర రావు: పోస్ట్‌పోన్ అయిందా, లేదా?

మిస్టర్ స్పీకర్: ఇష్యూ అయిపోయింది. ప్లీజ్ కూర్చోండి.

శ్రీ ఆర్. దామెదర రెడ్డి: పోస్ట్‌పోన్ చెయ్యండి.

(ఇంటరప్షన్స్)

MR. SPEAKER: Please sit down. వేరే రూపంలో అడగండి. కూర్చోండి. దామెదర రెడ్డి గారూ కూర్చోండి.

శ్రీ ఆర్. దామోదర రెడ్డి: పోస్ట్‌పోన్ చెయ్యండి.

మిస్టర్ స్పీకర్: వేరే ఫార్మ్‌లో రండి. చాలా సమయం ఉంది. స్పెసిఫిక్‌గా ప్రశ్న అడగాలి. వేరే రూపంలో రండి. తీసుకుంటాను.

SRI GADE VENKAT REDDY: Whether to get it postponed or not I have already asked.

MR. SPEAKER: That is not the question of Hyderabad. It is the question of Vizag.
ఉ.10.00

## జనతా వస్త్రాల సరఫరా

ప్రశ్న నెం. 49(176)

సర్వశ్రీ పోలంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి(కోవూరు), ఆనం వివేకానందరెడ్డి(నెల్లూరు), ఆనం రామనారాయణ రెడ్డి(రాపూరు), ఆదాల ప్రభాకర్ రెడ్డి(సర్వేపల్లి), ఎం .వెంకటరమణ (కూచినపూడి)- గౌ.రవాణా శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా:

(అ) నెల్లూరు జిల్లాలో ప్రయివేట్ రవాణా దారులు వాహనాలను అక్రమంగా నడపటాన్ని రవాణా శాఖ నియంత్రించలేకపోతున్న విషయం వాస్తవమేనా?
(ఆ) అయితే, వాటిని నిరోధించడానికి ప్రభుత్వం తీసుకోవాలని ప్రతిపాదించిన చర్యలేమిటి?

**రవాణా శాఖ మంత్రి (శ్రీ ఎస్. సంతోష్‌రెడ్డి ):**

(అ) లేదండీ
(ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ పోలంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి : అధ్యక్షా, నెల్లూరు జిల్లాలో పర్మిట్ లేకుండానే చాల ప్రయివేట్ బస్సులు నడుస్తున్నాయి. అదే కాకుండా కొన్ని బస్సులను ఒక రూట్‌కు పర్మిట్ తీసుకొని ఇంకొక రూట్‌లో నడిపిస్తున్నారు. రెండు, మూడు కిలోమీటర్లకు పర్మిట్ పొంది, 10,15 కి.మీ.ల వరకు నడిపిస్తున్నారు. అదే విధంగా తమిళనాడు, పాండిచ్చేరి రాష్ట్రాల రిజిస్ట్రేషన్ నంబర్లను కలిగిన వందల వాహనాలు నెల్లూరు జిల్లాలో తిరుగుతున్నాయి. మోటార్ వెహికల్స్ యాక్ట్ ప్రకారం వేరే రాష్ట్రాల హెహికల్స్ 30 రోజుల కంటే ఎక్కువుగా ఇక్కడ ఉంటే, ప్రభుత్వానికి ట్యాక్స్ చెల్లించవలసి ఉంటుంది. ఆ విధంగా ట్యాక్స్ చెల్లించకుండానే

వందలాది వెహికల్స్ నెల్లూరు జిల్లాలో తిరుగుతున్నాయి. అదే విధంగా నెల్లూరు జిల్లాలో అనేక మంది డ్రైవర్లు లైసెన్సులు లేకుండానే ఆటోలు నడుపుతున్నారు. అదే విధంగా ఒకే రిజిస్ట్రేషన్ నంబరుతో నాలుగైదు వెహికల్స్ తిరుగుతుంటాయి. గత ప్రభుత్వ హయాంలో పై అధికారులు ఆ వెహికల్స్‌ను పట్టుకోవడం జరిగింది. కాని అధికారులు వాటి గురించి ఎటువంటి చర్యలు తీసుకోలేదు. ఇప్పటి ప్రభుత్వం అయినా వాటి మీద ఏమైనా చర్య తీసుకొంటుందా? ప్రయివేట్ వెహికల్స్‌ను అరికట్టేందుకు ప్రభుత్వం ఏ విధమైన యాక్షన్ తీసుకుంటుందో చెప్పవలసిందిగా తమరి ద్వారా గౌ.మంత్రిని అడుగుతున్నాను.

శ్రీ ఎస్. సంతోష్‌రెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు జనరల్‌గా చెపుతున్నారు. స్పెసిఫిక్‌గా ఏమి చెప్పలేదు. నెల్లూరు జిల్లాలో గత ప్రభుత్వం 2003-04వ సంవత్సరంలో పది వేల పై చిలుకు కేసుల్ని నమోదు చేయడం జరిగింది. ఒక్క నెల్లూరులోనే 397 కేసుల్ని బుక్ చేయడం జరిగింది. అధికారులు ఎప్పటికప్పుడు తగు చర్యలు తీసుకుంటున్నారు. కాబట్టి గౌరవ సభ్యులు స్పెసిఫిక్‌గా ఫలానా ఆపరేటర్ పొరపాటు చేస్తున్నాడనో లేకపోతే లైసెన్సు లేకుండానే నడుపుతున్నాడనో, అక్రమంగా నడుపుతున్నాడనో కంప్లయింట్ చేస్తే తప్పనిసరిగా కఠినంగా శిక్షిస్తాం . అవసరమైతే వారి పర్మిట్ కూడా క్యాన్సిల్ చేస్తాం . కాబట్టి దీంట్లో మేము సహించేది లేదు. మెరుగైన సేవలు అందించడానికి ఈ రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందనే మాట కూడా మనవి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ : మీ దగ్గర స్పెసిఫిక్ ఇన్‌ఫర్మేషన్ ఉంటే, మంత్రిగారి దృష్టికి తీసుకొని వెళ్లండి, then they will take action.

శ్రీ పోలంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి : సార్, గౌరవ మంత్రిగారు అటువంటిది ఏమీ జరగడం లేదంటున్నారు. వాస్తవాలు మా దగ్గర ఉన్నాయి. రాపూర్ నియోజకవర్గంలో నర్సింహకొండ రూట్‌లో అక్రమంగా పర్మిట్ లేకుండానే బస్సులు నడుస్తున్నాయి. అదే విధంగా నెల్లూరు టౌన్‌లో కూడా అనేక వెహికల్స్ పర్మిట్ లేకుండా నడుస్తున్నాయి. ఒకే నంబరు కల్గిన వెహికల్స్ నెల్లూరులో తిరుగుతున్నాయి. వీటిని తమరి దృష్టికి తీసుకొని వస్తున్నాను. దీనికి సంబంధించిన రిపోర్టులున్నాయి. ఇంతకు ముందు అధికారులు కూడా పట్టుకున్నారు. ముళ్లమూడి రూట్‌లో కొన్ని, బుచ్చిరెడ్డి పాలెం రూట్‌లో కొన్ని బస్సులు అక్రమంగా తిరుగుతున్నాయి. కాబట్టి ఈ విషయంపై శ్రద్ధ తీసుకొని చర్య తీసుకోవాలి. మేము ఏదో అవగాహన లేకుండానో, ఇంకొక రకంగానో చెప్పడం లేదు. స్పెసిఫిక్ ఆధారాలు మా దగ్గర ఉన్నాయి. వీటి మీద మీ ప్రభుత్వం దృష్టి సారించి, చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ఎస్.సంతోష్ రెడ్డి : తప్పనిసరిగా చర్యలు తీసుకొంటాము. అక్రమంగా బస్సులు తిరుగుతున్నాయని చెప్పిన రూట్ల గురించి మీరు వ్రాతపూర్వకంగా ఇస్తే, నేను డెఫినిట్‌గా ఎంక్వయిరీ జరిపించి, వారి మీద కఠినమైన చర్యలు తీసుకుంటాను.

నెల్లూరు జిల్లాలో టోటల్‌గా రూరల్, మఫిసిల్, టౌన్‌లో 198 బస్సులు అక్రమంగా రన్ అవుతున్నాయి. ఎక్కడైనా రూట్ డీవియేషన్ ఉంటే డెఫినిట్‌గా చర్య తీసుకోవలసిందిగా ఆదేశాలివ్వడం జరుగుతుంది. ఆ విధంగా మేము వాటన్నింటిని అరికట్టడానికి ప్రయత్నాలు చేస్తున్నాము. మూడు సంవత్సరాల స్టాటిస్టిక్స్ తీసుకుంటే ప్రతి సంవత్సరం వాటి సంఖ్యను తగ్గించడానికి ప్రయత్నం చేయడం జరుగుతున్నది. పోయిన సంవత్సరం 397 కేసులు ఉంటే, ఈ సంవత్సరం దాని సంఖ్యను 136 కు తగ్గించడమయింది. అదే విధంగా గౌ.సభ్యులు మనవి చేసినట్లుగా అక్రమ రవాణా జరుగుతుంటే నెల రోజుల్లోనే దానిని అరికట్టడానికి ప్రయత్నం చేస్తాం . మీరు నిశ్చింతంగా ఉండండి. మళ్లీ మీకు ఇటువంటి కంప్లయింట్ రాదు అనే మాట కూడా మనవి చేస్తున్నాను.

## రామగుండం వద్ద బి.పి.ఎల్.విద్యుత్ ప్రాజెక్టు

ప్రశ్న నెం. 50(87)

శ్రీ జి. ముకుంద రెడ్డి (పెద్దపల్లి)– గౌ.ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారాః

(అ) రామగుండంలో 1992లో 510 మె.వా. బి.పి.ఎల్. విద్యుత్ ప్రాజెక్టును మంజూరు చేసి, దానికి కోల్ లింకేజ్‌ను కూడా సమకూర్చిన మాట నిజమేనా?
(ఆ) గత అనేక సంవత్సరాలుగా సదరు పనిని నిలిపివేసిన విషయం కూడా వాస్తవమేనా?
(ఇ) అయితే, సదరు ప్రాజెక్టును పునరుద్ధరించడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?

**ముఖ్యమంత్రి తరఫున ఆర్థిక శాఖ మంత్రి (శ్రీ కె. రోశయ్య ):**

(అ)అవునండీ
(ఆ) బిపిఎల్ 1999, మే నెలలో పనిని ప్రారంభించింది. 2001, జూలైలో తనంతతానుగా పనిని నిలిపివేసింది. బిపిఎల్ వారికి రుణాలిచ్చే ఆర్థిక సంస్థల నుండి ఈ ప్రాజెక్టుకు కావలసిన నిధులు పొందలేకపోయింది. ఈ కారణం వల్ల నిర్మాణ కార్యకలాపాలు నిలిచిపోయాయి.
(ఇ) బిపిఎల్, ఎపిఎస్ఇబి మధ్య వాస్తవంగా 31-10-1994 తేదీన విద్యుత్ కొనుగోలు ఒప్పందం కుదిరింది. దీనిని రెండుసార్లు అంటే 29-1-1999, 2003 జూలై 10వ తేదీన సవరించడం జరిగింది. ఎపిఇఆర్‌సి ప్రజా విచారణలను నిర్వహించిన తరువాత తుది విద్యుత్ కొనుగోలు ఒప్పందానికి తమ సమ్మతిని తెలియచేసింది. ఇప్పటివరకు ఫైనాన్షియల్ క్లోజర్‌ను సాధించడంలో విఫలమయిన మెస్సర్స్ బిపిఎల్, దానిని సాధించడానికి గాను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, ఎ.పి.ట్రాన్స్‌కో కావలసిన సౌకర్యాలను కల్పించి, అవసరమైన అంశాలను సంతృప్తిపరిచాయి.

శ్రీ జి. ముకుంద రెడ్డి : అధ్యక్షా, వెనుకబడ్డ తెలంగాణాలోని రామగుండం ప్రాంతంలో అపార సహజవనరులున్న విషయం మీకు తెలుసు. ముఖ్యంగా బొగ్గు, గోదావరి జలాలు ఉన్నాయి. ఆ ప్రాంతంలో 1992 సంవత్సరంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం విద్యుత్ ఉత్పాదనను పెంచడానికి , అదే విధంగా ఆ ప్రాంతంలో ఉపాధి సౌకర్యాలు మెరుగుపరచడానికి ఈ ప్రాజెక్టుకు అనుమతి ఇవ్వడమే కాకుండా, కోల్ లింకేజీని కూడా సాధించి పెట్టడం జరిగింది. దాని తరువాత సుదీర్ఘ కాలం పాటు ఆ ప్రాజెక్టు పనులు మొదలు కాలేదు. ఎపిఎస్ఇబి దానికి స్థలం ఇవ్వడమే కాకుండా, ప్రభుత్వం కూడా తన వైపు నుండి ప్రయివేట్ భూములను కూడా ప్రభుత్వమే అక్వయిర్ చేసి, ప్రాజెక్టుకు అప్పగించడం జరిగింది. కొన్ని సివిల్ వర్క్స్ కూడ పూర్తి చేయడం జరిగింది. అయితే ఇవన్నీ పూర్తి చేసినప్పటికీ కూడా మంత్రిగారు చెప్పినట్లుగా, ఫైనాన్షియల్ క్లోజర్ కాని విషయం కూడా వాస్తవమే. వెనుకబడిన తెలంగాణా ప్రాంతంలో అప్పుడు ఈ ప్రాజెక్టు అనుమతి పొందడంతోబాటుగా, దీని కన్నా వెనుక మొదలుపెట్టిన ఎన్.టి.పి.సి. ప్రాజెక్టు కూడా పూర్తి కావడానికి సమయం దగ్గర పడింది. అటువంటి సందర్భంలో ఒకవేళ బి.పి.ఎల్. ద్వారా సాధ్యం కాకపోతే, జెన్‌కో ద్వారా కానివ్వండి లేదా ఎన్.టి.పి.సి.కి అప్పగించి అయినా కానివ్వండి ప్రాజెక్టును మొదలుపెట్టి పూర్తి చేసే ఆలోచన ప్రభుత్వానికి ఉందా? లేకపోతే ప్రత్యామ్నాయంగా దీనిని ఏమైనా చేసే ఆలోచన ప్రభుత్వం చేస్తుందా అని మీ ద్వారా ప్రభుత్వాన్ని, మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె.రోశయ్య :అధ్యక్షా, ఇది pit air power station. దీని అవసరం ఉందని గుర్తించే రాష్ట్రంలో పెరుగుతున్న విద్యుత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని, అప్పట్లో ఇంటర్నేషనల్ బిడ్స్ పిలిచి, బి.పి.ఎల్. వారికి ఇవ్వడం జరిగింది. ప్రభుత్వం, ఆనాడు ఉన్న ఎలక్ట్రిసిటీ బోర్డు ఉద్దేశ్యం కూడా బి.పి.ఎల్. సంస్థకు అప్పగించి, సకాలంలో వారి పనులు వారు పూర్తి చేసుకుని, జనరేషన్

ప్రారంభమవుతుందని ఆశ పడ్డాం . అధ్యక్షా, మొదటి ఎం .ఓ.యు. మీద సంతకం అయి దాదాపుగా అంటే 31-10-1994 అంటే ఒక నాలుగు మాసాలు తక్కువగా పది సంవత్సరాలు గడిచిపోయింది.
ఉ 10.10

ఈ పది సంవత్సరాల మధ్య కాలంలో రెండు సార్లు ప్రభుత్వం బిపిఎల్‌ను సవరించడం జరిగింది. ఏమైనప్పటికీ కూడా ఫైనల్‌గా 9.7.2004 లోపల ఫైనాన్షియల్ క్లోజర్ కావాలి. ఇంతవరకు మనకు అందిన సమాచారం ప్రకారంగా క్లోజర్ అయినట్లు లేదు. ప్రభుత్వం ఈ క్లోజర్ కోసం వారికి చెప్పవలసింది చెబుతాము. త్వరగా పూర్తి చేయండి పనులు ప్రారంభించండి అన్నటువంటి మాట చెబుతాము. ఈ క్లోజర్ పూర్తి చేసుకుంటే పనులు ప్రారంభం అవుతాయి. ప్రభుత్వం వైపు నుంచి అలసత్వం కాని, వైఫల్యం కాని లేదు. ఏ.పి ట్రాన్స్‌కో కల్పించవలసిన సౌకర్యాలు కల్పించింది. ఒకవేళ బ్యాకౌట్ అయితే బి.పి.ఎల్ బ్యాకౌట్ కావాలి. కాకూడదని కోరుకుంటున్నాము. ఒకవేళ బ్యాకౌట్ అయినా కూడా రిప్యుటెట్ పవర్ స్టేషన్‌ని మరొక సంస్థ ద్వారా కాని, ఎ.పి.జెన్కో కాని ఏదైనా ఏజెన్సీ ఉంటే దాని ద్వారా కానీ పూర్తి చేయాలి అని ప్రభుత్వం అభిలాష తప్ప వీరు బ్యాకౌట్ అయ్యారని వదిలిపెట్టడం ప్రభుత్వం ఉద్దేశ్యం కాదు.

శ్రీ జి. ముకుంద రెడ్డి:- మంత్రి గారు చెప్పిన సమాధానంలో ఒకవేళ బి.పి.ఎల్ బ్యాకౌట్ అయితే అక్కడి పరిస్థితులను కనుక గమనించినట్లయితే బి.పి.ఎల్ చేపట్టడానికి అవకాశాలు తక్కువ కనిపిస్తున్నాయి. వారికి ఏదైనా నోటీసు ఇచ్చి పది సంవత్సరాలు అంటే చాలా పెద్ద కాలం తమకు తెలుసు కనుక వారు చేసే అవకాశం లేకపోతే మంత్రి గారు చెప్పినట్లు జెన్‌కో కాని ఎన్.టి.పి.సి కాని ఇతర సంస్థలు కాని ఏదైనా కాలపరిమితి విధించి వారు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్య:- వారి సూచనను అంగీకరిస్తున్నాను. అయితే 9.7.2004 లోపల ఫైనాన్షియల్ క్లోజర్ కావాలన్న కండిషన్ ఉంది కాబట్టి ప్రత్యేకమైన నోటీసు ఇవ్వక్కర్లేదు. అయినా కూడా బి.పి.ఎల్ రిప్రజెంటేటివ్స్‌ను పిలిపించి ట్రాన్స్‌కో వైపు నుంచి గడువు ముగుస్తున్నది కొద్ది రోజులు మాత్రమే ఉంది, గడువు లోపల ఫైనాన్షియల్ క్లోజర్ పూర్తి చేసుకోవాలి అన్న మాట మరొకసారి వారికి గుర్తు చేసే ప్రయత్నం చేస్తాము.

## స్వల్ప వ్యవధి ప్రశ్నలు

MR.SPEAKER: Short Notice Question No. 50-ఎ(79-M) is postponed at the request of the Member.

## వక్ఫ్ చట్టం క్రింద నియమాల రూపకల్పన

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం. 50-బి (80-W )

Sarvasri Akbaruddin Owaisi (Chandrayanagutta), Mumtaz Ahmed Khan(Yakutpura), Md.Muqtada Khan (Karwan)and Syed Ahmed Pasha Quadri (Charminar) - Will the Minister for Minorities Welfare and Fisheries be pleased to state:

a) Whether it is a fact that though the Wakf Act came into force from 1st June, 1996 no Rules have been framed thereunder; and

b) If so, the reasons therefore?

**Minister for Minorities Welfare, Wakf(Sri Mohammed Fareeduddin):**

a) No, Sir
b) Does not arise.

جناب سید احمد پاشاہ قادری ۔ وقف بورڈ کے Rules and Regulations کو اسمبلی میں پیش کرنے کے تعلق سے ہماری پارٹی ایوان میں مطالبہ کی تھی اس وقت کے منسٹر صاحب نے بہت جلد وقف بورڈ کے Rules and Regulations پیش کرنے کا ایون کو تیقن دیئے تھے لیکن آج تک بھی پیش نہیں کیا گیا۔ میں منسٹر صاحب سے درخواست کرتا ہوں کہ وقف بورڈ کے Rules and Regulations کو کب اسمبلی میں پیش کریں گے۔

---

SRI MOHAMMED FAREEDUDDIN: Mr. Speaker, Sir, the Wakf Act, 1995 has come into force w.e.f. 1-6-1996. Under Section (109) of Wakf Act, State Government is empowered to make rules to carryout the purposes of Wakf Act. Accordingly rules were framed in G.O.Ms.No.192, Minorities Welfare Department, dtd. 30-11-2000. The said rules were also published in A.P.Gazette, dtd. 08-02-2001. As per Section 111 of Wakf Act, 1995 rules so framed are to be laid before State Legislature. The rules framed will be placed before the State Ledislature during the present Session only and any proposal for amending the said rules will be placed before the State Legislature at appropriate time.

جناب ٹی۔ دیویندر گوڑ ۔ وقف بورڈ کے Rules and Regulations کی کاپیاں اس سیشن کے دوران ایوان میں پیش کرنے کا وعدہ منسٹر صاحب نے کیا ہے۔ وقف بورڈ کی جائیدادوں کی حفاظت کرنے کیلئے ہماری حکومت کافی اقدامات کی تھی اس سلسلہ کو کیا آپ کی گورنمنٹ جاری رکھے گی یا نہیں؟ Rules and Regulations کو اسمبلی میں پیش کرنا اتنا اہم نہیں جتنا کہ وقف کی جائیدادوں کی حفاظت کرنا اہم ہے۔

---

శ్రీ ఎమ్.ఎ.గఫూర్:- అధ్యక్షా, క్వశ్చన్‌కు సంబంధించి చాలా స్పెసిఫిక్‌గా 1996 జూన్ నుంచి ఇంప్లిమెంట్ అయిన యాక్ట్‌కు సంబంధించి రూలు. అది టెక్నికల్‌గా ఆన్సర్ చెబుతున్నారు. ''నో సర్. డజన్ట్ ఎరైజ్'' అని. ఇప్పుడు మళ్లీ ఫర్దర్‌గా ఆన్సర్ చెబుతున్నారు. కాబట్టి మినిస్టర్ గారు టెక్నికల్‌గా కాకుండా కొంత వివరంగా ముందే యాక్ట్ చేస్తే బాగుండేది. రూల్సుకు సంబంధించి ఈ సెషన్‌లో పెడతాము అంటున్నారు. అసెంబ్లీ రూల్స్ కమిటీ అప్రూవ్ చేసిందా, లేదా అని మంత్రి గారు చెప్పడం లేదు. వక్ఫ్ బోర్డు యొక్క రెగ్యులేషన్స్ తయారు చేస్తాము అని హామీ ఇచ్చారు. ఆ రకంగా వక్ఫ్ బోర్డుకు సంబంధించిన రెగ్యులేషన్స్ తయారయి ఉన్నాయా? రూల్సు కమిటీ అప్రూవ్ చేసిందా? ఎప్పటిలోగా పెడతారు? ఈ సెషన్‌లో పెడతాము అంటున్నారు. ఆ వివరం కూడా చెబితే బాగుంటుంది.

శ్రీ మహ్మద్ ఫరీదుద్దీన్:- గౌరవ సభ్యులు అడిగినట్లు 1995లో రూల్స్ ఫ్రేమ్ అయ్యాయి. 1.6.96 నుంచి ఎఫెక్ట్‌లోకి వచ్చాయి. దీనిని గత ప్రభుత్వం సభలో ప్రవేశ పెట్టవలసి ఉంది. వారి లాప్సెస్ వల్ల ప్రవేశపెట్టలేకపోయారు. ఈ సభలో ఈ బడ్జెట్ సెషన్‌లో పెడతామని హామీ ఇస్తున్నాను.

దేవేందర్ గౌడ్ గారు అడిగిన దానికి సమాధానం ప్రాపర్టీస్ సేవ్ చేయడానికి అన్ని రకాల చర్యలు తీసుకుంటాము. ప్రాపర్టీస్ అన్యాక్రాంతం కాకుండా చూస్తామని హామీ ఇస్తున్నాను.

## సంతాప ప్రతిపాదన

మిస్టర్ స్పీకర్:- ''ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర శాసన సభ మాజీ సభ్యులు శ్రీ కె. వెంకట్రామయ్య గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది.''

శ్రీ కె. వెంకట్రామయ్య గారు 1978-83 సంవత్సరాలలో అనంతపురం జిల్లా గుత్తి నియోజక వర్గమునకు శాసన సభా సభ్యునిగా ప్రాతినిధ్యం వహించారు. వీరు స్వాతంత్ర్యోద్యమంలో చురుకుగా పాల్గొన్నారు. వీరు ఆంధ్ర ప్రదేశ్ బార్ కౌన్సిల్ డిసిప్లినరీ కమిటీ చైర్మన్‌గా, అఖిల భారత స్వాతంత్ర్య సమరయోధుల సమితి కార్యదర్శిగా మరియు ఆంధ్ర ప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ చైర్మన్‌గా పని చేశారు. వీరు తమ నియోజక వర్గ అభివృద్ధికి ఎంతో కృషి చేశారు.

వీరు 2004, జూన్ 24 వ తేదీన మరణించారు. వీరి వయస్సు 78 సంవత్సరములు.

వీరి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, రెండు నిముషముల పాటు మౌనం పాటిద్దాము.

( సభ రెండు నిముషములు మౌనం పాటించినది)

## సభా సమక్షములో ఉంచిన పత్రము

A copy in each of the Annual Reports of Andhra Pradesh Power Generation Corporation for the years 1999-2000, 2000-20001 and 2001-2002, as required under Sections 617, 619 (A) of the Companies Act, 1956.

## జీరో అవర్

శ్రీ ఇ. దయాకర రావు (వర్ధన్నపేట):- అధ్యక్షా, ఈ రోజు ''వార్త'' పత్రికలో ఆకేరు వాగు సాక్షిగా రు.1.30 కోట్లు అవినీతి అని మెయిన్ హెడ్డింగ్‌లో రాయడం జరిగింది. వార్తా పత్రికల మీద మాకు గౌరవం ఉంది. కాని వార్తా పత్రిక యాజమాన్యం సంఘీ పైన ఆ ఇండస్ట్రీ మీద బాలకార్మికులకు సంబంధించి 304 క్వశ్చన్ వేయడం జరిగింది. దానిని దృష్టిలోపెట్టుకుని నన్ను ప్రజలలో పలచన చేయడానికి --

(అంతరాయం)

ఉ.10.20

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, పాయింటాఫ్ ఆర్డర్. నిన్నటి రోజున గౌరవనీయులు రామకృష్ణుడు గారు ఒక మాట చెప్పారు.

(అంతరాయం)

నిబంధనల ప్రకారం సభలో లేని వారి గురించి ప్రస్తావించకూడదని మీరు చెప్పిన మాటని మీకే గుర్తు చేస్తూ వుంటే వినకపోతే ఎట్లాగయ్యా? గిరీష్ సాంఘీ గారు మెంబర్ ఆఫ్ రాజ్యసభ. సభలో లేరు. వారి గురించి మీరు ప్రస్తావించాలనుకుంటే నోటీసు ఇచ్చి స్పీకరు గారి అనుమతి తీసుకుని మీరు ఏ ఆరోపణ చేసినప్పటికీ మాకు అభ్యంతరం లేదు. మీరు చెప్పిన నిబంధనలను మీరే 24 గంటలు కాకుండానే వాటికి తిలోదకాదలిస్తే మీ ఇష్టం వచ్చినట్లు రెయిజ్ చేస్తే ఎట్లా? I want your ruling.

మిస్టర్ స్పీకర్ : మీరు రాసి ఇచ్చిన సబ్జెక్టు మీద చెప్పండి దయాకరరావు గారూ.

శ్రీ ఇ. దయాకరరావు : నేను వ్యక్తిగతంగా విమర్శ చేయడం లేదు. నా మీద వచ్చిన దాని మీద నేను ఒక్కటే మిమ్మల్ని కోరేది.

శ్రీ కె. రోశయ్య : సభలో లేనటువంటి ఒక రాజ్యసభ సభ్యుని గురించి ప్రస్తావించడం మంచిది కాదు. అది మంచి గాని, చెడు ఆరోపణ గాని దానిని గురించి చెప్పడం లేదు. అలా ప్రస్తావించకూడదని గౌరవనీయులు రామకృష్ణుడు గారు నిన్న గుర్తు చేశారు. వారు మరిచిపోతే ఎట్లా? దయచేసి రామకృష్ణుడు గారూ, మీ కొలీగ్‌కి కొంచెం ఎక్స్‌ప్లెయిన్ చేయండి.

Mr.Speaker: Don't mention name. సబ్జెక్టు గురించి చెప్పండి.

శ్రీ ఇ. దయాకరరావు : నేను చెప్పేది ఒక్కటే. వ్యక్తుల పేరు మీద చెప్పడం లేదు. సాంఘీ ఇండస్ట్రీస్ పేరు మీద మేము 304 ఇచ్చినందుకు 'వార్త' పత్రికలో వచ్చిన మేటరు గురించి చెబుతున్నాను.

దయచేసి అనుమతించండి. నిన్న కూడా జనార్దనరెడ్డి గారి మీద, రామకృష్ణుడు గారి మీద, విద్యాధరరావు గారి మీద అనడం జరిగింది.

(అంతరాయం)

నేను మిమ్మల్ని కోరేది, ఆ వర్కు మీద చెప్పడం జరిగింది. ఇది నాకు సంబంధించిన వర్కు అన్నారు. శ్రీనివాసరావు గారు శాసనసభలో ఉన్నారు. అది మంచి జరిగిందా చెడు జరిగిందా అని చెప్పడం లేదు. ప్రభుత్వం మీ చేతుల్లో ఉంది. ఎంక్వయిరీ చేసి, బాధ్యులైన వారి మీద చర్య తీసుకోండి. కాదనడం లేదు. సభలో మేము ఎన్నో క్వశ్చన్సు లేవనెత్తడం జరుగుతుంది. దాని మీద మా హక్కులను దయచేసి కాపాడండి . మా గౌరవ ప్రతిష్టలను కాపాడాల్సిన బాధ్యత మీ మీద ఉంది. ఎందుకంటే లేనిపోని వార్తలను రాసి, మమ్మల్ని ఇన్‌సల్ట్ చేసి, మా ప్రతిష్ట దిగజార్చి, మమ్మల్ని బ్లాక్‌మెయిల్ చేయాలనుకుంటే మమ్మల్ని కాపాడాల్సిన బాధ్యత మీ మీద ఉంది. ప్రభుత్వం విచారణ చేసి బాధ్యులైన వారి మీద యాక్షను తీసుకుంటే తప్పు లేదు. తప్పుడు వార్తలు రాసినపుడు మీరు రూలింగు ఇచ్చి, మమ్మల్ని కాపాడాల్సిన, యాక్షను తీసుకోవాల్సిన బాధ్యత మీ మీద ఉందని విజ్ఞప్తి చేస్తున్నాను.

MR.SPEAKER: The matter will be enquired into.

శ్రీ డి.ఎస్. రెడ్యా నాయక్ : అధ్యక్షా, ఆ విషయం నోట్ చేసుకున్నాను. తగిన చర్య తీసుకుంటాము.

మిస్టర్ స్పీకర్ : న్యూస్ పేపర్సులో వచ్చిన వాటి మీద నేను మీ ప్రొటెక్షనుకు రావాలంటున్నారు. దాని మీద కొన్ని ఎవెన్యూస్ ఉన్నాయి. మీకు తెలుసు. మీరు ఎంక్వయిరీ చేయించమంటున్నారు. The Government has come forward.

శ్రీ ఎం.ఎ. గఫూర్ : అధ్యక్షా, ఇది పంచాయతీరాజ్ మంత్రి గారికి సంబంధించింది. రాష్ట్రంలో మండల ప్రాథమిక పాఠశాలల్లో సుమారు 4 వేల మంది స్వీపర్సు ఉన్నారు. వారు పాఠశాలల్ని పరిశుభ్రం చేసి, పిల్లల బాగు కోసం ఉపయోగపడుతున్నారు. వీరికి ఇచ్చే జీతం రూ. 600. గత 18 మాసాలుగా వీరికి వేతనాలు లేవు. కంటింజెంట్ గ్రాంటు విడుదల కాలేదు. వీరు చాలా ఇబ్బందులలో ఉన్నారు. పాఠశాలల్లో ఊడ్వాలా, లేక స్కూలు విడిచిపెట్టి పోవాలో అర్థం కాని పరిస్థితి

వీరిది. పంచాయతీరాజ్ డిపార్టుమెంటులో గ్రామ పంచాయతీలో 70 వేల పార్టుటైము వర్కర్లు, డెయిలీ వేజ్ వర్కర్లు, ఎన్నెమ్మార్లు 6 మాసాలుగా వేతనాలు లేకుండా పని చేస్తున్నారు. వీరిలో చాల మంది విద్యాధికులు . ప్రభుత్వం 212 జీవో ప్రకారం ఉద్యోగాలు పెరమనెంటు చేస్తారనే ఆశతో 15 సంవత్సరాల నుంచి ఎదురు చూస్తున్నారు. 1993 వరకూ డెయిలీవేజ్ వర్కర్సు 5 సంవత్సరాలు పని చేస్తే పెరమనెంటు చేశారు. 1993 నుంచి వేలాది మంది ఎదురు చూస్తున్నారు. 5 సంవత్సరాలుంటే రెగ్యులర్ చేయమని సుప్రీంకోర్టు జడ్జిమెంటు ఉంది. గత ప్రభుత్వం ఎందుకో పట్టించుకోలేదు. హైకోర్టు, సుప్రీం కోర్టు, ట్రిబ్యునల్ జడ్జిమెంట్సు ఉన్నాయి. తక్షణమే కంటింజెంట్ గ్రాంటు రిలీజ్ చేసి, పంచాయతీరాజ్ శాఖలోని స్వీపర్సుకు జీతాలు ఇవ్వాలి. చాలామంది డెయిలీ వేజెస్, ఎన్నెమ్మార్లు 6 మాసాలుగా జీతాలు లేకుండా ఉన్నారు. వారికి గ్రాంట్సు రిలీజు చేయాలి. అలాగే జీవో 212 ప్రకారం సుప్రీం కోర్టు డైరెక్షను ప్రకారం వేలాది మంది ఉన్నారు, వారిని రెగ్యులర్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ సి. వెంకటరెడ్డి : అధ్యక్షా, ఇది ఉన్నత విద్యా శాఖ మంత్రి గారికి సంబంధించిన అంశం. గత 4 సంవత్సరాల నుంచి రాష్ట్రంలో ప్రభుత్వ డిగ్రీ మరియు జూనియర్ కళాశాలల్లో ఖాళీ గా ఉన్న లెక్చరర్సు పోస్టులను జీవో నెం. 142 ద్వారా 178 డిగ్రీ కాలేజీలలో 1500 మందిని, 640 జూనియర్ కాలేజీలలో 4500 మందిని జీవో 143 ప్రకారం నియామకం చేశారు. జీవోలో 10 నెలల కాంట్రాక్టు అని పేర్కొన్నారు. కాని జూనియర్ కళాశాలల్లో, డిగ్రీ కళాశాలల్లో లెక్చరర్సును ఇప్పటికీ రెన్యువల్ చేయలేదు. వారు ఈ మధ్య 25వ తేదీన ఇందిరా పార్కు వద్ద ధర్నా చేశారు. జూన్ 2వ తేదీన డిగ్రీ కళాశాలలు ప్రారంభమైనప్పటికీ, విద్యాసంవత్సరం ప్రారంభమైనప్పటికీ కాంటాక్టు లెక్చరర్సుకి సంబంధించిన విధి విధానాలకు సంబంధించి ప్రభుత్వం వద్ద స్పష్టమైన వైఖరి ఉందా? మినిస్టరు గారు తప్పకుండా రెన్యువల్ చేస్తామన్నారు. ముఖ్యమంత్రి గారు కూడా ఆలోచిస్తామన్నారు. ఏది ఏమయినప్పటికీ జూనియర్, డిగ్రీ కళాశాలల్లో పని చేస్తున్న వాళ్లు, పోస్టు గ్రాడ్యుయేషన్ చేసిన వాళ్లు విద్యాధికులు ఉన్నారు. క్వాలిఫైడ్ వాళ్లను రెగ్యులర్ చేయకపోతే డిగ్రీ, జూనియర్ కళాశాలల్లోని విద్యార్థులు దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నవారి విద్యా ప్రమాణాలు పెరగవు. నష్టం జరుగుతుంది. ప్రభుత్వం మీద విశ్వాసం పోతుంది. కాంటాక్టు లేబరర్సును తక్షణమే రెన్యువల్ చేయాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ పిన్నమనేని వెంకటేశ్వరరావు : నోట్ చేసుకున్నాను అధ్యక్షా. తప్పకుండా చూస్తాము.

శ్రీ జలగం వెంకటరావు (సత్తుపల్లి): అధ్యక్షా, 11 కెవి ట్రాన్స్‌మిషన్ డిస్ట్రిబ్యూషన్ లైన్సు అనేక గ్రామాలలో పట్టణాలలో వెయ్యడం జరిగింది. గత కాలంలో వేసిన 11 కెవి లకు అల్యూమినియం కండక్టర్లను వాడకుండా జీఐ వైర్లు వేశారు. అవి స్పెసిఫికేషన్సు ప్రకారం లేవు. అల్యూమినియం కండక్టర్లు మాత్రమే వాటికి వాడాలి. అలా కాకుండా జీఐ లైన్సు వేయడం వల్ల యాక్సిడెంట్సు జరిగి, చాలామంది ప్రాణాలు కోల్పోయారు. ఈ మధ్య నా నియోజకవర్గంలో అనేక యాక్సిడెంట్సు జరిగాయి. చాలామంది వికలాంగు లయ్యారు. ఎ.పి. ట్రాన్స్‌కో వారు గాని, సంబంధిత అధికారులు గాని ఈ విషయంలో ఏ విధమైన చర్యలూ తీసుకోవడం లేదు. రాబోయే కాలంలో ఒక్కరూపాయి కూడా సంపాదించలేని విధంగా చాలా మంది వికలాంగులయ్యారు. వారికి కాంపెన్సేషను గాని, ఇన్సూరెన్సు గాని, ఫ్యామిలీ వెల్ఫేర్ గాని ఏం ప్రొవైడ్ చేస్తారో చెప్పడం లేదు. వాళ్లు చాలా కష్టాలలో ఉన్నారు. మొన్న కూడా ఒక యాక్సిడెంటు అయితే రోజూ ఫోను చేసి మేము మాట్లాడవలసి వస్తోందే తప్ప వారేమీ చర్య తీసుకోవడం లేదు. ఈ వికలాంగులకు ఏ ఆదాయమూ లేదు. మందులు రూ.3 వేల నుంచి 4 వేల వరకూ అవసరమైతే వారేం చేస్తారు? అదే విధంగా పశువులు చాలా చనిపోయాయి. వీటికి ఏ విధంగా కాంపెన్సేషన్ ఇస్తారో చెప్పడం లేదు. అసలు ఈ జిఐ వైరు ఎందుకు వాడేరు? స్పెసిఫికేషను ప్రకారం అల్యూమినియం కండక్టరు మాత్రమే వాడాలి. అలా వాడనందుకు అధికారులపై ఏం చర్య తీసుకుంటుంది ప్రభుత్వం?

ఉ.10.30

శ్రీ కె. రోశయ్య  :  గౌరవనీయులైన సభ్యులు చెప్పిన విషయం నోట్ చేసుకున్నాను.  నేను వెంటనే సమాధానం పంపించే ప్రయత్నం చేస్తాను.

శ్రీమతి ఎస్. స్వర్ణ సుధాకర్ (అమరచింత): అధ్యక్షా, మొట్టమొదటి సారిగా శాసనసభలో అడుగు పెట్టిన నాకు మాట్లాడే అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు.  అట్లాగే రైతులకు ఉచిత విద్యుత్తు నందించి, లక్షలాది రైతుల గుండెల్లో ఆశా జ్యోతులను వెలిగించి, కాంగ్రెసు ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వం అనే విశ్వాసాన్ని కల్పించిన ముఖ్యమంత్రి డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారికి ధన్యవాదాలు తెలుపుతూ,  అధ్యక్షా, మా అమరచింత నియోజకవర్గ పరిధిలో మొత్తం 7 లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలున్నాయి.  అమరచింత, కొండదొడ్డి, కురుమూర్తిరాయ, ముస్లాయిపల్లి 1,2, బాల కిష్టాపూరు, పసుపులు ఈ లిఫ్టుల కింద సుమారు 16 వేల 392 ఎకరాల ఆయకట్టు ఉంది.  దీని కింద ఎకరానికి రూ.200 కరెంటు ఛార్జీలు కట్టాల్సి వస్తుంది.

ఒక విషయం చెప్పాలి.  ఒక కుటుంబంలో రైతుకు ఇద్దరు కొడుకు లుంటారు.  ఒక కొడుకు బాగా సంపాదిస్తాడు. రెండవ వాడు అసలు సంపాదించడు.  అటువంటప్పుడు తండ్రి సంపాదన లేని కొడుకును బాగా చూసుకుంటాడు.  ఎందుకు చెబుతున్నానంటే, మహబూబునగరు జిల్లాలో మా అమరచింత నియోజకవర్గం అన్ని విధాలా వెనకబడి ఉంది.  మీరు దయచేసి, అమరచింత నియోజకవర్గానికి ప్రత్యేక దృష్టిని పెట్టి ఈ ఆయకట్టు కింద ఉన్న రైతులకు ఛార్జీలను తగ్గించి, ఉచిత విద్యుత్తును అందించాలని కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్య :  నోట్ చేసుకున్నాను అధ్యక్షా.

SRI AKBERUDDIN OWAISI: Sir, I would like to raise the issue regarding "Shutters down after 9.00 p.m.", the Orders issued by the City Police Commissioner. Not only just the joints and food joints but also all the shops, hotels and everything have been asked to be shut down after 9.00 p.m. According to the City Police Commissioner, lot of crime happens after 9.00 p.m. If so, what was the police and the City Police Commissioner doing all these days?  It seems they were sleeping after 9.00 p.m. all these days and now they woke up and want the shops to be down. Sir, so many people earning their livelihood by running small shops, bandis, thelas, hotels, etc. are facing lot of problems. Sir, we have Call Centres in Hyderabad where people work in shifts and on rotation basis, late in the nights.  All the shops have been advised to shut down. It is nothing but opening new doors of corruption by this Order. The Commissioner of Police today has given a Statement stating that only 130 shops are given permission. Sir, we have thousands of shops in Hyderabad. Then what was the police doing? Out of thousands of shops, only 130 have been given permission and 36 have applied for permission. It is nothing but opening the doors for corruption. Every night after 9.00 p.m., police are just going round and collecting mamuls and harassing small people. The people in the shops have been asked to go out.

جناب اکبرالدین اویسی ۔ پرانے شہر میں پولیس کا ظلم دن بہ دن بڑھتا جارہا ہے۔ پولیس والے چھوٹے چھوٹے ہوٹلوں کو بند کروارہے ہیں۔ وہاں پر کسی کو ٹھہرنے نہیں دے رہے ہیں۔ لاٹھیاں مار کر عوام کو بھگا رہے ہیں۔ نئے شہر میں بڑے بڑے رسٹورینٹ ہیں وہاں پر Dances and Music چل رہے ہیں ۔

big big restaurants, hotels, bars and lodges are having their dance, parties and music programmes going on. The Commissioner of Police is not going there. Probably, because of their getting big mamuls from them. They are harassing the small people. Action has to be taken. The Commissioner of Police said that he is going to give permission for these shops to run after 9.00 p.m. till 15th July, 2004. Sir

through you, I request the Government to at least give 3-4 months permission for them to apply and take a valid permission to run the shops after 9.00 p.m.

శ్రీ కె. జానారెడ్డి : అధ్యక్షా, రాత్రి 9 గంటల తర్వాత పర్మిషను గురించి సభ్యులు చెబుతున్నారు. నేను ఈ విషయాన్ని మొన్ననే నా సమాధానంలో చెప్పాను. మళ్లీ పరిశీలించి వారికి సమాధానం ఇస్తాను.

మిస్టర్ స్పీకర్ : మూడు రోజుల లోపల రిప్లయి పంపించండి.

శ్రీ కె. జానారెడ్డి : మేము ప్రభుత్వం లోకి వచ్చాక పర్మిషను ఇవ్వలేదు. కేవలం 3 పర్మిషన్లు మాత్రమే డిసెంబరు, జనవరి నెలల్లో ఇచ్చారు. అంతకు ముందు గత సంవత్సరం 6 పర్మిషన్లు ఉన్నాయి. సుమారు 30 కోర్టు ద్వారా వచ్చి కొనసాగుతున్నాయి. ఎక్కడ అశ్లీల నృత్యాలు నడుస్తున్నా స్ట్రింజెంట్ యాక్షను తీసుకోడానికి ప్రయత్నం చేస్తున్నాము.

శ్రీ కె. రాములు : అధ్యక్షా, ఇది ఎడ్యుకేషను డిపార్టుమెంటుకి సంబంధించింది. స్కూల్ ఎడ్యుకేషను మినిస్టర్ గారికి, కాలేజ్ ఎడ్యుకేషన్ మినిస్టరు గారికి, టెక్నికల్ ఎడ్యుకేషన్ మినిస్టరు గారికి ఈ ముగ్గురకూ సంబంధించిన ఇంటర్ లింక్డ్ సమస్య ఇది. మెట్‌పల్లి నియోజకవర్గంలో జూనియర్ కాలేజీ, స్కూలు రెండూ ఒకటే బిల్డింగులో నడుస్తున్నాయి. కాలేజీ స్టూడెంట్సు 2 నుండి 5 గంటల వరకూ ఉండి వెడతారు. స్కూలు వారు 2 గంటలకు పోతున్నారు. మొత్తం సగం దినం వృధా అవుతోంది. స్కూల్ ఎడ్యుకేషన్ మంత్రి గారిని కోరేది, స్కూలుకు వేరే ప్రిమిసెస్ ఇచ్చి, హయ్యర్ ఎడ్యుకేషన్ మంత్రి గారు కాలేజీకి వేరే ప్రిమిసెస్ ఇవ్వాలని కోరుతున్నాను. కోరుట్ల డిగ్రీ కాలేజీలో సైన్సు వింగు లేదు. ఆర్ట్సు వింగులో లెక్చరర్సు లేరు. చాలా ఇబ్బంది అవుతోంది. అలాగే టెక్నికల్ ఎడ్యుకేషన్ మినిస్టరు గారిని కూడా కోరుతున్నాను...

మిస్టర్ స్పీకర్ : జీరో అవర్లో ఇన్ని ఇష్యూస్ ఒక్కసారి చెబితే ఎలాగండీ?

శ్రీ పిన్నమనేని వెంకటేశ్వరరావు : నోట్ చేసుకున్నాను అధ్యక్షా.

శ్రీ ఎస్. రామలింగారెడ్డి : స్పీకర్ సార్, ఆంధ్రప్రదేశ్‌లో గ్రామీణ ప్రాంతాలలో, పట్టణ ప్రాంతాలలో సబ్ స్టేషన్లు నిర్వహణకు గతంలో స్థానిక యువకులకు అవకాశం ఇచ్చారు. సబ్ స్టేషన్లను ముగ్గురు నలుగురు యువకులు కాంట్రాక్టు తీసుకుని నిరుద్యోగ సమస్య పరిష్కారం చేసుకుని, బ్రతుకు తెరువు చూసుకుంటున్నారు. అయితే గత ప్రభుత్వం ఒక జీవో తీసి సబ్ స్టేషన్లను ఒక బడా కాంట్రాక్టరుకు ఇవ్వడానికి నిర్ణయం తీసుకుంది.
ఉ 10 .40

ఇది ఎక్కడికక్కడ స్థానిక నిరుద్యోగం అశనిపాతంగా మారుతున్నది . దయచేసి మీ ద్వారా విద్యుత్ శాఖమంత్రిగారిని కోరేది ఆ జి వోను రద్దు చేస్తూ, సబ్ స్టేషన్ల నిర్వహణ బాధ్యత స్థానిక యువకులకు కట్టబెట్టి నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలి .

శ్రీ కె రోశయ్య ః నోట్ చేసుకున్నాను అధ్యక్షా, తగు జవాబు ఇవ్వడం జరుగుతుంది .

శ్రీ జి కిషన్ రెడ్డి ః అధ్యక్షా, రాష్ట్రంలో ఎస్‌సి, ఎస్‌టి, బిసిలకు సంబంధించి పెద్దఎత్తున సుమారు రు 30 కోట్ల వరకు బకాయి ఉంది . ప్రేవేటు కాలేజెస్‌లలో కూడా ఈ స్కాలర్‌షిప్స్‌కు సంబంధించి పెద్ద ఎత్తున గత సంవత్సరం కుంభకోణం

బయటకు వచ్చిన విషయం మనకు తెలిసిందే .    బడ్జెట్ వచ్చిన తరువాత  ఇందుకుగాను విద్యార్థులుచాలా  ఆందోళన పడుతున్నారు .  గత ప్రభుత్వం రు  403 కోట్లు ఇస్తే  ఈ ప్రభుత్వం రు . 267 కోట్లు  ఇచ్చింది కాబట్టి   ఈ సంవత్సరం గత బకాయిలు చెల్లిస్తారా లేదా ? ప్రభుత్వ వైఖరి స్పష్టం చేయాలి .  బిట్స్, పిలానీలపై కూడా  రాష్ట్రంలో చర్చ జరుగుతున్నది .  మెరిట్ మార్కుల ద్వారా కాకుండా  ఐ ఐ ఐటి ద్వారా ఎడ్మిషన్లు తీసుకుంటామని ప్రకటించారు .  మన రాష్ట్రంలో అనేకమంది విద్యార్థులు ఎంసెట్‌కు  అప్లికేషన్ పెట్టుక్కోకుండా,  బిట్స్ పిలానీ రాయడం జరిగింది .  తరువాత  రూల్స్ మార్చుకుని   ఈ రకమైన నిర్ణయం తీసుకోవడం వలన  మన రాష్ట్రంలో మెరిట్ విద్యార్థులు ఇబ్బంది పడే పరిస్థితి ఉంది .  పాత పద్ధతిలోనే ఎడ్మిషన్లు  జరిగితే మన రాష్ట్రానికి  ఎక్కువ  సీట్లు  వచ్చే అవకాశం ఉంది కాబట్టి  ప్రభుత్వం వెంటనే రాజస్థాన్‌లోని బిట్స్ పిలానీ  మేనేజ్‌మెంట్‌తో మాట్లాడి మన రాష్ట్ర విద్యార్థులకు న్యాయం చేయాలనీ,  స్కాలర్‌షిప్స్  పాత బకాయిలతో సహా చెల్లించాలని  మీద్వారా కోరుతున్నాను .

శ్రీ డి ఎస్ రెడ్యానాయక్ ః నోట్ చేసుకున్నాను అధ్యక్షా,  వెంటనే  తగుచర్యలు  తీసుకుంటాను .

MR.SPEAKER: Now tea break for fifteen minutes.

( తిరిగి సభ ఉదయం 11.07 గంటలకు సమావేశమైనది )
( మిస్టర్ స్పీకర్ అధ్యక్ష స్థానం వహించారు )

MR. SPEAKER: Before we get on to the Short Discussion మొన్న విజయవాడలో జరిగిన ఇన్సిడెంట్ పైన Minister for Home will make a statement.

శ్రీ వై.రామకృష్ణుడు : అధ్యక్షా, షార్ట్ డిస్కషన్‌లో మినిస్టర్‌గారు స్టేట్‌మెంట్ ఇవ్వడం అనేటటువంటిది ఎప్పుడూ ఎక్కడా లేదు.

MR. SPEAKER: Before starting the Short Discussion మొన్న విజయవాడలో జరిగిన ఇన్సిడెంట్ పైన స్టేట్‌మెంట్ కావాలని అడిగారు. ఇది షార్ట్ డిస్కషన్ మీద కాదు, విజయవాడలో జరిగిన ఇన్సిడెంట్ పైన స్టేట్‌మెంట్. This is a different statement. Statement on Vijayawada incident.

## హోం శాఖా మంత్రిగారి వివరణ
## విజయవాడలోని శారద పి.జి.కళాశాల ఎం.సి.ఎ. విద్యార్థిని హత్యోదంతంపై

ప్రకాశం జిల్లా ఒంగోలు నివాసి, 26 సంవత్సరాల వయస్సు గల ఎల్చూరి మనోహర్ జూన్, 21వ తేదీన విజయవాడలోని శారద పి.జి.కళాశాల ఎం.సి.ఎ. ఆఖరు సంవత్సర విద్యార్థిని, విజయవాడ కృష్ణలంక, బాలాజీనగర్ నివాసి, కాపు కులస్తురాలు, మాధవరావు కుమార్తె, 24 సంవత్సరాల వయసు గల తన క్లాసుమేటు, కుమారి రావూరి శ్రీలక్ష్మి తనను ప్రేమించడానికి నిరాకరించిందన్న కారణంపై ఆమె తన క్లాసు రూములో వైవా పరీక్షకు హాజరవుతుండగా వెదురు బొంగులు నరికే కత్తి తీసుకొని ఆమె మెడ నరికి ఆ కత్తితోనే పరారయిపోయాడు.

కళాశాల ప్రిన్సిపాల్ అందించిన సమాచారాన్ని బట్టి పోలీసులు ఆమెను విజయవాడ విజేత కార్పొరేట్ ఆసుపత్రికి తరలించగా అక్కడ ఆమె మృతి చెందినట్లు ప్రకటించారు.

విజయవాడ-2 సబ్‌డివిజన్ క్రింద గల సత్యనారాయణపురం పోలీసులు ఐ.పి.సి. 302 సెక్షన్ క్రింద నేరం నెం.312/2004గా కేసును రిజిస్టర్ చేసి విచారణను చేపట్టారు.

విజయవాడ పోలీసు కమీషనరుతో సహా సీనియర్ పోలీసు అధికారులు నేర ప్రదేశాన్ని సందర్శించారు.

నిందితుడు వై.మనోహర్ తనతో అమర్యాదగా ప్రవర్తిస్తున్నాడని, వేధింపుకు పాల్పడుతున్నాడని, తనతో ప్రేమ వ్యవహారానికి వత్తిడి చేస్తున్నాడని మృతురాలు కుమారి రావూరి శ్రీలక్ష్మి 2003, సెప్టెంబర్‌లో ప్రిన్సిపాల్‌కు ఫిర్యాదు చేసినట్లు

విచారణలో వెల్లడైంది. ప్రిన్సిపాల్ నిందితుని ప్రవర్తన గురించి అతని తండ్రికి వివరించగా ఆయన తన కొడుకుని అదుపులో వుంచుతానని హామీ ఇచ్చారు. నిందితుడు తన ప్రవర్తనను మార్చుకోనందువల్ల మృతురాలు 18-10-2003 తేదీన విజయవాడ నగరం పోలీసు కమీషనర్‌కు కూడా ఒక ఫిర్యాదును అందజేసింది. విజయవాడ పోలీసు కమీషనర్ ఈ విషయాన్ని విజయవాడలోని యాంటీ గూండా స్క్వాడ్ ( ఎ.జి.ఎస్. ) కు అప్పగించారు. అయితే, నిందితుడు కళాశాలకు సరిగా హాజరు కాకపోవడం చేత వారికి అతను కనిపించలేదు.

ఉ.11.10

17-10-1997 తేదీన ఒంగోలు - 1 టౌన్ పోలీస్‌స్టేషన్లో నిందితుడు ఏల్చూరి మనోహర్‌పై నెం.212 / 97గా ఒక రౌడీషీటును ప్రారంభించి దానిని 20-01-2001 తేదీన మూసి వేయడమయింది. ఇతను పేరు మోసిన రౌడీషీటరు మందపల్లి కనకరాజు ఎలియాస్ బుజ్జి (ఒంగోలు - 1 టౌన్ పోలీస్ స్టేషన్‌లో నెం.136) ముఖ్య అనుచరుడు ఐ.పి.సి. 307 సెక్షన్ క్రింద, ఐ.ఎ. చట్టం 27 సి.ఐ. (1) సెక్షన్ క్రింద నేరం నెం.309 / 2001లో ఒంగోలు పోలీసులు 02-12-2001 తేదీన జరిపిన ఎన్‌కౌంటర్‌లో కనకరాజు మృతి చెందాడు. మనోహర్ ఈక్రింది కేసులలో ప్రమేయం కలిగి ఉన్నాడు:

1) ఒంగోలు - 1 టౌన్ పోలీస్‌స్టేషన్ ఐ.పి.సి.34తోపాటు 324 సెక్షన్ క్రింద పెట్టిన 95 / 1994 కేసును ఒంగోలు రెండవ ఎం.ఎం.సి.సి.నెం.28 / 95 ద్వారా 17-09-1996వ తేదీన కొట్టివేశారు.
2) 02-02-1995వ తేదీ రాత్రి పీసం శ్రీనివాసరావు అనే వ్యక్తిని హత్యచేయడానికి సంబంధించి ఒంగోలు - 1 టౌన్ పోలీస్‌స్టేషన్లో ఐ.పి.సి. - 34తోపాటు 302 సెక్షన్ క్రింద నేరం నెం.13 / 1995ను నమోదు చేశారు. ఈ కేసులో అతను ఐదవ నిందితుడుగా ఉన్నాడు. ఈకేసును ఒంగోలులోని అదనపు సెషన్స్ జడ్జి ఎస్.సి.నెం.285 / 1996 ద్వారా 30-11-1998వ తేదీన కొట్టివేశారు.
3) ఒంగోలు -1 టౌన్ పోలీస్‌స్టేషన్‌లో సి.ఆర్.పి.సి. 107 సెక్షన్ క్రింద 184 / 1997ను నమోదుచేశారు. ఒంగోలులోని మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ నిందితుని సత్ప్రవర్తనకుగాను 18-10-1997వ తేదీనాటి ఎం.సి.నెం.68 / 97 ద్వారా 6 నెలల శిక్ష తగ్గించారు.

పరారీలో ఉన్న నిందితుని పట్టుకోవటానికి విజయవాడ నగర పోలీసు కమీషనరు 12 పోలీసు బృందాలను ఏర్పాటుచేశారు. విజయవాడ నగర యాంటీగూండా స్క్వాడ్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మీపతి నిందితుని జాడ కనుగొనడంలో కర్తవ్య ఉపేక్షకు పాల్పడినందుకు విజయవాడ పోలీస్ కమీషనర్ అతనిని 24-06-2004వ తేదీన సస్పెండ్ చేశారు.

ఈ కేసులో సీనియర్ సూపర్‌వైజర్ అధికారుల లోపాలపై విచారణ జరిపి, ఏమైనా లోపాలను కనుగొన్నట్లయితే వాటిపై అవసరమయిన చర్య తీసుకోవలసినదని హైదరాబాద్‌లోని ఆంధ్రప్రదేశ్ పోలీస్ డైరెక్టర్ జనరల్‌కు ఆదేశాలను జారీచేయడమయినది. 12 టీమ్స్ నాలుగు రోజులనుండి విగరస్‌గా ప్రయత్నంచేసి రాత్రి మద్రాస్‌లో మనోహర్‌ను పట్టుకోవటం జరిగింది. అతనిని అరెస్ట్‌చేసి ఇక్కడకు తీసుకురావటం జరుగుతుందని తెలియచేస్తున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: పోలీసులే పట్టుకున్నారా లేక అతనే సరెండర్ అయ్యాడా? మీరు స్టేట్‌మెంట్ ఈ విషయం చెప్పలేదు. మద్రాస్ వెళ్లిన మనోహర్ చెన్నైలోని ఎగ్మూర్ పోలీస్‌స్టేషన్‌లో స్టేట్‌మెంట్ ఇచ్చినట్లుగా వచ్చింది. అతను సరెండరై స్టేట్‌మెంట్ ఇచ్చాడా లేక మీరు పట్టుకున్నారా? ఏది వాస్తవం?

శ్రీ కె. జానారెడ్డి: ఇతను మద్రాస్‌లో లొంగిపోయినట్లుగా మా పోలీసులకు ఇన్ఫర్మేషన్ వచ్చింది. వెంటనే మా పోలీసులు వెళ్లారు.

SRI GADE VENKAT REDDY: Sir, the statement made by the Hon'ble Home Minister says, "Deceased also lodged a complaint with the Commissioner of Police,Vijayawada City on 18.10.2003. Since the accused did not change his behaviour,Commisioner of Police, Vijayawada referred the matter to Anti-Goonda Squad (A.G.S.),Vijayawada." When was this matter referred to Anti-Goonda Squad (A.G.S.)? Again, second point is he is a rowdy-sheeter and he was involved in a number of cases. అటువంటి ఇతనిపై లక్ష్మి అనే అమ్మాయి కంప్లైంట్ ఇచ్చినప్పటికీ పోలీసులు తాత్సారం చేసినందువల్లే ఆ అమ్మాయిని చంపటం జరిగింది. Who was responsible for that? You have to necessarily take action against him. యాంటీ గూండా స్క్వాడ్ ఎస్.ఐ., సి.ఐ.ల మీద యాక్షన్ తీసుకుంటే సరిపోదు. Government has to clarify this issue, Sir.

శ్రీ నోముల నరసింహయ్య: అధ్యక్షా, నేను మినిష్టర్‌గారిని చిన్న వివరణ ఇవ్వవలసినదిగా కోరుతున్నాను. ఇచ్చిన స్టేట్‌మెంట్ ప్రకారం నేరస్థుని మీద 9 కేసులు ఉన్నాయి. నేను వినటం తప్పో , మీరు చెప్పేది తప్పో క్లారిఫై చేయాలి. ఈయనపై రౌడీషీట్ ఓపెన్‌చేసి క్లోజ్ చేసినట్లుగా చెప్పారు. 1995 నుండి 9 కేసులు ఉండి సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న ఇతనిపై రౌడీషీటును ఓపెన్ చేసి ఎందుకు క్లోజ్‌చేయటం జరిగింది? దీని వెనుక ఉన్న నాయకులు ఎవరు? దీనిని క్లోజ్ చేయటంలో is there any influence? దీని వివరాలు ఇవ్వాలి. మరలా పోలీస్ కమిషనర్‌వద్ద కంప్లైంట్ ఇచ్చినప్పుడు ఎస్కేప్ అయ్యాడంట్ మాటలు కాదు కదా? దీనినిబట్టి ఎంత ఇన్‌ఫ్లుయెన్స్ ఉందో అర్థంచేసుకోవచ్చు. దీనిని కూడా విచారణ చేయాలి. ఇంత దుర్మార్గమైన నేరస్థులు తయారవ్వటానికి ఎవరు కారణమో కూడా తెలియచేయాలి.

శ్రీ సిహెచ్. వెంకటరెడ్డి: అధ్యక్షా, ఈ సంఘటన రాష్ట్ర వ్యాప్తంగా బాలికల హృదయాల్లో మానసికమైన ఆవేదనను నింపింది. 18-10-03వ తేదీనాడు కమీషనర్‌గారికి ఫిర్యాదు చేసిన తరువాత కమీషనర్‌గారు బాగా యాక్ట్ చేశారు. యాంటీ గూండా స్క్వాడ్‌కు ఈ విషయాన్ని అప్పగించారు. వారు సరైన పద్ధతిలో చర్యలు తీసుకోలేదు. అతనిని పట్టుకోవటంలో విఫలమయ్యారు. ఆ యాంటీ గూండా స్క్వాడ్ మీద ఏదైనా ఇన్‌ఫ్లుయెన్స్ జరిగిందా? దీని వెనుక ఎవరున్నారు? అతను ఎటువంటి వాడో మనకు క్లియర్‌గా సమాచారం వస్తుంది. 1995 నుండి ఇటువంటి కార్యకలాపాలను చేస్తున్న ఇతనిపైన సీరియస్‌గా విచారణ జరపవలసిన అవసరం ఉంది. ఇతని బ్యాక్‌గ్రౌండ్‌ను కూడా విచారించి సమగ్రమైన దర్యాప్తుచేయాలని, అతని బ్యాక్‌గ్రౌండ్ ఏమిటి, స్నేహితులు ఎవరు, సపోర్టర్స్ ఎవరు అనే విషయాలన్నీ తెలుసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: అధ్యక్షా, రాష్ట్ర మొత్తంలో ఈ న్యూస్ సెన్సేషన్ సృష్టించటమేకాకుండా విద్యార్థుల్లో, మహిళల్లో ఒక రకమైన అభద్రతాభావం కల్గించింది. నేను మంత్రిగారిని అడిగేది ఏమంటే అతను తన కత్తిని అక్కడే పారవేసిపోయానని మద్రాస్‌లో పోలీసులకు లొంగిపోయినప్పుడు స్టేట్‌మెంట్ ఇచ్చాడు. మీ వివరణ ప్రకారం కత్తి తీసుకువెళ్లాడనేది వచ్చింది. అంతేకాకుండా అతనిపై 7, 8 కేసులు ఉన్నాయి. రౌడీషీట్‌ను పెట్టటం, తీసివేయటం జరిగింది.

(ఈ సందర్భంగా కాంగ్రెస్‌పార్టీకి చెందిన ఒక గౌరవసభ్యుడు ''అవన్నీ మీ హయాంలోనే జరిగాయి'' అని అన్నారు)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: అధ్యక్షా, చాలామంది క్రొత్తవారు వచ్చారు. ఓపిక పట్టాలి. వారు చాలా విషయాలు నేర్చుకోవాలి. వారు నేర్చుకునే ప్రాసెస్‌లో ఉన్నారు. ఎవరి హయాంలో జరిగినా నిందితులు నిందితులే. నిందితులు ఎవరైనా యాక్షన్ తీసుకోమంటున్నాము. ఎవరి హయాంలో జరిగిందనేది కాదు. ఇటువంటివి కాంగ్రెస్ హయాంలో కూడా జరిగాయి. గవర్నమెంట్ అనేది కంటిన్యువస్ ప్రాసెస్. పాపం క్రొత్తగా కొందరు మిత్రులు వచ్చారు. వారు ఊరికే రెచ్చిపోయే పరిస్థితిలో

ఉన్నారు. వారు రెచ్చిపోకుండా ప్రశాంతంగా ఉండాలి. ముందుముందు చాలా రోజులు ఉన్నాయి. వారు నేర్చుకోవలసినది చాలా ఉంది. ఈ విషయంలో చాలా కఠినమైన చర్యలు తీసుకోవాలని మంత్రిగారిని కోరుతున్నాను. ఇన్వెస్టిగేషన్ ప్రాపర్గా జరిపించాలి. కాలయాపన చేయకుండా, అవసరమైతే ఒక స్పెషల్ కోర్టు వేసి దానిద్వారా ట్రయల్స్ జరిపిస్తే దోషులకు తొందరగా శిక్షపడే అవకాశం ఉంటుంది. ఇన్వెస్టిగేషన్కు ఒక టైమ్ బౌండ్ ప్రోగ్రామ్ పెట్టుకుని అవసరమైతే ఒక కోర్టును డిజిగ్నేట్ చేసుకుని నిందితున్ని కఠినంగా శిక్షించాలని కోరుతున్నాను.

ఉ.11.20

ఈ రోజు మనందరం ఈ విషయంపై కాన్సన్ట్రేట్ చేస్తున్నాము. కొన్ని రోజులుపోతే కనుమరుగయ్యే పరిస్థితి వస్తుంది. కాబట్టి, ఒక స్పెషల్ కోర్టునో, లేక మరో కోర్టుని డిజిగ్నేట్ చేసో, థరోగా ఇన్వెస్టిగేట్ చేయించి కఠినమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ఆనం రామనారాయణరెడ్డి :- అధ్యక్షా, మొన్న విజయవాడలో జరిగిన దారుణ సంఘటనపై ఈ సభ అంతా మంత్రి గార్ని స్టేట్మెంట్ ఇవ్వాలని, చర్చ జరపాలని కోరడం జరిగింది. మనోహర్ తమిళనాడు పోలీసులకు లొంగిపోతే, మన రాష్ట్ర పోలీసులు అతన్ని అరెస్టు చేసి తీసుకురావడం జరిగిందని మంత్రిగారు చెప్పడం జరిగింది. ఏ కాలేజీలో ఈ సంఘటన జరిగిందో, ఆ కాలేజీ మేనేజ్మెంట్ వైఫల్యం ప్రస్ఫుటంగా కనిపిస్తోంది. దీనిపైన విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి. ఈ సంఘటన పూర్వాపరాలు పరిశీలిస్తే, అతను రౌడీ షీటర్. అనేక క్రిమినల్ కేసుల్లో అతను కోర్టుకి హాజరయ్యాడని, శిక్షలు పడ్డాయని, కొన్ని కేసుల్లో అక్విటల్ వచ్చిందని మంత్రి గారి స్టేట్మెంట్ ప్రకారంగా తెలుస్తోంది. కొంత మంది రాజకీయ ప్రముఖులకు అతను పూర్తి స్థాయిలో అనుచరుడిగా ఉన్నారని పత్రికల్లో వచ్చిన వార్తల ప్రకారం తెలుస్తోంది. నేను పేర్లను చెప్పడం లేదు. దీంట్లో మాజి ఎమ్.పి. అని, ప్రస్తుత శాసనసభ సభ్యుడని పత్రికల్లో రావడం జరిగింది. మంత్రి గారు వీటిపైన విచారణ జరిపించాల్సిందిగా కోరుతున్నాను. వాస్తవాలను వెలికి తీయండి. మన కుటుంబాల్లోని ఆడపిల్లలు బడికో, కాలేజీకో చదువుకోడానికో గ్రామాలకు, పట్టణాలకు వెళ్లాలంటే భయపడే పరిస్థితిని కల్పించినటువంటి దుర్మార్గుడికి శిక్ష పడాలి. ఒక రౌడీషీటరుగా, ముద్దాయిగా గుర్తించబడిన వ్యక్తికి మద్దతు పలికిన రాజకీయ పార్టీ నాయకుల పేర్లు బయట పెట్టాల్సిన అవసరం ఉంది. దీనిపైన కూడా విచారణ జరిపి, మద్దతు ఇచ్చిన వారిపై కఠిన చర్యలు తీసుకోండి. విచారణ పూర్తి స్థాయిలో జరిపి ఈ సభకి తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలియజేస్తున్నాను. ఈనాడు, శాసనసభ సభ్యుడంటే ఇక్కడ ఉన్న 294 మందిలో ఎవరిపైన ఈ ఆరోపణ అని, అలాగే ఒక మాజీ పార్లమెంట్ సభ్యుడు అంటే ఎవరిపైన ఈ ఆరోపణలు పెట్టబడ్డాయని ప్రజలు ప్రశ్నించే పరిస్థితి ఉంది. అందుచేత ఈ అంశమై పూర్తి స్థాయిలో విచారణ జరిపి, ఆ వ్యక్తుల పేర్లను బయట పెట్టాలని కోరుతున్నాను.

శ్రీ పి. జనార్ధనరెడ్డి :- అధ్యక్షా, గతంలో ఈ అంశాన్ని జీరో అవర్లో ప్రస్తావించడం జరిగింది. శ్రీలక్ష్మి అనే విద్యార్థినిని మనోహర్ అనే సహ విద్యార్థి తరచు వేధింపులకు గురి చేస్తున్నాడని పి.జి.కాలేజీ ప్రిన్సిపాల్కి సెప్టెంబర్ 2003న, నగర పోలీసు కమీషనర్కి 18 అక్టోబర్ 2003న కంప్లయింట్ ఇవ్వడం జరిగింది. అతను రౌడీ షీటర్. మర్డర్ కేసుల్లో ఇన్వాల్వ్ అయ్యాడని మంత్రి గారు డీటేల్డ్గా స్టేట్మెంట్లో ఇవ్వడం జరిగింది. 17.10.97న అతనిపై రౌడీషీట్ తెరవడం జరిగింది. 20.1.01న దాన్ని తీసివేయడం జరిగింది. క్రిమినల్ కేసులు ఉన్న అతనిపై రౌడీ షీట్ని ఎందుకు తీసేశారని అడుగుతున్నాను. ఇటువంటి కేసుకు పాల్పడిన వ్యక్తికి కఠినమైన శిక్షని వేస్తే మిగతా వారికి భయం ఉంటుందని తెలియజేస్తున్నాను. అతను మన రాష్ట్రంలో సరెండర్ అయితే ఇబ్బంది వస్తుందనేమో తమిళనాడుకి వెళ్లి అక్కడ సరెండర్ అయ్యారు. నేడు అక్కడ నుండి ఇక్కడకు తీసుకు వచ్చారు. అమ్మాయిలను, మహిళలను ముఖ్యంగా డౌరీ కేసుల్లో ఎవరైతే వేధిస్తుంటారో వారిని శిక్షించడానికి ఒక స్పెషల్ కోర్టుని ఏర్పాటు చేసి వెంటనేఎంక్వైరీ చేసి, తొందరగా జడ్జిమెంట్ వచ్చేట్లు చర్య తీసుకోవాలని కోరుతున్నాను. కాలేజీ మేనేజ్మెంట్ని, ప్రిన్సిపాల్ని వెంటనే అరెస్టు చేస్తారా? ఆ అమ్మాయి ఏ ఇన్స్పెక్టర్కి కంప్లయింట్ చేసిందో ఆ ఇన్స్పెక్టర్ అక్కడ ఉన్నాడా లేడా? ఉంటే అతనిపై

తీసుకొనన చర్యలేమిటి? ఆ అమ్మాయికి తల్లిదండ్రులు లేరు. ఆ అమ్మాయి చనిపోయినప్పుడు, ఆడపిల్లలు పాడె పట్టుకొని మృతదేహాన్ని తీసుకు వెళ్లడం జరిగింది. దీనిని సీరియస్‌గా తీసుకోవాలి. అక్కడ ఉన్న పోలీసు శాఖ వారిని సస్పెండ్ చేయాలి. ప్రిన్సిపాల్‌ని వెంటనే అరెస్టు చేసి అతనిపై కేసులు పెట్టాలని కోరుతున్నాను.

శ్రీ ఎమ్. బుద్ధప్రసాద్(అవనిగడ్డ) :- అధ్యక్షా, చాలా దురదృష్టకరమైన, దుస్సంఘటన విజయవాడలో జరిగింది. దీంట్లో పోలీసుల వైఫల్యం చాలా స్పష్టంగా కనిపిస్తోంది. రిపోర్టు చేసిన తరువాత అక్కడ పోలీసు కమీషనర్ సరిగా వ్యవహరించకపోవడం వల్ల, ఆ అమ్మాయి ప్రాణాలు కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని మనం ఒప్పుకోక తప్పదు. నేను కుటుంబ సభ్యులను పరామర్శించినప్పుడు ఆ విద్యార్థిని కుటుంబ సభ్యులు భయభ్రాంతుల్లో ఉన్నారు. మొత్తం కుటుంబాన్ని మట్టుపెడతానని మనోహర్ హెచ్చరించాడుట. ఆ అమ్మాయి చనిపోయింది. ఆమె సోదరుడు, సోదరి ఇతర బంధువులు ఉన్నారు. మా ప్రాణాలకు రక్షణ ఏమిటని వారు మమ్మల్ని ప్రశ్నించడం జరిగింది. గౌరవ మంత్రి గారు వారి కుటుంబానికి సంపూర్ణమైన రక్షణ కల్పించాల్సిన బాధ్యత ఉందని మనవి చేస్తున్నాను. ఈ దుస్థితికి కారణమైన వారిపై ఏవిధమైన చర్యలు తీసుకొంటున్నారో చెప్పాలి.

ఆ కళాశాలకు సంబంధించిన లెక్చరర్ సెహ్రూ ఈ నిందితుడికి పూర్తిగా అండదండలు అందించాడని, అందువల్లనే ఆ అమ్మాయి చనిపోవడం జరిగిందని, బాధితురాలి కుటుంబ సభ్యులు నాతో చెప్పడం జరిగింది. దీని విషయమై విచారణ జరిపి సెహ్రూ అనే లెక్చరర్‌పై చర్యలు తీసుకొంటారా? చెప్పాలి.

శ్రీ పి. కేశవ్ :- అధ్యక్షా, ఈ సభలో మనందరం ఈ సంఘటనపై ఆందోళన వ్యక్తం చేశాం. ఈ సంఘటనలో ఎట్టకేలకు, చిట్టచివరకు 12 బృందాలుగా పోలీసులను ఏర్పాటు చేసినా, అతను మన రాష్ట్రంలో దొరకలేదు. మద్రాసు పోలీసులకు సరెండర్‌కావడం జరిగింది. తరువాత మనం అతన్ని తీసుకురావడం జరిగింది. ఈరోజ విద్యాలయాల్లో, విద్యార్థిని, విద్యార్థుల్లో, ముఖ్యంగా విద్యార్థినుల తల్లిదండ్రులలో ఒక భయాందోళన ఉంది. ఈ రోజు పోలీసు వ్యవస్థ సక్రమంగా పనిచేస్తోందా? లేదా? అనే అనుమానం ఉన్న పరిస్థితుల్లో తల్లిదండ్రులు, విద్యార్థినుల్లో మనో ధైర్యం పెంపొందించే విధంగా, ఈ వ్యవస్థపై నమ్మకం కలిగించే విధంగా ప్రభుత్వం స్పష్టమైన చర్యలు తీసుకొంటుదా అని అడుగుతున్నాను.

శ్రీ హెచ్. అప్పయ్యదొర (టెక్కలి):- అధ్యక్షా, చాలా దురదృష్టకరమైన, విచారకరమైన సంఘటన ఇది. రౌడీలకు వ్యతిరేకముగా సాక్ష్యం చెప్పడానికి సాక్షులు ముందుకు రారు. అది ప్రధానమైన విషయం. ఆయన ఒకప్పుడు మర్డర్ కేసులో ముద్దాయిగా ఉండి, తప్పించుకొన్నాడంటే, సాక్ష్యాలు బలహీనమై పోతాయి. ఎందుకంటే, వారికి కూడా భయం ఉంటుంది. ప్రపథమంగా తీసుకోవాల్సిన చర్య ఏమంటే ప్రాసిక్యూషన్ వారు ఆయనకు బెయిల్ రాకుండా, సాక్షులతో, సాక్ష్యాన్ని ట్యాంపర్ చేయనీయకుండా ఉండడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని, కేసు పూర్తయ్యే వరకు నిత్య నిఘా ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. అపోజిషన్ పార్టీ లీడర్ చెప్పిన అభిప్రాయంతో నేను కూడా ఏకీభవిస్తున్నాను. ఈ కేసు విషయమై ఒక ప్రత్యేకమైన కోర్టుని ఏర్పాటు చేసి, ప్రత్యేకంగా ఇన్‌వెస్టిగేషన్‌ని టైమ్ బౌన్డ్ కార్యక్రమంగా పెట్టుకొని చేయాల్సిన అవసరం ఉంది. టైమ్ బౌన్డ్ కార్యక్రమమే కాకుండా, త్వరగా విచారణ చేయించాల్సిన అవసరం ఉంది. లేకపోతే, జరిగే ల్యాప్సెస్ మనందరకు తెలుసు. ముందుగా, పి.ఆర్.సి. కేసు రిజిస్టర్ అవుతుంది. తరువాత కమిటల్ అవుతుంది. సెషన్ కోర్టుకి వెళుతుంది. అక్కడ విచారణ జరుగుతుంది. దీనికి ప్రత్యేకమైన కోర్టు వేసినట్లైతే, ఇటువంటి రౌడీలకు బుద్ధి చెప్పకపోతే సాక్షులు ముందుకు రారు. ఇక్కడ గౌరవ సభ్యులు చెప్పారు.
ఉ. 11.30

గౌరవ సభ్యులు చెప్పారు. ఆ లెక్చరర్ ఈయనకు కూడా స్నేహితులని. డైరెక్ట్ ఎవిడెన్సు వాళ్లు ఇవ్వాలి. అక్కడ వున్న విద్యార్థులు ఎవిడెన్సు ఇవ్వాలి. మరి వారంతా సాక్ష్యం ఇవ్వడానికి ముందుకు వస్తారా? పోలీసులు ఏదో వాళ్లు ఇచ్చినట్లు రికార్డు చేస్తారు because they are all direct witnesses. కానీ కోర్టులలోకి వచ్చేప్పటికి they will become hostile. కాబట్టి ఈ కేసులు పోవడానికి అవకాశం వుంటుంది. ఇటువంటి రౌడీయిజాన్ని మనం ప్రోత్సహించ కుండా వుండాలంటే , రౌడీలను సంప్రదించకుండా ఉన్నంతవరకు ప్రత్యేకమైన కోర్టులను ఏర్పాటు చేసి , టైం బౌండు కార్యక్రమం పెట్టి చేయాలి. నా అనుభవంతో మీకు చెబుతున్నా. అందుకే ఈ కార్యక్రమాలను మనం గౌరవ మాజీ ముఖ్యమంత్రి గారు చెప్పినట్లు ప్రత్యేకమైన కోర్టులను పెట్టి తొందరగా విచారణ జరిపించవలసిన అవసరం ఎంతైనా ఉందని మనవి చేసుకుంటున్నాను.

•డా. జి. చిన్నా రెడ్డి (వనపర్తి): అధ్యక్షా, కుమారి శ్రీలక్ష్మి హత్య తర్వాత నేను ఆశ్చర్యపడుతున్న విషయం ఏమంటే ఇలాంటి క్రిమినల్ బ్యాక్ గ్రౌండ్ ఉండే వ్యక్తికి , రౌడీషీటరుకు కాలేజీలో అడ్మిషన్ ఎలా ఇచ్చారో నాకు అర్థం కాలేదు. ఒక పవిత్రమైన దేవాలయం వంటి ఈ కళాశాలలో ఈ లాంటి రౌడీషీటర్స్‌ను ఎలా చేర్చుకున్నారు? మర్డర్ కేసులో పెండింగు ఉన్నటువంటి ఈ లాంటి వ్యక్తులను చేర్చుకోవడం మూలంగా ఆ కాలేజీల వాతావరణం కలుషితం అవుతోంది. అటువంటి క్రిమినల్ మెంటాలిటీ ఉన్న వారిపై, కేసులు పెండింగులో వున్న వారు, నేర చరిత్ర వున్న వారిని పవిత్రమైన కాలేజీలలో చేర్చుకోకుండా భవిష్యత్తులో అయినా అడ్మిషన్ ప్రొసీజరును మార్చవలసిన అవసరం వుందని నేను గట్టిగా నొక్కి చెబుతున్నాను. ఇలాంటి నేర చరిత్ర వున్న వారిని ఈ కళాశాలలలో చేర్చుకునే అవకాశం లేకపోతే కుమారి శ్రీ లక్ష్మి హత్య జరిగే అవకాశం ఉండదని మనవి చేస్తున్నాను. కనీసం ఇలాంటి ఇన్‌స్టిట్యూషన్స్ ఏవయితే ఉన్నాయో అక్కడ అడ్మిషన్ ప్రొసీజర్స్‌లో విద్యార్థులకు క్రిమినల్ బ్యాక్ గ్రౌండ్ ఉందా లేదా అన్న విషయాలను ముందుగానే గుర్తించి, క్రిమినల్ బ్యాక్ గ్రౌండ్ లేని వారిని కళాశాలలో చేర్చుకుంటే ఇటువంటి , క్రిమినల్స్‌కు అడ్మిషన్ ఇవ్వకపోతే తిరిగి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చేసిన వాళ్లం అవుతామన్న మాటను మనవి చేస్తున్నాను. నవ్య సమాజంలో, అధునాతన సమాజంలో ఈ విధమైన సంఘటనలు జరగడం చాలా దురదృష్టకరం . కాబట్టి తప్పకుండా ఆ విధమైన గట్టి చర్య తీసుకోవలసిన అవసరం ఉంది. అడ్మిషన్ ప్రొసిజర్‌పై మనం గట్టి దృష్టి పెట్టవలసిన అవసరం ఉందని మీ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకు వస్తున్నాను.

శ్రీ వంగ వీటి రాధాకృష్ణ (విజయవాడ – తూర్పు): స్పీకర్ గారూ , ఇందాక చంద్రబాబు నాయుడు గారు మెన్షన్ చేసినట్లు అక్యూజ్డ్ ఆయుధాన్ని ప్రక్కన పారవేశారన్నారు. వచ్చిన పోలీసు రిపోర్టు ప్రకారం అక్యూజ్డ్ అయిన మనోహర్ బైటకు వచ్చి కత్తి తుడుచుకుని షర్ట్ లోపల పెట్టుకొని వెళ్లాడని ఉంది. అలాగే ఆ కాలేజ్ మేనేజ్‌మెంట్ కమిటీ ఈ సంఘటన జరిగినా కూడా ఏమీ యాక్షన్ తీసుకోలేదు. ఈ సంఘటన జరుగుతున్నప్పుడు అక్కడ ఉన్న వారంతా దాక్కున్నారు. కాబట్టి కాలేజ్ కమిటీ మీద యాక్షన్ తీసుకోవాలి. పోలీసులపైన యాక్షన్ తీసుకోవాలి. సస్పెండ్ చేయడమే కాదు యాక్షన్ తీసుకోవాలి. అలాగే నెహ్రూ అనే మనోహర్ ఫ్రెండ్ కరెక్టుగా ఇన్సిడెంట్ జరుగక ముందు అమ్మాయిని హెరాస్ చేశాడు. దాని మీద కూడా పోలీసులు ఏమీ యాక్షన్ తీసుకోలేదు. అతనిని కస్టడీలోకి తీసుకున్నారు ఓన్లీ క్వశ్చన్ చేసి వదలి వేశారు. తర్వాత ఇప్పటి వరకు ఎటువంటి యాక్షన్ తీసుకోలేదు.

ఇందాక చంద్రబాబు నాయుడు గారు అన్నట్లుగా ఇలాంటి వాటిలో స్పెషల్ కేసులకు ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేయాలి. _ ఎందుకంటే ప్రాసెస్ స్లో అయిన కొద్దీ ఇలాంటివి కొట్టుకు పోతాయి. కాబట్టి స్పెషల్ కేసులలో మాకు తెలిసిన ప్రకారం, నా పర్సనల్ ఎక్స్‌పీరియన్స్ ప్రకారం కూడా స్పెషల్ కేసులను ఫాస్ట్ ట్రాక్ కోర్టు చేస్తే బాగుంటుందని అనుకుంటున్నాము. అలాగే ఇప్పుడు లక్ష్మీపతి అనే ఆయనను సస్పెండ్ చేశారు. మరి దానిపరంగా ఇంతకు ముందు పోలీసు కంప్లెయింట్ చేసినా

• An asterisk before the name indicates confirmation by the Member.

ఏమీ చర్య తీసుకోకపోవడంతో , పోలీసు కమీషనర్‌కు కంప్లెయింట్ చేశారు. అయినా ఇప్పటి వరకు ఆయన మీద యాక్షన్ ఏమీ తీసుకోలేదు. ఈ పరంగా హోం మినిస్టరు గారు ఏమి చర్య తీసుకుంటారని అడుగుతున్నాను. అలాగే ఆ ఫామిలీకి చాలా నష్టం జరిగింది. గవర్నమెంట్ తరఫున ఆ ఫామిలీకి కాంపెన్‌జేషన్ ఎలవ్ చేస్తే బాగుంటుందని కోరుకుంటున్నాను.

శ్రీ సి. నర్సిరెడ్డి (మక్తల్): అధ్యక్షా, ఈ సంఘటనను చూస్తే గుండాలను పెంచి పోషిస్తున్నారా అన్న అనుమానం కలుగుతోంది. 1997 వ సంవత్సరంలో ఇతనిని పోలీస్ స్టేషన్‌లో రౌడీ షీటరుగా నమోదు చేశారు. ఎందుకనో ఆ తర్వాత అంటే 2001 వ సంవత్సరంలో రౌడీషీటర్‌గా అతనిని తీసి వేయడం జరిగింది. మరి ఆ తర్వాత ఇప్పుడు ఈ సంఘటన చూస్తే కుమారి లక్ష్మి గారు 2003 వ సంవత్సరం సెప్టెంబర్‌లో కాలేజ్ ప్రిన్సిపాల్‌కు ఫిర్యాదు చేశారు. ఆ ప్రిన్సిపాల్ ఎటువంటి చర్య తీసుకోలేక పోయారని, మళ్లీ అక్టోబర్ మాసంలో ఫిర్యాదు చేయడం జరిగింది. పోలీసు వాళ్లు కూడా ఇతను రౌడీ షీటర్ అయినప్పటికీ ఎందుకు స్పందించలేదో, ఏమిటో నాకు అర్థం కావడం లేదు. ఇదే విధంగా కొనసాగితే ఈ సమాజంలో ఆడపిల్లలు ఇక చదువుకునే పరిస్థితి చాలా దుర్భరంగా తయారవుతుందని మనం గమనించవలసిన అవసరం ఉంది. చిన్నా రెడ్డి గారు చెప్పినట్లు రౌడీ షీటర్‌లకు ఎవరికీ, ఏ విధంగానూ అడ్మిషన్స్ ఇవ్వడానికి అవకాశం లేని పరిస్థితులను మనం ఏర్పరచాలి. ఇప్పుడు జరిగిన ఈ సంఘటనపై తప్పకుండా సాధ్యమైనంత తొందరగా చర్య తీసుకుని నిందితునికి శిక్షపడేలా చేయాలని తమరి ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ జి. వీర శివా రెడ్డి (కమలాపురం): అధ్యక్షా, సంచలనమైన ఈ కేసులో , 12 బృందాలు ఏర్పడి పట్టపగలు హత్య చేసి ముద్దాయి తప్పించుకుని పోవడానికి, పోలీసుల వైఫల్యమే కారణం . ఈ కేసులో ముద్దాయి ఈ నేరం నుంచి తప్పించుకోకుండా పోవాలంటే 4, 5 సంవత్సరాలు సెషన్స్ కోర్టులో కేసును విచారించ కూడదు. సాక్షులెవరూ కూడా అప్పుడు సాక్ష్యానికి నిలవరు. ఈ కేసును ప్రతి సాక్షి చేత మెజిస్ట్రేట్ వద్ద 162 సెక్షన్ కింద వాంగ్మూలం ఇప్పించాలి. దాని వల్ల సాక్షి రేపు సెషన్స్ కోర్టులో అబద్ధపు సాక్ష్యం చెప్పడానికి వీలులేని పరిస్థితి వస్తుందని మంత్రి గారికి మీ ద్వారా తెలియజేస్తున్నాను. కేసులో సాక్షులు ఎవరైతే ఉన్నారో వారందరినీ, ప్రతి ఒక్కరినీ మేజిస్ట్రేట్ దగ్గర 162 స్టేట్‌మెంట్ ద్వారా సాక్ష్యం ఇప్పిస్తే కేసు పకడ్బందీగా జరిగి ముద్దాయికి శిక్షపడే అవకాశం ఉంటుందని మంత్రి గారి దృష్టికి తెస్తున్నాను.

శ్రీ జి. కిషన్ రెడ్డి : అధ్యక్షా, తల్లి తండ్రీ లేనటువంటి ఈ అమ్మాయి 18-10-2003 న ఎస్.పి గారికి ఫిర్యాదు చేసింది. జనరల్‌గా కింది స్థాయి లో న్యాయం జరుగకపోతే మనం ఎస్.పి. స్థాయికి వెడతాము. మరి ఆ విధంగా ఆమె ఎస్.పి గారికి ఫిర్యాదు చేసింది . అలా చేసి 8 నెలల కాలం జరిగినప్పటికీ ఆ అమ్మాయికి న్యాయం జరగలేదు. యాంటీ గుండా చట్టానికి సంబంధించి ఆ అమ్మాయికి న్యాయం చేయలేదు. Is it not the responsibility of the S.P. to review the case? ఆ విధంగా చేసిన తర్వాత సి.ఐ.కి బాధ్యత అప్పగించారు. తర్వాత కూడా న్యాయం జరగలేదు. ఆయనకు బాధ్యత లేదా? ఈ విషయాన్ని ఆలోచించాలి. అదే విధంగా ఈ రోజు పోలీసు స్టేషన్‌కు వెళ్లి నాకు ఏదో ద్రోహం జరుగబోతుందని ఫిర్యాదు చేయడం జరిగినప్పటికీ ఆ అమ్మాయికి న్యాయం జరగలేదు. ఆ విధంగా ఎంతో బాధపడి ఆ అమ్మాయి విజయవాడ నుంచి హైదరాబాద్‌కు ఎడ్రెస్ షిఫ్ట్ చేసుకుని, చదువును షిఫ్ట్ చేసుకుని పోలీసు స్టేషన్‌కు వెళ్లినా గానీ వారు కలుగ చేసుకోక పోవడం విచారకరమైన విషయం . ఇందులో కళాశాల మేనేజ్‌మెంట్‌కు కూడా బాధ్యత ఉంది. దాని మీద ఏమి చర్య తీసుకున్నారు? కళాశాల మేనేజ్‌మెంట్ కు సంబంధించి మంత్రి గారికి తెలియవలసిన అవసరం ఉంది. ఈ నివేదిక నాకు తెలియదు. ఈ రకమైన, ఈ విధమైన నివేదికలో కూడా కులాలు చూడవలసిన అవసరం లేదు. ఈ రోజు ఎస్.సి అందులో సబ్ కాస్ట్ కాపు. ఇది చూపవలసిన అవసరం ఉందా? నాకు తెలిసినంతవరకు కేసులకు కులం ఉండదు. వారి కులం దౌర్జన్యమే.

ఉ.11.40

బాదితులకు ఒకటే కులం, బాధితులు దౌర్జన్యాలకు బలైపోయేటటువంటి కులం, కాబట్టి నేరస్థులకు, బాధితులకు కులం ఉండకూడదు. ఈ పవిత్ర సభలో అలాంటి వ్యక్తులకు కులం గురించి మాట్లాడకూడదు అని చెప్పి ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను.

శ్రీ ఇ.రాజేందర్(కమలాపూర్): అధ్యక్షా, ఈ మధ్య కాలంలో క్రిమినాలజీ అనేది విపరీతంగా పెరిగిపోయింది. మొండాన్ని, తలకాయని వేరు చేసే పద్ధతి, ముక్కల, ముక్కల నరికి భయభ్రాంతులను చేసే ప్రమాదాలు ఉన్నాయి. పార్టీలకు అతీతంగా వీళ్లఅందరి మీద సీరియస్‌గా చర్యలు తీసుకోకపోతే రేపు ఇంకా ప్రమాదకరమైన పరిస్థితులు వస్తాయని చెప్పి నేను ఆంధోళన చెందుతున్నాను. ఇవాళ గ్రామీణ ప్రాంతాలలో చాలా రకాలయిన క్రిమినల్సు ప్రభుత్వ వైఫల్యం వల్ల తక్షణం కంప్లైంట్ చేసిన తరువాత వాళ్ల మీద చర్యలు తీసుకోకపోవడంవల్ల ఇలాంటి పరిణామాలు జరగడానికి ఆస్కారం వుంది. ప్రభుత్వం పరంగా, ఏ కంప్లైంటు వచ్చినా తక్షణమే చర్యలు తీసుకోవాలని మీ ద్వారా మనవిచేస్తున్నాను.

శ్రీ డి.ఉమామహేశ్వరరావు(నందిగామ): అధ్యక్షా, ఈ సంఘటన జరిగిన తరువాత విజయవాడ బార్ అసోసియేషన్ నిందుతుని తరుపున ఎవరు ఆర్గ్యూ చేయకూడదని నిర్ణయం తీసుకోవడం జరిగింది. మీ ద్వారా స్టేట్ బార్ అసోసియేషన్‌కు అపీల్ చేస్తున్నాను, ఇటువంటి నిందుతుడికి ఎవరు కూడా ఆర్గ్యూ చేయకుండా ఉండాలి. స్పెషల్ కోర్టు వెంటనే వేసి శిక్ష పడేటట్లు చేయగల్గితే రాష్ట్ర వ్యాప్తంగా అన్నీ కాలేజిల్లో కూడా ఇటువంటి సంఘటనల్లో కంప్లైంట్సు వుంటే హోం మంత్రిగారు సంబందిత ఎస్.పి.లకు కాని కమీషనర్‌కు ఆదేశాలు ఇచ్చి భవిష్యత్తులో విద్యార్థునులకు నష్టం జరగకుండా యాక్షన్ తీసుకోవాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ గాలి ముద్దుకృష్ణమనాయుడు (పుత్తూరు): అధ్యక్షా, ఇంతకుమునుపు గుంటూరులో ఇదే విధంగా క్లాస్ రూమ్‌లో ఒక అమ్మాయిని చంపారు. మొన్న విజయవాడలో శ్రీలక్ష్మిని చంపడం జరిగింది మీకు తెలుసు. ఈరోజు ఆడపిల్లలు చదువుకుంటూ వాళ్ల కాలేజిలకు పోవడానికి మోటార్ బైక్‌లు వేసుకొని ఇండివిడ్యువల్‌గా పోతున్నారు. ఈయొక్క యూత్ కొంతమంది బస్సుల్లో, బస్సు స్టేషన్లో టీజ్ , చేజ్ చేస్తున్నారు. కొంతమంది పిల్లలు అయితే చెప్పుకోలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు, అవి ఎక్కువ అయిపోయాయి. చట్ట పరంగా చిన్న, చిన్న రూల్సు పెట్టుకుని పోలీస్ స్టేషన్‌లో కేసులు పెట్టుకుంటే, వాళ్లు తప్పించుకొని వస్తున్నారు, బెయిల్ తెచ్చుకుంటున్నారు. విద్యార్థుల కోసం డిస్‌కస్ చేసి స్పెషల్ యాక్టు పెట్టి, విద్యార్థునుల మీద ర్యాగింగ్, ఈవ్‌టీజింగ్ చేయడం, ఫాలో చేయడం, ఇళ్ల దాకా రావడం, వేదించడం, ఇటువంటివి చేసిన వాళ్ల మీద కఠినాతకఠినంగా శిక్షవేస్తే తప్ప ఇవి తగ్గవు. ఇన్సిడెంట్ జరిగినప్పుడు మనం అంతా మాట్లాడతాము, మళ్లీ కామ్ అయిపోతాము, మళ్లీ పోలీసులను బ్లేమ్ చేస్తావుంటాము. వాళ్లకు ఏదైనా స్పెషల్ యాక్టు పెట్టాలని నేను ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను.

శ్రీ డి. వెంకటేశ్వరరావు: అధ్యక్షా, ఈ సంఘటన విషయమై అందరం చెప్పడం జరిగింది. ఇదే మహిళల విషయమై ప్రకాశం జిల్లాలో జరిగిన సంఘటన. అక్కడ ఒక ఎస్.ఐ. మహిళని దురాచారానికి గురిచేశారని చెప్పి, ఆవిడ చనిపోవడం జరిగింది. అక్కడ కల్‌ప్రిట్ ఒక ఎస్.ఐ.. నిన్న ఆ ఎస్.ఐ.ని సస్పెండ్ చేయడం కూడా జరిగింది. ఇదే కాకుండా రోజు పత్రికల్లో వార్తలు చూస్తున్నాము. మహిళల మీద వరకట్న బాదితులుగా అనేక చోట్ల అత్తమామలు, భర్త ఈ రకంగా హత్యాచారాలు చేసినటువంటి విషయాలు చనిపోవడం సంఘటలు అనేకం చూస్తున్నాము. చట్టాలు ఉన్నాయి, మహిళా కమీషనరేట్ దేశస్థాయిలో ఉన్నది. ఎవరు బాదితులకు గురౌతున్నారో వాళ్లకి అన్యాయం జరుగుతున్నటువంటి విధానం మనం రోజు చూస్తున్నాము. ఎవరైన బాదితులను భర్త వేదించడం, అత్తమామలు వేదించడం, వాళ్లు కంప్లైంటు తీసుకొనివెళితే పోలీస్ స్టేషన్‌లో

వాళ్లే మళ్లీ బాధించే విధానం మనం రోజు చూస్తున్నాము. చివరికి హత్యగానో, ఆత్మహత్యగానో మనం రోజు చూస్తున్నాము. వీటికి సంబంధించి సమగ్రమైన చర్చ ఈ హౌస్‌లో జరిగి దీనికి చట్టాన్ని స్ట్రిక్ట్‌గా ఇంప్లిమెంటు చేసే విధంగా మనం చర్య తీసుకోవాలి. చట్టం స్ట్రింజంట్‌గా వాళ్లు బయటకు రాకుండా చేసేటటువంటి విధానం చాలా అవసరం అని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను.

•శ్రీమతి వి.సునీతాలక్ష్మారెడ్డి(నర్సాపూర్):అధ్యక్షా, విజయవాడలోని ఎంసిఎ కాలేజి రూములో విద్యార్థిని దారుణంగా హత్య చేయడం జరిగింది. అది నిజంగా చాలా బాధకరమైన విషయం . ఈ ఇన్సిడెంటు ఆడపిల్లలను కన్నటువంటి తల్లిదండ్రులు ఉన్నతమైన విద్యకు వాళ్ల పిల్లలను పంపించాలన్నా లేకుంటే కోఎడ్యుకేషన్ కాలేజిల్లో చదివించాలన్నా తీవ్రమైన భయభ్రాంతులకు గురౌతున్నారు. చనిపోయిన విద్యార్థిని ఆ కాలేజి ప్రిన్సిపాల్‌కి ఈ స్టూడెంటు నన్ను వేధిస్తున్నాడని చెప్పినా అతని మీద సరైన చర్య తీసుకోకపోవడం . ఆ అమ్మాయి ఎస్.ఐ.కో, సి.ఐ.కో కాకుండా కమీషనరేట్‌లో కంప్లైంటు ఇచ్చినా కూడా చర్యలు తీసుకోకపోవడంవల్ల ఆ అమ్మాయి చనిపోవడానికి కారకులు అయ్యారు. కాబట్టి ఈ చర్యకు పూనుకున్నవారిని కఠినంగా శిక్షించాలి. చర్యలు తీసుకోవడమే కాకుండా కఠినమైన చర్యలు తీసుకుంటే ఇటువంటి కార్యక్రమాలు పునరావృత్తం కాకుండా ఉంటాయి. కాబట్టి తగిన చర్యలు తీసుకోవలసిందిగా మీద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ షేక్‌నాసర్‌వలి: అధ్యక్షా, శ్రీలక్ష్మి హత్య ఇవాళ రాష్ట్రంలో విద్యార్థివిద్యార్థునలకు అతాకుతలం చేసిన పరిస్థితి ఉన్నది. సెప్టెంబరులో ప్రిన్సిపాల్‌కి రిపోర్టు ఇచ్చినప్పటికి ఎలాంటి చర్య తీసుకో లేదు. పోలీస్ శాఖకు ఇచ్చిన రిపోర్టును ఎజిఎస్‌కి హ్యాండ్‌ఓవర్ చేసినప్పటికి వారు ఎలాంటి చర్యలు తీసుకున్నది నామమాత్రం కూడా లేదు. విద్యార్థి మనోహర్ కాలేజికి అటెండ్ కావడంలేదని పేరుతో ఎలాగు అరెస్టు చేయాలి? సమాచారం తీసుకోవాలి ,చాలా నిర్లక్ష్యం చేసిన పరిస్థితి కనబడుతుంది. ముఖ్యంగా ఈ విద్యార్థిని పట్టపగలు హత్య చేసిన ఘటన ఇవాళ బెయిల్ ఇస్తే కేసు విచారణ జరగదు,2,3 సంవత్సరాలు అవుతుంది, బెయిల్ రాకుండా చేయాలి. విజయవాడ బార్ అసోషియేషన్ తీసుకున్న నిర్ణయాన్ని హైద్రాబాదు బార్ అసోషియేషన్ కూడా సహకరించి వారికి ఎవరి కూడా ఎటెండ్ కాకుండా, అలాంటి కేసులో ఉరిశిక్షపడితే అందరికి గుర్తుంటుంది. ప్రభుత్వం కూడా సహకరించి మనోహర్‌కి శిక్షంచివలసిన అవసరం ఎంతైనా ఉన్నదని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కె.జానారెడ్డి: అధ్యక్షా, చాలామంది సభ్యులు వారి సలహాలు సూచనలు ఇచ్చారు. కఠిన చర్యలు తీసుకుని దౌర్జన్యచర్యలు సంభవించకుండా విద్యార్థునులకు, ఆడవారికి తగిన రక్షణతోబాటు శాంతిభద్రతలు కట్టుబాటు విషయం తెలియచేశారు. ఒకటి ఒకటిగా సమాధానం క్లారిఫికేషన్స్‌కు చాలా సేపుపడుతుంది. అయినప్పటికి స్థూలంగా క్లుప్తంగా ఒకటి రెండు విషయాలు చెబుతాను.

ఉ.11.50

ప్రతిపక్ష నాయకులు చంద్రబాబునాయుడుగారు మాట్లాడతూ కత్తి ఎక్కడకు పోయిందని అన్నారు. కాలేజ్‌నుండి వెళ్లిపోయేటప్పుడు కత్తి ఉందన్నాము త ప్ప అతడు తనతోపాటే కత్తిని వెంటపెట్టుకుని తీసుకెళ్లాడని చెప్పలేదు. అతను మద్రాస్‌లో సరెండర్ అయ్యాడు. మన పోలీసు టీమ్స్ అతనిని తీసుకురావటానికి వెళ్లాయి. పూర్తి సమాచారం అందిన వెంటనే తెలియచేస్తాను. కులం విషయంగురించి శాసనసభ్యులు చెప్పారు. అందుకనే కులాన్ని చదవలేదు. నేను చదివినది చూసి మనందరం కరెక్ట్ చేసుకోవాలని సభ్యులను కోరుతున్నాను. పేపర్లలో ఏమేమి వచ్చినప్పటికీ మంత్రిగారు ఇచ్చిన స్టేట్‌మెంట్ కరెక్ట్‌గా ఉంటుంది. సవరణలు, తీసివేతలు అన్నీ పోయిన తరువాతనే మంత్రిగారు స్టేట్‌మెంట్ ఇస్తారు. అందువలన నేను చదివింది చూసి కరెక్ట్ చేసుకోవలసినదిగా కోరుతున్నాను. చాలా ముందు చూపుతోటే కులం ప్రస్తావన తీసుకురాలేదు. కేసుల విషయానికొస్తే ఒంగోలులో ఉన్న బుజ్జి అనే ఇతని నాయకునిపై మూడు, నాలుగు కేసులు ఉన్నాయి. ఇవీ, అవీ అన్నీ అతడికి

• An asterisk before the name indicates confirmation by the Member.

సంబంధించిన కేసులే అనుకుని కన్‌ఫ్యూజ్ కొందరిలో ఉంది. ఒంగోలులో ఇతని నాయకుడు ఒక రౌడీషీటర్. కేసులు ఉన్న ఒక రౌడీక్రింద ఇతను పనిచేశాడు. ఇతని మీద మూడు, నాలుగు కేసులు ఉన్నాయి. ఆ మూడు, నాలుగు కేసులు కూడా ఎక్విటల్ అయ్యాయి. ఇప్పుడు అతని మీద ఏ కేసు లేదు. 1997లో రౌడీషీట్ ఓపెన్ చేశారు, ఆ తరువాత క్లోజ్ చేశారు. ఇవన్నీ కోర్టులో చేసినవి. ఇవి ఏవిధంగా చేశారో మీకు వివరాలు తెలుసు. ఆ తరువాత కాలేజ్‌లో చేర్చుకోవటం అనే విషయంపైన అతనికి ఐ.సెట్‌లో ఏదైనా ర్యాంక్ వచ్చి జాయిన్ అయిన విషయం కాలేజ్ వారికి తెలిసి ఉండకపోవచ్చు. అయినా ఇతని ప్రవర్తన విషయమై ఆ మహిళ తెలిపిన తరువాత ఆ కాలేజ్ తీసుకోవలసిన చర్యలు ఎందుకు తీసుకోలేదనే విషయంపైన వారు ఇచ్చిన సరిపోలేదు. అందుకనే మేనేజ్‌మెంట్‌పైన తగిన యాక్షన్ తీసుకోమని వి.సి.కి తెలియచేశాము. యాక్షన్ ఇనిషియేట్ అవుతుంది. ఆ సమాచారం ఇంకా రాలేదు.

ప్రభుత్వం కఠినంగా ఉండాలనే ఉద్దేశ్యంతోటే గతంలో జరిగిన విషయాలను పరిగణనలోకి తీసకుని యాంటీగూండా స్క్వాడ్ ఇన్‌స్పెక్టర్ నెగ్లిజెన్స్ ఇందులో ఉందనే భావంతో వెంటనే అతనిని సస్పెండ్ చేయాలని మూడు, నాలుగు రోజుల క్రితమే ఆదేశించటం జరిగింది. మీరందరూ తెలియచేసినట్లుగా సూపర్‌వైజింగ్ కమిషనర్‌గారినుండి ఎక్స్‌ప్లనేషన్ అడిగాము. ఈ మ్యాటర్‌ను సివియర్‌గా చూడాలనే ఉద్దేశ్యంతోటే ఎక్స్‌ప్లనేషన్ అడిగాము. అది వచ్చిన తరువాత విచారిస్తాము. ఎప్పుడు, ఎక్కడ అనే విషయాలు గాదె వెంకటరెడ్డిగారు అడిగారు. బహుశా అక్టోబర్ 18వ తేదీనాడు ఆ మహిళ కంప్లైంట్ ఇచ్చింది. వెంటనే యాంటీగూండా స్క్వాడ్‌కు ఇచ్చిన తరువాత వెళ్లి చూసినవారు అతను లేడని వచ్చారు. ఒకటి, రెండు రోజులు మాత్రం క్లాసెస్‌కు వచ్చాడని, నవంబర్‌నుండి క్లాసెస్‌కు కూడా రాలేదని తెలిసింది. ఆ తరువాత ప్రాక్టికల్స్ అయిపోయాయనే ఉద్దేశ్యంతో కాలేజ్‌లో ఆ కోర్సును మూసేసారు. ఆరు నెలల తరువాత మహిళ కంప్లైంట్ కమీషనర్‌గారివద్దకు, యాంటీగూండా స్క్వాడ్‌వద్దకు వచ్చినప్పుడు పోలీసులు బాగా రెవ్యూచేసి, అంతకుముందు తెలిసి ఉండకపోయినా ఆ తరువాత బ్యాంక్‌గ్రౌండ్ అంతా తెలుసుకుని వెంటనే ఛేజ్ చేసి ఉన్నట్లయితే ఇటువంటి ఘాతుకం జరిగి ఉండకపోవచ్చు. ఆ లాప్సెస్ కంట్రోల్ చేయటానికి ప్రభుత్వం తగినటువంటి యాక్షన్ తీసుకున్నది. సభ్య సమాజం సిగ్గుతో తలదించుకునేటువంటి ఇటువంటి సంఘటన జరగటం నిజంగా దురదృష్టకరం.

సభ్యులు వ్యక్తంచేసిన అభిప్రాయాలు అర్థంచేసుకుని నిందితుని చాలా కఠినంగా శిక్షించటానికి ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటోంది. సభ్యులు చెప్పినట్లు శిక్ష ఏమాత్రం తప్పిపోకుండా, బెయిల్ వెంటనే రాకుండా, టైమ్‌బౌండ్‌లో కేసు పూర్తిచేసే విధంగా ప్రయత్నిస్తున్నాము. ప్రభుత్వం తగిన కఠిన చర్యలు తీసుకోవటమే కాదు ఇతని బెయిల్‌ను కూడా ఆపటానికి అన్ని విధాలా ప్రయత్నం చేస్తుంది. మరికొందరు గౌరవసభ్యులు చెప్పిన ప్రత్యేక కోర్టు, మరొకటి అనే విషయాలను పరిశీలిస్తాము. అంతకుముందు గుంటూరులో హత్య జరిగినప్పుడు గత ప్రభుత్వం ఏదైనా ప్రత్యేకమైన యాక్ట్‌ద్వారాగాని, కోర్టు ద్వారాగాని వ్యవహరించిందా అనే విషయం కూడా దృష్టిలో పెట్టుకుంటాము. ఒకవేళ నాయకులుగాని, ఇతరులుగాని ఇటువంటి ఎలిమెంట్స్‌కు సహాయం అందిచి ఉన్నట్లయితే ఆ విషయాలను కూడా సమగ్రంగా విచారణ చేసి తగిన విధంగా వ్యవహరించటం జరుగుతుంది. ప్రత్యేక కోర్టుగాని, టైమ్ బౌండ్ ప్రోగ్రామ్‌గాని ఏర్పాటుచేసి సత్వరం ఈ కేసును పూర్తిచేసి నిందితులకు తగిన శిక్ష పడేట్లుగా ప్రభుత్వం చర్య తీసుకుంటుంది. స్పెషల్ యాక్ట్ గురించి కూడా త్వరలోనే ఆలోచిస్తాము.

ప్రకాశం జిల్లాకు సంబంధించిన విషయాలు ప్రస్తావించారు. మరొకసారి ఈ విషయం చర్చకు వచ్చినప్పుడు మాట్లాడదాము. ఏదేమైనప్పటికీ ప్రభుత్వం ఈ విషయంలో సభ్యులందరి సూచనలతో ఏకీభవిస్తున్నది. సంఘంలో ఉన్నటువంటి ఒక చెడు సంస్కృతి మూలంగా జరుగుతున్న ఇటువంటి సంఘటనలను పార్టీలకు అతీతంగా అందరూ ఖండించాలి. అవసరమైనతే ఒక చట్టం ద్వారా, సంఘంలో మార్పు తీసుకురావటంద్వారా ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా

చూడాలి. అందులో భాగంగా మీరందించిన సూచనలు పాటిస్తాము. మీ సలహాలను, సూచనలను పాటిస్తూ సంఘంలో మార్పు తీసుకురావటానికి ప్రయత్నిస్తామని తెలియచేస్తున్నాను.

శ్రీ కె. రోశయ్య: మంత్రిగారు జరిగిన దురదృష్టకరమైన, హేయమైన సంఘటనల మీద సభ్యుల సూచనల మేరకు తీసుకోవలసిన జాగ్రత్తలన్నీ తీసుకుంటామని, పకడ్బందీగా కేసు నడిపించటానికి ప్రయత్నిస్తామని చెప్పారు. అది భవిష్యత్తులో తీసుకోవలసిన చర్య. సభ ముందు ఉంచిన స్టేట్‌మెంట్‌లో ఒక్క మాట చదివి వినిపిస్తాను. "17-10-1997వ తేదీన ఒంగోలులో ఒన్ టౌన్ పోలీస్‌స్టేషన్‌లో నిందితుడు మనోహర్‌పై రౌడీ 212 / 97గా రౌడీషీట్ ప్రారంభించటం జరిగింది." 17-10-1997 నాడు రౌడీషీట్ ఓపెన్ చేశారు. మూడవ పేరాగ్రాఫ్ చూస్తే "ఒంగోలులోని మండల ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ నిందితుని సత్ప్రవర్తనకుగాను 18-10-1997వ తేదీ నాడు ఎమ్.సి.నెం.67 / 97 ద్వారా 6 నెలల శిక్ష తగ్గించారు." 17వ తేదీనాడు రౌడీషీటు ఓపెన్‌చేసి 18వ తేదీనాడు మేజిస్ట్రేట్ సత్ప్రవర్తన ఉందని 6 మాసాల శిక్ష తగ్గించారు. ఇది సామాన్యంగా జరిగేది కాదు. దీని వెనుక పోలీసులు ఎలా యాక్ట్ చేశారు? ఇతని సత్ప్రవర్తనగురించి ఎటువంటి సర్టిఫికెట్ ఇచ్చారు? మేజిస్ట్రేట్ ఏ సర్టిఫికెట్‌ను దృష్టిలోకి తీసుకున్నారు? దీని వెనుక ఉన్న శక్తులు ఎవరు? ఇవన్నీ కూడా విచారణ జరపవలసిన అవసరం ఉంది. ఐ.జి.పి., సి.ఐ.డి.చేత ఈ వ్యవహారాన్ని విచారణ చేపిస్తాము.

మ. 12.00

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, నాకు అర్థం కావడం లేదు. రోశయ్య గారి ఉపన్యాసం విన్న తరువాత హోమ్ మినిస్టర్ గారు అసమర్థులనుకోవాలా? లేక హోమ్ మినిస్టర్ గారు అసమర్థతో చెప్పారు కాబట్టి ఫైనాన్స్ మినిస్టర్ గారు దానిని తెలివిగా సరిచేసి చెప్పారా? లేకపోతే కలెక్టివ్ రెస్పాన్సిబిలిటి వుంటుంది కాబట్టి అందరూ కలిసి పని చేస్తున్నారనుకోవాలా? ఇక్కడ హౌస్‌లో హోమ్ మినిస్టర్ గారిని ఫైనాన్స్ మినిస్టర్‌గారు పూలప్ చేసే పరిస్థితి చూస్తుంటే మీ మంత్రులు ఎంత సమర్థతో పని చేస్తున్నారో తెలుస్తుంది. ఈ రోజు హోమ్ మినిస్టర్ గారు ఇచ్చిన స్టేట్‌మెంట్ ఆఫీసర్స్ తయారు చేసినది కాబట్టి నేను హోమ్ మినిస్టర్ గారికి అప్పుడే తప్పు పట్టాను. చీఫ్ మినిస్టర్ అయినా, లేక ఏ మినిస్టర్ అయినా వాళ్ల పేరుతోనే స్టేట్‌మెంట్ వస్తుంది. ఆఫీసర్స్ తయారు చేసిన స్టేట్‌మెంట్ అయినా సంబంధిత మంత్రులు దాన్ని కరెక్ట్‌గా తయారు చేయించే బాధ్యత తీసుకుని అందులో సంతకం పెట్టిన తరువాత ఒక మంత్రి చేసిన స్టేట్‌మెంట్‌ను మరొక మంత్రి కండెమ్ చేసుకునే విధంగా మాట్లాడుతున్నారంటే మీ ప్రభుత్వం యొక్క సమర్థత ఇక్కడే తెలిసిపోతుంది.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, తొమ్మిది సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పని చేసి ప్రస్తుతం ప్రతిపక్ష నాయకులుగా వున్న వారికి మంత్రివర్గంలో బాధ్యతలు ఎలా వుంటాయన్న విషయం గురించి కాని,ఒక మంత్రి తరపున మరొక మంత్రి సబ్స్టిట్యూట్ చేసే అవకాశముంటుందన్న ప్రాథమికమైన విషయం గురించి కాని తెలియకుండా......... రామ! రామ! ఏవిధంగా పరిపాలన చేశారండీ? అధ్యక్షా, మంత్రి గారు వాస్తవాలను ఏమాత్రం కప్పిపుచ్చకుండా, ధైర్యంగా చెప్పారు. ఇంకా అలాంటివి జరగకుండా భవిష్యత్తులో తీసుకోబోయేదాని గురించికూడా చాలా చక్కగా చెప్పారు. ఆయన చెప్పిన దానికి నేను కొంత అడిషనల్‌గా చెబితే ప్రతిపక్ష నాయకులు ఎందుకు తత్తర పడుతున్నారో నాకు అర్థం కావడం లేదు. మీరు ముఖ్యమంత్రిగా పని చేసినప్పుడు మా మంత్రులకు విషయ పరిజ్ఞానం లేదని అన్న మాట మరిచారా? మా హోమ్ మినిస్టర్ గారు సమర్థవంతంగా,చాల చక్కగా జవాబు చెప్పారు. I have only added one line. దీనికే విపరీతార్థాలు తీయడం దయచేసి మంచిది కాదు.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, నేను చాలా స్పష్టంగా చెప్పాను. ఈ స్టేట్‌మెంట్ తయారు చేసేటప్పుడు మినిస్టర్లు తయారు చేస్తారు. అధికారులు వారికి సహకరించి నప్పటికీ వారి పేరుతోనే ఈ స్టేట్‌మెంట్లు తయారౌతాయి. మంత్రి గారు ఇచ్చిన స్టేట్‌మెంట్లో వేరే వుద్దేశాలుంటే, దానిపైన ఎంక్వయిరీ చేయిస్తున్నాము, దీనిపైన యాక్షన్ తీసుకుంటున్నాము అని

మాత్రమే చెప్పాలి గాని ఎక్స్ట్రా పాత్ర ఎందుకు పోషించాలి? రోశయ్య గారు తనకు తెలిసినవిషయాల గురించి కావాలంటే తమ మంత్రులపైన సూపర్విజన్ చేసుకోమనండి.అంతే కాని మా మీద పెత్తనం వద్దు. మేము మీ కంటే సమర్థవంతంగా పరిపాలించాము. మీతో చెప్పించుకోవలసిన అవసరం మాకు లేదు.

శ్రీ కె. జానారెడ్డిః అధ్యక్షా, స్టేట్మెంట్లో వున్న విషయాలనే ఫైనాన్స్ మినిస్టర్ గారు రీయిటరేట్ చేశారు. నేను చెప్పినసమాచారం అసంపూర్ణంగా వుందని భావించి, ఆ సమాచారం సభ్యులకు పూర్తిగా చేరుకోలేదేమోనన్న ఉద్దేశంతో వారు దానిని సంపూర్ణం చేశారు. రోశయ్య గారు నా సహచర మంత్రి కాబట్టి ఈ విషయంలో నాకు సాయపడ్డారుతప్ప ఇందులో సమర్థత, అసమర్థత అన్న దానికి తావు లేదు.

MR. SPEAKER: There is nothing wrong in supplementing with more information by the Minister. Now, we will go to the short discussion.

## లఘుచర్చ

## అనంతపూర్ జిల్లాకు సంబంధించి శాంతి భద్రతల పరిస్థితులపై చర్చ – వివరణ

మిస్టర్ స్పీకర్: చాలామంది సభ్యులు అటువైపు నుంచి, ఇటువైపు నుంచి ఈ చర్చలో పాల్గొంటున్నారు ఈ చర్చపాల్గొన వలసిన సభ్యుల పేర్లను నా దృష్టికి తీసుకువచ్చారు. అందులోని పేర్లలో గల సభ్యులు కొంతమంది ఈ సమయంలో ఇప్పుడు హౌస్లో లేరు. ఈ చర్చ ఇంపార్టెన్స్ను బట్టి చాలవరకు అలిగేషన్స్ లేకుండా చేయకుండా మాట్లాడాలి. అలిగేషన్స్ చేసేటప్పుడు -- try to be specific about the allegations. అంతే కాక ఇస్యూను ఏవిధంగా సాల్వ్ చేయాలనే దానిపైన ఎక్కువ చర్చిస్తే బాగుంటుందని నా ఒపినియన్. The reason as to why I am stating this is that some of the Members whose names have been mentioned under Rule 281 are not present in the House. అటువంటి అలిగేషన్స్ చేసేటప్పుడు -- I request the Members to be more specific and to be restraint while making the allegations. Now, we will begin the short discussion.

శ్రీ కళా వెంకట రావుః అధ్యక్షా, స్వాతంత్ర్యానంతరం పన్నెండు సార్లు ఈ రాష్ట్రంలో ఎన్నికలు జరిగాయి. ఇప్పుడు పన్నెండవ శాసనసభకు ఎన్నికు జరిగిన తరువాత , రాష్ట్రంలో గెలిచిన పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన తరువాత ఈ రాష్ట్రంలో వున్నటువంటి శాంతిభద్రతలు ఏ విధంగా వున్నాయనేది ప్రతి రోజూ ప్రజలందరూ టీ వీల్లో చూస్తున్నారు. పత్రికల్లో కూడా రాస్తున్నారు. ఇప్పటికి రెండు సార్లు ఈ శాసనసభలో మనం చర్చించుకున్నాము. రెండువిడతలుగా జరిగిన ఎన్నికలలో జరగనటువంటి సంఘటనలు ఎన్నికల అనంతరం ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన తరువాత జరుగుతున్నాయని, అందుకే దీని గురించి మూడవసారి కూడాచర్చ జరుగుతోంది. దీనిని ఏవిధంగా తగ్గించాలి, ఇందులో ఎవరున్నారు, ఇవి జరుగుతున్నది రాజకీయ కక్షలతోనేనా? ఇందులో పోలీసుల ప్రేక్షక పాత్రకు కారణాలేమిటి? ఇలాంటి అనేక విషయాలపై మనం చర్చించవలసిన అవసరముంది. ఎన్నికలలో గెలిచి కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం వచ్చిన తరువాత జరిగినటువంటి అరాచకాలపైన వస్తున్నటువంటి రైటింగ్స్ను మనం కొన్నిటిని చూద్దాము.

1. పేట్రేగిపోతున్న అరాచకం - పెచ్చరిల్లుతున్న కిరాతకం
2. ఇవి రాష్ట్రవ్యాప్తంగా దిన దిన ప్రవర్థమానమౌతున్న రాజకీయ హింసోన్మాదాలకు అర్థ తాత్పర్యాలు
3. ప్రాంతాల వారిగా ఎప్పటికప్పుడు భగ్గుమంటున్న కక్షలు, బాంబు దాడులు, గృహ దహనాలు
4. పోటెత్తుతున్న ధన, మాన, ప్రాణ నష్టాలే తార్కాణాలు

5. మొన్నటికి మొన్న సీమ జిల్లాలలో దేశం వర్గీయులపై కొనసాగుతున్న దాడులు తాడిపత్రి నియోజకవర్గంలో వికృత మలుపు తిరిగాయి.

అధ్యక్షా, ఇంకొక పత్రికలో వచ్చిన రైటింగ్స్ చూస్తేః

1. అక్కడ వేట కొడవళ్లు రక్త దాహంతో పొలికేకలు వేస్తున్నాయి.- ప్రాణాలతో బంతులాటకు బాంబులు ఆవురావురంటున్నాయి.
2. రాజకీయ రాక్షస క్రీడలో ప్రాణాలు గాలిలో కలుస్తుంటే మానవత్వం మంట కలుస్తోంది.
3. ఆస్తుల విధ్వంసం, గృహ దహనాలు, దాడులతో గ్రామాలు అట్టుడుకుతున్నాయి. అదుపు చేయాల్సిన పోలీసు యంత్రాంగం ప్రేక్షక పాత్ర వహిస్తోంది.
4. ఎప్పుడు ఎక్కడ ఎవరిపై దాడి సాగుతుందో, ఎవరి ప్రాణాలు అనంతవాయువుల్లో కలుస్తాయో చెప్పలేని పరిస్థితి.

మ.12.10

అత్యంత దుర్భిక్షం, అదే విధంగా ఫ్యాక్షనిజం ఉన్న జిల్లా అనంతపురం . జిల్లాలో చాలా దయనీయమైన పరిస్థితులు న్నాయి సార్ .

శ్రీ కన్నా లక్ష్మీనారాయణః సార్, I am on Point of Order.

శ్రీ కళా వెంకట్రావ్ ః No Sir, I am not yielding.

MR. SPEAKER : The Minister is on Point of Order. Let him speak.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ ః అధ్యక్షా, ఒక ప్రధానమైన అంశం మీద ప్రతిపక్షం వాళ్లు చర్చ కావాలని అడిగారు. మీరు దాన్ని షార్ట్ డిస్కషన్ క్రింద ఎలౌ చేశారు. దాని మీద చర్చ జరిగితే తప్పు లేదు కాని దిన పత్రికలలో వచ్చిన వార్తలను తీసు కొచ్చి హౌస్‌లో చదవవచ్చా? మీరు దీని మీద రూలింగ్ ఇవ్వాలని కోరుతున్నాను. దేనిమీదైనా చర్చించడానికి, జవాబు ఇవ్వడా నికి ప్రభుత్వం సిద్ధంగా వుంది, కాని వాళ్లు ఆవిధంగా పత్రికలలో వచ్చిన వాటిని చదువుతూ ఇక్కడ చర్చ చేయవచ్చా?

MR. SPEAKER : Reference can be made. కాని డీటెయిల్‌గా చదవడమన్నది అవాయిడ్ చేయాలి.

శ్రీ కళా వెంకట్రావ్ ః ఆవిధమైన పరిస్థితుల్లో అనంతపురం జిల్లా వుంది. రాష్ట్రంలో ఎన్నికలు పూర్తి అయిన తర్వాత జరిగిన సంఘటనలను తీసుకుంటే హత్యలు –14 , దాడి చేసి భయపెట్టిన సంఘటనలు – 34 జరిగాయి, ఆస్తులను ధ్వంసం చేసిన కేసులు – 22 , తప్పుడు కేసులు – 25 వున్నాయి, అదే విధంగా భయాందోళనలకు గురి చేయడం వల్ల 8 గ్రామాలనే వదలిపెట్టి వెళ్లిన పరిస్థితులున్నాయి. మొత్తం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 98 గ్రామాలలో ఇటువంటి భయానక వాతావరణం నెల కొని వుంది. అనంతపురం జిల్లాలో మొత్తం ఆరు హత్యలు జరిగాయి. అవి ఏవిధంగా జరిగాయో ఒకసారి ఆలోచించ వల సిన అవసరం వుంది. 12వ శాసనసభ ఎన్నికలు అనంతరం జరిగిన సంఘటనలు – రాజకీయ హత్యలు, ప్రతిపక్ష పార్టీలకు చెందిన వారిని వెంటాడి చంపడం వంటివి ఈ రాష్ట్ర చరిత్రలో ఇంతకు ముందెన్నడూ కూడా జరగలేదు. దీన్ని ఈ హౌస్ గమ నించవలసిన అవసరం వుంది. అనంతపురం జిల్లాలో జరిగిన సంఘటనలకు సంబంధించి మా పార్టీ తరఫున రెండు Fact Finding Teams అక్కడికి వెళ్లాయి. ఒక టీము అక్కడికి వెళ్లినపుడు, వాళ్లు సంఘటన జరిగిన గ్రామంలో ఉండగానే రెండవ

గ్రామంలో హత్య జరిగింది, ఈ విష్యయాన్ని మనం గమునించాలి. అదే విధంగా రాష్ట్ర మంత్రి వర్గంలో పని చేస్తున్న ఒక మంత్రివర్యుని గ్రామంలో మా ఫ్యాక్ట్ ఫైండింగ్ కమిటి వున్న సందర్భంలో – ఆ గ్రామంలో దుండగులు అరుపులు, కేకలు వేస్తూ రాళ్లు పట్టుకుని దూసుకవస్తున్న పరిస్థితులుంటే పోలీసులు చూసి సార్, వెళ్లిపోండి, వాళ్ల దగ్గర బాంబులున్నాయి, త్వరగా వెళ్లి పోండని చెప్పిన పరిస్థితులను మనం ఒకసారి గమునించవలసిన అవసరం వుంది. అదే నియోజకవర్గంలో పామిడి మండలాధ్యక్షురాలుగా వైశ్య కమ్యూనిటీకి చెందిన ఒక మహిళ వుంది. ఆమండలంలో గ్రామ కక్షలు గాని, ముఠా తగాదాలు గాని లేవనడమన్నది నిర్ద్వందం . అలాంటి మండలంలో 8 గ్రామాల నుంచి మనుష్యులను సేకరించి, కాంగ్రెస్ కార్యకర్తలను తీసు కొచ్చి ఆమె ఇంటి మీదకు వెళ్లి ఏవిధంగా ఆమెను అవమానపరచారో, వారి ఆస్తులను ఏవిధంగా ధ్వంసం చేశారో, వారి తాలూకు అబ్బాయి మండల హెడ్ క్వార్టర్స్‌లో వ్యాపారం చేసుకుంటుంటే ఆయన సినిమా హాల్‌ను ఏవిధంగా తగలబెట్టారో మనం ఒకసారి ఆలోచించవలసిన అవసరం వుంది.

అధ్యక్షా, నేను కూడా ఒక టీములో అనంతపురం జిల్లాకు వెళ్లడం జరిగింది. గుట్కూరు గ్రామంలో చనిపోయిన వ్యక్తి శ్రీనివాసులు . ఇతన్ని చంపేకంటె ముందు రోజున ప్రక్క గ్రామం నుంచి నలుగురైదుగురు అక్కడ వున్న ఒక కాలనీకి వచ్చారు. ఆ కాలనీలో ఒక కులానికే చెందిన వారు లేరు. బిసి లు, మైనారిటీస్, ముస్లిం లు అన్ని కులాలకు చెందిన వారున్నారు . 500 ఇళ్లున్న ఆ కాలనీలోకి వాళ్లు ప్రవేశించి – మీరు తెలుగుదేశం పార్టీకి ఓటు వేస్తున్నారు, ఇంతకు ముందు మేము ఎన్నిసార్లు చెప్పినా మీరు వినడం లేదని కాలనీవాసులపై దాడికి పాల్పడి మారణహోమం సృష్టించడానికి ప్రయత్నిస్తున్న సందర్భంలో లోకల్ ఎక్స్ ఎంఎల్ఏ – కాంటెస్ట్ చేసిన ఆమె పోలీసు స్టేషన్‌కు ఫోను చేస్తే, సి.ఐ . ఫోను ఎత్తి, మేము తప్పకుండా రక్షణ కల్పిస్తామని చెప్పడం జరిగింది. ఆరోజు ఈవెనింగ్ ముగ్గురు పోలీసులతో పికెటింగ్ ఏర్పాటు చేస్తామన్నారు. ఆ ముగ్గురు పోలీసులకు కనీసం స్టిక్స్ కూడా ఇవ్వలేదు. పికెట్స్ ఏర్పాటు చేస్తున్నపుడు, అనుకోని సంఘటనలు జరుగుతాయేమోనని ఆలోచించి పోలీసులను ఎప్పుడైనా స్టిక్స్‌తో పంపుతారు, కాని ఈ సంఘటనలో కనీసం స్టిక్స్ గాని, వెపన్స్ గాని లేకుండా పంపించడం జరిగింది. చెప్పిన రెండు, మూడు గంటల తర్వాత సాయంత్రం అక్కడికి చేరుకున్న ముగ్గురు పోలీసులు ఎవరైతే బాధితులున్నారో వారి నుంచి పైకం వసూలు చేసి మళ్లీ టౌనుకు వెళ్లి తర్వాత అక్కడికి వచ్చిన పరిస్థితులున్నాయి. అదే విధంగా రాత్రిల్లా 8 ట్రాక్టర్లతో ప్రక్క గ్రామాల నుంచి వచ్చి కాపలా కాచి, ఎవ్వరినీ బయటకు వెళ్లనీయకుండా చేసి, ఆటోలో వస్తున్న విద్యాకమిటి ఛైర్మన్‌ను నాలుగు తన్ని బాది గాయపరిస్తే ఇప్పుడతను హాస్పిటల్‌లో వున్నాడు. ఆయనను కొట్టిన తర్వాత కూడా పోలీసులు అలర్ట్ కాలేదు. తెల్లారి 5.00 గంటలకు ఈ మూకను చూసి ప్రాణ రక్షణ కోసం శ్రీనివాసులు పరుగులు తీస్తుంటే, ఆయన ఇంటి వరకు వాళ్లు వెంబడించడం జరిగింది. శ్రీనివాసులు ఇంటికి వచ్చి తనను చంపుతారేమోననే భయంతో ఇంటి తలుపులు వేసుకున్నాడు. వాళ్లు తలుపులు పగొలగొట్టడానికి పయత్నించారు గాని అవి రాలేదు. తర్వాత ఇంటిపైకి ఎక్కి గునపాలతో రంధ్రాలు చేసి బండరాళ్లతో కొట్టి ఆయనను చంపాలని ప్రయత్నం చేశారు, కాని అతను దొరకకుండా ప్రక్కన వుంటే, కొబ్బరి మట్టలు తీసుకొచ్చి వాటి మీద కిరోసిన్ పోసి అంటించి వాటిని ఇంటి లోపలి వేశారు . అప్పటికి కూడా శ్రీనివాసులు స్పందించకపోతే, మళ్లీ కొబ్బరి మట్టల మీద కిరోసిన్ పోసి వాటి మీద మిరపకాయలు జల్లి అంటించి పొగ పెట్టారు. దానికి తట్టుకోలేక బయటకొచ్చిన శ్రీనివాసులును అందరూ చుట్టుముట్టి చంపారు. కూతురి పెళ్లికి వెళ్లాలనే ఉద్దేశ్యంతో ఆ ముందు రోజే శ్రీనివాసులు తన సిస్టర్‌ను కబురు పెట్టి మరీ పిలిపించుకున్నాడు , ఆమె కూడా అక్కడే వుంది. భార్య, కూతురు, సిస్టర్ ఈ ముగ్గురు శ్రీనివాసులును కాపాడాలని కాళ్లా వేళ్లా పడిన పోలీసులు పట్టించుకోలేదు. ఉదయం 5.00 గంటల నుంచి 7.30 గంటల వరకు అంటే రెండు గంటల పాటు ఈ సంఘటన జరిగినా 15 కిలోమీటర్ల దూరంలో వున్న అనంతపూర్‌కుగాని, ప్రక్కన వున్న పోలీసు స్టేషన్‌కు గాని పోలీసులు వార్త చేరవేయకుంటే, విషయం తెలుసుకున్న ఎక్స్ ఎంఎల్ఏ ఎస్.ఐ . కి ఫోన్ చేస్తే , ఫలానా అని చెప్పగానే ఆయన ఫోన్ పెట్టేశారు. అదేవిధంగా సి.ఐ. కు ఫోన్ చేస్తే , నేను జాగింగ్‌కు వెళుతున్నానమ్మా, అటునుంచి వచ్చాక మాట్లాడుకుందాం అని ఆయన ఫోన్ పెట్టేసిన పరిస్థితి వుంది.

మ.12.20

రెండున్నర గంటలు పెనుగులాడి శ్రీనివాస్ మంటల నుండి బయటకు వస్తే, అతనిని కొట్టి కింద పడవేసి బండలతో నొక్కినప్పుడు అతని మెదడు పక్కకు వెళ్లి పడింది. మేము చూడడానికి వెళ్లినప్పుడు కూడా ఆ మెదడు కనిపించింది. అతని భార్య, చెల్లి, పెళ్లి కావలసిన కూతురి ముందు ఎంత రాక్షసత్వంగా హత్య చేశారో ఈ సంఘటన చూస్తే అర్థం అవుతుంది. పోలీసు యంత్రాంగాన్ని ఎంత నిర్వీర్యం చేశారో , పోలీసులు ఏ పని చేయకుండా వారిని నిరోధించడానికి ఏ విధంగా పూనుకున్నారో ఈ ఉదాహరణ చాలు. సంఘటన జరిగేటప్పుడు పోలీసులు ప్రేక్షక పాత్ర వహించారు. మేము అక్కడ చూసుకొని పన్నెండవ తేది పన్నెండు గంటలకు రోడ్డు మీదకు వచ్చే సరికి సెల్‌ఫోన్ మ్రోగింది. ప్రక్కనే పెనుగొండలో ఇంకొక మర్డర్ జరిగిందని, నర్సింహులు అనే వ్యక్తిని చంపారనే వార్త మాకు తెలిసింది. నర్సింహులు గోరంట్ల నియోజక వర్గం కొత్తకోట గ్రామానికి సంబంధించిన సింగిల్ విండో అధ్యక్షుడు, తెలుగుదేశం పార్టీ ప్రముఖ కార్యకర్తగా ఉంటున్నాడు. ఎన్నికలు జరిగి కౌంటింగ్ అయిన తరువాత చంపుతారనే విషయం తెలిసి లోకల్ పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ, సిఐకి చెప్పిన సంఘటనలున్నాయి. వారు మాత్రం పట్టించుకోలేదు. గ్రామ బహి ష్కారం చేస్తారనే సంకేతాలు వస్తే గ్రామం గ్రామం మారుకుంటూ తిరిగిన పరిస్థితి ఉంది. ఆ పరిస్థితులలో వ్యవసాయం చేయనివ్వకుండా, ఇతని సపోర్టర్స్‌ను 30 మందిని బయటకు పంపాలని చూశారు. నర్సింహులును వెంటాడుతూ ఉండగా, అత్తవారి ఇంటి నుండి బస్సులో బయలు దేరి పెనుగొండలోని కజిన్ సిస్టర్ ఇంటిలో దాక్కున్నాడు. స్వంత ఊరి నుండి వచ్చామని పిల్లలు చెబితే పదకొండున్నర గంటల ప్రాంతంలో వెళ్లితే అతన్ని టవల్‌తో కట్టివేసి మడకసిర రోడ్డులో జన సంచారం లేని చోటికి తీసుకువెళ్లి టవల్‌తో చేతులు కట్టివేసి మెడ నరికి వెళ్లిన పరిస్థితి చూస్తే ఈ సభ్య సమాజం తల దించుకోవలసిన పరిస్థితి ఉంది. ఈ రాజ్యంలో ఏమి జరిగిందో రాజ్యాధినేతలు ఆలోచించుకోవలసిన పరిస్థితులున్నాయని మనవి చేస్తున్నాను. ఆరోజు జీప్‌లో కట్టిన టవల్ లోకల్ ఎస్ఐది. అతను ముందు రోజు జీప్‌ను హైర్‌కు తీసుకొని పని మీద వెళ్లారు. ఆ టవల్ చూసి మా వాళ్లకు సంబందించిందని నిన్న జీప్‌లో ఉండిపోయిందని పోలీసువారు అనుకున్నారు. ఆ క్రమంలో పోలీసులు ఈ కేసులో ముందుకు సాగిన పరిస్థితి ఉంది. ఈ విధంగా నర్సింహులు ఊరూరికి తిరిగినా అతన్ని చంపారు. 30 కుటుంబాలను బయటకు పంపించారు. మా జిల్లా పార్టీ అధ్యక్షుడు, ఇద్దరు ఎక్స్ ఎమ్‌పిలు, ఎక్స్ మినిస్టరుగారు నలుగురూ వెళ్లి ఎస్‌పికి చెప్పారు. అతనిని చంపబోతున్నారని పోలీస్ స్టేషన్‌కి వెళ్లి కంప్లైంట్ ఇచ్చారు. రెండు సార్లు చెప్పినా స్థానికంగా యాక్షన్ తీసుకోవడం జరగలేదు. ఎస్‌పిగారికి రెండు సార్లు వెళ్లి చెప్పారు. అయినా రక్షణ కల్పించడానికి ప్రయత్నం కాని, సంఘటన ఆపే ప్రయత్నం కాని నర్సింహులు విషయంలో జరగలేదు. పదహారవ తేదిన రెండు సార్లు ఎస్‌పిగారిని కలిసిన తరువాత పార్టీ అధ్యక్షుల పేరున, అనంతపురం పార్టీ ఆఫీసుకు వెళ్లి అక్కడ నుండి ఒక లెటర్ స్వదస్తూరితో వ్రాశారు. అందులో నేను 1983 నుండి పార్టీలో పని చేశాను, జిల్లా కార్యవర్గ సభ్యునిగా గోరంట్ల నియోజక వర్గం ప్రచార కమిటీ కార్యదర్శిగా సమన్వయ సభ్యుడిగా పార్టీలో పని చేశాను ముఖ్యంగా బుక్క పట్నం మండలంలో పార్టీని బలోపేతం చేశాను. ప్రస్తుత ఎమ్ఎల్ఏ పి.రవీంద్ర రెడ్డి గారి స్వగ్రామం పాముదుర్తికి ఐదు కి.మీ. దూరంలో మా గ్రామం ఉంది. పాముదుర్తి రవీంద్రారెడ్డి ఎమ్ఎల్ఏగా ఎన్నికైన వెంటనే నాపై భౌతికంగా ఒత్తిడి చేసి హత్య చేయడానికి ప్రయత్నం చేయుచున్నారు, అంటే నన్ను చంపితే మండలంలో తెలుగుదేశం పార్టీ ఉనికి లేకుండా చేయాలని తెలుగుదేశం కార్యకర్తలను అవమానకర పద్ధతులలో విడిచిపెట్టి పోయేలా చేయుచున్నారు, నాతోపాటు పాముదుర్తి గ్రామంలో నాయకులను, గ్రామ పెద్దలు గ్రామం వదలి పెట్టి, కట్టుబట్టలతో , భార్యా పిల్లలతో వెళ్లిపోతున్నారు, గ్రామంలో మమ్ములను పంటలు పండించుకోనివ్వడం లేదు, ముప్పై కుటుంబాలు గ్రామం వదలి వెళ్లిపోయాయి, అతని అరాచకాలను అడ్డుకోకపోతే మరిన్ని కుటుంబాల వారు గ్రామాలు వదలి పోయే పరిస్థితి ఉందని అతను లెటర్ వ్రాయడం జరిగింది. ఈ లెటర్ తీసుకుని ఎక్స్ మినిస్టర్, ఇద్దరు ఎక్స్ ఎమ్‌పిలు, పార్టీకి చెందిన జిల్లా అధ్యక్షులు నలుగురు వెళ్లి ఎస్‌పిగారితో రెండుసార్లు చెప్పిన తరువాత విని కూడా అతనిని పైశాచికంగా చంపే వరకు వదలలేదు. ప్రభుత్వ యంత్రాంగం, పోలీసు యంత్రాంగం ముందుకు కదలాలంటే ఆంధ్ర ప్రదేశ్‌లో ఏ రాజ్యం కొనసాగుతుంది? ఏ విధంగా ఆంధ్ర ప్రదేశ్ పేద ప్రజలకు రక్షణ కల్పిస్తారు? ఆ జిల్లాలో బాధ్యత వహిస్తూ ప్రభుత్వంలో ఎవరయితే ఉన్నారో ప్రభుత్వం, ఎవరయితే బాధ్యత వహించి లీడర్ షిప్‌లో డ్రైవింగ్ సీట్‌లో కూర్చున్నారో ఆయన మాట్లాడిన

మాటలు ఒకసారి గుర్తు చేస్తాను. దివాకర్ రెడ్డి సోదరుల ఆగడాలు 1993లో అరికడతాము, సారా ఘనుడు దివాకరుడు – వై.ఎస్. అప్పుడు వారి గవర్నమెంటే ఉంది. విజయ భాస్కర్ రెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నారు. 26-11-93లో ఇచ్చినటువంటిది. అలాంటి వ్యక్తులను క్యాబినెట్‌లో పెట్టుకొన్నారు. దాని ఫలితమే ఆ జిల్లాలో జరిగే సంఘటనలు మనం చూస్తున్నాము. దీనికి జవాబు చెప్పవలసిన అవసరం ప్రభుత్వం మీద ఉంది. పోలీసు వ్యవస్థను ఎంత నిర్వీర్యం చేశారో ప్రభాకర్ రెడ్డి, వేణుగోపాలా చారిగారు వెళ్లినప్పుడు తెలిసింది. పోలీసులే, వారి చేతిలో బాంబులున్నాయి, మీరు వెళ్లిపోండి సార్, మిమ్ములను చంపుతారంటే, అసలు రాజ్యం అంటు ఉందా అని అడుగుతున్నాను.
మ.12.30

మరలా ఊరూరా తిరుగుతూ అక్కడి ప్రజలకు మా రాజ్యం వస్తుందని చెప్పారు. రామరాజ్యం, ఇందిరమ్మ రాజ్యం ఇస్తామని చెప్పారు. ఇప్పుడు ప్రజలకు ఇందిరమ్మ రాజ్యం కనబడడం లేదు. ఈ రాజ్యాన్ని ఏమంటారో తెలుసుకోవలసిన అవసరముంది. ఇది రావణ రాజ్యమా, బకాసుర రాజ్యమా, నరకాసుర రాజ్యమా? ఏమి రాజ్యమని దీని పేరు చెబుతారు. వీళ్లేదో ఇందిరమ్మ రాజ్యమిస్తామని అంటున్నారు. ఆమె ఇప్పుడు రాజ్యం చేయాలంటే ఆమె ఇప్పుడు ఎక్కడ వున్నారు. ఆంధ్ర ప్రదేశ్ జనాలనందరినీ ఇందిరమ్మ గారి దగ్గరకు పంపించాలనేటటువంటి కంకణం ఇప్పుడు వున్న పెద్దలు కట్టుకున్నారా? మీద్వారా అడుగుతున్నదేమంటే ఇలాంటి రాజ్యాన్ని ఇచ్చే పరిస్థితులు ప్రజలు కోరలేదు. ఇలా అయితే ఓటు వేయరు. ఇటువంటి పరిస్థితులలో మేము 5 డిమాండ్స్ పెడుతున్నాము. ఒకటి గోరంట్లకు సంబంధించినది. రెండవది హత్య జరిగినటువంటి పరిస్థితులలో ఆయన స్వహస్తాలతో రాసినటువంటి పరిస్థితి. వెంటాడి, వెంటాడి హత్య చేసినటువంటి పరిస్థితులలో ప్రభుత్వం ఏమీ స్పందించకుండా గోరంట్ల ఎం.ఎల్.ఏ.,ని నిర్దోషిగా విడిచిపెట్టారు. నర్సయ్య గారి నాయకత్వంలో హత్య జరిగిన పరిస్థితులలో ఆ లెటర్ బట్టి గాని, మిగతా పరిస్థితులను బట్టి గాని ఎం.ఎల్.ఏ.,గారిని అరెస్ట్ చేయాలని మా డిమాండ్. చనిపోయిన వారికి 5 లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి. ఆస్తులు నష్టపోయిన వారికి నష్టపరిహారంను అంచనా వేసి వారికి తగిన నష్టపరిహారంను ఇవ్వాలి. అదే విధంగా ముఖ్యమంత్రి గారు ఒక క్యాబినెట్ కొలీగ్ గురించి 1993లో ఏవిధంగా చెప్పారో, ఆ విషయాలను దృష్టిలో పెట్టుకొని, ఇప్పుడు మేము వివరించిన ప్రతి ఒక్క సంఘటననూ చూసుకుంటూ, అనంతపురంలో వున్న పరిస్థితులను బట్టి వున్నటువంటి మంత్రులను ఇద్దరినీ ముఖ్యంగా దివాకర్‌రెడ్డి గారిని బర్తరఫ్ చేయాలని, స్పెషల్ కోర్టును ఫ్కెక్ట్స్ చేయాలని, సత్వర న్యాయం కొరకు స్పెషల్ కోర్టును ఏర్పాటు చేసి, వీటిమీద చర్య తీసుకోవాలని మేము కోరుతున్నాము. ఈ విధంగా తల్లిముందు, చెల్లి ముందు, పెళ్లికాబోయే కూతురు ముందు హత్యలు చేసినటువంటి పరిస్థితులు వున్నాయి. ధర్మవరంలో హత్యలు చేసి, ముస్లిం నాయకుడిని పొట్టన బెట్టుకొని,పేగులు బయటకు వచ్చి ఆయన కాళ్లు, చేతులు తన్నుకుంటుంటే పక్కన వున్న పోలీసులు దూరంగా నిలబడి అయ్యా, నిన్ను ఎవరు హత్య చేశారు, ఎవరు నిన్ను చంపబోయారు, నీ పేగులు ఎందుకు బయటకు వచ్చినవని అడుగుతున్నారు. అది తప్ప ఆయనను బ్రతికించడానికిగాని, ఆయనను ఆసుపత్రిలో చేర్పించడానికిగాని ముందుకు రాని పరిస్థితులను గురించి మనం ఒకసారి ఆలోచించుకోవాలి. అదే విధంగా శ్రీనివాసులను చంపితే , మెదడు బయటకు వచ్చేటటువంటి పరిస్థితులున్నాయి. పామిడిలో వైశ్య కులస్తులపైన, వారి తల్లి పైన, కొడుకు పైన ఏవిధంగా చేశారో ఇవన్నీ కూడా సి.డి. రూపంలో మీకు ఇస్తున్నాము. మా డిమాండ్ ఏమిటంటే ఇక్కడ స్క్రీన్ ఏర్పాటుచేసి సభ్యులందరికీ చూపించండి. ఈ హృదయవిదారక విషయాలు ఏవిధంగా వున్నాయో, ఏవిధంగా అక్కడి జనాన్ని హతమారుస్తున్నారో అందరూ గమనిస్తారు. రాజకీయ కక్షలతోనే తప్ప, ఫాక్షనిజంతో కాదు. 4 గ్రామాలలో జరిగిన ఆరు హత్యలకు ఫాక్షనిజంతో సంబంధం లేదు. ఇవి రాజకీయ హత్యలు. తెలుగుదేశం పార్టీకి ఎవరు ఓటు వేసినా వారిని హత్య చేసి, వారిని భయోత్పాతులను చేసి పొట్టనపెట్టుకున్నారు. ఈ విధంగా ప్రభుత్వం, ప్రభుత్వంలో వుండే మంత్రులు, ప్రభుత్వాధినేత అయిన రాజశేఖర్ రెడ్డి గారు కూడా దీనిని ఆలోచించవలసిన అవసరముంది. ఏవిధంగా ఈ పామిడిని ముందుకు తీసుకువెళుతున్నారు? గూండాల రాజ్యంగా, రౌడీల రాజ్యంగా ఈ ఆంధ్ర ప్రదేశ్ మారుతుందనేది మీరు చూడవలసిందిగా ఈ సి.డి.ని మీకు పంపిస్తున్నాము. సంబంధిత శాసనసభ్యుడిని అరెస్ట్ చేయాలని, మంత్రులను బర్తరఫ్ చేయాలని, నిందితులను పట్టుకొని చనిపోయిన వారికి 5 లక్షల

రూపాయల చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని, ఆస్తులు పోయిన వారికి అసెస్ చేసి, తగిన నష్టపరిహారం ఇవ్వాలని చెప్పి మీద్వారా కోరుకుంటున్నాను.

(ఒక సి.డి.ని గౌరవ సభ్యులు గౌరవ సభాపతికి అందచేశారు )

శ్రీ యన్. వరదరాజుల రెడ్డి (ప్రొద్దుటూరు): అధ్యక్షా, రాష్ట్రంలో శాంతి భద్రతలు చాలా బాగా వుండాలని కోరుకోవడంలో తప్పు లేదు. అది కాంగ్రెస్ పార్టీ గాని, తెలుగుదేశం పార్టీ గాని ఏ పార్టీ అధికారంలో వున్నప్పటికీ శాంతి,భద్రతలు బాగా వుండాలి. ప్రజల ధన, మాన ప్రాణాలకు భంగం వాటిల్లకూడదని కోరుకోవడంలో తప్పు లేదు. తెలుగుదేశం అధికారంలో వుండగా ఎన్ని దారుణాలు జరిగాయంటే భారతదేశ చరిత్రలోనే అత్యంత అధికంగా ఈ రాష్ట్రంలో జరిగాయి. ఇది ప్రభుత్వం ఇచ్చిన ప్రకటన. 1983వ సంవత్సరంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత మధ్యలో 5 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ అధికారంలో వుంది. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 45 రోజులు మాత్రమే అయింది. 45 రోజులలో గతంలో వున్న యస్.పిలు, సి.ఐలు, యస్.ఐలు అలాగే వున్నారు. ఏ ఒక్క పోలీసు స్టేషన్‌లో, ఏ ఒక్క వ్యక్తిని కూడా మార్చకుండా మీయొక్క పరిపాలనలో అక్కడ పోస్టు చేసిన వ్యక్తులే ప్రస్తుతం అక్కడ వున్నారు. ఇటువంటి పరిస్థితులలో మా కాంగ్రెస్ పార్టీ పోలీసులను మార్చి, మా కాంగ్రెస్ పార్టీకి సపోర్టు చేయమని చెప్పిందా?ఈ రోజుకి కూడా మీరు పోస్టు చేసిన వారే వున్నారు. యస్.పిలు, డి.యస్.పిలు అందరూ మీవాళ్లే వున్నారు.

రాయలసీమలో 100 సంవత్సరాల కాలం నుండి ఫాక్షనిజం వుంది. ఒక గ్రూపులో ఒకరిని చంపితే 10 సంవత్సరముల తరువాత పిల్లలు పెద్దవాళ్లయిన తరువాత ఒకరినొకరు చంపుకునే సంప్రదాయం రాయలసీమలో వుంది. అదే మాదిరిగా ఎక్కడైనా వేరే రకంగా హత్యలు జరిగాయి తప్ప కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ హత్యలను ప్రోత్సహిస్తుందని మాట్లాడడం తప్పు. హత్యలను ప్రోత్సహించే సంప్రదాయం మీది, చంద్రబాబు నాయుడి తెలుగుదేశం ప్రభుత్వానిది. ఈ పరిస్థితులను, గతంలో వున్న రికార్డులను చూస్తే అనంతపురంలో ఎన్నో మర్డర్లు జరిగాయి. ఎంతోమంది ప్రజాప్రతినిధులు దీనిలో ముద్దాయిలుగా వున్నారు. ఎంతో మంది మీద కేసులున్నాయి. ఎంతో మందిపై కోర్టులలో కేసులు వేసింది ఈ ప్రభుత్వం. మొన్న ఎన్నికలు అయిన తరువాత దయాకర్ రావుని ముద్దాయిగా పెడితే ఈ రోజు ఆయన అసెంబ్లీకి వస్తున్నాడు. గుంటూరు జిల్లాలో ఎం.ఎల్.ఏ., నరేంద్ర మీద చనిపోయేటటువంటి వ్యక్తి వాంగ్మూలము ఇచ్చాడు. అటువంటివాటిని కూడా కేసు నుండి తీసివేశారు. హత్యలను, ఫాక్షనిజంను ప్రోత్సహించే సంప్రదాయం మీది. ఈ రాష్ట్ర ప్రస్తుత ముఖ్యమంత్రి, మా నాయకుడి తండ్రి గారిని చంపితే ఆ ముద్దాయిలను కూడా మీ పంచన చేర్చుకొని వారికి కాంట్రాక్టులను, పోలీసు ఎస్కార్టులను, మార్క్‌ఫెడ్‌లను ఇచ్చి కాపాడిన సంప్రదాయం తెలుగుదేశం పార్టీది, చంద్రబాబు నాయుడిది. ఇది నగ్నసత్యం. అందరికీ తెలిసిన సత్యం. ఈరాష్ట్రంలో ఎక్కడైనా చనిపోయిన వారికి, సాక్షులకు కేసులు జరిగే వరకు పోలీసులు వారికి ఎస్కార్ట్ ఇవ్వడం ఆనవాయితీ. మీరు ముద్దాయిలకు ఎస్కార్ట్ ఇచ్చారు. హత్యలను ప్రోత్సహించారు. ఇందాక ఒక సభ్యుడు వీరశివారెడ్డి మాట్లాడుతూ 7 హత్యలు జరిగాయని అన్నారు. 2000 సంవత్సరంలో ప్రొద్దుటూరు సమీపంలో ఏడు మందిని చంపారు. ఆ కేసులలో కూడా ముద్దాయిలను మీరు తీసివేయించారు.

మ.12.40

హత్యకు సంబంధించిన కేసులలో వున్న ముద్దాయిలను తీసివేయించే సాంప్రదాయం తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాక జరిగింది తప్ప అంతకుముందు, కాంగ్రెస్ పార్టీ అధికారంలో వుండగా, కాంగ్రెస్ పార్టీ హయాంలో జరగలేదు. ఇటువంటి పరిస్థితుల్లో ఎక్కడో, ఫ్యాక్షన్ పాలిటిక్స్ వున్న గ్రామాల్లో వారి వారిని చంపారనే కక్షతో ఎదుటి పక్షం వారిని చంపడం జరిగి వుండవచ్చు. దీనికి ఏదో రాద్ధాంతం చేస్తూ, కాంగ్రెస్ పార్టీకి, మంత్రికి, ముఖ్యమంత్రికి సంబంధం వుందంటూ మాట్లాడడం మంచి

పద్ధతి కాదు. మీరు ఆలోచించండి. మీరు మాకంటే ఎక్కువ కాలం ప్రభుత్వం నడిపారు. మీ కాలంలో మాకాలంలో కంటే ఎక్కువగా వందలాది హత్యలు జరిగాయి. వీటన్నింటికి మీరు బాధ్యులా? తెలుగుదేశం పార్టీ అధినేత, అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు బాధ్యులా? దీనికి మీరు ఒప్పుకుంటారా? ఈ పరిస్థితుల్లో హత్యలు జరుగుతున్నాయి. మొన్న అనంతపురం జిల్లాలో పోలీసుల చేత ఎన్‌కౌంటర్ చేయించారు.

( తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి యింటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్: ప్లీజ్, ప్లీజ్, వారిని మాట్లాడనీయండి.

శ్రీ యన్. వరదరాజులు రెడ్డి: అధ్యక్షా, మొన్న 2004లో జరిగిన ఎన్నికల సందర్భంగా పరిటాల రవీంద్ర అనే వ్యక్తి ఒక ఎన్నికల ఏజెంట్ గంగాధర్ అనే వ్యక్తిని బయటకు ఈడ్చుకువచ్చి తుపాకితో కాల్చి చంపాడు. ఆ వ్యక్తి వాగ్మూలం యిచ్చినా, అప్పటి ప్రభుత్వం అతన్ని అరెస్ట్ చేయలేదు.

( అధికార పార్టీ సభ్యుల నుండి '' షేమ్, షేమ్ '' అంటూ కేకలు )

ఆయనను పోలీస్ స్టేషనుకు పిలిపించి వొదిలిపెట్టడం జరిగింది. ఈ మాదిరిగా వారు హత్యలను ప్రోత్సహిస్తున్నారు. జమ్మలమడుగులో 10.5.04 తేదీ నాడు కౌంటింగ్‌కు ముందు లింగారెడ్డి అనే వ్యక్తిని హత్యచేయడం జరిగింది. జమ్మలమడుగు, పరిసర ప్రాంతాలలో యిటువంటి హత్యలు పది వరకు జరిగాయి. అన్ని హత్య కేసులలో ముద్దాయిలను తీసివేశారు. ఇంతవరకు ముద్దాయిలను అరెస్ట్ చేయలేదు. యఫ్.ఐ.ఆర్‌లు అలాగే వున్నాయి. సిబిసిఐడికి కేసులు అప్పగించినట్లుగా చెబుతున్నారు. హత్యలను ప్రోత్సహించే ప్రభుత్వమా మీది? హత్యలను ప్రోత్సహించేవారా మీరు? ఈ యొక్క పరిస్థితుల్లో జమ్మలమడుగు, చుట్టుపక్కల ప్రాంతాలలో చాలా హత్యలు జరిగినప్పటికీ ముద్దాయిలను యిప్పటికీ అరెస్ట్ చేయలేదు. ముద్దాయిలుగా వున్న వారిని మంత్రులుగా చేర్చుకున్నారు. కొన్ని కేసులలో నేరస్థులుగా వున్నవారు మా పార్టీలో ఒకరిద్దరు వుండగా, మీ పార్టీలో యిరవై మంది వున్నారు. హత్యలను ప్రోత్సహించే పార్టీ మీది. ఒక గ్రామంలో మీ వారు ఏమి చేసినా ' మేము వున్నాము' అని చెప్పే ప్రభుత్వం మీది. గ్రామ కక్షల కారణంగా వారిలో వారు చంపుకుంటూ, పోలీసులను కూడా చంపుతామని అన్నారా? పోలీసులను ఎవరు చంపేది? యస్ఐ మగాడైతే ముందుకుపోయి వుండవలసింది. పోలీసులు ఆ గ్రామానికి పోవడం జరిగింది. అక్కడి వారు '' మిమ్మల్ని కూడా చంపుతారు. పోలీసులు పారిపోండి'' అంటే పారిపోవడం కోసమా ఆ గ్రామానికి వచ్చింది? ఇది సిగ్గుచేటైన విషయం . అనంతపురం జిల్లాలో జరిగిన హత్యలు గ్రామ కక్షల కారణంగా జరిగిన హత్యలు. ఫ్యాక్షన్ అనేది వందల సంవత్సరాలుగా రాయలసీమలో కొనసాగుతూ వుంది. తమ వారు చంపబడితే ప్రత్యర్థి వర్గం వారిని చంపడం ఆనవాయితీ. ఈ హత్యలు అందులో భాగం కావచ్చు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ శాంతియుత వాతావరణాన్నే కోరుతుంది. తన స్వంత తండ్రిని చంపిన ముద్దాయిలు పులివెందులలో తిరుగుతూ వున్నా కన్నెత్తి చూడని పరిస్థితి మా పార్టీది, మా ముఖ్యమంత్రి గారిది. మీ పార్టీ 83 లో ఏర్పడింది, మీ పార్టీది 20 సంవత్సరాల చరిత్ర. మా పార్టీది 130 సంవత్సరాల చరిత్ర.

( ప్రతిపక్ష పార్టీ నుండి యింటరప్షన్స్)

మీ ముఖ్యమంత్రి మా పార్టీలో వుండి బయటకు పోయారయ్యా.

( అధికార పార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు)

మీరు తొందరపడవద్దు. ఉదయం లేచినప్పటి నుండి ఆయన – చంద్రబాబునాయుడు గారు– రాజశేఖర రెడ్డి గారితోనే వుంటున్నారు. రాత్రి పడుకోవడానికి మాత్రమే ఆయన యింటికి పోతున్నారు. వారు కాంగ్రెస్‌లో కొంతకాలం వున్నారు. అనంతపురం జిల్లాలో హత్యలు జరిగినంతమాత్రాన కాంగ్రెస్ వారు చేయిస్తున్నారని అనడం సమంజసం కాదు. అయితే గతంలో జరిగిన మర్డర్స్ అన్నీ మీరు చేయించినట్లుగా ఒప్పుకుంటున్నారా? కాబట్టి యివన్నీ అవాస్తవ విషయాలు. ఖచ్చితంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. మీ చరిత్రలో మీరు ఎప్పుడూ చేయని విధంగా, నర్సింహులు మర్డర్ కేసులో పోలీసులను నిర్లక్ష్యానికి బాధ్యులుగా చేసి, సస్పెండ్ చేయడం జరిగింది. ముద్దాయిలను పట్టుకున్నారు. మీ హయాంలో జమ్మలమడుగు ప్రాంతంలో జరిగిన మర్డర్స్‌కు సంబంధించి , కొన్ని నెలలు గడిచినా కొందరిని తప్ప, మరికొందరు ముద్దాయిలను పట్టుకోలేదు. మీరు చెప్పిన మర్డర్ కేసులకు సంబంధించి పోలీసులను సస్పెండ్ చేయడం, ముద్దాయిలను అరెస్ట్ చేయడం జరిగింది. ఇంత చక్కగా యాక్షన్ తీసుకుంటూ, శాంతిభద్రతలను కాపాడడం కోసం చిత్తశుద్ధితో కాంగ్రెస్ పార్టీ ప్రయత్నిస్తూ వుంటే, మీరే చేయించారనడం న్యాయమా? మీ హయాంలో జరిగిన హత్యలను మీరే చేయించినట్లుగా ఒప్పుకుంటున్నారా? వాటికి మీరు బాధ్యులా?ఈ విధగా మాట్లాడడం సమంజసం కాదు.

( తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి యింటరప్షన్స్ )

అంతే కాదు అధ్యక్షా, ఆర్‌ఓసి అనే పేరు పెట్టుకొని , పరిటాల రవి వర్గం కొన్నిపదుల సంఖ్యలో హత్యలు చేయించినా వారిపై కేసులు లేవు. ఎంఎల్‌ఏలుగా, మంత్రులుగా వున్నవారు , కేసులలో ముద్దాయిలుగా వున్నా, వారిని అరెస్ట్ చేయడం లేదు. వారు కోర్టులకు హాజరు కావడంలేదు. అటువంటివారు మీ పార్టీలో వున్నారు. అటువంటివారిని మీరు మంత్రులుగా పెట్టుకున్నారు. గత శాసనసభలో చాలాసార్లు చెప్పాము ' క్రిమినల్స్‌ను మంత్రులుగా పెట్టుకున్నారు, తీసివేయండి' అని. మంత్రిగా వున్న రామసుబ్బారెడ్డిగారిని తీసివేయండని చెబితే తీసివేయలేదు. ఆ రకంగా హత్యలను ఆనాడు ప్రోత్సహించారు. మేము అధికారంలోకి వచ్చి 45 రోజులు కాలేదు. ఎక్కడి పోలీసులు అక్కడే వున్నారు. ఈ పరిస్థితుల్లో మీరు అన్యాయంగా మాట్లాడడం సరికాదు. ప్రజలు చూస్తున్నారు. ఎవరు ఎటువంటి వారో ప్రజలు నిర్ణయించబట్టే మమ్మల్ని యిక్కడికి – అధికార పక్షంలోకి – మిమ్మల్ని అక్కడికిక –ప్రతిపక్షంలోకి – పంపించారు.

( అధికార పార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు )

( తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి యింటరప్షన్స్ )

డాక్టర్ యన్. జనార్దనరెడ్డి: 40 రోజుల్లో మీరెన్ని మర్డర్స్ చేయించారు?

శ్రీ యన్. వరదరాజులు రెడ్డి: తాడిపత్రి దగ్గర బాంబులు తయారుచేస్తూ వుంటే , టిడిపికి సంబంధించిన వారు చనిపోయారు సర్. తెలుగు దేశం పార్టీకి సంబంధించిన వారి కోసం బాంబులు తయారుచేస్తున్నారు. టిడిపి వారిపై దీనికి సంబంధించి కేసు నమోదయింది. ఎవరు బాంబులు తయారు చేయిస్తున్నారు? ఈ పరిస్థితుల్లో మీరు గతంలో హత్యలను ప్రోత్సహించి, హత్యలు చేసిన వారికి, క్రిమినల్స్‌కు పోలీస్ ఎస్కార్ట్ యిచ్చి, రాయలసీమ ప్రాంతంలో హత్యా రాజకీయాలను ప్రోత్సహించారు. మాట్లాడితే కడప, కడప అంటున్నారు. కడపలో యిటువంటివి ఎక్కడా లేవు. 20 మాత్రం ఎన్నికల కేసులు పెట్టారు. ఒక్క కేసన్నా నిలబడిందా? మీరు వీటన్నింటిని దృష్టిలో వుంచుకోండి.

( తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి యింటరప్షన్స్ )

చాలామంది రాజశేఖరరెడ్డి గారిపై పెట్టిన కేసులను గురించి మాట్లాడారు. ఓల్పి సిటీలో జరిగినహత్యలకు సంబంధం అని అన్నారు. రెండు, మూడు సార్లు ప్రస్థావించారు. మీరు అప్పుడు అధికారంలో వున్నారు. '' మీ యిష్టంవచ్చిన దర్యాప్తు సంఘం వేసుకోండి. సిట్టింగ్ సుప్రీంకోర్ట్ జడ్జిని వేయండి. లేదా సిబిఐ విచారణ జరిపించండి. మా దోషం వుంటే అబిడ్స్ సెంటర్‌లో వురితీయండి'' అని ఆనాడు చెప్పడం జరిగింది. కానీ ఒక్క కేసు నిలబడలేదు. వాటిని గురించి మాట్లాడే నైతిక హక్కు మీకు ఎక్కడి నుండి వచ్చింది? మీరే అధికారంలో వున్నారు కాబట్టి ఎంక్వయిరీ చేయించండని అన్నాము. ఋజువు చేయించడం మీకు చేతకాలేదు. అసమర్థులు మీరు. మీరు అనంతపురంలోనో, మరెక్కడో మర్డర్స్ జరిగాయని అంటున్నారు. మీ చరిత్ర ఒకసారి చూడండి. లోక్ సత్తావారు చెప్పిన పేర్లే చెబుతున్నాను. సూర్యప్రతాపరెడ్డి, రామసుబ్బారెడ్డి, రఘురామిరెడ్డి, తోట త్రిమూర్తులు, మూలారెడ్డి, టి. భాస్కరరావు, కృష్ణయాదవ్ – ఆయన యింకా జైల్లోనే వున్నారు, బెయిలు రాలేదు – అటువంటి

సాంప్రదాయం మీది. సీతారామిరెడ్డి, బైరెడ్డి రాజశేఖరరెడ్డి, గట్టు భీముడు, ఉమ్మిడి చంద్రశేఖర్, మహేంద్రరెడ్డి, ఎ. చంద్రశేఖర్, అయ్యన్నపాత్రుడు, సుద్దాల దేవయ్య, నాగిరెడ్డి, కరణం బలరాం . ఇంతమందిని మీరు పెట్టుకొని మాట్లాడుతున్నారు. ప్రజలు ఏమి అనుకుంటున్నారో మీరు ఆలోచించవలసిన అవసరం వుంది.

( తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి యింటరప్షన్స్ )

మీరు చెప్పేది ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు. ప్రజలు తెలివైన వారు.

( తెలుగుదేశం పార్టీ సభ్యులు కొందరు లేచినిలబడ్డారు)

మిస్టర్ స్పీకర్: ప్లీజ్, కూర్చోండి.

శ్రీ యన్. వరదరాజులు రెడ్డి: మీరు చెబుతున్నదంతా ప్రజలు లైవ్ ద్వారా చూస్తున్నారు. వింటున్నారు. ప్రజలు మీరు చెప్పేది నమ్మే పరిస్థితిలో లేరు. ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు గారు ఉన్నప్పుడు ఎప్పుడూ '' మేము ఇక్కడే వుంటాము, మీరు అక్కడే వుంటారు '' అంటూ వుండేవారు. కానీ ప్రజలు తీర్పు చెప్పారు. వారు మనలను అనుక్షణం గమనిస్తున్నారు. ఈ విషయాలన్నింటిని దృష్టిలో వుంచుకోండి. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి యింకా 45 రోజులు పూర్తి కాలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం శాంతిభద్రతలను కాపాడలేదనడం కరెక్ట్ కాదు. తెలుగుదేశం పార్టీ హయాంలో ఎన్ని హత్యలు జరిగాయో దర్యాప్తు సంస్థ ద్వారా ఎంక్వయిరీ చేయించమంటే, సిబిఐతో ఎంక్వయిరీ చేయించమంటే ఎంక్వయిరీ చేయించి తేల్చడానికి మాకు అభ్యంతరం లేదు. అధ్యక్షా, మీ స్థానం పట్ల గౌరవం లేకుండా టైమ్ అయిపోయిందని మీరు చెప్పినా, టైమ్ కాలేదని వారు గంటన్నర సేపు పెద్ద రాద్ధాంతం చేశారు.

( తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి యింటరప్షన్స్ )

అధ్యక్షా, సభను నడిపించేవారు మీరు. మీరంటే వారికి గౌరవం లేదు. మీతో అబద్ధం ఆడించే ప్రయత్నం చేశారు. ఇదీ వారి చిత్తశుద్ధి. టైమ్ అయిపోయాక వచ్చారని మీరంటే, మావారు ముందే వచ్చారని వారంటారు.
మ.12.50

ఈ విధంగా వారు తిమ్మిని బమ్మి చేసే ప్రయత్నం చేయడమంతా ప్రజలు గమనిస్తున్నారు. మా ప్రాంతంలో '' మొగుణ్ణి కొట్టి మొగసాలకు ఎక్కింది '' అని ఒక సామెత వుంది.

మిష్టర్ స్పీకర్: మీ చర్చల మధ్యలో స్పీకర్‌ను వొదిలివేయండి ప్లీజ్.

శ్రీ యన్. వరదరాజులు రెడ్డి: వారి నీతి, నియతి ఎలా వుందో చెప్పడానికి చెప్పాను తప్ప మరొకటి కాదు. ఈ పరిస్థితుల్లో '' మొగుణ్ణి కొట్టి మొగసాలకు ఎక్కినట్లుగా'' అసెంబ్లీలో మాట్లాడిందంతా ప్రజలు నమ్ముతారని అనుకోవడం వారి భ్రమ. ప్రజలకు బాగా తెలుసు. ప్రజలు చైతన్యవంతులు. ప్రజలు ఎప్పుడే తీర్పు యివ్వాలో తెలిసిన వారు . వారు ఆ రకంగా తీర్పు యివ్వడానికి సిద్ధంగా వున్నారు. అనంతపురం జిల్లాలో జరిగిన హత్యలకు కాంగ్రెస్‌కు సంబంధం లేదు. గ్రామ కక్షల వల్ల ఒక వర్గంలోని వారు చనిపోగా, ప్రత్యర్థి వర్గం వారిని చంపి వుంటారు. మేము కాదని చెప్పడం లేదు. కాంగ్రెస్ పార్టీ దోషులు ఎవరైనప్పటికీ కఠినంగా శిక్షిస్తుంది. హత్యలకు సంబంధించి ముద్దాయిలను అరెస్ట్ చేయడం జరిగింది. నిర్లక్ష్యంతో వ్యవహరించిన పోలీసులను సస్పెండ్ చేయడం జరిగింది. మీ కాలంలో ఎప్పుడైనా ఈ రకంగా చేశారా? మీరు పోలీసులకు మద్దతు యిచ్చారు. మీకు అనుకూలంగా వున్న పోలీస్ అధికారులను అక్కడే పెట్టుకున్నారు. మీరు పెట్టిన పోలీసులే. మీరు పెట్టిన యస్ఐ, సిఐ, డియస్‌పిలే. అందరూ వారే వున్నారు.

( శ్రీ పి. కేశవ్ నుండి యింటరప్షన్స్ )

నారాయణరెడ్డి, రవి, వీరంతా మీ వారే. వారు హత్యలు చేయించారు కేశవ్. దయాకరరావుకు ఈ మర్డర్‌లో యిన్‌వాల్వ్‌మెంట్ వుంది. మీరేమీ సన్నవారు కాదు. పరిటాల రవి యిన్‌వాల్వ్ అయినారు. ఇటువంటివి చాలా వున్నాయి.

( ఇంటరప్షన్స్ )

శ్రీ ఇ. దయాకరరావు: అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్. ప్రభుత్వం తరఫున ఈయన జవాబు చెబుతున్నట్లుగా కనబడుతుంది. ఎందుకు ఈయన కావాలని అందరినీ రెచ్చగొడుతున్నారు?

( అధికార పార్టీ సభ్యుల నుండి యింటరప్షన్స్ )

అధ్యక్షా నాపైన మర్డర్ కేసు మోపుతున్నారు. నేను కావాలని స్థానిక పోలీసులను ఫోర్స్ చేసి కేసు పెట్టించాను. నేను సిబిఐ ఎంక్వయిరీ ఏర్పాటు చేయిస్తున్నాను. నేను హోంమంత్రి జానారెడ్డి గారికి, డిజిపికి కూడా లేఖలు వ్రాశాను. కేవలం రాజకీయంగా నాపై బురద చల్లడం కోసం చిలవలు పలవలు చేసి మాట్లాడడం భావ్యం కాదు. ఇది పెద్దమనిషి తరహా కాదు. ఒక అమ్మాయి చనిపోయిన విషయమై మాట్లాడాము, ఆ విషయంలో సరియగు విచారణ జరగాలి. వారిపై చర్యలు తీసుకునే విషయంలో డిస్కషన్ జరుగుతూ వుంటే, ఈ విధంగా మాట్లాడుతూ వుంటే ఏమనుకోవాలి? చంపిన వారిని ఆయన సపోర్ట్ చేస్తున్నారా? ఆ సమస్యపై చర్చించకుండా కావాలని చర్చను వారు పక్కదారి పట్టిస్తున్నారు. సంబంధం లేకుండా మాట్లాడడం, ఏమి పద్ధతండీ యిది? రేపు మనందరికీ రక్షణ కావాలి. అందరం బాధ్యులం అవుతాము. దయచేసి రాజకీయాలను లేవనెత్తకుండా , పార్టీలకు అతీతంగా దోషులను శిక్షించండి. అందరు ఎంఎల్ఏలకు చాలా యిబ్బందులు వున్నాయి. అందరికీ రక్షణ కావాలి. దీన్ని రాజకీయం చేయకుండా చంపినవారిపై చర్య తీసుకోవాలి.

శ్రీ పి. కేశవ్: అధ్యక్షా, వారు నా పేరు తెచ్చారు. నాకు అవకాశం యివ్వండి.

MR.SPEAKER: You will get the opportunity.

శ్రీ యన్. వరదరాజులు రెడ్డి: 10.5.04 తేదీ నాడు ......

మిష్టర్ స్పీకర్: ఒక్క నిముషం . ఒక్క నిముషం ఆగండి. కేశవ్‌గారు మాట్లాడండి.

శ్రీ పి. కేశవ్: అధ్యక్షా, చర్చ చాలా బాధ్యతాయుతంగా ప్రతిపక్షం మొదలుపెట్టడం జరిగింది.

మిష్టర్ స్పీకర్: కం టు పాయింట్.

( అధికార పార్టీ సభ్యుల నుండి యింటరప్షన్స్ )

శ్రీ పి. కేశవ్: వారు నా పేరు తెచ్చారు కనుక నాకు అవకాశం యివ్వవలసిందిగా కోరాను. సభ ప్రొసీడింగ్స్‌ను ఫాలో కాండి. ఎక్కడా, ఏ రకంగాను రెచ్చగొట్టే ప్రసంగాలు ఎవరూ చేయకుండా బాధ్యతాయుతంగా ప్రారంభించిన ఈ చర్చలో అధికార పార్టీ సభ్యులు మాట్లాడుతూ చాలాపేర్లు తెచ్చారు. అయినా మేము ఓపిగ్గా విన్నాము. నా పేరు కూడా తెచ్చారు అధ్యక్షా.

MR.SPEAKER: Notice was given.

శ్రీ పి. కేశవ్: వారు యిక్కడ యిమ్యూనిటీ వుంది కదా అని ఏమయినా మాట్లాడదలచుకున్నారా అనే విషయం అడగదలచుకున్నాను.

MR.SPEAKER: That will not be allowed.

శ్రీ పి. కేశవ్: అధ్యక్షా, మీరు కూడా యింటరప్ట్ చేస్తే ఎలా? ఇమ్యూనిటీ వుంది కదా అనే వుద్దేశంతో ఈ రకమైన ఎలిగేషన్స్ చేసే ధోరణి మంచిది కాదు. మీరు చర్చ బిగినింగ్‌లోనే చెప్పారు యిస్యూకి సంబంధించి స్పెసిఫిక్ ఎలిగేషన్స్ చేయవలసిందిగా . I am asking the Member. నాగురించి అయినా సరే, యితరులను గురించి అయినా సరే ఈ రకంగా మాట్లాడకూడదు. నా బాధ గురించి చెప్పుకునే అవకాశం యివ్వవలసిందిగా సహచర శాసనసభ్యులను కోరుతున్నాను.

( ఇంటరప్షన్స్ )

మీ ద్వారా వారిని ఒకటే అడుగుతున్నాను. ఎలిగేషన్స్ చేసేటప్పుడు స్పెసిఫిక్ డిటెయిల్స్‌తో ఎలిగేషన్స్ చేయమనండి.

( ఇంటరప్షన్స్ )

మిష్టర్ స్పీకర్: దయచేసి కూర్చోండి.

శ్రీ యన్. వరదరాజులు రెడ్డి: దయాకరరావు సుధాకర్‌ను చంపిన కేసుకు సంబంధించి 10.5.04 తేదీనాడు క్రైమ్‌నంబర్ 49/04 లో దయాకరరావు గారు ముద్దాయి. ఇది వాస్తవం అధ్యక్షా. కర్నూలు జిల్లాలో ఆయన కొన్ని పదుల సంఖ్యలో హత్యలు చేశారు. వారు కాంగ్రెస్ పార్టీ ఎంఎల్‌ఏను చంపారు.

శ్రీ ఇ. దయాకరరావు: నన్ను హంతకునిగా చిత్రీకరించే ప్రయత్నం వారు చేస్తున్నారు.

మిస్టర్ స్పీకర్: మీరు దయచేసి కూర్చోండి.

శ్రీ ఇ. దయాకరరావు: నన్ను రెండు, మూడుసార్లు చంపే ప్రయత్నం చేశారు. నాకు ఏమయినా జరుగుతే ఎవరు బాధ్యులు?

MR.SPEAKER: Protection will be given to everybody. You please sit down.

శ్రీ ఇ. దయాకరరావు: రేపు నేను చంపబడితే ఆయన బాధ్యులవుతారు.

మిస్టర్ స్పీకర్: వారు నోటీస్ యిచ్చే ఆరోపణ చేస్తున్నారు.

( ఇంటరప్షన్స్ )

ప్లీజ్ కూర్చోండి. వారు నోటీసు యిచ్చే ఆరోపణ చేస్తున్నారండీ . Without notice, nobody can allege.

శ్రీ ఇ. దయాకరరావు: రేపు నాకు ఏదయినా అవుతే వారు బాధ్యతవహిస్తారేమో చెప్పమనండి. నా పైన ఎన్నిసార్లు హత్యా ప్రయత్నం జరిగిందో ఆయన చెప్పడం లేదు.

మిస్టర్ స్పీకర్: ప్లీజ్ మీరు కూర్చోండి. వరదరాజులు రెడ్డిగారూ, మాట్లాడండి.

శ్రీ యన్. వరదరాజులు రెడ్డి: అధ్యక్షా ....

శ్రీ ఇ. దయాకరరావు: మేము ప్రజాస్వామ్యయుతంగా పోరాటం చేస్తున్నాము. రేపు నన్ను హత్య చేస్తే వారు బాధ్యత వహిస్తారా?

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు: అధ్యక్షా,

(INTERRUPTIONS)

MR.SPEAKER: This is not the way. వారు నోటీస్ యిచ్చి ఎలిగేషన్స్ చేస్తున్నారు. చేసే ఎలిగేషన్స్ స్పెసిఫిక్‌గా వుండాలని ముందే చెప్పాము. వరదరాజులురెడ్డిగారూ, ఒక్క నిముషం కూర్చోండి, రాజేశ్వరరావుగారు ఏమి చెబుతారో విందాము.

మ 1.00

శ్రీ సి.హెచ్. రాజేశ్వర రావు(సిరిసిల్ల ):- అధ్యక్షా, నేను ఒక సజెషన్ రూపంలోనే తమరి ద్వారా మొత్తం సభకు మనవి చేస్తున్నాను.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- Sugession is for everybody. సలహా అందరి కొరకు ఉంటుంది.

శ్రీ సి.హెచ్. రాజేశ్వర రావు:- అధ్యక్షా, చాలా దురదృష్టం. ఒక సలహా కాని, సంప్రదాయం కాని తాపీగా వినడానికి కూడా ఇబ్బందిపడే కొంతమంది గురించి నేను బాధపడుతున్నాను. ఇవ్వాళ ఇప్పుడు ఈ చర్చ సమస్య దానిని గురించి చాలా స్పష్టమైన సాక్ష్యాలు, ఆధారాలు దానికి సబంధించిన వివరాలు, జరిగిన ఘాతుకానికి సంబంధించిన వాతావరణాన్ని చిత్రీకరిస్తూ వాస్తవాన్ని స్పష్టంగా మీకు, సభకు తెలియజేయడానికి గౌరవ సభ్యులు కళా వెంకట్రావు గారు సుదీర్ఘంగా, చాలా సమర్థతతో, చాలా ప్రశాంత వాతావరణంతో అంత వాడి, వేడి సమస్యలను కూడా ప్రశాంతంగా మనవి చేశారు. ఎందుకొరకు? మేము కోరేది దానికి సంబంధించిన ప్రధాన బాధ్యత పోలీసు డిపార్టుమెంటు, హోమ్ మినిస్టర్ గారు దాని వెనుక ఉన్న శక్తులు ఎవరు అని మా అభిప్రాయాలు మేము చెప్పాము. నేను మళ్లీ చెప్పదలచుకోలేదు. చర్చ ఇంకా తరువాత జరుగుతుంది కాబట్టి. రాజకీయాలు నేరమయమైపోతున్నాయి, నేరస్థులు రాజకీయాలలోకి ప్రవేశిస్తున్నారు. ఇది యావత్ భారత దేశంలో

(అంతరాయం)

నేను చాలా జాగ్రత్తగా మాట్లాడుతున్నాను. నేరస్థులు ఎవరైనా ఉంటే భుజాలు తడుముకోవలసిన అవసరం లేదు. నేను చాలా బాధగా మాట్లాడుతున్నాను. ఢిల్లీలో ఓరా కమిషన్ పెట్టి చాలా కాలంగా పరీక్ష చేసి యావత్ భారత దేశ రాజకీయ పరిణామాలు గుర్తు ఎరిగి స్పష్టంగా తీర్మానం చేసి పార్లమెంటులో చర్చించడం జరిగింది. రాజకీయాలు క్రమక్రమంగా నేరమయం అయిపోతున్నాయి, నేరస్థులు రాజకీయ నాయకులుగా పాలిస్తున్నారు. ఇది సమాజానికి దేశానికి ప్రమాదం అని చెబుతున్నారు.

(అంతరాయం)

అధ్యక్షా, నేను ఒక విషయం మనవి చేస్తున్నాను. నేను తీసుకునే సమయం ప్రతి క్షణం ఉపయుక్తమైనది. ఎవరినీ ఉద్దేశించినది కాదు. ఈ ఉపయుక్తమైన సందేశాన్ని, సలహాలను నేను మరొకసారి గౌరవ సభ్యులందరికీ ఇరు పక్షాలకు మనవి చేస్తున్నాను. మనం అంతా ఆత్మ విమర్శ చేసుకుని ఈనాడు జరిగిన పొరపాట్లు, గ్రహపాట్లు సర్దుబాటు చేసుకునే దృక్పధం ఉంటే తప్ప సమస్య పరిష్కారం కాదు. ఇవ్వాళ అనంతపురంలో జరిగిన ఘాతుకాలు, వివరాలు చూచిన తరువాత ఎవరి బాధ్యత ఎంతో చర్చించుకుందాము. వ్యతిరేకించుకుందాము. ఖండించుకుందాము. కాని జరిగిన ఘోరాన్ని, జరిగిన నేరాన్ని వేనోళ్ల ఖండించకపోతే, ఈ రాష్ట్రం, ఈ శాసన సభ న్యాయం చేయదు. కాబట్టి ఈ చర్చలకు ఒక పరిధి ఉంది. ఒక పద్ధతి ఉంది. నేరాన్ని

ఖండించడం తప్పు ఎవరూ నేరస్థులు కాకపోతే రాజకీయంగా చెప్పుకోండి. కానీ నేరాన్ని నేరంగా, నిందితుడిని నిందితుడిగా గుర్తించి కఠినంగా శిక్షించే విధంగా ఆలోచించమని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- అధ్యక్షా, సందర్భాన్ని కూడా మీరు ఆలోచించండి. పోయిన అసెంబ్లీలో మనం చర్చించాము. లాస్ట్ సెషన్‌లో కూడా అదే విధంగా డీటెయిల్స్ అన్నీ హోమ్ మినిస్టర్ గారికి, ముఖ్యమంత్రి గారికి చెప్పాము. నిన్న కూడా రెయిజ్ చేసినప్పుడు ముఖ్యమంత్రి గారు ఉంటే న్యాయం జరుగుతుందని, ఈ సమస్య పట్ల తగిన విధంగా స్పందిస్తారని, అదే విధంగా జె.సి. దివాకర రెడ్డి గారు ఉంటే బాగుంటుందని నిన్న చెప్పాము. ఈ రోజు కూడా రేపటికి అడిగాము. మీరు మళ్లీ హోమ్ మినిస్టర్ గారు ఉండరని చెప్పారు. ఆ విధంగా ఈ రోజు ఈ చర్చ వచ్చింది. ఒకసారి మీరు ఆలోచిస్తే ఈ చర్చలో కళా వెంకట్రావు గారు మాట్లాడారు. ఏ విధంగా వారు మాట్లాడారో మీరు చూశారు. ఈ రోజు వరదరాజులు రెడ్డి గారు ఇలాంటి సబ్జెక్టు మాట్లాడారంటే కాంగ్రెస్ పార్టీకి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉందో మీరే ఆలోచించండి. ఎందుకంటే రాష్ట్ర ప్రజానీకం ఆలోచిస్తున్నారు.

(అంతరాయం)

MR. SPEAKER:- He is entitled to speak.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- వరద రాజులు రెడ్డి గారు ఈ చర్చ ప్రారంభించారు. మీ నిజ స్వరూపం - దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉంది. ఈ రోజు మీరు ఫ్యాక్షన్స్ గురించి మాట్లాడారు. రాష్ట్ర ప్రజానీకం ఏమనుకుంటారో మీరు ఆలోచించవలసిన అవసరం ఉంది.

MR.SPEAKER: Let us not go to the subject, Chandrababu Naidu Garu.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- వేరే వ్యక్తులు ఫ్యాక్షనిజం గురించి మాట్లాడితే ఒప్పుకుంటారు కాని వరదరాజులు రెడ్డి గారు ఫ్యాక్షన్స్ గురించి మాట్లాడితే ఈ రాష్ట్రం, ఈ దేశం ఏమనుకుంటుందో ఆలోచించండి.

(అంతరాయం)

కాంగ్రెస్ పార్టీ వారందరూ ఫ్యాక్షన్ లీడర్స్ అనలేదు. మంచి వారిలో సత్యనారాయణ రావు గారు ఇంకా చాలామంది ఉన్నారు. మీరు మనసాక్షిగా ఆలోచించండి.

MR.SPEAKER: That is not the way.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- మీరు పూర్తిగా దౌర్జన్యాన్ని ఖండించాలి అనుకుంటున్నారా? హత్యా రాజకీయాలు చేయాలనుకుంటున్నారా? ఆలోచించి మాట్లాడండి. మాకు ఏమీ బాధ లేదు. మీరు ఏది మాట్లాడితే గట్టిగా చప్పట్లు కొట్టి అందరూ వచ్చి పడితే ఏదో అనుకుంటున్నారు. రాష్ట్రం మొత్తం వాచ్ చేస్తున్నారు.

(ఆహా, ఓ హో అని కాంగ్రెస్ పార్టీ శాసన సభ్యుల నుంచి కామెంట్స్)

ఈ చర్చ ఆశక్తితో వాచ్ చేస్తున్నారు. మీరు ఆహా అన్నా, ఓహో అన్నా ఒక్కటి మాత్రం గుర్తు పెట్టుకోండి. మీరు దాడులు ఇదే విధంగా చేస్తే దానికి తప్పకుండా ఫేస్ చేయవలసి వస్తుంది. వడ్డీతో సహా ఫేస్ చేయవలసి ఉంటుంది. ఆ విషయాన్ని గుర్తు పెట్టుకోండి.

(అంతరాయం)

MR.SPEAKER: That is not the way.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- కాంగ్రెస్ పార్టీని హెచ్చరిస్తున్నాను.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి:- అధ్యక్షా, ----

MR.SPEAKER: Raghuveera Reddy Garu, I will give you an opportunity. Members are all entitled. వారి వారి పార్టీలు పంపించిన పేర్ల ప్రకారం వారు మాట్లాడుతున్నారు. It is not right to cast aspersions like that.

SRI N.CHANDRABABU NAIDU: I want to clarify. ఇక్కడ కొంతమందికి నేను చెబుతున్నాను. వడ్డీతో సహా రాజకీయంగా మీరు మూల్యం చెల్లించవలసి వస్తుంది. ఇంతకు ముందు కూడా చాలా సార్లు ఈ విధంగా జరిగాయి. మేము ప్రతిహింస చేస్తాము అని చెప్పడం లేదు. నేను ఒక్కటే విజ్ఞప్తి చేస్తున్నాను. ఎవరూ కూడా హింసా రాజకీయాలు చేసి జయప్రదం కాలేరు. హింసను అందరూ ఖండించాలి. ఆలోచించండి. ఈ రోజు కాంగ్రెస్ పార్టీ వారు మంచి వ్యక్తులను మాట్లాడించి ఇలాంటి హింసను ఖండిస్తారని ఆశించాను. ఎందుకంటే ప్రతి రోజు పేపర్లలో వస్తున్నాయి. అందుకని మీరే ఆలోచించండి.

MR.SPEAKER: You cannot differentiate like that.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- దయచేసి ఇప్పటికైనా హింసను స్టాప్ చేయడానికి ప్రయత్నం చేయండి. ప్రోతహించే విధంగా కాకుండా దానిని ఖండించే విధంగా మాట్లాడండి. మంచి పేరు వస్తుంది కాని హింసను ప్రోత్సహించే విధంగా మాట్లాడడం మంచిది కాదు.

•శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి:- అధ్యక్షా, గౌరవనీయమైన స్థానంలో ఉండి, ప్రతిపక్ష నాయకులుగా ఉండి వారు మాట్లాడిన మాట సరైనది కాదు. వరద రాజులు రెడ్డి గారు మాట్లాడడానికి అనర్హులా? వారు శాసన సభ్యులు కారా? మీరు నోటీసు ఇవ్వకుండా వరదరాజులు రెడ్డి గారి గురించి ఏమి నేరాలు ఉన్నాయో చెప్పండి. మీరు నోటీసు కూడా ఇవ్వవద్దు. వరదరాజులు రెడ్డి గారు ఏమి నేరాలు చేశారో చెప్పగలుగుతారా? ఎవరు మాట్లాడినా వారి నోరు మూయించడానికి మీరు ఈ విధమైన మాటలు మాట్లాడుతారా? ఒకటి మాత్రం మనవి చేస్తున్నాను. కాంగ్రెస్ పార్టీగా ఏ నేరాలు జరిగినా మేము ముక్త కంఠంతో ఖండిస్తాము. మేము ప్రోత్సహించము. వీటికి ముమ్మాటికి మేము వ్యతిరేకం. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారి నాయకత్వంలో నూటికి నూరు పాళ్లు ఖండిస్తున్నాము. వ్యతిరేకిస్తున్నాము. దీనిని అదుపు చేస్తాము. కానీ మాకు వచ్చినవ వారసత్వమున్నదే మీ పుణ్యమే. ఈ పరంపరలో మారణ హోమాలు జరిగాయి. అనంతపురం జిల్లాలో 200 హత్యలు జరిగాయి. మండలాధ్యక్షుడిని చంపారు. జడ్.పి.టి.సి మెంబర్స్‌ని చంపారు. ఆ రోజు రక్తపాతం జరిగింది. ఆ రోజు ఎందుకు ఆందోళన చెందలేదు? ఆ రోజు 200 మంది హత్య జరిగితే, ఈ రోజు 3, 4 సంఘటనలు జరిగాయి. కాంగ్రెస్ వారు చంపబడినా, తెలుగు

• An asterisk before the name indicates confirmation by the Member.

దేశం పార్టీ వారు చంపబడినా ఎవరైనా కాని కర్బ్ చేయడానికి కాంగ్రెస్ పార్టీ తయారుగా ఉంది. ప్రతిపక్ష నాయకులు మాట్లాడుతూ

(అంతరాయం)

వడ్డీతో సహా చెల్లిస్తాము అంటే మీ మనసులో ఏముంది? చక్ర వడ్డీతో సహా చెల్లిండానికి ఎన్నికలు ఉన్నాయా సార్? ఎప్పుడో 5 సంవత్సరాలకు జరిగే ఎలక్షన్లకు ఈరోజు నుంచీ మాట్లాడ తారా? 45 రోజులకే అంతా అయిపోయిందా? అధికారం కోల్పోయామని మీ బాధ. కడుపులో మంట ఉండి ఇక్కడ చెబుతున్నారు మీరు. ఓటమి జీర్ణించుకోలేక పోతున్నారా? 45 రోజులకే అప్పుడే అయిపోయిందా?
ము.1.10

అధ్యక్షా, నేను ఒకటే కోరుతున్నాను. వరదరాజుఊజీ రెడ్డి గారు నెరేట్ చేసారని అన్నారు. అక్కడ ఉన్న పరిస్థితులు ఏమిటి, ఇది రాజకీయ పార్టీలా లేకపోతే కొంతమంది వ్యక్తులా! ఏ విధంగా జరుగుతుంది అని అంటూ ఫస్ట్ సెంటెన్స్ వాడారు. మీరు రికార్డ్‌లో చూడండి. దీనికి మేమందరం వ్యతిరేకులమే! హింసా రాజకీయాలను, హత్యా రాజకీయాలను అందరూ ఖండించవలసిందే. తెలుగు దేశం పార్టీకి ఈ హత్యా రాజకీయాల గురించి మాట్లాడడం అవకాశం లేదు. They don't have any right to speak on this. వరదరాజుల రెడ్డి గారు మాట్లాడుతున్నప్పుడు ఇంటరప్ట్ చేయడం మంచిది కాదని మీ ద్వారా వారికి మనవి చేస్తున్నాను. ఇది నూటికి నూరు పాళ్లు వాస్తవం.

(అంతరాయం)

MR. SPEAKER: Please, let him complete.

శ్రీ ఎన్. వరదరాజుల రెడ్డి: అధ్యక్షా, అధ్యక్షా, .........

(అంతరాయం)

MR. SPEAKER: Let us get back to the subject.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, 1989-94లో అనంతపురంలో ఇదే మాదిరిగా హత్యలు జరిగాయి. ఆ రోజు ఆల్ పార్టీస్ వెళ్లి ప్రొటస్ట్ చేశాము. చిత్తూరులో కూడా ఈ విధంగా ఒకే నియోజక వర్గంలో 16 మర్డర్స్ జరిగాయి. ఆ రోజూ ఇదే విధంగా పోరాడాము. ఏవైతే మర్డర్స్ ఈ విధంగా జరుగుతున్నాయో, దీనిని ఎవరు సమర్థించినా రాజకీయ మూల్యం చెల్లిస్తారంటే, పదే పదే కావాలంటున్నారు. రఘువీరా రెడ్డి గారు మాట్లాడినప్పుడు ఇంకా కొద్ది రోజులు ఈ విధంగానే జరుగుతాయన్నారు. మీరు రికార్డ్ చూడండి. అంటే, ఒక పథకం ప్రకారం మర్డర్స్ చేయిస్తారా! అని అడుగుతున్నాను. ఒక బాధ్యత గల మంత్రిగా వారు ఈ విధంగా మాట్లాడడం సమంజసం కాదు. ఈ చర్చ వల్ల రాష్ట్రంలో మర్డర్స్ తగ్గాలని , హింసా రాజకీయాలు పోవాలని మేము అనుకుంటే, హింసా రాజకీయాలు జరగాలని, మర్డర్స్ పెరగాలని వారు కోరుతున్నారు. ఇది మంచిది కాదు.

MR. SPEAKER: Raghuveera Reddy garu please clarify that.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి : అధ్యక్షా, వాళ్లు ఎంత కన్ఫ్యూజన్‌లో ఉన్నారంటే!

(అంతరాయం)

అధ్యక్షా, ప్రజాస్వామ్యంలో అధికారంలో ఉండడం, ప్రతిపక్షంలో ఉండడం అనేది సర్వసామాన్యం. వాటిని సర్వసామాన్యం చేసుకునే ధైర్యం వారికి లేదు. ఇది చూస్తుంటే నాకు చాలా బాధ కలుగుతుంది. వాళ్ల మాటలను నా నోటి ద్వారా చెప్పించాలనుకోవడం సరైన పద్ధతి కాదు.

(అంతరాయం)

అధ్యక్షా, మహానుభావులిచ్చినటువంటి అనేక రుగ్మతాలు ఉన్నాయి, వారసత్వం ఉంది. ఆ వారసత్వం మనకు వచ్చిందని అన్నాను. వందల హత్యలు వారు చేయించారు, ప్రేక్షక పాత్ర పోషించారని అన్నాను. జరిగినటువంటి హత్యలన్నింటినీ ఖండిస్తున్నామని చెప్పాను. జిల్లాలో ఇద్దరు మంత్రులమున్నాము. కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన ఎం.ఎల్.ఏలు, ఎం.పీలు అందరం ముఖ్యమంత్రి గారి దగ్గరకు వెళ్లి మంచి అధికారులని వేయండి అవసరమైతే ఐ.ఏ.ఎస్‌లను వేయండని పర్సనల్‌గా రిక్వెస్ట్ చేశాం, హోంమినిస్టర్ గారిని కూడా రిక్వెస్ట్ చేశాం. ముఖ్యమంత్రి గారు కూడా కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ఎవరు ఎటువంటి హత్యలు చేసినా సహించేది లేదని అన్నారు. అనంతపురంలో మంచి పోలీస్ యంత్రాంగం తీసుకురావడం జరుగుతోందని కూడా అన్నారు. హత్యాకాండను ఆపు చేయాలనే ఉద్దేశ్యం తెలుగుదేశం పార్టీకి ఉంటే, వాస్తవాలు మాట్లాడమని చెప్పండి. అంతే కాని, 45 రోజులలో కాంగ్రెస్ ప్రభుత్వం వారు వీటికి కారణం అని చెప్పడం సరైనది కాదు. ఏది ఏమైనా let all condemn this act. ఇంతే కాకుండా, వారు బాధ్యతగా పనిచేయవలసిన అవసరం ఉందని కోరుతున్నాను. ప్రతిపక్షం వాళ్లు కార్యకర్తలకు ఏదో మెసేజ్ ఇవ్వాలనే ఉద్దేశ్యందో సభా సమయాన్ని దుర్వినియోగం చేస్తుంటే మేము ఊరుకునేది లేదు.

(అంతరాయం)

శ్రీ డి. నరేంద్ర కుమార్(పొన్నూరు): అధ్యక్షా, గౌరవసభ్యులు మాట్లాడుతూ మా పేరు మెన్షన్ చేశారు. దాని గురించి కొన్ని అంశాలు చెప్పారు. Under Rule 284 we are entitled for personal explanation నేను మిమ్మల్ని కోరుతున్నాను.

(అంతరాయం)

అధ్యక్షా, రఘువీరా రెడ్డి గారు మాట్లాడిన తరువాత ప్రతిపక్ష నాయకులు చెప్పారని, ఆయనని పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్ ఇవ్వమని చెప్పారు. ఒక మెంబర్ మా గురించి మాట్లాడినప్పుడు మాకు ఎందుకు అవకాశం ఇవ్వడం లేదు? మేము పాయింట్ అఫ్ ఆర్డర్ అన్నప్పుడు, మీరు రఘువీరా రెడ్డి గారు చెప్పింది ................

(అంతరాయం)

అధ్యక్షా, ఒకసారి వినండి. రఘువీరా రెడ్డి గారు మాట్లాడిన దాంట్లో ఆయన చెప్పింది తప్పుగా కోట్ చేశారని క్లారిఫికేషన్‌కి వారికి అవకాశం ఇచ్చారు. మా గురించి మాట్లాడినప్పుడు, మా పేరు మెన్షన్ చేసినప్పుడు, మేము పాయింట్ అఫ్ ఆర్డర్ అంటే, మాకు అవకాశం ఇవ్వకపోవడం చాలా బాధాకరం. గౌరవసభ్యులు మాట్లాడుతున్నప్పుడు , మా క్యారెక్టర్ గురించి అసాసినేట్ చేసే విధంగా కొన్ని వ్యాఖ్యలు చేసారు. అటువంటప్పుడు మాకు అవకాశం ఇవ్వాలి, వివరణ ఇవ్వవలసిన బాధ్యత మాకు ఉంది, Under Rule, 284 మీరు మాకు అవకాశం ఇవ్వాలి.

(అంతరాయం)

MR. SPEAKER: Please, I have already made my stand very clear. అవకాశం ఇస్తానని చెప్పాను కదా! Please sit down, Let him complete.

శ్రీ ఎన్. వరదరాజుల రెడ్డి : అధ్యక్షా, డి. నరేంద్ర కుమార్ గారి మీద పేపర్లో వచ్చింది. అది మీకు పంపిస్తున్నాను. చూడండి.

(అంతరాయం)

అధ్యక్షా, ఇది నేను చెబుతుంది కాదు. కీ.శే. శ్రీ ఎన్.టి. రామారావు గారు చెప్పిన మాటలు. గొడ్డు కంటే హీనం గాడ్సే కంటే ఘోరం అని చంద్రబాబు నాయుడు గారిని వారు అన్నారు. ఇవి సాక్షాత్తు తెలుగుదేశం వ్యవస్థాపకులు ఎన్.టి. రామారావు గారు చెప్పిన మాటలు. ఇంకొకి కూడా, అది జామాత దశమ గ్రహం.

(అంతరాయం)

అధ్యక్షా, నేను చెబుతున్నది కాదు. అన్ని పేపర్లలో వచ్చాయి. అనంతపురంలో పరిటాల రవి గారు .............

(అంతరాయం)

అధ్యక్షా, పరిటాల రవి గారు మాట్లాడుతూ, నా మీద కేసులు పెట్టి నన్ను అరెస్ట్ చేయాలంటే ముందు చంద్రబాబు నాయుడు గారిని అరెస్ట్ చేయాలన్నారు. వీటన్నింటికీ నేను ఎంత బాధ్యుడినో, చంద్రబాబు నాయుడు గారు కూడా అంతే బాధ్యులన్నారు.

(తెలుగుదేశం పార్టీ సభ్యులు స్పీకర్ పోడియం వద్దకు వచ్చారు)

మ.1.20

(తెలుగుదేశం పార్టీకి చెందిన సభ్యులు పోడియం దగ్గర నిలబడి అంతరాయం కల్గించసాగారు )

మిస్టర్ స్పీకర్ : ప్లీజ్ ...పోయి కూర్చోండి. చెపుతాను.

(అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : మీరు వెళ్లి కూర్చోండి. What is happening I will show you the records.

(అంతరాయం)

( తెలుగుదేశం పార్టీకి చెందిన శ్రీమతి పి.అరుణ, శ్రీమతి ఎ.శ్రీదేవి, శ్రీమతి టి. లలితా థామస్ మరియు శ్రీ డి. రమేష్‌లు పోడియం దగ్గర కూర్చొన్నారు )

(అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : మీరు పోయి కూర్చోండి. చెపుతాను. మీరు వెళ్లి కూర్చొంటే, వారు రిప్లయ్ ఇస్తారు. It is not the way. What is irresponsible and what is responsible I will decide.

(అంతరాయం )

ఎవరు ఏమి మాట్లాడారో అది రికార్డుల్లో ఉంది. I will take action on that. The House is not in order and this is not the way to speak.

(ఈ దశలో శ్రీ ఎం .సత్యనారాయణరెడ్డి మరియు శ్రీ ఇ.దయాకర్‌రావుల మధ్య వాగ్వివాదం జరిగింది)

హౌజ్ ఆర్డర్‌లో లేదు. కూర్చోండి. నేను చెపుతాను.

(అపాలజీ చెప్పాలని తెలుగుదేశం పార్టీకి చెందిన సభ్యులు డిమాండ్ చేశారు )

I make my stand clear. I tell you on what has to be apologised and what has to be expunged.

(తెలుగుదేశం పార్టీకి చెందిన సభ్యులు తిరిగి తమ తమ స్థానాల వద్దకు వెళ్లిపోయారు )

ఈ అంశం సభలో చర్చకు చేపట్టినపుడే నేను గౌరవ సభ్యులందరికీ చెప్పాను. మీరు నోటీసులు ఇచ్చినప్పటికీ, రెండు వైపులా రిస్ట్రేయంట్‌గా ఉండమని చెప్పాను. మీరు నోటీసు ఇచ్చినప్పటికీ, ఎవరి మీద అయితే ఆరోపణలు చేయబడుతున్నాయో, అందులో కొంత మంది సభ్యులు ఈ హౌజ్‌లో ఈనాడు లేరు. కాబట్టి రిస్ట్రేయంట్‌గా ఉండాలనే మాట చెప్పాను. చర్చను కళా వెంకట్రావు ప్రారంభిస్తూ, వారు న్యూస్‌పేపర్స్‌ను కోటింగ్ చేస్తున్నప్పుడు దానికి మినిస్టర్ ఫర్ కోఆపరేషన్ he was on point or order.

మ. 1.30

దీనిలో వారు క్లియర్‌గా అడిగేరు. న్యూస్‌పేపర్ కటింగ్సు కోట్ చేయవచ్చా అని అడిగేరు, నా రూలింగ్ అడిగేరు. నేను క్లియర్‌గా చెప్పాను. న్యూస్‌పేపర్స్ రిఫరెన్సు ఉంటే వాటిని ఒకటి రెండు చెప్పాలి గానీ మొత్తం డీటెయిల్సు చదవడానికి వీలుండదని. రిఫరెన్సు ఉంటే, it is allowed అన్న మాట చెప్పడం జరిగింది. కళా వెంకట్రావు గారు 1993-94ల్లో జరిగినవి కోట్ చేశారు. వరదరాజులు రెడ్డిగారు మాట్లాడేటప్పుడు కూడా మధ్యలో చెప్పడం జరిగింది. ఏదైనా ఉంటే, రిఫరెన్సుగా చెప్పండి గాని పూర్తిగా చదవవద్దని చెప్పడం జరిగింది. ఇది కాక సభ్యులపైన నోటీసు ఇచ్చేక ఏవైనా ఆరోపణలు వస్తే వాటి పైన నరేంద్ర గారు అడిగినపుడు చెప్పడం జరిగింది. పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్‌కు అవకాశం గురించి అడిగితే పర్సనల్ ఎక్స్‌ప్లనేషనుకు అవకాశం ఇస్తానని చెప్పాను. మళ్లీ I am requesting all the members to maintain restraint. ఒక ప్రత్యేకమైన జిల్లా గురించి చెప్పారు. ఆ జిల్లాతో బాటు ఈ రాష్ట్రంలో ఈ చర్చ వల్ల ఉపయోగం వుండే విధంగా ఇది క్లోజ్ కావాలని. దీనిని దృష్టిలో ఉంచుకుంటే కొనసాగించాలని మనవి చేస్తూ వరదరాజులు రెడ్డి గారూ, ఈ ఇష్యూని వెంటనే క్లోజ్ చేయండి. In the course of discussion, అటువైపు నుంచి గాని, ఇటువైపు నుంచి గాని anything unparliamentary which has come up will be expunged. If any personal

allegation is made, members will be given an opportunity for explanation. వారికి కూడా అవకాశం వస్తుంది. I want you to complete the subject. మీరు క్లోజ్ చేయండి వరదరాజులు రెడ్డి గారూ.

శ్రీ ఎన్. వరదరాజులు రెడ్డి : చంద్రబాబు నాయుడు గారు మాట్లాడుతూ ..

మిస్టర్ స్పీకర్ : ఒక్క నిముషం. నేను క్లియర్‌గా చెప్పాను. Anything unparliamentary which is mentioned from this side or that side or any unparliamentary gesture which has come up in the House will be expunged. అలాగే న్యూస్ పేపర్ ఇష్యూ ఎక్కడైతే తెచ్చారో, passing references ఏదో ఒకటి రెండు చెబుతూ పోతే that will be allowed అని రూలింగ్ నేను ఇవ్వడం జరిగింది. ఆ రూలింగును దృష్టిలో ఉంచుకుని, ప్లీజ్ కన్‌క్లూడ్ చేయండి.

శ్రీ ఎన్. వరదరాజులు రెడ్డి : చంద్రబాబు నాయుడు గారు మాట్లాడుతూ, ఈ చర్చను వరదరాజులు రెడ్డి చే మాట్లాడించడంతోనే మీ సంస్కృతి తెలుస్తోంది అంటే, మా సంస్కృతి ఏమిటో చెప్పండి ధైర్యం ఉంటే. Let him come. మా సంస్కృతి తెలుసుకోమనండి. హౌసులో మాట్లాడటం కాదు. కమిటీని పంపించు. మీ పార్టీ వాళ్లను పంపించు. మీ పార్టీ వాళ్లు చెబితే ఒప్పుకుంటాను. ఛాలెంజ్. నువ్వు నీ నేర చరిత్రను పెట్టుకుని మాట్లాడితే!

అధ్యక్షా, మీరు రూలింగు ఇచ్చారు. వాళ్లు 1992-93 సంవత్సరంలో దివాకరరెడ్డి గారు, రాజశేఖరరెడ్డి అన్నని కోట్ చేశారు. వారు చెప్పేక మేము చెప్పకపోతే ఎట్లా? ఇది పరిటాల రవి గారు మాట్లాడేరు – రవి ఆయన వర్గంలో చేరినప్పటికీ, బాబును వ్యతిరేకిస్తున్నారు. చంద్రబాబు పెద్ద ముఠా నాయకుడు – అని తీవ్ర ఆరోపణ చేశాడు. అదే కాకుండా ఇది పేపర్లో ఉంది. దీనిని దృష్టిలో ఉంచుకుని వారు ఏమేమో చెప్పారు. వారు చెప్పింది మేము విన్నాం, మేము చెప్పినపుడు వినమనండి.

మిస్టర్ స్పీకర్ : మీరు క్లోజ్ చేయండి. మెన్షన్ చేశారు. వరదరాజులు రెడ్డి గారూ క్లోజ్ చేయండి.

శ్రీ ఎన్. వరదరాజులు రెడ్డి : తెలుగుదేశం పార్టీ వాళ్లు ఏదో బురద చల్లితే సరిపోతుంది అనుకుంటున్నారు. ఎంతమంది నేర చరిత్రులున్నాంటే ఒక స్పెషల్ కోర్టు పెట్టి విచారించాల్సినంత ఉంది. వాళ్లలో నేరచరిత్రులు చాలా మంది ఉన్నారు. వాళ్ల పార్టీ నేరాలకు సపోర్టు చేసింది. చంద్రబాబు నాయుడు గారు సపోర్టు చేశారు. ఈ రోజు మేము అధికారంలోకి వచ్చి 45 రోజులు కాలేదు. మేము మంచి ప్రభుత్వాన్ని ఇవ్వాలని, శాంతి భద్రతలను కాపాడాలని అనుకుంటున్నాము. ఇంకా 45 రోజులు కాలేదు. వాళ్లకు మా గురించి మాట్లాడటానికి నోరెట్లా ఆడుతోందో అర్థం కావడం లేదు. మొగుణ్ణి కొట్టి మొగసాల కెక్కినట్టు మాట్లాడితే సరిపోతుం దనుకుంటున్నారు. ప్రజలందరూ చూస్తూ ఉన్నారు. గమనిస్తున్నారు.

మిస్టర్ స్పీకర్ : ప్లీజ్ కన్‌క్లూడ్ చేయండి.

శ్రీ ఎన్. వరదరాజులు రెడ్డి : సార్, చాలా స్పెసిఫిక్‌గా చెబుతున్నాను. మేము హత్యా రాజకీయాల్ని ప్రోత్సహించేవాళ్లం కాదు. ఆ సంప్రదాయాలు మీవి. మావి కాదు. పోలీసుల ఎస్కార్టు ఇచ్చి, ముద్దాయిలకు రక్షణ కల్పించే సంప్రదాయం మీది. కాంగ్రెసు పార్టీ వాళ్లను చంపినా కేసులు పెట్టని పద్ధతి మీది. కేసుల నుంచి తీసి వేసిన పద్ధతి మీది.

మిస్టర్ స్పీకర్ : ప్లీజ్ కూర్చోండి.

శ్రీ ఎన్. వరదరాజులు రెడ్డి : ధన్యవాదాలు చెప్పనివ్వండి సార్.

మిస్టర్ స్పీకర్ : ప్లీజ్. మీకు అవకాశం ఇచ్చాను, నాకు ధన్యవాదాలు తెలిపే అవసరం లేదు. ప్లీజ్ కూర్చోండి. Please take your seat. కన్‌క్లూడ్ చేయండి. ప్లీజ్.

శ్రీ ఎన్. వరదరాజులు రెడ్డి : మేము మాట్లాడినవన్నీ వాస్తవాలు. లేని అవాస్తవాలు మాట్లాడలేదు. ఆధారాలున్నాయి. నేర చరిత్రలకు ఆధారాలున్నాయి. కాంగ్రెసు పార్టీలో ఒకటీ అరా ఉంటే, వాళ్లలో 90 శాతం మంది నేర చరితులున్నారు. వారు నేర చరితులకు పార్టీ టికెట్లు ఇచ్చారు. నక్సలైట్ల నుంచి బయటకు వచ్చిన వారికి టిక్కెట్లిచ్చారు. నేర చరితులకు ఎంత మందికి పార్టీ టిక్కెట్ ఇచ్చారో లోక్‌సత్తా చెప్పింది.

మిస్టర్ స్పీకర్ : కూర్చోండి. Nothing will go on record.

శ్రీ డి. నరేంద్ర కుమార్ : స్పీకర్ సర్. గౌరవ సభ్యులు వరదరాజులు రెడ్డి గారు మాట్లాడుతూ, నా గురించి ప్రస్తావించారు. దానిలో ప్రస్తావిస్తూ, చనిపోయిన వ్యక్తి వాంగ్మూలం ఇస్తే కేసు సెట్లా తీసివేశారని, దీనిలో భాగంగా మరి మా నాయకుడు చంద్రబాబు నాయుడు గారు పేరు తీసివేయడం జరిగిందని మాట్లాడేరు. గౌరవ సభ్యులుకు, సభకు ఒక వివరణ ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

మా కుటుంబం గురించి గాని, మాకున్న రాజకీయపరమైన చరిత్ర గురించి గాని చాలా మంది సభ్యులకు తెలియకపోవచ్చు. దానిలో వరదరాజులు రెడ్డి గారు కూడా ఉండి ఉండవచ్చు ననుకుంటున్నాను. మేము ఒక రైతు కుటుంబం నుంచి వచ్చాము. మా తండ్రి స్వర్గీయ వీరయ్య చౌదరి గారు 1969 నుంచి రాజకీయాలలో ఉన్నారు. ఆయన ఒక గ్రామ సర్పంచి స్థాయి నుంచి ఎదిగేరు. సర్పంచిగా 11 సంవత్సరాలు ఆయన ఉన్నారు. గుంటూరు జిల్లాలో ప్రతిష్ఠాత్మకమైన సంగం డైరీ కి 10 సంవత్సరాలు అధ్యక్షులుగా ఉన్నారు. అదే విధంగా రాష్ట్రంలో రాష్ట్ర పాడిపరిశ్రమాభివృద్ధి సంఘం అధ్యక్షులుగా పని చేశారు. ఈ గౌరవ సభలో 1953 నుంచి 1989 వరకూ శాసనసభ్యులుగా ఉన్నారు. వారు రెవెన్యూ శాఖా మంత్రిగా ఉన్నారు. అటువంటి కుటుంబం నుంచి వచ్చామన్నది ఒకసారి గుర్తుంచుకోవాలి. 30 సంవత్సరాల రాజకీయపరమైన చరిత్ర ఉన్న కుటుంబం మాది. నేను అడుగుతున్నాను, కాంగ్రెసు పార్టీ నాయకులను, మేము 30-40 సంవత్సరాల నుంచి రాజకీయాలలో ఉంటున్నాము. నా సంగతి కూడా చెబుతాను.

ము 1 . 40

ఈ 30 సంవత్సరాలలో ఏ ఒక్క పోలీసు కేసుగానీ , మా కుటుంబం మీద గానీ, మా తండ్రిగారు ఉన్నప్పుడు గానీ , మేము ఉన్నప్పుడు గానీ ఉందా అని అడుగుతున్నాను . గౌరవనీయులు వరదరాజులు రెడ్డిగారు ఒక కే సు ఉందని చెప్పారు . 1989 లో గానీ, 91 లో గాని, 98 లో గాని ఎవరు పోలింగ్ బూత్‌లు ఆక్రమించారు ? ఎవరు కే సులు పెట్టారు ? 199 8 లో పార్లమెంటు ఎలక్షన్లు జరిగినప్పుడు బూత్‌లు ఆక్రమించి, ఎంతోమందిని కొట్టి ఏ విధంగా చేశారు ? ఈనాడు కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలో వుంది . మీరు పోలీసు రికార్డులు తెండి, ఎంత మంది రౌడీ షీటర్లు వున్నారు ? నా నియోజకవర్గంలో ఏ పార్టీవాళ్లు వున్నారు ? ఎవరు దౌర్జన్యాలు చేస్తున్నారు అనేది మీరు అధికారంలో వున్నారు కాబట్టి ఆ రికార్డులు సభముందు పెట్టండి . తప్పకుండా మేము దానికి బాధ్యత వహించుతాము . కేసు గురించి చెప్పారు . 1998 పార్లమెంటు ఎన్నికలు జరిగినప్పుడు నా నియోజకవర్గంలో తెలుగుదేశం రావడం జరిగింది . 98 లో పార్లమెంటు ఎన్నికలు జరిగినప్పుడు మాజీ ముఖ్యమంత్రి ఎన్ జనార్ధన రెడ్డిగారు పార్లమెంటు సభ్యులుగా పోటీచేస్తే దానిని గురించి చెప్పాలి సార్ . I am specific. I am

telling about the incidents relating to the case, Sir. ఈ కేసు పూర్వాపరాలు సభ్యులకు కూడా తెలియాలి . ఈనాడు విశాఖపట్టణం పార్లమెంటు సభ్యులుగా వున్న ఎన్ జనార్ధన రెడ్డిగారిని అక్కడ టిడిపి బలంగావున్న పరిస్థితిలో వారిని ఆధిక్యంలోకి తేవాలని అక్కడ వున్న సంఘవిద్రోహశక్తులు ప్రయత్నం చేశారు ? నామీద కేసు ఉందని వచ్చింది ఏ విధంగా ఆ కేసులో ఇరికించారో చెప్పాల్సిన బాధ్యత ఉంది . నేను ఎవరిమీద ఆరోపణ చేయడంలేదు . నా పర్సనల్ ఎక్స్ప్లనేషన్ నేను ఇస్తున్నాను . 98 లో ఎన్ జనార్ధన రెడ్డిగారు పార్లమెంటు బై ఎలక్షన్లో నిలబడ్డారు .

MR.SPEAKER: You cannot go on like this. You complete in just two minutes.

శ్రీ డి నరేంద్రకుమార్ : కేసు పూర్వాపరాల గురించి చెబుతున్నాను . ఎవరిమీద ఎటువంటి పర్సనల్ ఎలిగేషన్స్ చేయడంలేదు . 98 లో పార్లమెంటు ఎలక్షన్లు జరిగితే మా ఎంపికి చీఫ్ ఎలక్షన్ ఏజెంట్గా వున్నాను . అక్కడ నిడుబ్రోలు ప్రాంతం అంతా కాంగ్రెస్కు సంబంధించిన మాజీ శాసనసభ్యుడు ప్రాతినిధ్యం వహిస్తున్నారు కాబట్టి అక్కడ శాంతిభద్రతల సమస్య ఉంది . అక్కడ మా ఏజెంట్లను పోలింగ్ బూత్లలో కూర్చోబెట్టడానికి పోలింగ్ బూత్కు వస్తే నా వెహికల్ అద్దాలు పగులగొట్టి దాడిచేసి నప్పుడు పోలీసులు వచ్చి గాలిలో కాల్పులు జరిపి, మేము బయటకు వచ్చిన పరిస్థితిలో , ఈనాడు ప్రభుత్వ ం మీ అధికారంలో ఉంది . ఆ సమాచారం మీ దగ్గర లేదా ?

MR.SPEAKER: It is not the way. I have given you opportunity. Please take your seat. పర్సనల్ ఎక్స్ప్లనేషన్కు ఎంత టైం తీసుకుంటారు ?

( ఈ దశలో శ్రీ డి నరేంద్రకుమార్ పోడియం వద్దకు వచ్చి గౌరవ శాసనసభాపతితో వాగ్వివాదం చేస్తూ, ఈ క్రింది విధంగా అన్నారు )

నేను పర్సనల్ ఎలిగేషన్స్ చేయడంలేదు . కేసు గురించి ప్రధానంగా ప్రజలకు తెలియాలి . మీరు మైక్ కట్ చేస్తే ఎట్లా సార్ ? ఎట్లా వాళ్లకు ఎక్స్ప్లనేషన్కు అవకాశం ఇచ్చారు ? మాకు ఇవ్వకపోతే ఎట్లా ?

( వెంటనే టిడిపి కి చెందిన సర్వ శ్రీ ఇ దయాకర రావు, పి కేశవ్లు పోడియం వద్దకు వచ్చారు . )

మిస్టర్ స్పీకర్ : ఎక్కడ నుండి చెప్పాలి ? ఇక్కడినుండే చెబితే ఎట్లా సార్ ? పర్సనల్ ఎక్స్ప్లనేషన్కు ఎంత సమయం ఇవ్వాలి . It is not the way. You wanted a personal explanation. I have given you an opportunity. You conclude in a minute's time.

( గౌ రవ సభ్యులు ముగ్గురు తిరిగి తమస్థానాల వద్దకు వచ్చారు )

శ్రీ డి నరేంద్ర కుమార్ : స్పీకర్ సర్, ఈ సభలో ........

(Minister for Home tried to speak)

MR.SPEAKER: I have allowed him.

శ్రీ డి నరేంద్ర కుమార్ ః సర్, ఆ విధంగా నామీద నాడి జరిగితే ..... నేను ఎవరి మీద ఎలిగేషన్స్ చేయడంలేదు . జరిగిన సంఘటన గురించి చెబుతున్నాను . పోలింగ్ బూత్ దగ్గర మామీద నాడి జరిగితే బండి ధ్వంసం చే స్తే, పోలీసు కాల్పులు జరిపి మమ్ములను పంపితే, ఎక్కడో కాంగ్రెస్ కార్యకర్త మరణించితే వాడిని తెచ్చి నా మీద రుద్దారు . ఆ కేసులో వరదరాజులు రెడ్డిగారు చెప్పారు . చనిపోయిన వ్యక్తి మరణ వాంగ్మూలం ఇచ్చారని అంటున్నారు . హోం మినిస్టరుగారు వున్నారు . చనిపోయిన వ్యక్తి ఇచ్చివుంటే, సభముందు పెట్టి మీ నిజాయితీ నిరూపించుకోండి . ఈ ఆరోపణ నిరూపిస్తే నేను దేనికైనా సిద్ధమే . మరణించిన వ్యక్తి వాంగ్మూలం ఇచ్చారని సభముందు పెడితే నేను దేనికైనా సిద్ధమే .

శ్రీ బి సత్యనారాయణ ః సర్, పాయింటాఫ్ ఆర్డర్ .

మిస్టర్ స్పీకర్ ః ఏమిటి ,చెప్పండి .

శ్రీ బి సత్యనారాయణ ఃగౌరవసభ్యులు మాట్లాడుతూ, ఎవరన్నా సభలో లేని ఒక వ్యక్తిని గురించి మాట్లాడేప్పుడు నోటీసు ముందుగా ఇచ్చి మాట్లాడాలనే నిబంధన ఉంది . గౌరవ సభ్యులు శ్రీ ఎన్ జనార్ధన రెడ్డిగారి పేరు ప్రస్తావించుతూ, వారి వలన దౌర్జన్యం జరిగిందని చెప్పారు . దానికి సభకు ఆయన క్షమాపణ చెప్పాలి . వారు చెప్పిన దానిని రికార్డుల నుండి తొలగించాలని విజ్ఞప్తి చేస్తున్నాను .

MR.SPEAKER: Anything unparliamentary will be expunged.

శ్రీ బి సత్యనారాయణ ః వారు ఆ విధంగా రుద్దడం అన్యాయం . దానికి క్షమాపణ చెప్పాలి . ఇది రికార్డు నుండి తొలగించాలి .

శ్రీ నోముల నర్సింహయ్య ః అధ్యక్షా, ప్రధానమైన సమస్య . ఇది పూర్తిగా రాష్ట్రంలో వున్న శాంతిభద్రతలకు సంబంధించి కాపాడాల్సిన అవసరం ఉన్న చర్చ . రాష్ట్రంలో శాంతిభద్రతలు కాపాడాలని జరిగే చర్చలో ఈ రకమైన అరాచకమైన చర్య జరిగే తీరు పూర్తిగా విచారకరం .

( శ్రీ డి నరేంద్రకుమార్ తమస్థానం నుండి కొంత ముందుకు వచ్చి నిలబడ్డారు )

శ్రీ డి నరేంద్రకుమార్ః రెండు నిముషాలు అవకాశం ఇవ్వండి సార్ .

MR.SPEAKER: I am sorry, I cannot give you any more. Please take your seat.

శ్రీ డి నరేంద్రకుమార్ః నా మీద ఎలిగేషన్స్ చేస్తున్నారు .

మిస్టర్ స్పీకర్ ః పర్సనల్ ఎక్స్ప్లనేషన్‌కు సభా సమయం పోతుంది .

శ్రీ డి నరేంద్రకుమార్ః మా రెస్క్యూకు రాకపోతే ఎట్లా ?

మిస్టర్ స్పీకర్ : వారు వివరంగా 15 నిముషాలు చెప్పారు . I am sorry, I cannot give you. I have given ample time. It is not proper. We have to complete the subject.

మ.1.50

( తెలుగుదేశం సభ్యులచే తీవ్ర అంతరాయం )

MR. SPEAKER : Every Member can not stall the proceedings of the House. ఇక్కడకి వస్తారు, అక్కడకి వస్తారు. వారొకటి చెబుతానంటారు, వీరొకటి చెబుతానంటారు. We have to complete the agenda. లా అండ్ ఆర్డర్ గురించి మాట్లాడాలి. దానిపైన గవర్నమెంట్ రిప్లయ్ వుంటుంది. గవర్నమెంట్ రిప్లయ్ తరువాత మీరు ఏమైనా చెప్పండి కాని, గవర్నమెంట్ నుంచి రిప్లయ్ రాకముందే ప్రతివారూ లేచి నిలబడి మాట్లాడతానంటే ఎట్లా ? మనకి కొన్ని రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ వున్నాయి, ఆ పద్ధతిలో హౌజ్ నడవాలి. ప్లీజ్ టేక్ యువర్ సీట్స్.

( తెలుగుదేశం సభ్యులచే తీవ్ర అంతరాయం )

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు : సర్, రెండు నిమిషాలు టైమ్ ఇవ్వండి, మా సభ్యులు కంప్లీట్ చేస్తారు.

MR. SPEAKER : I have already given 15 minutes of time. నేను మీకు ఇప్పటికే 15 నిమిషాలు టైమ్ ఇచ్చాను. If there is any specific matter is there, you can now tell it. Otherewise, don't repeat the same things.

శ్రీ డి.నరేంద్ర కుమార్ : స్పీకర్ సర్, నా మీద వున్న ఆరోపణలు అన్నిటినీ కూడా కోర్ట్ కొట్టివేయడం జరిగింది. తప్పుడు సాక్షులని కోర్ట్ కూడా నిర్ధారించడం జరిగింది. పోలీసులు కూడా నన్ను ఇరికించారని కోర్టు తీర్పు చెప్పింది. కోర్టు తీర్పు ఇచ్చిన తరువాత నా క్యారెక్టర్‌ను అసాసినేట్ చేసే విధంగా, నా పరువు ప్రతిష్టలకు భంగం వాటిల్లే విధంగా మాట్లాడడం మంచి పద్ధతి కాదు. ప్రభుత్వం వారిది, అధికారం వారి చేతుల్లో వుంది, ఏ విధంగానైనా విచారించుకోమని చెప్పండి, ఎటువంటి చర్యనైనా తీసుకోమనండి.

( మైక్ కట్ చేయబడింది )
( శ్రీ సిహెచ్.అయ్యన్న పాత్రుడిచే తీవ్ర అంతరాయం )
(తెలుగుదేశం సభ్యులు వెల్ వద్దకు వచ్చి నిలుచున్నారు )

MR. SPEAKER : Now, the Minister for Home will reply. After that I will allow clarifications. మినిస్టర్ గారి రిప్లయ్ తరువాత ఇంకా ఫర్దర్‌గా క్లారిఫికేషన్ కావాలంటే మీకు అవకాశం ఇస్తాను.

( తిరిగి అంతరాయం )

You have to go and resume your seats. ఈ విధంగా హౌజ్ జరగాలంటే ఇబ్బంది అవుతుంది. సమస్య పరిష్కారం కోసం ఆలోచించాలి కాని వ్యక్తిగత విషయాలలోకి వెళ్లకండి.

( తెలుగుదేశం సభ్యులచే తీవ్ర అంతరాయం )

MR. SPEAKER : Now, I will ask the Minister for Home to proceed with his reply.

శ్రీ కె.జానారెడ్డి : అధ్యక్షా, రాష్ట్రం మొత్తం మీద శాంతి భద్రతల పరిస్థితి సంతృప్తికరంగా వుంది.

ఇటీవలి ఎన్నికల తరువాత, శాంతిభద్రతల పరిస్థితిని తలపించే భారీ సంఘటనలేవీ రాష్ట్రంలో జరగలేదు. అయితే, స్థానిక తగాదాల వల్ల లేదా గ్రామ పెత్తనం కోసం జరిగే కొట్లాటల వల్ల, అంతర్గత విభేదాల మూలంగా మొదట్లో కొన్ని చెదురు మదురు సంఘటనలు చోటు చేసుకున్నాయి.

శాంతి నెలకొనేందుకు అత్యావశ్యకమైన మత సహనాన్ని పెంచేందుకు ప్రభుత్వం కట్టుబడి వుంది. ఆంధ్ర ప్రదేశ్‌లో మతపరమైన సమస్యాత్మక ప్రాంతాలలో మతపరమైన మైత్రి పెరుగుతున్నది. అది మరింత బలపడి, స్థిరంగా నెలకొనేందుకు చర్యలు తీసుకోవడమవుతుంది. ఏ రకమైన చాందసవాద హింసనైనా కఠినంగా ఎదుర్కోవడమవుతుంది. అల్ప సంఖ్యాక వర్గాల వారి హక్కులను పరిరక్షించడమవుతుందని అల్ప సంఖ్యాక వర్గాల సోదరులకు హామీ ఇవ్వడమైంది.

ఆర్థిక నేరాల సంఖ్య పెరగడం ప్రభుత్వానికి ఆందోళన కలిగిస్తున్నది. ఈ నేరాలలో ఎక్కువ భాగం పట్టణ ప్రాంతాలలో జరుగుతున్నాయి. దీనివల్ల పౌరులకు కలిగే నష్టం, ఆపదలు, సాంప్రదాయ ఆస్తి నేరాలలో జరిగే నష్టాల కంటే అనేక రెట్లు ఎక్కువగా వుంటున్నాయి. ఆర్థిక నేరాలపై వున్న చట్టాలను కట్టుదిట్టంగా అమలు పరచడానికి దర్యాప్తు యంత్రాంగాన్ని పటిష్టపరచడమవుతుంది.

ఆధునిక యుగంలోని సవాళ్లను ఎదుర్కోవడానికి పోలీసులను ఆయత్తపరచడం ద్వారా నేర నిరోధం, శాంతిభద్రతల నిర్వహణ, మానవ హక్కుల పరిరక్షణ చేయడమవుతుంది.

మన పోలీసు శాఖ మహిళా అత్యాచార కేసుల దర్యాప్తు విషయంలో అత్యధిక ప్రాధాన్యతనిస్తుంది. కుటుంబ వ్యవస్థ పరిరక్షణ కోసం ఫామిలీ కౌన్సిలింగ్ సెంటర్లను ప్రోత్సహించడమవుతుంది.

దళితులు, గిరిజనులకు న్యాయం చేయడానికి మా ప్రభుత్వం కడు శ్రద్ధ వహిస్తుంది. అమలులో వున్న ఇదివరకటి సంఘాలు చేసిన సిఫారసులను గౌరవించి, వాటిని అమలు పరచడమవుతుంది.

దేశంలో ఆంధ్రప్రదేశ్ ఒక ముఖ్యమైన రాష్ట్రం. ఈ రాష్ట్రాన్ని అన్ని విధాలా పటిష్టపరచాల్సి వుంది. నక్సలిజం, ఫ్యాక్షనలిజం, మతవాదం వంటి దీర్ఘకాల సమస్యలకు శాశ్వత పరిష్కారాలు కనుగొని, శాంతిని నెలకొల్పినపుడు మాత్రమే అంతర్గత అభివృద్ధి, విదేశీ పెట్టుబడుల ద్వారా అభివృద్ధి సాధ్యమవుతుంది.

<u>అనంతపురం జిల్లాకు సంబంధించి నిర్దిష్ట వివరణ :</u>

1970లో రామగిరి మండలం వెంకటాపురం గ్రామనివాసి పరిటాల రవీంద్ర తండ్రి పరిటాల శ్రీరాములు, కనగానపల్లి మండలం, మద్దల చెరువు గ్రామానికి చెందిన జి.నారాయణరెడ్డి మధ్య ఆ ప్రాంతంలో ఆధిపత్యం కోసం విరోధం వుండేది. ఆ విధంగా వుండగా, విభేదాల కారణంగా దూదేకుల సిద్దయ్య, తదితరులు కర్నాటక రాష్ట్రంలోని తిరుమణిలో 1972లో పరిటాల శ్రీరాములును చంపివేసారు. 1989లో మద్దెల చెరువుకు చెందిన పెనుకొండ మాజీ కాంగ్రెస్ శాసన సభ్యుడైన జి.నారాయణరెడ్డిని ఆయన ప్రత్యర్థులు అనంతపురం పట్టణంలోని అన్నపూర్ణ లాడ్జివద్ద వెంబడించి చంపివేసారు. జి.నారాయణ రెడ్డి మృతి చెందిన తరువాత, సి.కె.పల్లి మండలం కనుముక్కల గ్రామనివాసి శ్రీ సానె చెన్నారెడ్డి పెనుకొండ ప్రాంతంలో రాజకీయ నాయకత్వం చేపట్టి 1989లో పెనుకొండ శాసన సభ నియోజకవర్గం నుండి పోటీచేసి ఎన్నికలో గెలుపొందారు. పరిటాల శ్రీరాములు మృతి చెందిన తరువాత ఆయన కుమారుడు పరిటాల రవీంద్ర నాయకత్వాన్ని చేపట్టారు.

1991లో పెనుకొండ కాంగ్రెస్ శాసన సభ్యుడు సానె చెన్నారెడ్డి, ధర్మవరం పట్టణంలోని తన నివాసంలో వార్తాపత్రిక చదువుతూ వుండగా పోలీసు యూనిఫారంలోముగ్గురు దుండగులు ఆయనను చంపివేసారు. ఎస్.చెన్నారెడ్డి మృతి చెందిన తరువాత, బి.టెక్ చదువుతున్న ఆయన కుమారుడు ఎస్.రమణారెడ్డి చదువు ఆపివేసి పెనుకొండ శాసన సభ ఉప ఎన్నికలో పోటీ చేసి గెలుపొందారు.

1994లో టి.డి.పి.కి చెందిన పరిటాల రవి, కాంగ్రెస్‌కు చెందిన ఎస్.రమణారెడ్డి పెనుకొండ శాసన సభ నియోజకవర్గం నుండి పోటీ చేసారు. పరిటాల రవి ఆ ఎన్నికలో గెలుపొందారు. 1996లో చెన్నారెడ్డి కుమారుడు సానె రమణారెడ్డి సోదరుడు అయిన సానె ఓబుల్‌రెడ్డిని బురఖా వేసుకున్న మహిళల రూపంలో ప్రత్యర్థుల వర్గానికి చెందిన దుండగులు హైదరాబాదు, బంజారాహిల్స్‌లో చంపివేసారు.

( తెలుగుదేశం సభ్యులచే తీవ్ర అంతరాయం )

1993లో పోతుల సురేష్, పరిటాల రవి తదితరులు నారాయణ రెడ్డి కుమారుడు మద్దెల చెరువు సూర్యనారాయణ రెడ్డి ఇంట్లో టి.వి.బాంబు పేలుడుకు పాల్పడ్డారు. ఈ సంఘటనలో సూర్యనారాయణ రెడ్డి తల్లి, సోదరుడు, సోదరి, మరో బాలిక మృతి చెందారు. ప్రతీకారం తీర్చుకోవడానికి మద్దెల చెరువు సూర్యనారాయణ రెడ్డి అలియాస్ సూరి, ఆయన అనుచరులు పరిటాల రవిని చంపాలనే ఉద్దేశంతో 1997 జూబ్లీహిల్స్‌లోని రామానాయుడు స్టుడియో దగ్గర కారు బాంబు పేలుడుకు పాల్పడ్డారు. ఆ సంఘటనలో 27 మంది మృతి చెందారు. అయితే పరిటాల రవి ప్రమాదం నుండి తప్పించుకున్నారు. ఈ కేసులో సూర్యనారాయణ రెడ్డి యావజ్జీవ కారాగార శిక్షను అనుభవిస్తున్నారు.

1998వ సంవత్సరంలో కాంగ్రెస్‌కు చెందిన ఎస్.రమణారెడ్డిని అతని ప్రత్యర్థి వర్గానికి చెందిన దుండగులు హైదరాబాదులో చంపివేసారు. 2000 సంవత్సరంలో సూరి అనుచరుడు కారు బాంబు ప్రేలుడు కేసులో నిర్దోషి అయిన కనగానపల్లి మండలం తగరకుంట గ్రామానికి చెందిన ప్రసాద రెడ్డిని ప్రత్యర్థి వర్గానికి చెందిన దుండగులు హైదరాబాదులోని ఎస్.ఆర్.నగర్‌లో చంపివేసారు.

జిల్లాలోని రీ-ఆర్గనైజింగ్ కమిటీ, రెడ్‌స్టార్ గ్రూప్ మధ్య వరుసగా టి.డి.పి., కాంగ్రెస్ పార్టీలకు మద్దతునిచ్చే విషయంలో విరోధం వుంది. 2000 సంవత్సరంలో సి.కె.పల్లి మండలంలోని కొత్తకోట గ్రామ నివాసి, రెడ్‌స్టార్ గ్రూప్ నాయకుడు చిన్న శంకరరెడ్డి ఎన్‌కౌంటర్‌లో చనిపోయాడు.

2004 సంవత్సరంలో, జి.సూర్యనారాయణ రెడ్డి భార్య, కాంగ్రెస్‌కు చెందిన గంగుల భానుమతి, మరియు టి.డి.పి.కి చెందిన పరిటాల రవీంద్ర పెనుకొండ శాసన సభ నియోజక వర్గం నుండి పోటీ చేసారు. ఈ పోటీలో పరిటాల రవీంద్ర గెలిచారు. ప్రస్తుతం, పెనుకొండ, ఆ పరిసర గ్రామాలలో పరిటాల రవీంద్ర, గంగుల భానుమతిల నేతృత్వంలో వున్న వర్గాల మధ్య ముఠా కక్షలు కొనసాగుతున్నాయి.

చిక్కెపల్లి, వెన్నపూసపల్లి, కల్లూరు (గార్లదిన్నె పిఎస్), యాదికి, పెద్దవడగూరు, పమిడి, జూటూరు (పెద్దప్పప్పూరు పిఎస్), కె.కె. అగ్రహారం (బికె సముద్రం పిఎస్), కొత్తకోట (బుక్కపట్నం పిఎస్), గొట్కూరు (కుదేరు పిఎస్), గ్రామాలలో టి.డి.పి., కాంగ్రెస్ పార్టీలకు చెందిన ప్రత్యర్థి వర్గాల మధ్య ముఠా కక్షలు వున్నాయి.

**<u>అనంతపురం జిల్లాలో ముఠాకక్షల హింసను నియంత్రించడానికి కార్యాచరణ ప్రణాళిక :</u>**

1. ఉద్రిక్తత నెలకొని వుండి, తీవ్రంగా ముఠా కక్షలున్న గ్రామాలను గుర్తించి, అట్టి గ్రామాలలో హింసను నివారించడానికి గట్టి సాయుధ పోలీసు పికెట్లను ఏర్పాటు చేయడం.

2. సీనియర్ పోలీసు అధికారులు తరుచుగా ఫ్యాక్షన్ గ్రామాలను సందర్శించి, రాత్రివేళల్లో బస చేసి పరిస్థితిని సమీక్షించడం, ఫాక్షనిస్టులకు సలహాలు ఇవ్వడం, హింసవల్ల కలిగే దుష్పరిణామాలపై గ్రామస్థులలో అవగహనను కల్పించడం.

3. సమస్యలను అధ్యయనం చేసి, వాటిని పరిష్కరించడానికి, అంతేకాకుండా గ్రామాలలో శాంతి నెలకొని వుండేలా చూడడానికి శాంతి సంఘాలను ఏర్పాటు చేయడానికి పోలీసు, రెవిన్యూ అధికారులు ఉమ్మడిగా ఫాక్షన్ గ్రామాలను సందర్శించడం.

4. చట్టంలోని నిరోధక నిబంధనల సిఆర్‌పిసి 107వ సెక్షన్‌కు క్రియాశీలక ఫ్యాక్షనిస్టులు కట్టుబడి వుండేలా చూడడం, వారు గ్రామాలలో శాంతికి భంగం కలిగించినట్లయితే, వారి బాండ్లు రద్దయ్యేలా చూడడం.

5. నాకాబందీలను నిర్వహించి వాహనాలను, వ్యక్తులను తనిఖీ చేయడం, ప్రదేశాలపై దాడులు జరిపి మారణాయుధాలు, తుపాకులు, బాంబులు మొదలగు వాటిని జప్తు చేయడం.

6. కిరాయి హంతకులను గుర్తించి వారిపై హిస్టరీ షీట్లను తెరవడం, వారి కార్యకలాపాలపై నిఘా వుంచి వారిపై కఠిన చర్యను తీసుకోవడం.

7. నివారక నిర్బంధం చట్టం గుండా వ్యతిరేక చట్టం క్రింద క్రియాశీలక ఫాక్షనిస్టులపై చర్య తీసుకోవడం.

8. సక్రమంగా ఆధారాలను సమీకరించడం ద్వారా నేర నిర్ధారణ జరిగేలా చూడడానికి ఫ్యాక్షన్ సంబంధిత కేసుల విచారణను నిశితంగా పర్యవేక్షించడం.

9. తప్పుడు పోలీసు అధికారులపై చర్య తీసుకోవడం.

పై ఉద్దేశాలను నెరవేర్చడానికి గాను సంబంధిత పౌర సంఘాలతో సహా రాజకీయ పార్టీలను, మేధావి వర్గాలను సంప్రదించాలని మేము ప్రతిపాదిస్తున్నాం.

( తెలుగుదేశం సభ్యులు వెల్ వద్దనుంచి తమ తమ స్థానాలకు వెళ్లారు )

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, ఫ్లోర్ లీడర్స్ మాట్లాడాలని అడిగారు. ఈ ఇస్యూ చాలా ఇంపార్టెంట్ ఇస్యూ. ఇప్పుడు ఏమైందంటే అసలు ఇస్యూని ఒదిలిపెట్టి కౌంటర్ ఎలిగేషన్స్ పెట్టి, దాని మీద పర్సనల్‌గా మళ్లీ మాట్లాడడానికి అవకాశం ఇచ్చి సభను డీవియేట్ చేయాలని ప్రయత్నం చేస్తున్నారు.

( ట్రెజరీ బెంచెస్ నుంచి తీవ్ర అంతరాయం )

కౌంటర్ ఎలిగేషన్స్ ఎవరు పెట్టారో ఆ రికార్డ్స్ చూడండి. అక్కడ నుంచి కౌంటర్ ఎలిగేషన్స్ పెట్టడం, డీవియేట్ చేయడం చేస్తున్నారు. కమ్యూనిస్ట్ పార్టీల వారు మాట్లాడాలని అనుకొంటున్నారు. కళా వెంకట్రావుగారు కొంత మాట్లాడారు కాని ఇంకేమీ జరగలేదు.
మ.2.00

అందరూ నోటీస్ యిచ్చారు. కొంత టైమ్ అయినా ఫరవాలేదు, అందరికీ అవకాశం యివ్వండి. తరువాత రిప్లయ్ యివ్వమనండి.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, ప్రతిపక్షనాయకులు చెప్పిన సలహా బాగుంది. ప్రభుత్వ వైఖరిని, ప్రభుత్వ సమాధానాన్ని అందరూ వినవలసిన అవసరం వుంది. సభ్యులు జరిగిన సంఘటనకు సంబంధించి వివరణ, నిర్మాణాత్మకమైన సూచనలు యిస్తే , మరలా, మరలా యిటువంటివి పునరావృతం కాకుండా తీసుకోవలసిన చర్యలు వివరిస్తే బాగుండేది. ఏది ఏమయినా యిప్పటివరకు జరిగింది పరస్పర విరుద్ధంగా ప్రారంభమైంది. ఆ వివరాలలోకి నేను పోను.

( శ్రీ యన్. జనార్ధనరెడ్డి నుండి ఇంటరప్షన్స్ )

ఏమి చెప్పాలి అధ్యక్షా? వారి నాయకుడి మాటంటే కూడా వారికి గౌరవం లేదు. వారి నాయకుడిపై వారికి గౌరవం లేకపోతే ఎలా? మా మాట వినవు . స్పీకర్ మాట వినవు . మీ నాయకుడు చెప్పే మాటయినా వినవయ్యా. అధ్యక్షా, ఎప్పుడు ప్రారంభమైంది, ఎలా ప్రారంభమైంది అనే వివరాలలోకి నేను పోను. నేను కోరేది ఒకటే, దయచేసి ప్రతిపక్షనాయకులు చెప్పినట్లుగా ప్రశాంతంగా సభను జరుపుకుందాము. జరిగిందేదో జరిగింది. అందరూ చెప్పే సలహాలు తలా ఐదు నిముషాల టైమ్ యిచ్చి విందాము. ఓపిగ్గా కూర్చుందాము. ఇంకా సమయం యివ్వడానికి సిద్ధంగా వున్నాము. అటువైపు వారు గాని, యిటువైపు వారు కాని ఎటువంటి హత్యాకాండ జరగాలని కోరుకునే వారు లేరు. జరుగుతున్న వాటి విషయంలో ఒకరిపై మరొకరు ఆపాదించుకోవడం మంచిది కాదు. సమాధానం చెప్పవలసిన పరిస్థితిలో ప్రభుత్వం వుంది . అందువలన దయచేసి పది నిముషాలు ఓపిక పట్టి మంత్రిగారిని మాట్లాడనిస్తే వారు సమగ్ర వివరణ యిస్తారు. తరువాత సభను ముగించవచ్చు.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యకాక్ష,

శ్రీ వై. రామకృష్ణుడు: అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్. ఇప్పుడు మా నాయకులు, రోశయ్య గారు చెప్పిన దానితో పూర్తిగా ఏకీభవిస్తున్నాను. డిటెయిల్డ్‌గా డిస్కషన్ జరగాలి. రిప్లయ్ తరువాత క్లారిఫికేషన్స్ అడుగుతాము. ఇక్కడ సమస్య ఏమంటే పర్సనల్ ఎలిగేషన్స్ తరువాత పర్సనల్‌గా ఎక్స్‌ప్లనేషన్ యిచ్చే అవకాశం మెంబర్‌కు వుంది. అదే మా మెంబర్స్ అడుగుతున్నారు. రూల్ 284 క్రింద పర్సనల్‌గా ఎక్స్‌ప్లనేషన్ చెప్పకూడదనడం కరెక్ట్ కాదు. వరదరాజులు రెడ్డిగారు అయ్యన్నపాత్రుడు మరియు ఇతరుల గురించి పేర్లన్నీ చెప్పడం జరిగింది. సంబంధిత సభ్యులు చెప్పుకోవడానికి అవకాశం యివ్వండి. వారి మీద ఎలిగేషన్స్ పెట్టుకొని ఎక్స్‌ప్లనేషన్ యివ్వకపోవడం సమంజసం కాదు. వారికి రెండు సెకన్లు అవకాశం యివ్వండి. పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్స్ తరువాత డిబేట్‌కు పోదాము.

మిస్టర్ స్పీకర్: మంత్రిగారి జవాబు తరువాత ఆ రకంగా అవకాశం యిస్తాను.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, వారు యిక్కడ లేని సభ్యులను గురించి ప్రస్తావన చేశారో, లేదో చెప్పమనండి. మాజీ ముఖ్యమంత్రి యన్. జనార్దన రెడ్డి పార్లమెంట్ సభ్యులు. ఆయన గురించి ప్రస్తావన చేయడం ఉచితమా ? చెప్పండి రామకృష్ణుడు గారూ. హౌస్‌లో వున్న సభ్యుల మీద ఆరోపణలు చేశారని వారంటున్నారు. వారికి ఎక్స్‌ప్లనేషన్ యిచ్చే అవకాశం వుంది. నరేంద్ర గారు వివరంగా మాట్లాడుతూ వారి కు టుంబం ఎలా మొదలైందీ చెబుతే వింటూ వున్నాము. ఎక్స్‌ప్లనేషన్ యివ్వడానికి అవకాశం లేని వారి మీద ఎలిగేషన్స్ చేస్తే మీరు అంగీకరిస్తారా? మీరు సమాధానం చెప్పండి.

శ్రీ డి. నరేంద్ర కుమార్ : ఆయన కాంటెస్ట్ చేశాడని చెప్పాను.

శ్రీ వై. రామకృష్ణుడు: అధ్యక్షా, రోశయ్య గారు చాలా చాకచక్యంగా చెబుతున్నారు. వారు ఇంతకుముందు జరిగిన డిబేట్స్‌ను ఒకసారి చూసుకోవలసి వుంది. వారు పేరు ఎక్కడా చెప్పలేదు. జనార్దనరెడ్డిగారు పోటీ చేసినప్పుడు యాంటీ సోషల్ ఎలిమెంట్స్ ఏవిధంగా చేశారో చెప్పారు. అటువంటివి ఏవీ లేవని మేజర్ ఇండస్ట్రీస్ మినిస్టర్ గారు ఖండించారు. వరదరాజులు రెడ్డిగారు చాలా స్పెసిఫిక్‌గా ' మీరు ఈ క్రిమినల్ యాక్టివిటీస్‌లో వున్నారు' అని చెప్పారు. అయ్యన్న పాత్రులు మాజీ మంత్రి, వారు కూడా చెప్పుకోవడానికి అవకాశం యివ్వకపోతే ఈ హౌస్‌లో వారు వుండవలసిన అవసరం ఏమిటి? వారికి చెప్పుకునే అవకాశం యివ్వండి. చెప్పుకునే అవకాశం యివ్వకుండా సభ నడపడం మంచిది కాదు.

శ్రీ నోముల నర్సింహయ్య: రామకృష్ణుడు గారు చెప్పినట్లుగా తరువాత వారికి అవకాశం యివ్వండి. అధ్యక్షా, యిప్పటివరకు జరిగిన చర్చనీయాంశం చాలా ప్రధానమైనది. కానీ చర్చ మాత్రం పెడబొబ్బలతో జరుగుతోంది. కేవలం నీతిపాఠాలతో చర్చ ముగిస్తే సరిపోదు. లోక్‌సత్తావారో, మరొకరో చెప్పినవి ఏ పక్షం వారు ఉటంకించినా, ఒకవేళ అందులో తప్పు వుంటే వుయ్ హ్యావ్ టు ప్రాసిక్యూట్ దెమ్ . అసెంబ్లీలో అన్నిటికీ ఎక్స్‌ప్లనేషన్ యివ్వాలనే దానికి నేను అంగీకరించడం లేదు. బయట వున్న మాకు సంబంధించిన వారిని అన్నారు కాబట్టి ఎక్స్‌ప్లనేషన్ యిస్తామనడం బాగా లేదు. దొంగే '' దొంగ, దొంగ'' అంటూ అరుస్తూ మందలో పడ్డట్లుగా వుంది. ఇది నా అభిప్రాయం . మంత్రిగారు యిచ్చిన స్టేట్‌మెంట్ విషయానికి వస్తే, పాపం వారిని ఎక్కువ తప్పుపట్టడానికి వీలులేదు. వారొచ్చి రెండు మాసాలు కాలేదు. ఆర్థిక నేరాల సంఖ్య పెరగడం ప్రభుత్వానికి ఆందోళన కలిగిస్తోందని వారన్నారు. కరెక్టే. కృషి బ్యాంక్, వాసవి బ్యాంక్ ఉదంతాలు, అనేకమంది పెద్దలు ఆర్థికంగా చేసిన వైట్ కాలర్ అఫెన్సెస్ చాలా వున్నాయి. వారంతా పోలీసుల కళ్లనుండి తప్పుకొని ఎక్కడికీ పోలేదు. వారి విషయంలో ఏమి చేశారు? ఇంతమంది వైట్ కాలర్ నేరస్థులను ఏవిధరగా దండించబోతున్నారు? ఆర్థికపరంగా యిబ్బందులు పెట్టినవారిని దండిస్తామని స్టేట్‌మెంట్‌లో ఒకమాట చెబితే బాగుండేది. మహిళలపై జరిగే అత్యాచారాలకు సంబంధించిన దర్యాప్తులో పోలీస్ శాఖ అధిక ప్రాధాన్యత యిస్తుందట. ఈరోజు పత్రికల్లో యస్ఐ వేధింపుల వల్ల మహిళ ఆత్మహత్య చేసుకున్న పరిస్థితి వుంది. ఇదంతా

ఏమిటండీ? మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, అఘాయిత్యాలు, దాడులు, హింసలు అనేకం వున్నాయి. ఈ ప్రభుత్వం నూతనంగా వచ్చింది. మీ ప్రభుత్వంపై అనేక ఆశలు పెట్టుకున్నారు మహిళలు. ఇంతకుముందు ఒక పార్టీకి బ్రహ్మరథం పట్టిన మహిళలు యిప్పుడు ప్రతిపక్షంలో కూర్చోపెట్టారు. మహిళలకు సంబంధించిన అంశాలకు సంబంధించి ఏవిధమైన చర్యలు తీసుకోబోతున్నారు? వాటిని ఎలా కంట్రోల్ చేస్తారో చెప్పవలసిన అవసరం వుంది. దళితులకు, గిరిజనులకు న్యాయం చేసే విషయంలో ఈ ప్రభుత్వం శ్రద్ధవహిస్తుందని అన్నారు. రోజువారీగా గిరిజనుల మీద , దళితుల మీద దాడులు జరుగుతున్నాయి. దీనికి సంబంధించి జస్టిస్ పున్నయ్య అనేక అంశాలను కోట్ చేశారు. అంతకుముందు ప్రభుత్వం ఏమీ చేయకుండానే అటువైపు వెళ్లిపోయింది. మీరయినా ప్రత్యేక పద్ధతుల్లో దర్యాప్తు చేయించి దోషులను కఠినంగా శిక్షిస్తారా, లేదా? మరొక వాస్తవిక విషయం, చుండూరు కేసుకు సంబంధించి స్టే చేయబడింది. ఉన్న ఊరిలో కోర్టు కావాలన్న తరువాత, కోర్ట్ ఓపెన్ అయిన తరువాత స్టే వచ్చింది. ఖచ్చితంగా, నిష్పక్షపాతంగా వ్యవహరించకపోవడానికి ప్రధాన కారణం యిందులో రాజకీయ జోక్యం వుండడమే. ఇప్పటికైనా ఆలోచించండి. ఇప్పుడున్న పరిస్థితుల్లో లా అండ్ ఆర్డర్ రాష్ట్ర వ్యాప్తంగా ఏమంత బాగా లేదు. ఎన్నికల తరువాత కొన్ని ప్రాంతాలలో భయాందోళనలు వున్నప్పటికీ , మిగతా ప్రాంతాలలో పోలీసులు పక్షపాతంతో వ్యవహరించడం వల్ల ఈ రకంగా జరుగుతోంది. వీటిన్నింటిని మీరు స్టే చేయండి. పైనున్న సుపీరియర్ ఆఫీసర్స్ నుండి క్రింద వున్న కానిస్టేబుల్స్ వరకు ట్రేస్ చేస్తున్నారు డిపార్ట్‌మెంట్ అధికారుల ద్వారా, రాజకీయ నాయకుల ద్వారా. అది సరిచేస్తే లా అండ్ ఆర్డర్ కంట్రోల్ చేయగలరు తప్ప మరొకటి కాదని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

మ. 2.10

చివరగా మాట్లాడే అంశం అనంతపూర్‌కి సంబంధించింది. రాయలసీమ, రాష్ట్రంలోని ఇతర ఫ్యాక్షన్ జిల్లాలకు సంబంధించి ఫ్యాక్షనిజాన్ని అరికట్టడానికి తీసుకోవాల్సిన చర్యల నిమిత్తం ఒక సభా సంఘాన్ని వేయడం జరిగింది. దీనికి సంబంధించిన రిపోర్టు రిపోర్టుగానే ఉంది. అప్పుడు ముఖ్యమంత్రి గారు మంత్రి వర్గ ఉపసంఘాన్ని వేసి అనేక రికమండేషన్స్‌ని తీసుకొన్నారు. ఆ రికమండేషన్స్‌ని అమలు చేసి ఉంటే, ఇంతకు ముందు రఘువీరారెడ్డి గారు చెప్పినట్లు ఆ జడ్.పి.టి.సి.లు ఎమ్.పి.పి.లు అయ్యేవారు కాదు. వీరు చెప్పినట్లు 14 హత్యలు జరిగేవి కావు. ఎందుకు ఈ విషయాన్ని దాట వేస్తున్నారు. మేము సభా సంఘంలో సభ్యులుగా ఉండి అనంతపుర్ జిల్లాకి వెళ్లినప్పుడు 'ప్రజా దర్బార్' అని పెట్టాము. ఆ హౌజ్ కమిటి ముందే వారు జుట్టు జుట్టు పట్టుకొనే పరిస్థితికి వచ్చారు. పెద్దలు రఘువీరారెడ్డి గారు కూడా అప్పుడు కమిటిలో సభ్యులుగా ఉన్నారు. ఇప్పుడు మంత్రిగా ఉన్నారు. మేము ఈ విషయాలను కళ్లారాచూశాము. ఆ రోజుల్లో మేము చెప్పిన విషయాలను ప్రభుత్వం పట్టించుకోలేదు. చేసిన పాపం ఉత్తిగానే పోతుందా అంటే... పోదండి. ఇది తరతరాలుగా చుట్టుకొంటుంది అని వెనకటికి అనేవారు. ఇది ఉందో లేదో నాకైతే తెలియదు. కానీ, అనంతపూర్‌లోగాని, రాయలసీమలో గానీ జరిగే గొడవలు తెలుగుదేశం పార్టీ పుట్టక ముందునుండే ఉన్నాయి. ఒకే పార్టీలో రెండు గ్రూపులు మారణ హోమం చేసుకొనేవారు. వారికి ముసుగు వారి పార్టీ. తెలుగుదేశం వచ్చాక వారు వేరే ముసుగు వేసుకొన్నారు. ఈ ముసుగు, అసలు ముసుగులతో పోరాటం జరుగుతుందనేది మర్చేపోయి, మీ వారు లేకపోతే మీ పార్టీల వారే పోతున్నారని అనుకొంటే ఇంతకంటే ఆత్మవంచన మరొకటి లేదని ఖచ్చితంగా చెపుతున్నాను. ఈ విషయమై మీరు ఆలోచించండి. ఈ ఫ్యాక్షనిస్టులకు సంబంధించి వీరు అధికార పక్షం తగిన విధంగా వ్యవహరించకపోతే ఫ్యాక్షనిస్టు గొడవలు ఆగుతాయని అనుకొంటే, అరాచకాలు ఆగుతాయని అనుకొంటే...... ఇది ఎట్లా ఉందంటే,ఆవు పోయి చేలో మేస్తోందంటే, దాని దూడ వెళ్లి గట్టున మేస్తుందా. అందుకని మీరు ఉన్న పరిస్థితులను, ప్రతిపక్షంగా గానీ, అధికార పక్షంగా గానీ గమనించండి.

ఎన్నికలైన తరువాత, ప్రభుత్వం ఏర్పడిన తరువాత విక్టిమైజేషన్ కోసం చేసే ఏ చర్యనైనా సి.పి.ఐ.ఎం సమర్ధించదు. రాష్ట్రంలో ఎక్కడైన ఈ విక్టిమైజేషన్ చర్యలు తీసుకోడానికి వీలు లేదు. ఒకవేళ జరిగితే, రాజ్యాంగం మీద మనం చేసిన ప్రమాణానికి నీళ్లు వదిలిన వారమౌతాము. దీని విషయమై ప్రభుత్వం, ప్రతిపక్షల వారు ఆలోచించాలి. అరుపులు, పెడ బొబ్బలు కేకలు ఎందుకు. దీని వల్ల సత్యం అసత్యమై, అవినీత నీతిగా మారుతుందా. దయచేసి ఈ విషయాలు గమనించాలి.

ఇప్పుడు ఉన్న డి.జి. గారే హౌజ్ కమిటి సమావేశాలకు కూడా వచ్చారు. పాలెగార్ కాలం నుండి వచ్చిన కక్షలు అవి. టి.వి. బాంబులు, కారు బాంబులు ఇంతకు ముందే చెప్పాను. నీకు కండ ఉన్నదా, నా చేతుల్లో ఖడ్గం ఉందని తిరిగాడు మీ ఎం.ఎల్.ఏ. నియోజకవర్గం వదిలిపెట్టమని చెప్పారు. ఆ రోజు ఇటువైపు నుండి నేను చెప్పాను. ఇది తప్పు, చంద్రబాబుగారు మీరు ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఈ పోకడలు తప్పని చెప్పినా, సీరియస్‌గా వ్యవహరిస్తే ఎంతో బాగుండేది. హోం మంత్రి గారు ఈ ప్రభుత్వం విక్టిమైజేషన్ పేరుతొ ఒక్క హత్య కూడా చేయడానికి వీలు లేదు. ఆ హత్యలు జరిగితే, ప్రభుత్వం లేకుండా పోయినట్లే ఉంటుంది. లా లెస్‌నెస్ ఉంటుంది. దయచేసి పాత ప్రభుత్వ పద్ధతులు అవలంభించ వద్దని చెపుతున్నాను. మంత్రి గారు ఇచ్చిన స్టేట్‌మెంట్‌లో హిస్టరీ ఇచ్చారు. పరిటాల శ్రీరాములు గారి గురించి చెప్పారు. వారు చాలా మంచివారు. అతని తరువాత వచ్చిన వారసత్వ పరిణామాలు చూస్తే కుళ్లి, కంపుగొట్టే వాసన కొడుతున్నాయి. ఈ పరిస్థితిని గమనించాలి కదా. వీటిని ఏ విధంగా కర్బ్ చేస్తారు. సి.పి.ఐ.ఎం. పార్టీ తరపున నేను మనవి చేసేదేమంటే, ప్రభుత్వం తరపున మీరు తీసుకోబోతున్న చర్యల గురిచి చెప్పారు. అవి బాగున్నాయి. అనంతపూర్ జిల్లా ముఠా కక్షలు, హింసలను నియంత్రించడానికి కొన్ని ప్రణాళికలు పెట్టుకొన్నారు. కర్నూలు జిల్లాలో మంచిగా పనిచేసే ఆఫీసర్‌ని నియమించిన కొద్ది కాలానికే బదిలీ చేశారు. మీ ప్రభుత్వం నిజాయితీ కల ఆఫీసర్స్‌ని వేసి పూర్తి స్థాయిలో అధికారాలను ఇచ్చి రాజకీయ జోక్యం తగ్గించే విధంగా చర్యలు తీసుకొంటే బాగుంటుంది. హౌజ్ కమిటి ఇచ్చిన నివేదిక మీ ముందు ఉంది. దాన్ని ఒకసారి తెప్పించుకోండి. ఫ్యాక్షనిజం పై మేము అధ్యయనం చేయడానికి రాష్ట్రంలోనూ, ఇతర రాష్ట్రాల్లోను తిరిగి సవివరమైన నోట్ తయారుచేసి ఇచ్చాము. అ పద్ధతిలో మీరు కర్బ్ చేయాలి. మీరేమో అసలు తీస్తే, వారు వడ్డీ తీస్తారుట. ఎవర్నండీ తీసేది. ఈ ఆంధ్ర దేశాన్ని ఉంచరా?

( అంతరాయం )

నాగం జనార్ధనరెడ్డి గార్కి ఆవేశం ఎక్కువ. మీరు డాక్టర్. ఆవేశంగా ఉండడం ఆరోగ్యానికి మంచిది కాదు. కాబట్టి, మీ అవేశం తగ్గడానికి ఏదైనా మందు ఉందేమో తెలుసుకోండి. లేకపోతే, చంద్రబాబునాయుడు గారు చెప్పిన మెడిటేషన్ పద్ధతి పాటించండి. ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో చట్టాలు సక్రమంగా అమలు కావాలి. రాష్ట్రంలో అన్ని వర్గాల వారిపై జరుగుతున్న చట్టాలు ఖచ్చితంగా అమలు జరగాలి. ప్రత్యేకించి, అనంతపురం జిల్లాకి సంబంధించిన వారందరికి రక్షణ కావాలి. ఫరధర్‌గా ఏ గొడవలు జరగడానికి వీలు లేదు. ముఖ్యమంత్రి గారి తండ్రిని చంపారు. ఇది అవాస్తవమా. అనేక రకాలైన గొడవలు జరుగుతున్నాయి. వాస్తవం. ప్రత్యేకంగా చెప్పక్కరలేదు. ఎన్నికల్లో పోటీ చేయవద్దని శాసనం వ్రాస్తే పోటీ చేయని పరిస్థితిని ఫ్యాక్షన్ కమిటిలో సభ్యులుగా మేము ఉండి ఆయా గ్రామల్లో వెళ్లి చూశాము. కనీసం చెప్పడానికి కూడా వారు భయపడుతున్నారు. భవిష్యత్తులో ఇటువంటివి పునరావృతం కాకుండా చూడండి. హత్యలు జరిగితె ప్రభుత్వం బాద్యత వహించాల్సి ఉంటుందని , మా కేమీ సంబంధం లేదనే ఆలోచనతో ప్రభుత్వం లా లెస్‌నెస్ గా మిగులుతుందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి. ప్రతిపక్షం బాధ్యతతో వ్యవహరించాల్సి ఉంటుంది. ఈ కక్షల వల్ల ప్రజాస్వామ్యానికి విలువలేకుండా పోతోంది. హోం మంత్రి గారు మంచి ఆఫీసర్లను అక్కడ నియమించండి. ఇంతకు ముందు వరదరాజులరెడ్డి గారుచెప్పారు. డి.ఎస్.పి. ని మార్చలేదు, ఎస్.పి.ని మార్చలేదని. వేసినా అన్ని రకాల పనులు జరుగుతూనే ఉన్నాయి. మీరుగుర్తు పెట్టారు. ఆ గుర్తులు గుర్తులుగానే ఉన్నాయి. పని పనితీరుగానే ఉంది. అందుకే

ఖచ్చితంగా వ్యవహరించే ఆఫీసర్‌ని అక్కడ నియమించడని ప్రభుత్వానికి మనవి చేస్తూ, ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ సిహెచ్. వెంకటరెడ్డి (ఇందుర్తి):- అధ్యక్షా, హోం మంత్రి రాష్ట్రం మొత్తం మీద శాంతిభద్రతల పరిస్థితి సంతృప్తికరంగా ఉందన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. అక్కడక్కడ మహిళలపైన, దళితులపైన అత్యాచారాలు జరుగుతున్నా మొత్తం మీద అవన్ని దాదాపు కంట్రోల్‌లో ఉన్న పరిస్థితే కనిపిస్తున్నది. రాష్ట్రంలో రాయలసీమ ప్రాంతంలో ఫ్యాక్షనిం ఎక్కువగా ఉందని మనందరకు తెలుసు. ఫ్యాక్షనిజం ఈ రోజు వచ్చింది కాదు. ఏనాటి నుండో ఉంది. ఈ ఫ్యాక్షనిజం ఒక్క రోజులో వచ్చింది కాబట్టి ఒక్కరోజులో అంత మౌతుందని ఎవరు ఆశించినా అది కరెక్టు కాదు. దానినిగ్రాడ్యువల్‌గా మార్పు చేయడానికి ప్రయత్నం చేయాలి. హిస్టరీలో చూస్తే, అక్కడ ఒక పాతుకుపోయిన వ్యవస్థ కనిపిస్తుంది. ఆ వ్యవస్థని ఇమీడియట్‌గా బ్రేక్ చేయాలి. 11వ శాసనసభకు ఎన్నికలైన తరువాత అనంతపురంలో చాలా సంఘటనలు జరిగాయి. మా సి.పి.ఐ. జిల్లా నాయకుడు వెంగమనాయుణ్ణి హత్య చేశారు. తాడిపత్రి నియోజకవర్గంలోని యాకిడి మండలాధ్యక్షుడిగా బాల సతీష్ ఎన్నికైనప్పటికి, ప్రమాణ స్వీకారాన్ని కూడా చేయనీయకుండా అతన్ని హత్య చేశారు. పెద్దపూర్ మండలాధ్యక్షుని హత్య చేసిన సందర్భం ఉంది. ఈ రోజు హత్యలు జరిగిన వాటిని ఖండిస్తున్నాము. గతంలో హత్యలు జరిగాయి, ఇప్పుడు జరుగుతున్నాయి. హత్యలు ఎందుకు జరుగుతున్నాయి. ఇక్కడ ఉన్న రాజకీయ నాయకులు, ఆ పార్టీ ఈ పార్టీ వారు, ప్రోత్సహిస్తున్నారని నేను భావించడం లేదు. క్రింద స్థాయి కార్యకర్తలు ఇప్పుడు అధికారం వచ్చిందని ఎవరైనా చేస్తే దానికి కుడా బాధ్యత కలిగిన రాష్ట్ర స్థాయి నాయకులు సీరియస్‌గా తీసుకొని ఖండించి వారికి చెప్పాలి. వారిలో మార్పు చేయడానికి ప్రయత్నం చేయాల్సిన అవసరం ఉంది.
మ. 2.20

ఫ్యాక్షనిజం వల్ల రోజు రోజుకూ హింసలు పెరగడమూ, హత్యలు పెరగడమూ జరుగుతున్నాయి. మనం అనుకుంటున్న అధునాతన ప్రపంచంలో ఇలాంటివి జరగడానికి వీలు లేదు. అనారోగ్యకరమైన ఇలాంటి చర్యలను సిపిఐ తీవ్రంగా ఖండిస్తుంది. మనం వాటిని ఖండించాలి. దానికి చాలా తీవ్రమైన చర్యలు తీసుకోవాలి. టిడిపి హయాంలో జరిగాయని, కాంగ్రెస్ హయాంలో జరిగాయని అనడం ఇవన్నీ జరుగుతున్న పరిణామ క్రమాలు. అసలు పుండు ఎటువంటిది? దానికి ఎలాంటి మందు వేయాలి? ఎలాంటి మందు పడితే అది మానుతుందనే పద్ధతిలో , ఫ్యాక్షనిజాన్ని అంతం చేయడానికి సీరియస్‌గా ఈ ప్రభుత్వం చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది. కాబట్టి నిజాయితీగలిగిన, నిస్వార్థపరులైన పోలీసు అధికారులను ఏర్పాటు చేయాలి. మంత్రి గారు చెప్పిన విధంగా తీసుకోదలచుకున్న చర్యలు బాగానే ఉన్నాయి. వాటిని అమలులోకి తెచ్చి తప్పకుండా అమలు చేయడం ద్వారా ఈ ఫ్యాక్షనిజాన్ని అంతం చేయడానికి పూనుకోవాలని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

అన్ని రాజకీయ పార్టీలూ దీనిని అంతం చేయడానికి మా వైపు నుంచి మేము కర్నూలులో అక్కడక్కడ ఫ్యాక్షనిజం అంతానికి ప్రజలు సిద్ధం కండని సదస్సులు పెట్టాము. అందుకు ప్రజలు ముందుకు రావాలని చెప్పాము. సరే ఇప్పుడు లోక్‌సత్తా వారు కూడా ఇలాంటి సదస్సులు చేయడానికి ముందుకు వస్తున్నారు. ఏదైనా ఈ విషయమై ప్రజలలో అవేర్‌నెస్ తీసుకురావాలి. ఫ్యాక్షనిజం వల్ల ఫలితాలు మానవ సమాజాన్ని అతలాకుతలం చేస్తాయని, హత్యలు జరుగుతాయని, కనుక దీనిని సీరియస్‌గా తీసుకుని అంతం చేయడానికి కావలసిన చర్యలు తీసుకునేందుకు మా పార్టీ తరఫున సహకరించడానికి సిద్ధంగా ఉన్నామని తమ ద్వారా ప్రభుత్వానికి తెలియపరుస్తున్నాను.

(INTERRUPTIONS FROM SRI G. KISHAN REDDY & S. RAMALINGA REDDY)

MR. SPEAKER: I will come to all of you. Please, resume your seats. Minister garu, please continue.

శ్రీ కె. జానారెడ్డి : అధ్యక్షా, నేను స్టేట్‌మెంట్‌లో పూర్తిగా వివరాలు పెట్టాను. స్టేట్‌మెంట్ యొక్క పాఠం అందరికీ అందజేశాను. ఇంతకు ముందు ఈ కంటెంట్స్ అన్నీ కూడా చదివాను. మీ వద్ద ఉన్న విషయాలతో, అందులో ఉన్న విషయాలతో మీరు ఏమైనా విభేదిస్తే, సలహాలు ఇస్తే వాటి తర్వాత నేను పూర్తి చేస్తాను.

(INTERRUPTIONS)

MR. SPEAKER: I will come to you. The Minister is half way through. Let him complete.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, ఏదైతే నిన్న ఈ రోజు ఇక్కడ రెయిజ్ చేసినటువంటి, ఇటీవల జరిగినటువంటి హత్యా రాజకీయాల గురించి చెప్పాము. మొత్తం రాష్ట్రంలో 14 మంది టిడిపి కార్యకర్తలు గానీ, నాయకులు గానీ హత్యగావించబడ్డారు. అదే విధంగా మిగిలిన సంఘటనలు 98 జరిగాయి. దానిపైన మేము మిమ్ములను నిన్న గానీ, ఇటీవల జరిగిన సెషన్స్‌లో గానీ రిక్వెస్ట్ చేశాము. ఈ రోజు అనంతపురంలో 6 హత్యలు జరిగాయి. మేము ఏ ఉద్దేశ్యంతో అయితే ఈ సభలో ఈ విషయమై నోటీసు ఇచ్చామన్న దానిని గురించి ఒకసారి నేను మంత్రి గారి దృష్టికి చాలా బ్రీఫ్‌గా వారు ఇచ్చిన స్టేట్‌మెంట్‌కు ఎబైడ్ అయి ఇవ్వడం జరిగింది. అయితే వారు ఆ ఉద్దేశ్యాన్ని టోటల్‌గా ఇక్కడ డైల్యూట్ చేశారు. దాని గురించి ఎక్కడా రెఫరెన్సు ఇవ్వలేదు. ఇన్ని హత్యలు జరిగాయని ఎక్కడా చెప్పలేదు. సంబంధం లేని విషయాలను గురించి చెప్పారు. గత చరిత్రలో ఏమి జరిగిందో వాటి గురించి చెప్పారు తప్ప మరొకటి లేదు.

45 రోజులలో 14 మంది హత్య కావించబడ్డారు. మేము ఈ హత్యలను ఏ విధంగా మీరు కంట్రోలు చేస్తారని అడిగాము. దానికి ఒక్క మాట కూడా మాట్లాడకుండా జనరల్ ఫ్యాక్షనిజం గురించి వా రు మాట్లాడారు. అదే విధంగా ఇక్కడ జరిగింది ఒక ప్రక్క నుంచి ముఠా కక్షలు , రెండవప్రక్క రాజకీయ హత్యలు జరిగాయి. ఆ విషయాలను నేను పదేపదే వారి దృష్టికి తీసుకు రావాలన్న ఉద్దేశ్యంతో మళ్లీ ఇప్పుడు చెబుతున్నాను.

ఈ ఆరుగురి హత్యల గురించి ఇంతకు ముందు వెంకట్ రావు గారు మాట్లాడుతూ చాలా డీటెయిల్డ్‌గా చెప్పారు. సింగనమల నియోజక వర్గంలో బుక్కరాయ సముద్రంలో జరిగిన సంఘటనపై ఎంత మందిని అరెస్టు చేశారని నేను అడుగుతున్నాను. ఈ 6 హత్యలకు సంబంధించి మరియు 14 మంది హ త్యలకు సంబంధించి మీరు ఎంతమంది నిందితులని అరెస్టు చేశారు? ఎంత మందిపై యాక్షన్ తీసుకున్నారు? తీసుకోకపోతే ఎందుకు తీసుకోలేదు? వాటిని గురించి మీరు చెప్పవలసిన అవసరం ఉంది.

శివయ్య రెడ్డికి సంబంధించి మంత్రి గారికి సమాచారం ఉందో లేదో కానీ, అతనిని ఆసుపత్రికి తీసుకు పోతూ వుంటే అలా తీసుకుపోనీయకుండా కాంగ్రెస్ వారు అడ్డుపెట్టడం, అలాగే వేట కొడవళ్లతో వారిని చంపడం అన్నది జరిగింది. అదే విధంగా కలేకల్ మండలంలో ఎరిస్వామిని చాలా దారుణంగా చంపారు. సాయంత్రం పూట అతనిని బైటకు తీసుకు పోయారు. అతని చేత బలవంతంగా త్రాగించారు. తర్వాత దారుణంగా చంపి బయట పారవేశారు. ఆ విషయంపై మీరు ఇంతవరకు ఎంత మంది పైన యాక్షను తీసుకున్నారు? ఎంతమందిని అరెస్టు చేశారు? అలాగే సలీం బాషాకు సంబంధించి చూసినట్లయితే, అతను మునిసిపల్ కౌన్సిలర్, ధర్మవరానికి సంబంధించిన వాడు. అతనిని ఎంత దారుణంగా చంపారంటే. అతని పేగులు బయటకు వచ్చాయి. అతనికి పేగులు బయటకు వచ్చి బాధపడుతూ వుంటే, పోలీసులు అక్కడికి వెళ్లి '' నీ పేరేమిటి? నిన్ను

ఎవరు చంపారు? ఇంకా ఎవరెవరు వచ్చారు? ఇంకా ఏమిటి ? '' అంటూ కావాలని ప్రశ్నలు వేస్తూ కాలయాపన చేశారు. హాస్పటలుకు తీసుకుపోలేదు. తర్వాత అతని కుటుంబ సభ్యులు, బంధువులు వచ్చి అతనిని హాస్పటల్‌కు తీసుకుపోయారు. మరి ఆ పోలీసాఫీసరు పైన మీరు ఏమి చర్యలు తీసుకున్నారు? వారిని సస్పెండు చేశారా? యాక్షన్ తీసుకున్నారా? ఆ విషయాలను మీరు చెప్పవలసిన అవసరం ఎంతైనా ఉంది. అదే విధంగా ఈ రోజు వెంగయ్యను అదేమాదిరిగా అతి దారుణంగా హత్య చేశారు. ఇంతవరకు యాక్షన్ తీసుకున్నట్లు లేదు. చల్లా శ్రీనివాస్ విషయంలో మీరు చూసినట్లైతే, నిజంగా ఇంత దారుణంగా సినిమాలలో కూడా ఈ మాదిరిగా జరుగదు. ఆ విధంగా చేశారు. అతని ఇంటికి 60 మంది వెళ్లారు. తలుపులు కొట్టారు. అతను బైటకు రాలేదు. ఇంటి పైకి ఎక్కారు అక్కడ హోల్ పెట్టి రాళ్లు వేశారు. అప్పటికీ కూడా అతను బైటకు రాలేదు. రాకపోతే కిరోసిన్ తీసుకు వచ్చి పోసి అంటించారు. దానితో వేడెక్కడంతో అతను బయటకు వస్తే అతనిని అతి దారుణంగా చంపారు. అక్కడ నుంచి 12 తులాల బంగారం తీసుకు పోయారు. రూ. 25 వేలు కూతురు పెళ్లి కోసం తెస్తే వాటిని కూడా తీసుకుపోయారు. అలాగే హ్యాండ్‌లూమ్స్‌ను అన్నింటినీ పూర్తిగా ధ్వంసం చేశారు. ఏమైనా యాక్షను తీసుకున్నారా? మీరు వాటిని ఏమైనా రికవర్ చేశారా?

మరొక విషయం, నరసింహయ్య కు సంబంధించింది. అధ్యక్షా, ఇది దారుణం. మీరు ఒకసారి చూడాలి. అతనే ఈ విషయం చెప్పాడు. అవమానకరమైన పద్ధతిలో అతనిని గ్రామం విడచి వెళ్లే పద్ధతిలో చేస్తున్నారని చెప్పాడు. అక్కడ పామిళ్ల గ్రామంలో ఆ గ్రామం వదలి కట్టుబట్టలతో భార్యాపిల్లలను వదలి వెళ్లిపోయారు. ఆ గ్రామంలోని వారిని పంటలు కూడా పెట్టుకోనీయడం లేదు. 30 కుటుంబాలు దాదాపు గ్రామాలు వదలి వెళ్లి పోవలసివచ్చింది. అక్కడ జరుగుతున్న అరాచకాలను అడ్డుకోకపోతే మరెన్నో కుటుంబాలు గ్రామాన్ని వదలి వెళ్లి పోవలసి వుంటుంది. ఆ విధంగా గ్రామాలలో ప్రజలు పంటలు వేసుకునేందుకు, బయట తిరిగేందుకు భద్రత లేకుండా పోయింది.

వీటన్నిటినీ చూస్తే ఎలా వుందంటే, ఇది నేను చెప్పడం కాదు ఎవరైతే అక్కడ చంపబడ్డాడో ఆ వ్యక్తి గోరంట్లలో స్వయంగా రాసి ఇచ్చిన లెటర్ ఉంది. ఎస్.పి. గారికి ఇచ్చింది. ఇందులో చాలా స్పష్టంగా ఉంది. ఇంకొకటి పామిడిలో ఇటీవల వసుంధరా దేవి అనే ఆమె పై ఒత్తిడి తీసుకువచ్చి నీవు నీ పదవికి రాజీనామా చేయాలి. లేదా నీ కొడుకు ఎస్.వి.ఎస్. బద్రీనాథ్ ను నడి బజారులో పడవేసి, గొంతు కోస్తామని చెప్పారు. అంతేగాకుండా నీకు సంబంధించిన ఆస్తులపై దాడి చేస్తామని హెచ్చరించారు. ' మా నాయకుడు జె.సి. దివాకర రెడ్డి గారు ఈ విషయాలను మీకు స్వయంగా తెలియ జేయమని చెప్పారు, మీరు ఆయన మాట వినకుంటే మేము ఏం చేయడానికైనా వెనుకాడం, ఏమి జరిగినా నేను చూసుకుంటాను, కేసు విషయంగానీ, పోలీసుల విషయంగానీ మీకు ఎలాంటి భయం లేదు, ప్రభుత్వం మనదే ఉంది, 5 సంవత్సరాలు అధికారంలో ఉంటామని, మాకు ఎమ్ఎల్ఏ గారు పూర్తిగా భరోసా ఇచ్చారు ' అన్నారు. అందువల్ల తప్పకుండా ఈ విధంగా చేస్తామని వారన్నారు.

అధ్యక్షా, ఇవన్నీ కూడా కుల పోరాటాలలోకి తీసుకు వస్తున్నారు. వీరంతా కూడా వైశ్య వృత్తికి సంబంధించిన వారు. వారు నా వద్దకు వచ్చి బాధపడ్డారు. బద్రీనాథ్‌కు ఇప్పటికి కూడా ప్రొటెక్షన్ లేదు. ఇప్పుడు కూడా ఫోన్ చేసి బెదిరిస్తున్నారు. రాజీనామా చేయకపోతే రాజకీయాల నుంచి విరమించుకోకపోతే చంపేస్తామని అంటున్నారు. 15 లక్షల రూపాయల ఆస్తిని, ఆయన సినిమా థియేటర్‌ను, బ్రాంది షాపును , ఇంటిలోనూ పూర్తిగా లూటీ చేశారు. 15 లక్షల రూపాయల ఆస్తిని నష్ట పరిచారు.

మ.2.30

మీరు ఏమి యాక్షన్ తీసుకున్నారు? ఇంకా చాలామందిని మీరు అరెస్టు చేయలేదు. ఈరోజు 7 జీపులకు అడ్రస్‌లు ఇస్తే ఒక జీపు పైన యాక్షన్ తీసుకున్నారు. టీచర్ రామాంజనేయులు, రిటైర్డు లెక్చరర్ చిన్నకేశవరెడ్డి, బాబు సన్యాసి, బండి శివ,

బండిరాజు, డ్రైవర్ రామాంజనేయులు, వెంకటరామిరెడ్డి, పరమేశ్వరరెడ్డి, పరంధామరెడ్డి, డ్రైవర్ కోయ ప్రసాదు వీరి అందరి పేర్లు ఇచ్చారు, ఎందుకు మీరు అరెస్టు చేయలేదని నేను అడుగుతున్నాను. ఎందుకు నిర్లక్ష్యం అని అడుగుతున్నాను. 15 లక్షల రూపాయలు నష్టం జరిగిన తరువాత కూడా మీరు అరెస్టు చేయలేదు. అనంతపురం జిల్లాలో 6 హత్యల పైన, ఆస్థుల నష్టంపైన ప్రభుత్వం ఇంతవరకు యాక్షన్ తీసుకోలేదు. నేను పాత చరిత్ర మాట్లాడడం లేదు, ఇటీవల జరిగిన 14 హత్యలు పైన మీరు ఎంతమంది పైన యాక్షన్ తీసుకున్నారు. ఎంతమందని అరెస్టు చేశారు. దీనికి పోలీసుల నిర్లక్ష్యం అని నేను చెబుతున్నాను. ధర్మవరంలో ఒక వ్యక్తి నాప్రాణం కాపాడమని అడుగుతు వుంటే, అట్లా కాకుండా నిన్ను ఎవరు పొడిచారు, నీపేరు ఏమిటి? నీ వివరాలు ఏమిటి? కనీసం ఆసుపత్రిలో చేర్చని పోలీసులపైన ఏమి చర్య తీసుకున్నారో చెప్పవలసిన అవసరం వున్నది. చాలా స్పష్టంగా నిన్న చనిపోయిన వ్యక్తి ఎంఎల్ఏపైన చెప్పారు, ఆయనపైన ఏమి యాక్షన్ తీసుకున్నారు. పామిళ్లలో ఆస్థుల నష్టంలో మంత్రి దివాకరరెడ్డిగారిపైన చాలా స్పష్టమైన ఆరోపణలు పెట్టారు, మీరు ఏమి యాక్షన్ తీసుకున్నారని నేను అడుగుతున్నాను. నేను ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను, ఒక స్పెషల్ కోర్టు వేయండి, ఒక స్పెషల్ కోర్టు పెట్టి కాంగ్రెస్ పార్టీ వారు కాని, తెలుగుదేశం పార్టీ వారు కాని, ఎవరు దౌర్జన్యం చేసిన కేసులు అన్నీ రిఫర్ చేయండి. ఆ విధంగా రిఫర్ చేసేటప్పుడు పోస్టు ఎలక్షన్ తరువాత ఇటీవల 45 రోజుల్లో ఎక్కడెక్కడ హత్యలు జరిగాయి, ఎక్కడెక్కడ లూటీలు జరిగాయి, ఆ కేసులు అన్నీ రిఫర్ చేయండి. స్పెషల్ కోర్టు ద్వారా ఎంక్వైరీ చేయించండి, దానివల్ల న్యాయం జరుగుతుంది, భయపడతారు, ఆ విధంగా చేయకపోతే న్యాయం జరగదు అని చెప్పి మీకు తెలియచేసుకుంటున్నాను. ఆస్థులు పోయిన వారి అందరికి కూడా కాంపెన్‌జేషన్ పేచేయండి. చనిపోయిన వారికి కాంగ్రెస్ పార్టీ కాని, తెలుగుదేశం పార్టీకాని, 5 లక్షల రూపాయలు నష్టపరిహారం ఇవ్వండి. ఇలాంటి హత్యలు జరగకుండా దౌర్జన్యాలు జరగకుండా సెక్యూరిటి ఇవ్వవలసిన అవసరం వున్నది. ఆ విధంగా ఎడిక్వేట్ సెక్యూరిటి ఇవ్వండి. మీకు ఒక నమ్మకం రావాలంటే మీ ఎంఎల్ఏపైన, అతను డెత్ డిక్లరేషన్ కూడా ఇచ్చారు, ముందగానే లెటర్ పెట్టాడు, మీ గోరంట్ల ఎంఎల్ఏను అరెస్టు చేస్తే తప్ప అక్కడ పరిస్థితులు చక్కబడవు, అరెస్టు చేయవలసిందిగా కోరుకుంటున్నాను. వీటి అన్నిటికి కారణం జె.సి.దివాకరరెడ్డిగారు, అలాంటి వ్యక్తి క్యాబినెట్‌లో ఉండడం మంచిది కాదు. అతన్ని డిస్‌మిస్ చేయండి, డిస్‌మిస్ చేసి మీరే న్యాయంగా ఉండండి, ఆ నమ్మకాన్ని ఇవ్వండి, ప్రజలలో కూడా ఆ నమ్మకం వస్తుంది. ఈ రోజు రఘువీరారెడ్డిగారు చెబుతున్నారు, నేను పార్టీ అధ్యక్షునిగా లేకపోతే అపోజిషన్ పార్టీ లీడరుగా మాట్లాడుతున్నాను. తప్పకుండా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకి నమ్మకం కల్గించాల్సిన అవసరం వుంది. మీరు కల్గించాల్సిన అవసరం వుంది. ఒకవేళ అన్యాయం జరిగితే కాపాడుకోవలసిన బాధ్యత మా పైన వున్నది, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవలసిన బాధ్యత మీ పైన వున్నది. మీకు అధికారం వుందని ప్రభుత్వం ఇష్టప్రకారం చేయలేరు. ఒక విషయం చెప్పాను, వడ్డీతో సహా అంటే రాజకీయంగా చెల్లిస్తారని చెప్పాను తప్ప ఇంకో విధంగా కాదు, నేను చాలా స్పష్టంగా చెబుతున్నాను. 1989-94లో అనంతపురం జిల్లాలో మీరు ఎన్నో హత్యలు చేశారు, ఆ రోజు కూడా 14 సీట్లలో 13 సీట్లలో మేమే గెల్చాము. ఒకే సీటు మీరు గెల్చారు. నేను ఒకటే మీకు విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ హత్యవల్ల మీకు లాభం లేదు. హత్యలు చేయవద్దు, చేసిన వాళ్లను కఠినంగా శిక్షించండి, అప్పుడే కరెక్టుగా వుంటుంది. మీకు ఏ మాత్రం చిత్తశుద్ది వుంటే నేను చేసిన 4 డిమాండ్లకు మీరు ఒప్పుకోండి, లా అండ్ ఆర్డర్ కంట్రోల్ చేస్తారని తెలియచేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె.రోశయ్య: అధ్యాక్షా, ప్రతిపక్ష నాయకులు చాలా మంచి సూచనలు చేశారు. అందులో మంచి సూచన ఏమంటే ముఖ్యంగా ప్రత్యేకమైన కోర్టు పెట్టి ఈ 45 రోజుల్లో జరిగిన హత్యలపైన విచారించమన్నారు. ఇంతకుముందు వారు ఏదన్నా అట్లాంటి ప్రెసిడెంట్ ఒకటి వుంటే దయచేసి సైడ్‌చేస్తే నేను ఇలా వేసి చేశాను అంటే, మీ నుంచి అది నేర్చుకుంటాము. అలాంటిది ఏదైనా వుంటే మీ కాలంలో అది జరిపివుంటే , చంద్రబాబుగారికి ఈ మంచి భావం వుంది, ఊరికే మాట చెప్పడం కాదు, వారు ప్రభుత్వంలో ఉండగా ఇలా నడిపారు అంటే, మేము ఎగ్జామిన్ చేస్తాము,తప్పు ఏమివుందండి, మంచి సూచన ఒకటి.

(అంతరాయం)

లేదు, అక్కరలేదు, ప్రతిపక్షంలో కూర్చొని ఏదిపడితే అది మాట్లాడవచ్చు, అధికార పక్షంలో కూర్చొంటే ఏది లేదని చెప్పవచ్చు. ప్రెసిడెంటు వుంటేనే చేస్తారా? వాటికి ప్రెసిడెంటు వుంటే అనుసరిస్తాము, ఎక్కడైనా మంచి వుంటే ప్రెసిడెంటుగా తీసుకుంటాము, చెడువుంటే వదిలి పెట్టివేస్తాము. ప్రభుత్వ ఉద్దేశ్యం ఈ హత్యారాజకీయాలకు చరమగీతంపాడాలని, హత్యా రాజకీయాలను ప్రోత్సహించడం కాంగ్రేస్ పార్టీ దృక్పదం కాదు, ఆ వైనం కాదు. అలా వ్యవహరించివుంటే ఈ దేశంలో 118 సంవత్సరాలు కాంగ్రేస్ పార్టీ వర్దిల్లేటటువంటిది అనేది దుస్సాధ్యమైన మాట. హత్యా రాజకీయాలు మాకు కాదు. ప్రభుత్వంలో ఉన్నప్పుడు కొన్ని ఇన్సిడెంట్సు జరిగితే వారికి మద్దతు ఇచ్చే వైనం కాకుండా సంఘటనలు తీవ్రంగా ఖండించడమే కాకుండా ఆ సంఘటనలో దోషులైన వారిని వెంటనే అరెస్టు చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము. వారు ఒక మాట అన్నారు, వారిని అరెస్టు చేశారా? కొంతమంది చేయలేదని. బాబుగారు మిమ్ములను ఒకమాట అడుగుతున్నాను, ఏమి అనుకోవద్దు అని చెబుతున్నాను. కృషి బ్యాంక్ చైర్మన్ వెంకటేశ్వరరావుగారిని మీరు ప్రభుత్వంలో ఉండి ఎంత ప్రయత్నం చేసినా ఎన్ని సంవత్సరాలు అయిన అరెస్టు చేయలేకుండా ఉన్నారు అంటే,కారణం ఏమంటే ఎందుకని దానికి మీరు ప్రయత్నం చేసినా చే యలేకపోయారు, నేను అపాదించడంలేదు. మేము కూడా దోషులను శిక్షించే దానికి చిత్తశుద్ధితో అరమరికలు లేకుండా ప్రయత్నం చేస్తున్నాము. అంతే కాని అరెస్టుచేయకపోతే అది అపాదించడం కాదు, ప్రయత్నం చేయకపోవడం కాదు.

శ్రీ సిహెచ్.రాజేశ్వరరావు: అధ్యక్షా, గౌరవ నా చిరకాల మిత్రులు, శాసన సభ శాఖా మాత్యులు అయిన రోశయ్యగారి పట్ల పూర్తి గౌరవంతో మాట్లాడుతున్నాను. గౌరవ ప్రతిపక్షనాయకులు చెప్పిన విషయంపైన తమ అభిమతంగా ఏమి చెప్పారు అంటే దీనికి ఏమైనా ప్రెసిడెంటు వుందా? జరిగిన వాటిని అన్నిటిని, ప్రభుత్వం చేసిన వాటిని అన్నిటిని కూడా ఎంక్వైరీ చేస్తామన్నారు. పోస్టు ఎలక్షన్సు ఆఫ్ ఆఫెన్సు చెప్పి, వారి ఉద్దేశ్యం 45 రోజుల్లో పోస్టు ఎలక్షన్సు అఫెన్సు జరుగుతున్నాయి కదా? దానిపైన ఎంక్వైరీ చేయమని అంతకు మించిన అపాదించలే దు. దయచేసి గౌరవ మంత్రిగారిని పోస్టు ఎలక్షన్సు అఫెన్సు రాష్ట్ర వ్యాప్తంగా జరిగినా వాటిపైన స్పెషల్ ఎంక్వైరీ చేయమని కోరుతున్నాము.

శ్రీ కె.రోశయ్య: అధ్యక్షా, నేను చెప్పింది క్లారిటి లేకపోతే సరిదిద్దుకుంటాను. వారి కాలంలో జరిగిన హత్యాకాండల అన్నిటి మీద మీరు స్పెషల్ కోర్టులు పెట్టారని కాదు. 1983లో పదిరికుప్పం స్టార్టు కథ ఉంది కదా? వాటి మీద ఏమి చేశారు? ఆ ఎలక్షన్ కాగానే, అలానే 1999లో ఏమి జరిగింది, చుండూరులో ఏమి జరిగింది. ఇమిడియట్లీ ఆఫ్టర్ ఎలక్షన్సు 45 రోజుల వరకే పరిమితం చేద్దాము. మీరు ఎన్నికైనప్పుడు 45 రోజుల లోపల హత్యలే కాకుండా అంటే దుర్మార్గం అనండి, ఏదైనాసరే మీకు ఉందా లేదా అని కాదు. వాటి మీద ఏదన్నా స్పెషల్ కోర్టు వేసి మీరు జరిపిన ఉదంతం వుంటే అది ఆదర్శంగా తీసుకొని హోం మంత్రిగారికి కూడా మేము అందరం చెబుతాము. చంద్రబాబు ఇలా చేశారు, నీవు కూడా మంచి పేరు తెచ్చుకో, నీవు కూడా ఈ పద్ధతిలో పో అని చెప్పడాని కోసం అడిగాను, ఇంకో రకంగా కాదు. ఉంటే దయచేసి చెప్పండి, లేకపోతే నేను చేయలేదు కాని మీకు సూచన చేస్తున్నాను, ఆలోచించండి అని మీరు చెప్పండి.

మ.2.40

(INTERRUPTIONS)

MR. SPEAKER: That is the demand from the Leader of Opposition. అది వారి డిమాండ్ మాత్రమే.

SRI N. KIRAN KUMAR REDDY: Sir, I would like to raise Point of Order. Under Rule 61 you have been pleased to give permission for a Short Discussion. But the discussion should not be more than 2 hours. Already 2.45 hours have elapsed. I request you to kindly order for closure of discussion.

MR. SPEAKER: I am just coming to it. రామలింగారెడ్డిగారూ, రెండు నిమిషాల్లో క్లారిఫికేషన్స్ పూర్తిచేయండి.

శ్రీ కె. జానారెడ్డి: మీరు నాకు సమయం ఇవ్వలేదు. ఎన్నిసార్లు అడిగినా నాకు సమయం ఇవ్వలేదు. మీరు నాకు సమయం ఇచ్చినట్లయితే ఇంతమంది ఇబ్బందిపడేవారు కారేమో.

మిస్టర్ స్పీకర్: అన్ని పార్టీలను కవర్‌చేసే ఉద్దేశ్యంలో ఉన్నాను.

శ్రీ కె. జానారెడ్డి: అధ్యక్షా, మీద్వారా గౌరవసభ్యులందరికీ నా విజ్ఞప్తి ఏమంటే ఇప్పటికే చాలా సమయం అయినది. మీరు ఆందోళన చెందుతున్న విషయానికి ఒక సమాప్తి రావలసిన అవసరం, ప్రభుత్వంనుండి సమాధానం రాబట్టవలసిన అవసరం ఉన్నది. కాని సభ్యులు వీరుగాని, వారుగాని చెప్పాల్సింది చెప్పేసి ఆఖరకు సమాధానం వినకుండా పోయే పరిస్థితి వస్తుంది. ఏవైనా స్పెసిఫిక్ క్లారిఫికేషన్స్ సభ్యులు అడగాలనుకుంటే ఒక్కొక్క నిమిషంలో తెలియచేయండి.

(అంతరాయం)

శ్రీ ఎమ్. సత్యనారాయణరెడ్డి: అధ్యక్షా, "నీరు ఉన్నవాడికే ఊరు ఇస్తున్నట్లు" చేయకూడదు. క్రొత్త సభ్యులకు కూడా అవకాశం ఇవ్వాలి. ఇక్కడ, అక్కడ క్లారిఫిషన్స్‌కు ఇస్తున్నారు. మాకు అయోమయంగా ఉంది. మమ్మల్ని ఎప్పుడు మాట్లాడనిస్తారు? దయచేసి మాట్లాడనీయండి.

మిస్టర్ స్పీకర్: సత్యనారాయణరెడ్డిగారూ, మీరు కూర్చోండి. రామలింగారెడ్డిగారూ, మీరు మాట్లాడండి.

శ్రీ ఎస్. రామలింగారెడ్డి: అధ్యక్షా, ఈరోజు రాష్ట్రంలో జరుగుతున్న హత్యాకాండపై మన హౌస్‌లో జరుగుతున్న చర్చలో ఎక్కువ సమయం వృథా కావ డం బాధాకరం. ఈనాడు రాయలసీమలోని అనంతపూర్ జిల్లాతోపాటు రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతోన్న హత్యాకాండలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి దోషులను శిక్షించవలసిన అవసరం ఉన్నది. మా తెలంగాణా రాష్ట్ర సమితి తరఫున మేము కోరుకునేది నెత్తుటి మరకల తెలంగాణాను కాదు, ఆకుపచ్చ తెలంగాణాను. మా నాయకుడు చంద్రశేఖరరావు అభిమతం కూడా అదే.

నేను 18 సంవత్సరాలు జర్నలిస్ట్‌గా పనిచేసాను. ఈ సభలో నాది కేవలం 45 రోజుల వయసు మాత్రమే. ఇద్దరు ప్రముఖ నాయకులకు సభాముఖంగా శిరసువంచి, చేతులు జోడించి, పాదాలకు నమస్కారం చేసి కోరుతున్నాను. అందులో ఒకరు వై.ఎస్. రాజశేఖరరెడ్డిగారు, మరొకరు ప్రతిపక్ష నాయకులు చంద్రబాబునాయుడుగారు. ఈనాడు రాష్ట్రంలో నక్సలైట్ల, ఫ్యాక్షనిస్ట్‌ల విషయంలో జరుగుతున్న రక్తపాతం ఆపటానికి మన ముఖ్యమంత్రిగారు కృషిచేస్తున్నారు. నక్సలైట్లను చర్చలకు ఆహ్వానించటంద్వారా నెలరోజులనుండి మన రాష్ట్రంలో ముఖ్యమంత్రిగారు శాంతియుత వాతావరణాన్ని నెలకొల్పారు. అదేవిధంగా ఫ్యాక్షనిజాన్ని కూడా బ్రేక్ చేయాలని వారిని కోరుతున్నాను. ప్రతిపక్ష నాయకులు అనుకుంటే చాలా రకాల హింసలు ఆగిపోతాయి. ఈనాడు మన రాష్ట్రంలో ప్రశ్నించే ప్రతివారిని హతమార్చే హంతక ముఠా మన ప్రతిపక్ష నాయకుల అదుపాజ్ఞలలో ఇప్పటికీ పనిచేస్తోంది. వారు రాష్ట్రంలో ఎంతమంది తలలను దోసకాయల్లాగా తెగనరికారో ఈ సభలోని ప్రతి సభ్యునికీ తెలుసు. ఎమ్.ఎల్.ఏ.గా ఎన్నికల్లో పోటీచేస్తున్నప్పుడు నాకే ఫోన్‌చేసి, "మా నాయకుడు చెప్పాడు, నువ్వు తెలుగుదేశానికి వ్యతిరేకంగా పోటీచేస్తే బాగోదు, పోటీనుండి విరమించుకుని తెలుగుదేశానికి అనుకూలంగా చేయకుంటె తలకాయ తీసేస్తాము" అని సింగములై పేరు మీద నాకు ఫోన్ వచ్చింది. సిద్దిపేట డి.ఎస్.పి.కి కంప్లైంట్ చేశాము. వారందరి వెనుక ఖచ్చితంగా............................

(అంతరాయం)

ఈనాడు తెలంగాణాలో బూటకపు ఎన్‌కౌంటర్‌ల పేరుతో రైతులను, రైతుకూలీలను, మహిళలను, చేనేత కార్మికులను హతమార్చారు. అలాంటి సంఘటనపై న్యాయవిచారణ జరపాలి. నాకు స్వయంగా ఫోన్‌చేసి బెదిరించారు. సభముందు చెబుతున్నాను. సింగమలై పేరు మీద ఎన్నికల రెండు రోజులముందు నాకు ఫోన్‌చేసి నువ్వు పోటీనుండి విరమించుకుని అక్కడ నాకు ప్రత్యర్థి అయిన ముత్యంరెడ్డికి అనుకూలంగా పనిచేయాలని, తెలుగుదేశానికి ఓటు వేయాలని ప్రకటించాలని, అలా చేయకపోతే రెండు రోజుల్లో నీ తల తీస్తామని బెదిరించారు. ఫోన్ వెనుక ఖచ్చితంగా చంద్రబాబునాయుడు హస్తం ఉంది. ఈనాడు సింగమలై పేరుమీద బెదిరింపులకు పాల్పడే వ్యక్తులు చంద్రబాబునాయుడు, అప్పటి హోం మినిస్టర్ దేవేందర్‌గౌడ్. నాకు బ్రతికే అవకాశం కల్పించమని బ్రతిమిలాడుకునే సంఘటనలు కూడా మన రాష్ట్రంలో ఉన్నాయి. ఈనాడు ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన గద్దర్ వంటివారి పరిస్థితి ఏమిటి? అనంతపూర్ జిల్లాలో జరిగే హత్యల పరిస్థితి వేరు. ఆ హత్యలు కూడా జరగకూడదు. గద్దర్ నన్ను బ్రతకనీయండని వేడుకుంటున్నారు. మనం రక్షణ కల్పించలేకపోతున్నాము. గ్రీన్ టైగర్, రెడ్ టైగర్స్, సింగమలైలు ఎవరో సృష్టించినవి కావు. అవి తెలుగుదేశంవారే సృష్టించారు. వారు రాష్ట్రంలో పెద్దయెత్తున హత్యాకాండలు చేస్తున్నారు. ఈ సభాముఖంగా ఇవన్నీ మాట్లాడుతున్నాను కాబట్టి ఈ రోజో, రేపో నాకు కూడా మరలా ఫోన్ వస్తుంది. ఒకవేళ నా హత్య జరిగితే మీరు సంతాపం ప్రకటించటం తప్ప ఏమీ చేయలేరు. ఈ విషయంలో సభ్యులు సీరియస్‌గా స్పందించి ఇటువంటి మూలాలను కట్టడిచేసి ప్రజలకు శాంతిభద్రతలు కల్పించాలని కోరుతూ ముగిస్తున్నాను.

శ్రీ జి. కిషన్‌రెడ్డి: హోం మినిస్టర్‌గారు ఇచ్చిన స్టేట్‌మెంట్‌లో ........................ (అంతరాయం)

శ్రీ ఎన్. జనార్దనరెడ్డి: అధ్యక్షా, మేమేదైనా మాట్లాడుతుంటే మీరు ఆపుతారు. వారు ఆవిధంగా మాట్లాడుతుంటే ఒక్కసారైనా ఆపే ప్రయత్నం చేయలేదు.

MR. SPEAKER: Everybody is making allegations against each other. I have already advised the Members to be restraint. Any un-parliamentary and personal allegations which rolled and are un-substantiated will be expunged.

శ్రీ ఎన్. జనార్దనరెడ్డి: మేము మాట్లాడితే మధ్యలో ఆపేస్తారు. వారు ఇష్టం వచ్చినట్లు మాట్లాడవచ్చా?

(అంతరాయం)

మ. 2.50

మిస్టర్ స్పీకర్: కిషన్ రెడ్డి గారూ, మాట్లాడండి.

(ఈ దశలో గౌ.తెలుగుదేశం సభ్యులు డాక్టర్ ఎన్. జనార్థన రెడ్డి,గౌ. తెలంగాణా రాష్ట్ర సమితి సభ్యులు శ్రీ రామలింగారెడ్డి గారలు ఒకరినొకరు ఆరోపణలు, ప్రత్యారోపణలు చేసుకుంటూ మాట్లాడసాగారు.)

శ్రీ జి. కిషన్ రెడ్డి: అధ్యక్షా,…………….

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ః దయచేసి వినండి. నేను మళ్లీ చెబుతున్నాను. I request you to don't deviate from the subject. Please cooperate with the Chair.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ః విజయరామారావు గారూ, ప్లీజ్........ మీ సభ్యులను కంట్రోల్ చేసుకోండి.

(అంతరాయం)

శ్రీ జి. కిషన్ రెడ్డిః అధ్యక్షా, హోంశాఖా మంత్రి గారు ఇచ్చిన నివేదికలో భాగంగా రాయలసీమ జిల్లాలలోని హత్యాకాండలకు సంబంధించి ఇందులో మా పాపం ఏమీ లేదని చేతులు దులుపుకుంటే లాభం లేదు. మనం అధికారంలో ఉన్నప్పుడు ఎవరిపైన హత్యాయత్నం జరిగినా, ఎవరిపైనా దాడులు జరిగినా దానికి ప్రభుత్వంలో ఉన్న మనం బాధ్యత వహించవలసి ఉంటుంది. ఈ హత్యాకాండపై జరిగిన చర్చలో ఆరోపణలు, ప్రత్యారోపణలు చేసుకుంటే లాభం లేదు. అలాంటి హత్యాకాండలను ఎవరైనా సరే ప్రోత్సహించని విధంగా ఆ హత్యాకాండలు మరొకసారి జరగని విధంగా అందరు తగిన సూచనలు సలహాలు ఇవ్వవలసిన అవసరం ఉంది. రాయలసీమ జిల్లాలలో ముఖ్యంగా అనంతపురం జిల్లాలో ముఠాకక్షలను రూపుమాపవలసిన అవసరం ఉంది. ఆ దిశలో దీనిపై నిర్మాణాత్మకమైన చర్చ జరగవలసిన అవసరం ఉంది. నేను ఈ మధ్య అక్కడికి ఒక జర్మన్ టీమ్‌తో వెళ్లాను. అక్కడి పరిస్థితి చూస్తుంటే ఈ ముఠాకక్షలవల్ల ఆ కుటుంబాలు అనాథలుగా మిగిలిపోతున్నారు. అలాంటి అనాథ కుటుంబాలకు దిక్కెవరని ఆలోచించిలసిన అసరముందని మనవి చేస్తున్నాను. ముఠా రాజకీయాలు కాని, ఫ్యాక్షన్ రాజకీయాలు కాని వాటి మూలంగా రాయలసీమలో ఎంతోమంది నాయకులు, మంత్రులు బలైన విషయం మనకు తెలుసు. అక్కడ వంశపారంపర్యంగా ఉన్నఈ కక్షల మూలంగా, ఫ్యాక్షన్ రాజకీయాల ఫలితంగా నిరంతరం రక్తపాతం జరుగుతూ ఉంది. ఈ హత్యాకాండల వల్ల ఎన్నో కుటుంబాల వాళ్లు చనిపోతే వారి కుటుంబ సభ్యుల గురించి కూడా ఆలోచించవలసిన అవసరం ఉంది. ఎంతోమంది వ్యక్తులు ఇలాంటి ముఠాకక్షలతో జీవనం కొనసాగిస్తున్నారో ఆలోచించవలసిన అవసరం ఉంది. స్వార్థ రాజకీయాల కోసం అలాంటి వాటిని ఉపయోగించుకొని పబ్బం గడుపుకోవడం ఎంతవరకు సమంజసమని నేను అడుగుతున్నాను. ఇకనైనా అలాంటి ముఠా కక్షలను రూపుమాపి అక్కడ శాంతి నెలకొల్పవలసిన అవసరం ఉందని బి.జె.పి కోరుతోంది. ఈ ముఠాకక్షల వల్ల వెనుకబడిన రాయలసీమ జిల్లాలలో శాంతి, సాగునీరు లేనందువల్ల అభివృద్ధి కుంటుపడింది. ఈ ముఠాకక్షల గురించి నేను ఏ పార్టీ పైననో లేక వ్యక్తులపైననో ఆరోపణలు చేయడం లేదు. కాని, దురదృష్టవశాత్తు ఈ అంశంపై జరుగుతున్న చర్చలో ఎవరు కూడాముఖ్యమైన చర్చగా భావించి నిర్మాణాత్మకమైన సలహాలు కాని, సూచనలు కాని ఇవ్వకపోవడం దురదృష్టకరం. దీనిపై నిర్మాణాత్మకంగా మాట్లాడకుండా ఆరోపణలు, ప్రత్యారోపణలతో చర్చను కొనసాగించడం దురదృష్టకరం. ఈ రాయలసీమ ముఠాకక్షల గురించి ముఖ్యంగా ఈరోజు సినిమాలలో కూడా అనేక మసాలాలు జోడించి చూపిస్తున్నారు. రాయలసీమలో నాయకులంటే హత్యలు చేసేవారని, కత్తులు తుపాకులు పట్టుకొని తిరిగేవారని, కిడ్నాప్‌లు చేసే వారని చూపుతున్నారు. ఈ విధంగా మసాలాలు జోడించి ప్రొడ్యూసర్స్ సినిమాలు తీసి డబ్బు సంపాదించుకొని ముఠా నాయకులను హీరోలుగా చూపిస్తున్నారు. ముఖ్యంగా అనంతపురం జిల్లాలో జరుగుతున్న హింసాకాండపై ఇప్పుడు జరుగుతున్న చర్చల సందర్భంగా ఈ సభ ద్వారా ఆరోపణు, ప్రత్యారోపణలు చేయకుండా వాటిని రూపుమాపడానికి తీసకోవలసిన నిర్మాణాత్మకమైన సలహాలు, సూచనల గురించి చర్చించవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. అందుకే మా పార్టీ తరఫున నేను కొన్ని నిర్మాణాత్మకమైన సూచనలు చేయదలచుకున్నాను.ఈ విధమైన ముఠా కక్షలవల్లరాయలసీమ ఏ విధంగా వెనుకబడిన ప్రాంతంగా వుండిపోయిందో అందరూ ఆలోచించవలసిన అవసరం ఉంది. ఈ సభలో మంత్రులు, మాజీ మంత్రులు ఎంతో మంది ఉన్నారు. కాని, ఈ చర్చ సంధర్భంగా మనం ఉపయోగిస్తున్న భాష ఏమిటి? ఒక్కసారి ఈ విషయం గురించి ఆలోచించుకోవాలి. మనం మాట్లాడే విషయాల గురించి మనం అందరికీ ఆదర్శంగా ఉండాలి. ఆ విధంగా ఈ సభలో నిర్మాణాత్మకమైన చర్చ జరగాలి. మనం మాట్లాడుతున్న విషయాల గురించి వేలాది మంది ప్రజలు చూస్తుంటారు. కాబట్టి మనం జాగ్రత్తగా బాధ్యతాయుతంగా

మాట్లాడవలసిన అవసరం ఉంది. ఈరోజు రాయలసీమలో జరుగుతున్న హింసాకాండను అరికట్టడానికి అఖిలపక్ష పార్టీల వారిని అక్కడికి తీసుకెళ్లి వారితో చర్చించవలసిన అవసరం ఉంది. అదే విధంగా నేను మా పార్టీకి సంబంధించిన ఒక విషయాన్ని సభ దృష్టికి తీసుకొస్తున్నాను. ఇది ఎటువంటి ఆరోపణ కాదు. సెక్రటేరియేట్‌కు ఒక కి.మి దూరంలో ముషీరాబాదులో రాజ్‌కుమార్ గౌడ్ అనే బి.జె.పి కార్యకర్తను కొన్ని రోజుల క్రితం మిట్టమధ్యాహ్నం ఎవరో అగంతకులు కారులో వచ్చి కిడ్నాప్ చేసి తీసుకొని వెళ్లారు. రెండు రోజుల తరువాత హయత్‌నగర్‌లో ఆ వ్యక్తి శవమై తేలాడు. దాదాపు పది రోజుల నుండి ఈ విషయమై సైబరాబాద్ పోలీస్ కమీషనర్ దృష్టి కి తీసుకెళ్లినా ఇంతవరకూ ఎవరు కిడ్నాప్ చేసారని కాని, ఎవరు హత్య చేసారని కాని పోలీసులు తెలుసుకోలేకపోయారు. కాని, ఇందులో రాయలసీమకు చెందిన ఒకముఠా వారి ప్రమేయం ఉండవచ్చునని పోలీసులు చెబుతున్నారు. ఈ వ్యక్తి ఒక ఆటో నడుపుకునే సామాన్యమైన వ్యక్తి అతనిని చంపివేయడం వల్ల అతని కుటుంబం ఈరోజు వీధుల పాలు అయ్యింది. పది రోజులైనప్పటికీ దోషులను పట్టుకోలేకపోవడం చాలా శోచయం. ఈరోజు అనంతపురం జిల్లాలో జరుగుతున్న హత్యాకాండ గురించి మన శాసనసభలోని అఖిలపక్ష పార్టీలను ఆ జిల్లాకు పంపించి ఈ సమస్య పరిష్కారం కోసం వారందరితో చర్చించి ఆ జిల్లాలో కాని ఈ రాష్ట్రంలో కాని శాంతిభద్రతలను సక్రమంగా నిర్వహించడంలో ఏమి చేయాలనీ అంశం గురించి తగిన నిర్ణయం తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ బి. నారాయణ రెడ్డి : అధ్యక్షా, ఇక్కడ ఉన్న 294 మంది శాసనసభ్యుడిగా శాసనసభ్యులు భగవంతుని సాక్షిగానో లేక ఆత్మ సాక్షిగానో ప్రమాణం చేయడం జరిగింది. ఇక్కడ ఇప్పుడు నేను భగవంతుని సాక్షిగా ప్రమాణం చేసి మాట్లాడుతున్నాను. ఇంతకుముందు అపోజిషన్ లీడర్ గారు మాట్లాడుతూ, మా గ్రామంలో ఎర్రిస్వామిని కాంగ్రెస్ వారు హత్య చేసారనే పద్ధతిలో మాట్లాడారు. కాంగ్రెస్ వారు హత్య చేసి ఉంటే నన్ను కూడా హత్య చేయండి. ఎర్రిస్వామి వెంట ఉన్న వారే ఆయనను హత్య చేసారని అందరికీ తెలిసిందే. అందుకే భయపడి ఆరోజే అతనిని అరెస్ట్ చేసి రిమాండ్‌లో ఉంచి అప్పటికప్పుడు కోర్టులో ప్రొడ్యూస్ చేసారు.

మ.3.00

ఈరోజు హృదయపూర్వకంగా చెబుతున్నాను . ఏదో పార్టీల మీద బురద జల్లడానికి గాని, ఏదైనా మోసం చేయాలనే ఉద్దేశ్యంతోగాని, కేవలం రాజకీయ పార్టీలని చెప్పి కాంగ్రెస్ వాళ్లు తెలుగుదేశం వాళ్లను హతమార్చాలనే ఉద్దేశ్యం గాని ఇలాంటి కార్యక్రమాలు జరిగి వుంటే మాత్రం తప్పకుండా భగవంతుడు వారిని శిక్షిస్తాడు. ఇది మాత్రం ఎట్టి పరిస్థితుల్లో కూడా తప్పించుకోవడానికి అవకాశం లేదు. ఏదేమైనప్పటికీ సమయం తక్కువగా వుంది కాబట్టి హృదయపూర్వకంగా చెబుతున్నాను. 1999 ఎలక్షన్స్ లో కోడెల శివప్రసాదరావు ఇంట్లో ఏమి జరిగిందో అందరికీ తెలుసు . న్యాయం వేరు, ధర్మం వేరు . అక్కడ బాంబులు బ్లాస్ట్ అయ్యాయి అక్కడ, ప్రజానీకం అందరికీ తెలుసు ఈ విషయం . నా ఇళ్లు బాడుగ కు ఇచ్చానని కృత్రిమంగా సృష్టించారు ఆయన. ఆయన మీద ఎంక్వైరీ చేయించి, మళ్లీ ఆయనకు పదవి ఇచ్చారా లేదో హృదయపూర్వకంగా చెప్పమనండి. తప్పు చేశారా లేదా? ఆరోజు చేసిన కార్యక్రమాలు ఏవిధంగా ఉన్నాయో అపోజిషన్ లీడర్ నిజంగా హృదయపూర్వకంగా బాగా ఆలోచన చేసుకుని మాట్లాడమనండి. పరిస్థితుల దృష్ట్యా ఆవిధంగా చేశారా, లేక ఎలా చేశారో మాకు తెలియదు. ఆరోజు చేసిన విషయం మాత్రం వాస్తవం, వాస్తవం . ఇది ప్రతి ఒక్కరికీ తెలుసు . ఇక్కడ వున్న పవిత్రమైన ఈ సభలో ప్రతి ఒక్కరు మోసం చేసి మాట్లాడే పరిస్థితి వుంటే ఎలా? కాంగ్రెస్ పార్టీ తెలుగుదేశం పార్టీ పైన ఆరోపణ, తెలుగుదేశం పార్టీ కాంగ్రెస్ పార్టీ పైన ఆరోపణ చేస్తే అవన్నీ వాస్తవాలా? దయచేసి చెప్పండి. ప్రతి ఒక్కరు ఆవిధంగా మాట్లాడితే ఇది కలుషితమై పోతుంది. అనంతపురం ఇప్పుడు అయింది, ఇక రాష్ట్రమంతా కావడానికి ఇది దారి తీస్తుందా? ఈ విధమైన పరిస్థితులు లేకుండా , ఇక్కడి నుంచి అక్కడికి పంపడం గాని చేయకుండా, జిల్లా నాయకులకు తెలియజెప్పండి. ఎవ్వరూ కూడా ఇటువంటి కార్యక్రమాలు చేయడానికి వీలు లేదు, హత్యా రాజకీయాలు ఎప్పటికీ నడిచేవి కావు. ఒకరికి సహాయ పడితేనో, ఒకరికి మంచి చేస్తేనో అది పది కాలాల పాటు ఉండడానికి అవకాశం వుంది. కేవలం ఇతరులపై బురద జల్లడానికే ఈవిధంగా ప్రవర్తించడం మంచిది కాదు. ఇది కేవలం

తాత్కాలికంగా పని చేస్తుంది. ఇప్పుడు కేశవ్ మాట్లాడవచ్చు, అది నా నియోజకవర్గం, నాకు తెలుసనవచ్చు . బయట కూడా నేను ఆయనతో మాట్లాడాను . చనిపోయిన అబ్బాయి పాడె తీసుకపోతున్నపుడు కాంగ్రెస్ పార్టీకి చెందిన వ్యక్తిని కూడా నరకడం జరిగింది. ఇటువంటి పనులు ఎవరు చేసినా వారు పాడైపోతారు, అది తప్పుదు. అనంతపురం గురించి, అక్కడ వున్న పరిస్థితుల గురించి ప్రతి ఒక్కరికీ తెలుసు . ఎవరు ఏవిధమైన పొరపాట్లు చేస్తున్నారో, ఎవరు ఏవిధంగా వీటిని ఎంకరేజ్ చేశారో, అక్కడ ఏవిధంగా హత్యా రాజకీయాలు జరుగుతున్నాయో అందరికీ తెలిసినప్పటికీ కేవలం ఇంకొకరి మీద బురద జల్లడానికే ప్రయత్నించాలనుకుంటే అది అయ్యేది కాదు. ఏదైతే రాయదుర్గం దగ్గర వున్నటువంటి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ చేశాడో దాన్ని ఈరోజు ఎంక్వైరీ చేయడానికి, ఆ విషయంలో ముద్దాయిగా వున్న వ్యక్తిని తీసుకొచ్చి ఎంక్వైరీ చేయడానికి, అనంతపురం జిల్లాలో జరిగిన అన్ని హత్యలకు సంబంధించి ఎవరైతే ముద్దాయిలుగా వున్నారో వారందరినీ విచారణ చేయడానికి ఒక చట్టం చేయండి, వాళ్లు దోషులుగా తేలితే వారికి ఉరి శిక్ష వేసినా ఆపే పరిస్థితి లేదు. వాళ్లను రక్షించడానికి గాని, వాళ్లు ముద్దాయిలు కాదని చెప్పడానికి గాని కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యులు ప్రవర్తించే పరిస్థితి ఉండదు, ఉండదు, ఉండదు. కేవలం బురద జల్లడానికే ప్రయత్నం చేస్తే మాత్రం అది జరిగే పని కాదు. అనంతపురం జిల్లాలో వున్న పరిస్థితులు అందరికీ తెలుసు . తెలిసి కూడా ఈ విధమైన కార్యక్రమాలు చేయడం మంచిది కాదని వాళ్లు ఆలోచన చేయాలని, వాళ్లు ఇంతకు ముందు చేసిన పొరపాట్లను మళ్లీ కాంగ్రెస్ పార్టీ చేసే విధానం పునరావృతం కాకుండా చూడాలని వాళ్లను కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. జానారెడ్డిః అధ్యక్షా, రాష్ట్రమంతటా శాంతిభద్రతలు కావాలని, గత ఎన్నో ఏళ్లుగా వున్న హింసావాదం తగ్గాలని సభ్యులు సూచనలు, సలహాలు ఇస్తున్నారు . ఈ మధ్య కాలంలో నక్సలైట్స్ లాంటి వారు 40 సంవత్సరాల నుంచి వున్న పరిస్థితులను అవగాహన చేసుకుని శాంతి భద్రతలను కాపాడడంలో శాంతంగా వుంటూ, ప్రభుత్వానికి సహకరిస్తూ నెల రోజుల నుంచి ఒక్క ఇన్సిడెంటు కూడా జరగని పరిస్థితి రాష్ట్రంలో వుంది. అలాంటి పరిస్థితుల్లో ఫ్యాక్షనిజం కూడా అదే తరహాలో అంతం కావాలని ఆశిస్తున్నటువంటి మన సభ్యులందరు అనంతపురం జిల్లాలో జరిగిన సంఘటనలను ఉదాహరణగా తీసుకుని వాటిని ఏవిధంగా పరిసమాప్తం చేయాలని ఆందోళన చెందుతున్న సమయంలో కనీసం ఈ సభలో శాంతి పాటించాల్సిన అవసరం చాలా ముఖ్యమని విజ్ఞప్తి చేస్తున్నాను. శాంతి కోరో ఈసమయంలో మనమందరమూ ఈ హౌస్‌లో శాంతియుతంగా చర్చ కొనసాగించలేకపోతే ఇక చర్చల ద్వారా నక్సలైట్ల సమస్య ఎలా పరిష్కరిస్తాం, రాయలసీమలో ఫ్యాక్షనిజం ఎలా అంతం చేస్తాం ? హౌస్‌లో ఇంత అశాంతిగా వుంటే ఎలా? మన యాటిట్యూడ్, ఈ సభయొక్క ప్రవర్తనా మూలం ఈ ఆంధ్రప్రదేశ్‌లోనే ప్రవర్తన వచ్చే విధంగా వుంటుందని నేను ఆశిస్తున్నాను. సభ్యులకు ఇంతకంటె ఎక్కువ చెప్పలేను, చాలా మంది సీనియర్ సభ్యులున్నారు, వారికి తెలియజేయలేను. శాంతిభద్రతలు కోరే సమయంలో కొంత శాంతిని పాటించండి, సహకరించండి. ప్రభుత్వాన్ని ప్రక్కన బెట్టి ఎవరికి వాళ్లు చెబుతున్నారు. ప్రభుత్వం ఏమి చేయాలని చెబుతున్నారు, ప్రభుత్వం ఏవిధమైన బాధ్యత వహిస్తున్నదని చెబుతున్నారు? సభ్యులందరూ గమనించాలి, పార్టీ నాయకులు తమ సభ్యులకు తెలియజేయవలసిన అవసరం వుంది. సభను నడుపుకోవడమే కాక సమస్యను పరిష్కరించడానికి ప్రభుత్వంతో వాదించాలి, ప్రభుత్వాన్ని ఒప్పించాలి లేక ప్రజల బాధలు తీర్చాలి, ప్రభుత్వాన్ని ఎండగట్టైనా ప్రజలకు తెలియజేసేలా ప్రతిపక్షం వుండాలి. ప్రజా సమస్యలను పరిష్కరించి ఏవిధంగా ప్రజామోదం పొందగలుగుతున్నామో తెలియజేయడానికి ప్రభుత్వానికి కూడా అవకాశం వుండాలి. ఈ రెండు విషయాలను గమనించి పాటిస్తారని ఆశిస్తున్నాను. ఇప్పుడే అన్ని విషయాలు చెప్పలేను. ఏదేమైనా సభ్యులు అడిగిన విషయాలకు సంబంధించి నేను పూర్తిగా సమాధానం ఇవ్వాలంటే కనీసం రెండు గంటలు పడుతుంది, ఇక ఎవ్వరికీ అంత ఓపిక లేదు. స్థూలంగా చెప్పాలంటే, సభ్యుల ఆందోళనను అర్థం చేసుకున్న ప్రభుత్వం ఫ్యాక్షనిజాన్ని అరికట్టి, నిష్పక్షపాతం వ్యవహరించి, ప్రజలకు శాంతిభద్రతలు కలుగజేసే విషయాన్ని మనసంలో, గమనంలో వుంచుకుని పాటిస్తామని నేను హామీ ఇస్తున్నాను. irrespective of all partes ఈ పార్టీ, ఆ పార్టీ అనే ప్రమేయం లేకుండా చట్ట విరుద్ధంగా వ్యవహరించే వాళ్లను, సంఘానికి హాని కలిగించడానికి ప్రయత్నం చేసే వారిని చట్టపరంగా ప్రభుత్వం చాలా కఠినంగా శిక్షిస్తుంది, ఆ మేరకు పోలీసులు యాక్ట్ చేస్తారు. ఆవిధంగా చేసే కృషిలో పొరపాట్లుంటే మీరు పాయింటవుట్ చేసినా, సూచించినా తప్పకుండా వాటిని స్వీకరించి, పొరపాట్లను సరిదిద్దుకో

వడం గాని, మీకు     తెలియ            జేయడం గాని జరుగుతుంది.  ఇక్కడ ఒక విషయాన్ని ముందు చెప్పి తర్వాత అన్నీ చెబుతాను.  ఇక్కడ కాంగ్రెస్ పార్టీ వాళ్లే ఈ విధంగా చేస్తున్నారని, లేదు తెలుగుదేశం పార్టీ వాళ్లే చేస్తున్నారని ఆరోపిస్తున్నారు, ఎవరు ఎవరిని ప్రోత్సహిస్తున్నారనే విషయం కాదు,  సమాజానికి పట్టిన ఈ  చీడ గురించి ఆ సమాజంలోంచే వచ్చిన మనమందరమూ కలిసి ఆలోచన చేయ     వలసిన అవసరం వుంది.

మ.3.10

ఉపోద్ఘాతాలు, సిద్ధాంతాల గురించి  ఈ గంటలో చెప్పలేను.  1990-94లో కాంగ్రెసు ప్రభుత్వం ఉంది.  ఈ సమాజంలో చాలా మంది ఏదో ఒక పార్టీకి అఫ్లియేటెడ్ అయి, సానుభూతిపరుడై  ఉంటారు.  మా పార్టీ అని వారు అనడం సహజంగా వచ్చేది. ఈ పార్టీ కొట్టిందని, ఆ పార్టీ వారు కొట్టారని అట్రిబ్యూట్ చేస్తారు.  ఇది కాకుండా ఎంతమంది చనిపోతున్నారు?   అందరి శాంతిభద్రతలు కాపాడాలి.  1990-94వరకు  టిడిపి వారు 132 మంది, కాంగ్రెసు వారు 192 మంది హత్య కావించబడ్డారని పోలీసు శాఖకు అందిన సమాచారం . కాంగ్రెసు పార్టీ ప్రభుత్వంలో ఉన్నా  కాంగ్రెసు పార్టీవారు ఎలా హత్య కావించబడ్డారు?  దానిని సభ్యులు పరిశీలించాలి.  1995-2004వరకు తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో ఉంది.  అప్పుడు టిడిపి వారు 418 మంది, కాంగ్రెసు వారు 445 మంది హత్య కావించబడ్డారు.   తెలుగుదేశం  పార్టీ అధికారంలో ఉన్నా ఆ పార్టీ వారు ఎలా హత్య కావించబడ్డారు?  ఇంతకుముందు చెప్పినట్లుగా  ఆరు నెలల్లో జనవరి నుండి  టిడిపివారు 18 మంది, కాంగ్రెసు వారు 16 మంది హత్యకావించబడ్డారు.   దీనిని ఒకసారి గమనిస్తే  కేవలం కాంగ్రెసు  పార్టీ ప్రోత్సహించి ఈ పని చేస్తుందని కాని, ఇంకొక పార్టీ ప్రోత్సహించి పని చేస్తుందని కాని చెప్పలేము.  ఇది సంఘంలో వచ్చిన పరిణామ దశలో భాగం .  ప్రభుత్వం ఖచ్చితంగా వారి డ్యూటి వారు చేస్తున్నారు.   కాని ప్రభుత్వం నిర్లక్ష్యంగా  ఉన్నా, ప్రభుత్వం కుమ్మక్కైనా, వారు అలసత్వం వహించినా, అవినీతికి తావు ఇచ్చినా ప్రభుత్వం బాధ్యత వహిస్తుంది.  అందరిలో పరివర్తన రావాలి.  మీరు కోరినది అనుకున్నది తప్పకుండా రాయలసీమ ఫ్యాక్షనిజం అరికట్టడానికి అన్ని పక్షాల వారు ప్రత్యేక శ్రద్ధ వహించి , అవసరమైన ఏర్పాట్లు ప్రభుత్వం చేస్తుంది.  దీనికి సంబంధించి మీ మీ పార్టీల వారందరితో  మాట్లాడి సలహా తీసుకొని యాక్ట్‌లో చేంజ్ చేయాలా? లేక ప్రత్యేక కోర్టులు వేయాలా?   వాటిని అరికట్టడానికి ఎలా వీలౌతుంది?  దీనిని అంతమొందించడానికి ఉమ్మడిగా చర్యలు ఏమి తీసుకోవాలో  మీరిచ్చే  సూచనలు తీసుకొని వాటిని అరికట్టడానికి  ప్రయత్నం చేస్తుందని నేను మీకు హామీ ఇస్తున్నాను.  అనంతపురంలో  జరిగినవి ఎనిమిది కాదు పద్నాలుగని సభ్యులు చెప్పారు.   ఈ నెలా  పదిహేను రోజులలో పద్దెనిమిది హత్యలు జరిగాయి.   దానిలో ప్రతిపక్షనాయకులు కోరినట్టుగా వెంగముని  కేసుకు సంబందించి  మాకు వచ్చిన సమాచారం ప్రకారం  అది కేవలం  పుట్టపర్తికి సంబందించిన ల్యాండ్ డిస్ప్యూట్.  ఆ కేసులో నలుగురిని అరెస్టు చేశాము.  ఐదుగురు సరెండర్ అయ్యారు.  ఇప్పటికి తొమ్మిది మందిని అరెస్ట్ చేశారు. తరువాత బుక్కరాయ సముద్రంలో  శివయ్య అనే కేసులో 19 మంది ఎక్యూజ్డ్, వారందరిని అరెస్ట్ చేశాము.  చనిపోయిన అతను కూడా మార్చి 2004లో ఒక మర్డర్‌కే సులో అక్యూజ్డ్‌గా ఉన్నాడు.   ఎగ్జిస్టింగ్ ఫ్యాక్షనల్ రిటాలియేషన్ క్రింద సమాచారం వస్తుంది. ఎర్రిస్వామి విషయంలో  ముగ్గురు  నిందితులున్నారు. ఇద్దరిని అరెస్టు చేశాము.  ఒకరు అబ్‌స్కాండింగ్.   దీనికి కారణం రైవల్ గ్రూపింగ్ అనే సమాచారం శాసనసభ్యుడు కూడా తెలియచేశారు.  దాని రిటాలియేషన్‌గా కాంగ్రెసు వారి ఇళ్లు డామేజ్ చేశారు. సలీంపాషా, ధర్మవరం కేసులో 10 మంది అక్యూజ్డ్ ఉన్నారు.  వారిలో  ఆరుగురిని  అరెస్టు చేశారు.   నలుగురు అబ్‌స్కాండెడ్. మిగిలిన వారిని కనుక్కోమని టీమ్స్‌ను పంపించాము.  త్వరలో  చూస్తాము.  ఇతను కూడా 15-12-03 లో  మర్డర్ కేసులో ఎక్యూజ్డ్.  రాజేంద్రనగర్  ప్రాంతంలో  చంపిన దానిలో ముద్దాయి.  అది రిటాలియేషన్.  ఎగ్జిస్టింగ్ ఫ్యాక్షన్ కంటిన్యువస్‌లో ఉందని ఆలోచన.  మాదగ్గర ఉంది.  కేసు కోర్టులో నడుస్తుంది. కె. శ్రీనివాసులు.........

(అంతరాయం)

సభను తప్పు దోవపట్టించి మిమ్ములను కన్విన్స్ చేయడానికి చెబుతున్నది కాదు. కోర్టులో కేసులు నడుస్తున్నాయి. ఫ్యాక్షనిజమ్‌ను అంతమొందించాలని మనందరి ఉద్దేశ్యం . వారు ఎలా ఉన్నారు? మనం ఎలా వెళ్లాలి? శ్రీనివాస్, గొట్కూరు ఈ కేసులో 20 మందిని అరెస్ట్ చేశాము. వారంతా ఎక్యూస్డ్. పొలిటికల్‌గా అటూ ఇటూ ఉన్నారు. దీనిని పొలిటికల్ పార్టీలు ప్రోత్సహించిందా? నాయకులా ? అది కూడా వాటర్ పైప్‌లైన్ డిస్ప్యూట్ స్టార్ట్ అయినటువంటిది.

(అంతరాయం)

నన్ను పూర్తి చేయనివ్వండి.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడుః మినిస్టర్ గారు చెప్పిన దానిలో ఎవరిని చంపాలన్నా ఏదో కారణం చూపించాలి. ఆ కారణం చెప్పడం పైప్‌లైన్ పేరుతో కావాలని గొడవ పెట్టుకొని దానిపైన వేయాలనుకోవడం దారుణం . 60 మందిని చంపారు. డైల్యూట్ చేయడానికి ప్రయత్నం చేస్తే మీరు ప్రోత్సహించినట్లు అవుతుంది. దీనిని మీరు కంట్రోల్ చేయాలి. పోస్ట్ ఎలక్షన్ అయిన తరువాత ఏమేమి జరిగాయి? ఎలా కంట్రోల్ చేయాలి అని ఆలోచించాలి. గతంలో లేనిపోనివి చెప్పి డైల్యూట్ చేసి హత్య చేసిన వారిని ఈ విధంగా చేయడంవల్ల ఇటువంటివి పెరిగి దారుణంగా ఉంటుంది. ఈ అసెంబ్లీ పూర్తిగావీటికే పరిమితం కావలసి వస్తుంది.

(అంతరాయం)

మ.3.20

అధ్యక్షా, నేను చాలా బాధపడుతూ మీకు విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ హౌస్‌లో అందరూ వున్నారు. నేను మాట్లాడినప్పుడు మీరు కూడా కామెంట్ చేస్తున్నారు. రెండు వాయిస్‌లు వెళ్లిపోతున్నాయి. అవతలివాళ్లు గంటల కొద్దీ మాట్లాడుతున్నారు. మామీద అనేక ఆరోపణలు పెడుతున్నారు. మేము దానికి వివరణ ఇచ్చే అవకాశం కూడా మీరు ఇవ్వడం లేదు. మీరు ఒక్కటి ఆలోచించాలి. ప్రతిపక్షంగాని, అధికారపక్షం గాని ఏదైనా చెప్పినప్పుడు, ఒకసారి డెమొక్రసీ మీద ఆరోపణలు చేసినప్పుడు వాటిపై చెప్పుకొనే అవకాశం మాకు ఇవ్వలేదు. ఎవరిపైన ఆరోపణలు చేసినా మీరు వారికి అవకాశం ఇవ్వాలి. ఇది ఏకపక్షంగా పోతే చాలా ప్రమాదం వస్తుంది. దయచేసి ఆలోచించండని నేను మంత్రిగారిని కోరుతున్నాను. ఇటువంటి హత్యా రాజకీయాలకు ఫుల్‌స్టాప్ పెడదాము. దయచేసి ఆ యాంగిల్‌లో ఆలోచించి మీరు సమాధానం చెప్పండి. మేము చెప్పిన డిమాండ్స్‌ను మీరు ఒప్పుకుంటే తప్పకుండా అవుతుంది. కాని మీరు చెప్పిన ప్రతి ఒక్కదానికీ ఏదో వుంది. కక్షలు వున్నాయి. 14 హత్యలు జరిగాయి. 98 కేసులు జరిగాయి. మీరు ఏమి చర్యలు తీసుకుంటారో నిర్దిష్టంగా చెప్పండి. మేము నాలుగు డిమాండ్స్ అడిగినా మీ పార్టీ గాని, మా పార్టీగాని ఎవరైతే ఎన్నికలు అయిన తరువాత జరిగిన హత్యలు, దాడులు అన్నింటినీ రిఫర్ చేయండి. మావాళ్లు కాని, మీవాళ్లు కాని దానిపైన న్యాయం జరిగితే ఒక నమ్మకం వస్తుంది కాబట్టి మీరు కూడా ఆలోచించండి.

శ్రీ కె. జానారెడ్డి ః అధ్యక్షా, ప్రతిపక్ష నాయకులు చెప్పిన సలహాలను, సూచనలను స్వీకరిస్తూనే, మేము చెప్పినటువంటి విషయం గమనించవలసిందిగా విజ్ఞప్తి. ఈ విషయంలో బ్యాక్‌గ్రౌండ్‌ను, ఈ ఫాక్షన్ పద్ధతులను గమనిస్తే వాటిని తుదముట్టించడంలో మన ఆలోచన ఇదని చెప్పవచ్చు. ఇది ఎవరు చేసిందని కాదు. ఇక్కడ హత్య జరగలేదని కాదు, శ్రీనివాసుని హత్య చేశారు. ఇది వాస్తవం. ఇందులో ఎటువంటి సందేహం లేదు. ఇది పంచాయితీ దగ్గర మొదలయ్యి, హత్యల వరకు

వచ్చింది. ఈ కేసులో మొత్తం 5గురు వుండగా ఇద్దరిని అరెస్ట్ చేశాము, ముగ్గురు పరారీలో వున్నారు. వారింకా దొరకలేదు. దీనిలో ఎవరున్నారో, ఆధారాలేమిటో ఇంకా బయటకు రాలేదు. It is under investigation. అదే విధంగా కాంగ్రెస్ పార్టీకి చెందినవారు కూడా చనిపోతున్నారు. ఇది మాది, మీది అనికాదు, మనందరిది. పెద్దపప్పూరులో కాంగ్రెస్ పార్టీకి చెందిన తలారి రామకృష్ణ జూటూరు చనిపోయారు. ఈ వివాదం కాంపౌండ్ వాల్‌తో మొదలయ్యి చనిపోయేవరకు వచ్చింది. ఈ వ్యక్తి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త, సానుభూతిపరుడు. తాడిపత్రిలో చనిపోయాడు. ఈ సమాచారంపై చర్చ చేశాము. ఇక్కడ నేను ఏమీ ఎట్రిబ్యూట్ చేయడం లేదు. ఈ విషయాలను మనమందరమూ అర్థం చేసుకోవాలి. అదే విధంగా పామిడి కేసులో వున్న 26 మందిలో సుమారు 19 మందిని అరెస్ట్ చేశారు.

( అధికారపక్ష సభ్యుల నుండి అంతరాయం )

MR. SPEAKER : Let him complete. Afterwards I will come to you.

శ్రీ కె. జానారెడ్డి : అధ్యక్షా, నేను చెప్పిన సమాచారం సరియైనది కాదని వాళ్లు నాకు తెలియజేశారు కాబట్టి వెంటనే వెళ్లి చెకప్ చేసుకొని అటువంటిది ఏమైనా వుంటే సరియైన సమాచారం తెలియజేస్తాను. మిగిలిన వారిని అరెస్ట్ చేయడానికి తగిన ఏర్పాట్లు చేస్తాను. దీని పర్యవసానం అనంతపురం జిల్లాలో ఎక్కువగా వుంది. ఇతర జిల్లాలలో కూడా ఫాక్షనిజం కొనసాగుతుంది. దీనిని తుదముట్టించాలి. ఇటువంటి పరిస్థితులలో పార్టీలో అందరి సహకారంతో, అన్ని పార్టీల సలహాలను, సూచనలను స్వీకరించి ఫ్యాక్షనిజంను తుదముట్టించడానికి ఈ ప్రభుత్వం నిష్పక్షపాతంగా వ్యవహరిస్తోంది, అటువంటి వారిని కఠినంగా శిక్షిస్తుందని మీకు మనవిచేస్తున్నాను. ఈ విషయాలను నాదృష్టికి తెచ్చినప్పుడు నేను చాలా కఠినమైన చర్యలు తీసుకొనడానికి తగిన ఏర్పాట్లు చేస్తాను. అవసరమైన సమయంలో మరలా ఈ శాసనసభలో బడ్జెట్‌లో చర్చ సమయంలో దీనిపై చర్చ జరుపుదాము. దీనిపై ఎవరైనా సూచనలను ఇచ్చినట్లయితే, వాటిని దృష్టిలో పెట్టుకొంటాము. శాంతి భద్రతలను కాపాడడానికే పోలీసు వ్యవస్థ వున్నది. శాంతి భద్రతలను కాపాడే విషయంలో పోలీసు వ్యవస్థ సరిగా పనిచేయడానికి ప్రభుత్వం కృషి చేస్తుంది. అందుకొరకు మీ అందరి సహకారం తీసుకుంటాము. నిష్పక్షపాతంగా వ్యవహరిస్తాము. ఫ్యాక్షనిజంను అరికడతామని సభకు హామీ ఇస్తూ తెలియజేస్తున్నాను.

MR. SPEAKER : The Government has made its stand very clear. కేశవగారు, అయ్యన్నపాత్రుడు గారు మీరు పర్సనల్‌గా అడిగారు. మినిష్టరు గారు చాలా సబ్‌స్టాన్షియల్‌గా సమాచారం ఇచ్చారు. Now the question is if there is anything you want to add further, I will give you the opportunity.

( తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

శ్రీ యన్. చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, మినిష్టరు గారు మాట్లాడేటప్పుడు జనరలైజ్ చేసి మాట్లాడారు. పామిడి సంఘటనలో ......

(INTERRUPTIONS)

MR. SPEAKER :I called the Leader of the Opposition.

శ్రీ యన్. చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, మేము మరలా అడుగుతున్నాము. పామిడి సంఘటన గురించి చెప్పారు. పామిడిలో మండలాధ్యక్షురాలైన వసుంధరాదేవిని రాజీనామా చేయమని డైరెక్ట్‌గా దివాకర్ రెడ్డి తరపున మనుష్యులు వెళ్లి బెదిరించారు. రాజీనామా చేయనందున ఆమెపై ఎటాక్ చేశారు.15 లక్షల రూపాయల ఆస్తులను ధ్వంసం చేశారు. ఇప్పుడు

కూడా టెలిఫోన్‌లు చేస్తున్నారు. ఇప్పటికీ రాజీనామా చేయకపోయినట్లయితే వుండనీయమని ఆమెను బెదిరిస్తూ, ఫోన్‌లు చేస్తున్నారు. దీనికి సంబంధించి మాదగ్గర సాక్ష్యాధారాలు వున్నవి. ఇప్పటికి నేను పదిమంది పేర్లు చెప్పాను. మరలా నేను రిపీట్ చేయడం లేదు. మీరు ఏమీ యాక్షన్ తీసుకోనందున వారు భయపడుతూ, ప్రస్తుతం హైదరాబాద్‌లో వున్నారు. ఇప్పుడు మీరు చెప్పినట్లు జనరలైజ్ చేసి మాట్లాడడం కాదు, స్పెసిఫిక్‌గా ఏమి యాక్షన్ తీసుకుంటారో చెప్పండి.

రెండవది ఏమిటంటే ఎవరైతే నర్సింహులు అనే వ్యక్తి చనిపోయాడో, అతనే చనిపోకముందు తనను ఎం.ఎల్.ఏ., వెంటాడుతున్నాడని, చంపెయ్యబోతున్నాడని, ప్రాణాలు కాపాడమని ఒక లెటర్ వ్రాశాడు. మా ఆఫీసుకు రాయక మునుపే యస్.పి.,కి వ్రాయడం జరిగింది కాని మేము వ్రాసింది కాదు. దానిపై మీరు ఎందుకు యాక్షన్ తీసుకోలేదో, దీనిని గురించి మీరు ఆలోచించవలసిన అవసరమున్నది. ఒక వ్యక్తి చనిపోయినప్పుడు ఎం.ఎల్.ఏ.,ని ఎందుకు అరెస్ట్ చేయలేదు. మీరు మాటలలో చెప్పడం కాదు, అరెస్ట్ ఎందుకు చెయ్యలేదో మీరు ఆలోచించమని నేను స్పెసిఫిక్‌గా అడుగుతున్నాను. ఒక స్పెషల్ కోర్టును వేయండి. తెలుగుదేశం గాని, కాంగ్రెస్ గాని ఎన్నికలు అయిన తరువాత ఎంతమంది చనిపోయారో, ఎన్ని దాడులు జరిగాయో, ఎవరెవరు పూర్తిగా నష్టపోయారో వాటన్నింటినీ ఎంక్వయిరీ చేయించండి. ఏ పార్టీ వారైనా నష్టపోయిన వారి ఆస్తులకు తగిన నష్టపరిహారం ఇవ్వండి. చనిపోయిన వారికి ఒక్కొక్కరికి 5 లక్షల రూపాయలు ఇవ్వండి. మావాళ్లు చాలామంది గ్రామాలు వదిలిపెట్టి పోయారు. ఇంకా వదిలిపెట్టి పోయే పరిస్థితి వుంది. వారికి నమ్మకం కలిగించవలసిన అవసరమున్నది. వారికి తగిన భద్రతను కల్పించవలసిందిగా మిమ్ములను కోరుతున్నాను.

అదే విధంగా దివాకర్ రెడ్డి గారిపై ప్రత్యక్షంగా ఆధారాలున్నప్పుడు, అలాంటి వారు మంత్రి వర్గంలో వుండడం మంచిది కాదు కాబట్టి వారిని డిస్మిస్ చేయండి. ఆయనను రాజీనామా చేయమని చెప్పండి. లేకుంటే ఇవన్నీ కరెక్ట్ కాదని మీకు తెలియజేస్తున్నాను. వీటినన్నింటినీ జనరలైజ్ చేసి మాట్లాడడం కరెక్ట్ కాదు. స్పెసిఫిక్‌గా చెప్పమని మీద్వారా మంత్రిగారిని డిమాండ్ చేస్తున్నాను. మీరు దీనికి స్పెసిఫిక్‌గా రెస్పాండ్ కావాలని కోరుతున్నాను.

MR. SPEAKER : Minister for Home, do you want to add anything else?

శ్రీ కె. జానా రెడ్డి : సెక్యూరిటీ ఎవరెవరికి కావాలో, అలాంటి వారు ప్రభుత్వాన్ని అప్రోచ్ అయ్యి, విజ్ఞప్తి చేయండి. దానిని పరిశీలించి, వారికి సెక్యూరిటీ అవసరమయితే తప్పకుండా ఏర్పాటు చేస్తాము. పామిడిలో బెదిరింపులనే విషయాలను మేము ఎంక్వయిరీ చేస్తాము. ఈ విషయంలో ఎటువంటి సందేహం లేదని మీకు తెలియజేస్తున్నాను.

నర్సింహులు విషయంలో ఎఫ్ఐఆర్‌లో వున్న ఆధారాలను బట్టి ఎవరికి సంబంధించినదో ఇన్వెస్టిగేషన్ కొనసాగుతుంది. ఇన్వెస్టిగేషన్ జరిగే దశలో మీరుగాని, ఇతరులు గాని చెప్పే ఆధారాలను బట్టి ఫిక్స్ చేయడం జరుగుతుంది.
మ.3.30

అధ్యక్షా, ఫ్యాక్షనిజాన్ని అంతమొందించాలనే అంశం పై పోస్ట్ ఫ్యాక్షన్ కేసేసే కాదు, కంటిన్యుయస్‌గా ఈ అయిదు సంవత్సరాలు కూడా ఫ్యాక్షన్ జరగకుండా ఉండడానికి పటిష్టమైన చర్యలు ఏమేమి తీసుకోవాలో, ప్రత్యేక కోర్టు, ప్రత్యేక యాక్ట్ ఏ విధంగా ఉండాలనే విషయం అధికారులతో, ఎక్స్‌పర్ట్స్‌తో మరియు తెలుగుదేశం పార్టీ సభ్యులతో మాట్లాడుతామని తమరి ద్వారా మనవి చేస్తున్నాను.

MR. SPEAKER: Leader of the Opposition has anything else to say?

(అంతరాయం)

MR. SPEAKER: Now, the House is adjourned to meet again at 08.30 AM on Wednesday, the 30th June, 2004.)

(The House then adjourned at 3.31 PM to meet again at 08.30 AM on Wednesday, the 30th June, 2004.)